
ఎల్లప్పుడూ చురుకుగా
ఎల్లప్పుడూ చైతన్యంగా
మీ బిడ్డ పెరుగుతున్నప్పుడు, ఆ బిడ్డ నిరంతరం అదనంగా శక్తి వినియోగించడం జరుగుతుంది.
బూస్ట్‌ను పాలల్లో కలిపితే, రుచికరమైన మాల్ట్ చాకొలెట్ పానీయం తయారౌతుంది. అది మీ బిడ్డకు కావలసిన శక్తిని సమకూరుస్తుంది. ఎందుచేతనంటే బూస్ట్, సంపూర్ణమైన, మీగడ పాలు, గోధుమ, బార్లీ మాల్ట్, కోకోలతో తయారైనది
మీ బిడ్డకు, శక్తినిచ్చే ఈ ఇంధనాన్ని ఇవ్వండి. మీ బిడ్డ రోజంతా, ప్రతి రోజు కూడా చురుగ్గా, చైతన్యవంతంగా ఉండేటట్టు చేస్తుంది.
Boost
MALT CHOCOLATE MILK DRINK
from the makers of
Horlicks
THE ENERGY FUEL FOR AN ACTIVE LIFE
చురుకైన జీవనానికి శక్తినిచ్చే ఇంధనం
బూస్ట్
మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు
Boost
SAVE Re.1/-
ఈ ఎకానమీ రీఫిల్ ప్యాక్ ద్వారా రు. 1/- ఆదా చేయండి

రెండు నిమిషాలు ఓపికబట్టి ఈ కూపను పూర్తిచేయండి

NAME ____________________

ADDRESS ABROAD ____________________

____

SENDER'S NAME AND ADDRESS ____________________

____

ఇది విదేశాలలో ఉన్న మీ మిత్రునికిగాని బంధువుకిగాని జీవితాంతం సుఖసంతోషాల నివ్వగలదు

అతడికోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక పొదుపు పథకం గురించి తెలుప గోరుతున్నాము. అదే సౌత్ ఇండియన్ బ్యాంకు ప్రవేశపెట్టిన నాన్‌రెసిడెంటు (విదేశీ) అకౌంటు. అతడు కష్టపడి పని చేసి సంపాదించుకొనే డబ్బును పొదుపు చేసుకొనటానికి ఉపయోగపడే పథకం ఇది. ఎప్పుడైనా అవసరమైనప్పుడు, ఎక్కడైనా యథేచ్ఛగా తిరిగి తీసుకొనటానికి వీలైన అకౌంటు. ఈ పథకం క్రింద దాచుకొన్న డబ్బుకి ప్రత్యేకమైన రేటున వడ్డీ లభిస్తుంది.

ఇంతకుముందెప్పుడూ లేని ప్రయోజనాలు:

- అమెరికన్ డాలర్లలోగానీ, పౌండు స్టెర్లింగులలోగానీ అకౌంటు పెట్టుకోవచ్చు. రూపాయిలలో కావాలంటే ఎప్పటికప్పుడున్న విదేశీమారకపు రేటున మార్చుకొనవచ్చు.
- దీనిపై వచ్చే వడ్డీకి ఆదాయపు పన్ను ఉండదు.
- డిపాజిట్ చేసిన మొత్తంపై సంపద పన్ను ఉండదు.
- మిగిలిన డబ్బును రిజర్వుబ్యాంకు అనుమతితో నిమిత్తం లేకుండా తిరిగి విదేశీ ద్రవ్యంలోకి మార్చుకొనవచ్చు.

ఇలాంటి సదవకాశాన్ని జారవిడుచుకొనకండి. మీ మిత్రునకుగానీ, బంధువుకిగాని వ్రాసి మాతో సంప్రతించమనండి. మీకు అలా వ్రాయటానికి వ్యవధి లేనట్లయితే, ఈ కూపను పూర్తిచేసి మాకు పంపండి. మిగతా పని మేమే చేసి పెడతాము.

దిసౌత్ ఇండియన్ బ్యాంక్ లి.

రిజిస్టర్డ్ ఆఫీసు త్రిచూర్, కేరళ


మీరెక్కడున్నా, మీకు తోడ్పడటానికి పెరుగుతున్న బ్యాంకు.

SIB 5 81/TEL

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం 30—10—'81
దుర్మతి నామ సం. కార్తీక శు. తదియ
సంపుటము 75 · సంచిక 8
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
విడి ప్రతి వెల రు. 1—50 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక



మనలో మాట

పాఠకులు, రచయిత(త్రు)లు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు అందరికీ మా దీపావళి శుభాకాంక్షలు!

దీపావళి కథల పోటీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని దానిని జయప్రదం చేసిన రచయిత(త్రు)లందరికీ మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

ఈ ఏడాది కూడా దీపావళి కథల పోటీకి వచ్చిన కథల సంఖ్య ఎక్కువగానే ఉన్నా, స్థాయి మాత్రం అంత సంతృప్తికరంగా లేదనే చెపవలసి వస్తున్నది

సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చి రు. 600 లు బహుమతి పొందిన అయిదు కథల పేర్లని అక్షర క్రమంలో ఈ దిగువ యిస్తున్నాము:

★ ఇది ప్రశ్న — అది జవాబు

★ కోరిక ★ నిజమైన పుత్రుడు

★ పచ్చతోరణం ★ మానవత్వం

ఇందులో మూడు కథలని అదే క్రమంలో ఈ సంచికలో వేస్తున్నాము. మిగతా రెండు కథలని పై వారం సంచికలో ప్రచురిస్తాము.

బహుమతి పొందిన ఈ అయిదు కథల రచయిత(త్రు)లకి ప్రత్యేకంగా మా అభినందనలు అందజేస్తున్నాము.

ఈ అయిదు కథలలో పాఠకుల 'బాలట్' లో ఉత్తమంగా వచ్చిన కథకి మరో రు. 600 లు అదనపు బహుమతిగా లభిస్తుంది.


బాలట్‌లో రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు. 500 లు, రు. 400 లు అదనపు బహుమతులుగా లభిస్తాయి.

ఇక చివరి రెండు కథలకి ఒక్కొక్కదానికీ రు. 250 లు వంతున కన్సొలేషన్ బహుమతిగా అందజేస్తాము.

బాలట్ పత్రం, తదితర వివరాలని పై వారం సంచికలో ప్రచురిస్తాము.

దీపావళి కథల పోటీకి వచ్చిన కథలలో కొన్నిటిని సాధారణ ప్రచురణకి తీసుకున్నాము. ఆ విషయం ఆయా కథా రచయిత(త్రు)లకి తెలియపరిచాము. వీలు వెంబడి వాటి ప్రచురణ జరుగుతుంది.

పోటీ నిబంధనల ననుసరించి ప్రచురణకి స్వీకరించని కథలని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపడం సాధ్యంకాదని, వాటి విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదని మరోసారి మనవి చేస్తున్నాము.



ముఖచిత్రం

నటిరాధ ముఖచిత్రంతో వెలువడిన 4—9—81 నాటి ఆంధ్ర పత్రిక వారపత్రిక చాలా అందంగా, ఆకర్షణీయంగా వున్నది. ఇందులో చార్జ్ షీట్ కథ చాలా బాగుంది. సమాజంలో అధికారులు అంటే ఉదా: రైల్వే వాళ్ల సూక్ష్మబుద్ధిని, అర్థం లేనితొందరపాటును బాగా తెలియచేసారు రచయిత.

ఆర్. పి. లత (మద్రాసు)

*　　*　　*

4—9—81 పత్రిక ముఖచిత్రం చక్కగా ఉంది. వేసిన నాలుగు కథలు అద్భుతంగా ఉన్నవి ఇలాంటి ఉన్నత విలువలు కలిగిన కథలు ఈ మధ్య ఎక్కడా రాలేదు. రచయితలు అభినందనీయులు

రాజేశ్వరి, కృష్ణ, గీత, సుధ, రవి (కంచిలి)

*

కొత్త నటి రాధ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రిక ఎంతో బాగుంది. కథలు నాలుగు బాగున్నాయి. అందులో చార్జ్‌షీట్ కథ ఎంతో బాగున్నది. పుణ్యానికి పోయిన రామారావుకి పాపం అంటుకున్నట్లున్నది. సీతాపతిలాంటి స్వార్థపరులు ఉన్నంతకాలం రామారావులాంటిమంచి సంసారులు పతనం కాక తప్పదు.

కోట నాగరాజకుమారి (జేస్తవారపేట)

*　　*　　*

కొత్త నటి రాధ ముఖచిత్రంతో వెలువడిన 4—9—81 తేది ఆంధ్రపత్రిక వారపత్రికలో కథలు నాణేనికి మరోవేపు, చార్జిషీట్ వాస్తవానికి చాలా దగ్గరగా వున్నవి.

తాతా రాజేశ్వరిదేవి, కదుల కృష్ణకుమారి [విశాఖ]

సీరియల్

ఆంధ్ర పత్రిక వారపత్రిక 2.10 81 ముఖ చిత్రం చాల బాగుంది సాగర మథనం సీరియల్ చాల బాగుంది

ఆర్. రాజశేఖర్ (జనగామ)

సాగర మథనం సీరియల్ ఈ పత్రికలో (కృష్ణంరాజు, జయసుధ ముఖచిత్రం) ఎంతో ఆసక్తికరంగా సాగింది.

సుజయశ్రీ (ఆదోని)

పై వారమే!

"అత్తగారూ-అయిదు చీరెలూ"

డాక్టర్ భానుమతీ రామకృష్ణ

హాస్య కథ

కోరిక తీరే వేళ

సీరియల్ ప్రారంభం!

రచన:

'విన్నకోట సుశీలాదేవి'

చౌక పోస్టు కార్డులు

జపానులో రెండు కొత్తరకం పోస్టల్ సర్వీసులను ప్రవేశపెడుతున్నారు. మొదటిరకం సర్వీసుల్లో పోస్టుకార్డులను ఐదుఎన్నులు తక్కువ ధరకు అమ్ముతారు ఈ సంవత్సరం జపానులో తపాలా రేట్లు రెండుసార్లు పెరిగాయి. అయితే ప్రజల మీద యీ భారాన్ని తగ్గించటానికి కార్డులపై వ్యాపార ప్రకటనలను ప్రచురిస్తున్నారు ఈ ప్రకటనలవలన కార్డు వెల ఐదు ఎన్నులు తగ్గుతోంది. రెండవ సర్వీసును ఎలక్ట్రానిక్ మెయిల్ అని అంటారు. ఇందులో ఫెసిమైల్ విధానాన్ని ఉపయోగిస్తారు వ్రాసిన ఉత్తరాన్ని ఫెసిమైల్ మెషిన్‌లోనికి పంపుతారు. ఈ యంత్రం ఉత్తరంలోని సమాచారాన్ని రెండవ పోస్టాఫీసుకు అందజేస్తుంది. వారు దానిని కవరులో పెట్టి బట్వాడాకు పంపుతారు. దీని వలన ఉత్తరాలు వేగంగా అందగలవు

సుజాత ముఖచిత్రంగల ఆంధ్ర పత్రిక వారపత్రిక చాలా బాగుంది. సీరియల్ 'సాగర మథనం' చాలా బాగుంది.

కాప్పె నారాయణరావు (తాడిపత్రి)

*　　*　　*

18.9.81న వెలువడిన ముఖ చిత్రం సుజాత ఆకర్షణీయంగా ఉన్నది. 'సాగరమథనం' సీరియల్ మాకెంతగానో బాగుంది. రవి మనస్సులో ఎన్నో ఆలోచనలు కలగడం, మరియు సరళాదేవి మాటలు మాకెంతో నచ్చినవి.

పిడపాల చంద్రశేఖర్ (పొన్నూరు)

*　　*　　*

కృష్ణంరాజు, జయసుధ ముఖచిత్రంతో వెలువడిన 2.10 81 నాటి పత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. సాగర మథనం సీరియల్ చాలా ఇంటరెస్టుగా సాగుతోంది.

ఎం. వి శేఖర్ (పొన్నూరు)

*　　*　　*

సాగర మథనం సీరియల్ చాలా ఇంటరెస్టుగా సాగిపోతున్నది. ఇందులో రవీంద్ర పాత్ర సూపర్బ్.

కె. వి రమణారెడ్డి (మద్రాసు)

*　　*　　*

2.10 81 తేదీ ఆంధ్ర పత్రిక వారపత్రిక చాల బాగుంది. సాగర మథనం సీరియల్ చాల ఆసక్తికరంగా ఉంది.

వి. రాజగోపాల్ (వరంగల్)



కథలు

ఆంధ్ర పత్రిక వారపత్రికలో ప్రచురించిన "వయసు పిలిచింది." కథ చదివాను. ఆ కథ రాసిన బి. సంధ్యగారికి నా అభినందనలు.

సయ్యద్ ఏజాస్ అహమద్ (బాపట్ల)

* * *

. 2.10.81 వారపత్రికలో 'వయసు పిలిచింది' కథ చాలా చక్కగా ఉంది.

ఎస్. బాబు (పెద్దాపురం)

* * *

ఈ వారం 2.10.81 పత్రికలో ప్రచురించిన "వయసు పిలిచింది" కథ చాలా బాగుంది.

పంతిని రామారావు (రాయగడ)

* * *

2.10.81 వారపత్రిక కన్నుల విందుగావుంది. "స్టీలుగిన్నె, వయసు పిలిచింది" కథలు బాగున్నాయి. రచయితలకు నా ధన్యవాదాలు.

కె. వరలక్ష్మి (విశాఖపట్నం)

* * *

2.10.81 నాటి ఆంధ్ర పత్రిక వారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. వయసు పిలిచింది కథ చాల బాగుంది.

దేవ ఉమాదేవి, కె. సుధ, కె.ఉదయ (భోగాపురం)

* * *

2.10.81వ తేదీ ఆంధ్ర పత్రిక వారపత్రిక చాల బాగుంది. కథలలో స్టీలుగిన్నె చాలబాగుంది.

ఎ. ఆర్. ప్రమీలారాణి (కర్నూలు)

ధర్మపథం

2.10.81 నాటి ఆంధ్ర పత్రిక వారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. ధర్మపథంలో బులుసు వెంకట రమణయ్యగారు దాంపత్య తత్వం గురించి చాలా చక్కగా వ్రాశారు.

కె. వి. ఆర్. [ఖరగ్పూర్]


కవితలు

2.10.81 పత్రిక చూసి చాలా ఆశ్చర్యపడి పోవటానికి కారణం చిరుకవితలలో కూడా క్రొత్తదనం !

సినారెగారి మినీ కవిత మెరుపులా కాంతులు ప్రసరించింది. చక్రికిగారి నాగరికత జీవితంలోని తస్మాత్ జాగ్రత్త ఒకహెచ్చరికలా ఉంది. జోశ్యభట్ల గారి నిజం వాస్తవానికి చేరువగా ఉంది.

అన్నింటితో కలగలిసి ప్రపంచ ప్రఖ్యాత టెన్నిస్ క్రీడాకారుడైన బెకర్ చిత్రం చిరు వ్యాఖ్యతో కనువిందు చేసింది.

కస్తూరి సూర్యనారాయణశర్మ, ఎం. వి. కమలాకరరావు (రాజమహేంద్రవరం)



దీపావళి పండగ అంతరార్థాలు

పిల్లలకు సంబరాల పండుగగా, పెద్దలకు వినోద విజ్ఞానాల నందించే మహత్తర పర్వదినంగా యావద్భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన దీపావళి పండగను విశ్లేషించిన కొద్దీ ఎన్నో అంతరార్థాలు, పరమార్థాలు ప్రత్యక్షమవుతాయి 'తమసోమా జ్యోతిర్గమయ'' అన్నట్లుగా చీకటి నుండి వెలుగు లోనికి సర్వులనూ పయనింపజేసి, భౌతికంగా కనబడే చీకట్నే కాకుండ, మనస్సుల్లో వున్న అజ్ఞాన తిమిరాలను గూడ తొలగించేది దీపావళి పండగేననటంలో అతిశయోక్తి లేదు.

నరక చతుర్దశి, దీపావళి అమావాస్య అనే పేర్లతో రెండు రోజులు నేత్రపర్వంగా మన దేశంలో జరపబడే యీ పండగలో ఎన్నో అంతరార్థాలు వున్నాయి. నరకాసుర మారకుడైన శ్రీకృష్ణుని విజయోత్సవ సంకేతమే దీపావళి అని పౌరాణిక గాథలు చెబుతాయి. అయితే 'నరక' శబ్దానికి విజ్ఞులు మరో అర్థం కూడ చెబుతారు. పాప ఫలంగా అనుభవించే నరకలోక నివారణార్థం నరక చతుర్దశి నాడు ఉషఃకాలాన మంగళస్నానాదులాచరించి, ఆ నీటిని వుత్తరేణి అనే ఓషధితో ఆలోడించవలెనని, ఆ నాడు జీవత్పితృకుడు కూడ నరక విస్తారణ కోసం యమ, భీష్మ తర్పణాలు చేయవలెనని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. నూతన వస్త్రధారణ కూడ నరక నిరాస సూచకమేనని ధర్మశాస్త్రం పలుకుతున్నది. ప్రతి మానవుడికి ఆ సంవత్సర సంపాదిత నరకం స్వాతీ నక్షత్రయుక్త ఆశ్వయుజ కృష్ణ చతుర్దశి రోజు గావించే మంగళస్నాన యమతర్పణాదులచే నశించి, ఆతడు పునర్నవీకృతుడౌతాడని. అలక్ష్మి నాశ నిమిత్తం ఆ నాటి సాయంకాలం లక్ష్మి పూజ గావించి, మంగళ దీప మాలికలుంచాలని ధర్మశాస్త్రాలు నిర్దేశిస్తున్నాయి శాస్త్రబద్ధంగా యీ రకంగా యేర్పడిన సాంప్రదాయం క్రమంగా అంతరించి, వినోదభరితమైన బాణ సంచా కాల్చటం ఆచారంగా ఎప్పుడు వ్యాప్తమైందో మనకు ఖచ్చితంగా తెలీదుకాని, పౌరాణిక దృష్టితో ప్రజలు నరకుని చంపిన శ్రీకృష్ణుని ప్రీత్యర్థం ఈ రకమైన సామగ్రితో విజయోత్సవం జరుపుకుంటూండ వచ్చును. ఈ బాణ సంచా కాల్చటం ఆరోగ్యపరంగా కూడ దుష్టక్రిమి సంహారకమై మేలు చేస్తుంది.

ధర్మశాస్త్రోక్తంగా చేసినా, ఆచార పరంగా లౌకిక దృష్టితో చేసినా చిత్తశుద్ధితో చేస్తే దీపావళి పండుగ ప్రయోజనాలు సక్రమంగానే సిద్ధిస్తాయి. సంప్రదాయ పద్ధతిలో జరిపే దీపావళి పండుగ నిర్వహణను గూర్చి దిగువ తెల్పిన స్మృతి ప్రమాణాలు ఆధారాలుగ వున్నాయి. ధర్మశాస్త్ర గ్రంథాలు గూడా ఈ సూక్తులనే ఆమ్రేడించి, చెబుతున్నాయి.

''ఆశ్వయుక్కృష్ణ పక్షస్య చతుర్దశ్యామ్ విధూదయే తిలతైలే వకర్తవ్యమ్ స్నానమ్ నరక భీరుణా'' ''కర్తవ్యమ్ మంగళస్నానమ్ నరైర్నియమభీరుభిః'' ''తైలే లక్ష్మీర్జలే గంగా దీపావళ్యామ్ తథావసేత్'', ''అపామార్గమ్ భ్రామయిత్వా యఃకుర్యాద్యమ తర్పణం'' ''అశ్వినకృష్ణ చతుర్దశి, అమావాస్య, కార్తిక ప్రతిపత్తు'' ఈ మూడింటికి కలిపి మాత్రమే దీపావళి నామ కరణ మని, ''దీపావళీతి సంజ్ఞంస్యాదుచ్యతాది త్రిదినం క్రమాత్'' అన్నట్టి ప్రమాణవచనం వల్ల తెలుస్తున్నది.


యమతర్పణ చేసేటప్పుడు యమునకున్న పదునాల్గు పేర్లతో మంత్రాన్ని వుచ్చరిస్తూ, ఒక్కొక్కదానికి మూడేసి దోసిళ్ళ వంతున నూవులు చేర్చవలెను యముడు ప్రేతాధిపతి గనుక నువ్వులు, దేవత గనుక సవ్యంగాను తర్పణం యివ్వాలి తండ్రి బతికి వున్నవారు కూడ యివ్వవలెనని, ''జీవత్పితాఽపికుర్యాత్తర్పణమ్ యమభీష్మయోః''అన్న వచనాన్ని బట్టి తెలుస్తుంది. ఈ సంప్రదాయాలు మన పూహకందని కాలం నుంచి వున్నప్పటికీ, యిప్పటికీ ఘూర్జర రాష్ట్రంలో లక్ష్మిపూజ, దక్షిణ ప్రాంతాల్లో కొలువులు చూపటం, యమతర్పణ లీయటం పండిత కుటుంబాల్లో ప్రత్యక్షం అవుతూనే వుంటాయ్. అన్ని ప్రాంతాల్లో నరకునీనాడు లక్ష్మి పూజ గావించి, నూతనమైన వస్త్రాలు పెడతారు.

నేటి కాలాన్ననుసరించి, అభ్యుదయ పరంగా చూసినా, దీపావళి పండుగ మనలో ఆత్మపరిశీలనను గలిగిస్తుంది. దీపాలను వెలిగించేటప్పుడు మన మనస్సులలో గూడ జ్ఞానజ్యోతులువెలిగించుకోవాల్సినఆవశ్యకతను హెచ్చరిస్తుంది. మన చుట్టూ నిరంతరం తిరిగే నరకాసురుని మించిన అక్రమాన్యాయాలు గూడుకట్టిన నరమారకుల ఆట కట్టించి, శ్రీకృష్ణ భగవానుని వలె ధరలో న్యాయ, ధర్మాలను ప్రతిష్ఠించమని, ప్రతి మనిషిని మనీషిగ్గ కమ్మని ఆదేశిస్తుంది. దీపావళి అందించే ఈ సందేశం అందుకొని, ప్రతి వ్యక్తి తదను గుణకర్తవ్య వక్తవ్యాలను నిర్వహించిన నాడు లోకంలో ప్రతిరోజూ దీపావళి పండగే ఆవిర్భవిస్తుంది. ఆ మహత్తర పుణ్యదినం కోసం మనసారా ఎదురుచూస్తూ, ఈ దీపావళి పండగను అందుకు ప్రాతి పదిక కమ్మని ప్రార్థిస్తూ, స్వాగతాంజలులు సమర్పిద్దాం.

—"సుచంద్ర"

పొగ తాగడం మీద మీరాసిన వ్యాసం కాగితాల్తో మతాబులు ఎందుకు చేసారండీ బాబూ !!




హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...
High power Surf
washes whitest
...and it shows!
ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడరుకు బదులు సర్ఫ్‌నే వాడతారు.
హిందుస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.
లింటాస్ SU. 220.203 TL

కొత్త సీరియల్ ప్రారంభం!

ఆకాశం బాగా మబ్బులు పట్టి ఉంది. ఉండి ఉండి ఒకటీ అరా చినుకులు పడుతున్నాయి. వర్షం బాగా పెద్ద దయ్యేలా వుంది. రోడ్డు మీద కార్లూ, బస్సులు, రిక్షాలు రివ్వునపరిగెడుతున్నాయి.


ఆ రోజు ఆదివారం కావటంతో షాపులు మూసి ఉన్నాయి. రోడ్డు మీద జనం వర్షంలో చిక్కుకుపోతామన్న భయంతో పరుగులు పెడుతున్నట్టుగా నడుస్తున్నారు.



జీవితవనంలో కొత్తగాలి

చెందుర్తి ఇందిరాదేవి

నేను నడక వేగం హెచ్చించి చకచకా అడుగులు వేస్తున్నాను. బస్‌స్టాప్ అంతదూరంలో ఉండగానే చినుకులు టపటపా నా నెత్తి మీద పడ్డాయి. 'బాప్‌రే' అనుకుంటూ తలెత్తి ఆకాశం వైపు చూశాను. వర్షపు చుక్క కంట్లో పడి నా చెక్కిలి మీదికి జారింది. కన్ను తుడుచుకుంటూ నడవసాగాను. అయినా లాభం లేక పోయింది. వర్షం హెచ్చవటంతో నేను దాదాపు పరిగెత్తి షెల్టర్‌లో దూరాను.



చీరమీద వర్షపు జల్లు బాగానే పడింది. భుజానికున్న బాగ్‌లోంచి కర్చీఫ్ తీసి ముఖం తుడుచుకున్నాను. గాలికూడా వీచసాగింది. చూస్తూండగానే వర్షం జోరుగా కురవసాగింది. రోడ్డుమీద జనం అక్కడున్న హోటల్స్‌లోను షాపుల చూరుల క్రిందా దూరి పోయారు.

వర్షపు జల్లు కొట్టడంతో వెనక్కి జరిగి చుట్టూ చూశాను. షెల్టర్‌లో నాతోపాటు మరో యిద్దరు మగవాళ్ళున్నారు. వాళ్ళేగా మాట్లాడుకుంటూ నవ్వుకుంటుంటే నాకు భయంతో ఒక్క క్షణం గుండెలు జలదరిం

తాయి. రివ్వున వీస్తున్నగాలి చలగా ఒంటికి తాకుతుంటే తడిసినచీరలో ఇంకా చలివేస్తోంది. అప్రయత్నంగా కొంగుతీసి భుజాల చూట్టూ లాక్కున్నాను.

''సిగరెట్ వుందిరా.''

నేను ఉలిక్కిపడి చూశాను. అందులో హిప్పీ పెంచుకున్న కుర్రాడు రెండో వ్యక్తిని అడుగుతున్నాడు.

''లేదుర్రా భాయ్'' అన్నాడు రెండోఅతను.

''ప్చ్'' మొదటి వ్యక్తి చిరాగ్గా వానని చూస్తూ ''డర్టీ రెయిన్'' అని తిట్టాడు.


''ఇక్కడ నిలుచుంటే చలికూడావేస్తోంది ఎదురుగ్గా వున్న రెస్టారెంటులోకి పోదామా'' అన్నాడు రెండో వ్యక్తి.

''రైట్'' హుషారుగా అన్నాడు మొదటి వ్యక్తి.

మరు క్షణం యిద్దరూ ఎదురుగా వున్న రెస్టారెంటులోకి పరుగు తీశారు

''హమ్మయ్య'' నేను తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను.

వర్షం తగ్గే సూచనలేమీ కనబడ్డంలేదు. ఇంటి దగ్గర అమ్మ ఎంత ఆదుర్దా పడుతోందో? అయినా అసలీ ప్రమీలకి బుద్ధి లేదు. వెడతానంటే ''అబ్బ కాసేపుకూర్చో'' అని బలవంతాన కూర్చోబెట్టింది. ఇంకానయం దాన్ని వదిలించుకుని రాబట్టి సరిపోయింది. లేకపోతే మధ్యలోనే ఈ వర్షంలో చిక్కుకు పోతే నానా గడ్డి నేను తినాల్సి వచ్చేది. నేను గాఢంగా నిట్టూర్చాను. ఎంతో అపురూపంగా



జీవితవనంలో కొత్తగాలి

ఎదురు చూసే ఆదివారం రానూ వచ్చింది. అప్పుడే మూడొంతులు అయిపోయింది. అసలు చెల్లెలు ''ఫీజు కట్టాలక్కా'' అని గోలపెట్టక పోతేనేనసలు బయలుదేరేదాన్ని కాదు. ప్రమీల దగ్గర అప్పు తీసుకొచ్చాను.

అప్పు అనుకోగానే నా గుండెల్లో దిగులు లాంటిది ప్రారంభమయింది. ప్రమీల దగ్గర అప్పులు చేయడం నాకు కొత్తేమీకాదు. అప్పు తీసుకుని మళ్ళీ వెంటనే తీర్చేసి మళ్ళీ అప్పు అంటూ బయలు దేరడం నాకలవాటు. ఎంత చిన్న మొత్తమైనాసరే అప్పు అంటే చాలు నా ప్రాణం రెపరెపలాడుతుంది. అసలు తీర్చ గలనో లేదో అన్న సమయానికి అన్న భయం. అందుకే నేను చప్పున అప్పులు చేయను. చిత్రమేమిటంటే నాన్నగారు చేసిన అప్పులు మాత్రం నేనింకా వడ్డీతోసహా కడుతూనే ఉన్నాను అటువంటప్పుడు నిజానికి అప్పంటే భయం వుండదు చాలా మందికి కాని నాదే మిటో చిత్రమైన మనస త్వం నేను తెచ్చిన చెబదుళ్ళు మాత్రం ఛస్తే బాకి పెట్టను. వెంటనే తీర్చేస్తుంటాను.

ధను ధమని ఉరమటంతో ఒక్కసారి ఉలిక్కిపడ్డాను. వీపు మీద తట్టుకుంటూ నాలో నేనే నవ్వుకున్నాను. వర్షపు ధార రోడ్డుమీద ఏటవాలుగా పడుతోంది. ఆ విసురుకి తుప్పర్లు ఎగిరివచ్చి నా చీరను ముద్దు పెట్టుకుంటున్నాయి.

నా చిన్నతనంలో వర్షంలో తెగ ఆడేదాన్ని. వర్షపు నీటిలో కాగితపు పడవలు చేసి చెల్లెళతో ఉత్సాహంగా ఆడేదాన్ని. వర్షంలో తడిసి అమ్మ చేత దెబ్బలు తినేదాన్ని. అయినా సరే నేను లెక్కచేసేదాన్ని కాదు. చిన్నప్పుడు అదో సరదా నీళ్ళలో ఆడటమంటే. పెద్దయింతర్వాత చిత్రంగా వర్షమంటే సరదా పోయి, ఒక రకమైన అయిష్టత, అసహ్యం ఏర్పడినాయి.

ఆలోచనలలో ఉన్న నేను బుర్రుమని నా ముందు స్కూటర్ ఆగటంతో ఉలిక్కి పడ్డట్టుగా చూశాను. స్కూటర్ ఆగ నప్పుడు నీళ్ళు బాగా చింది నా చీర మీద పడ్డాయి. తెల్లటి నా చీర నల్లటి బురద నీళ్ళతో అసహ్యంగా తయారయింది. నేను ఛర్రు మన్నట్టుగా చూశాను. ఆ వ్యక్తి బాగా ముద్దగా తడిసిపోయాడు. జుట్టంతా చిందర వందరగా నుదుటి మీద అలుము కుంది. జుట్టులోంచి నీళ్ళు కారుతున్నాయి. అతను చప్పున స్కూటరాపి షెల్టర్ లోకి వచ్చాడు. అతను విసురుగా చేతులూపు కుంటూ రావటంతో నీటి బిందువులు నా మొహం మీద పడ్డాయి.

''ఛట్'' అనుకుంటూ తలెత్తి విసురుగా చూడబోయాను.

''సారీ'' అతను క్షమాపణ చెప్పటాని కన్నట్టు నా వైపు తిరిగాడు. ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి. నా కళ్ళు సంభ్రమంతో వెలిగాయి. ''అరె'' నే నేదో అనబోయాను.

అతనూ నన్ను గుర్తు పట్టాడు. అతని పెదవుల పై చిరునవ్వు కదిలింది అతను చప్పున రెండు చేతులూ జోడిస్తూ—

''హల్లో మీరా! నమస్తే! బాగున్నారా?'' అన్నాడు.


నేను తల ఊపుతూ ''నమస్తే'' అన్నాను. అతన్ని చూడగానే నాలో ఉత్సాహం చోటు చేసుకుంది. సంతోషం నిండిన మొహంతో అతని వైపు చూశాను.

అతను పాంటు జేబులోంచి కర్చీఫ్ తీసుకుని, ఎడంచేత్తో మొహం మీద పడు తున్న జుట్టుని వెనక్కి తీసుకుంటూ తడిసిన మొహాన్ని తుడుచుకుంటున్నాడు.

''ప్రమీల దగ్గరకు వెళ్ళి వస్తున్నారా'' అన్నాడతను.

''అవును'' అన్నాను.

అతను చప్పున నా వైపు చూసి



"సాంప్రదాయ సిద్ధమయిన
భారతీయ ఔషధాలకి
ప్రత్యేకమయిన శక్తివుంది.
ఉదాహరణకి,
అమృతాంజన్."

ప్రకృతిలో లభించే అత్యంత శక్తివంతమయిన పది మూల ఔషధాలతో అమృతాంజన్ తయారు చేయబడుతోంది. అంటే అమృతాంజన్ చాలా శక్తివంతమయినది.

అందుచేత అమృతాంజన్ తలనొప్పులకు, జలుబులకు, వంటినొప్పులకు, బెణుకులకు శీఘ్రంగానూ, నిశ్చయంగానూ ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాదు అమృతాంజన్ సురక్షితమయిన బాధా నివారిణి.

అమృతాంజన్ :
80 సంవత్సరాలకు పైబడిన నమ్మకమైన దివ్య ఔషధము

AM-2148

అమృతాంజన్

తలనొప్పులకు .జలుబులకు. వంటినొప్పులకు .బెణుకులకు




సంతానము
గర్భాశయ వ్యాధులు
సుఖ ప్రసవము
సెక్స్ ఆంతరంగిక
సమస్యలు
మొలలు, చర్మవ్యాధులకు
అనుభవ చికిత్స.
పోస్ట్ ద్వారా చికిత్సకలదు.

సరోజ నర్సింగ్ హోమ్
(డా. ఎన్. సరోజినీదేవి - డా. వి. మధు)
(సెక్స్ స్పెషలిస్ట్స్)
హె.ఓ. శ్రీనివాసమహల్, గణపతిరావురోడ్, విజయవాడ-1
బ్రాంచి: జిన్నాటవర్, శీలంవారి వీధి, గుంటూరు-1


రిస్టువాచి
వెల రు. 12 మాత్రమే
17 జ్యూయల్స్ రిస్టువాచి, చెయిన్ సిస్టమ్‌తో 5 సం. లు గ్యారంటీతో రు. 12/ లకే లభించును. పోస్టేజి ప్యాకింగ్ రు. 7-95 అదనం.
STEEL WTCHA Co (R6)
O. P. Katri Sari (Gaya)



SHREE BAIDYANATH AYURVED BHAWAN LTD. CALCUTTA

బైద్యనాథ్
చ్యవన్‌ప్రాశ్
స్పెషల్

- శరీర కండరములను బలపరుచును. శక్తివంతముగా చేయును.
- శరీరమునకు శక్తిని పసాదించి రోగ క్షమతను కలుగచేసి, పునరుజ్జీవనము కలుగ చేయును.
- దగ్గు, జలుబు మొదలగు శ్వాసకోశ వ్యాధులనుండి కాపాడును.
- పాండు, మరియు కాల్షియం తగ్గుదలలో అత్యంత పయోజనకారిగా నుండును.
- సహజమైన వనమూలికలచే తయారు చేయబడి నందున సులభముగా జీర్ణమగును.



కుటుంబాని కంతటికీ
ఉత్తమమైన ఆయుర్వేద టానిక్

INTERMARK/CHS/197

జీవితవనంలో కొత్త గాలి

"ఈ వేళప్పుడు ప్రమిల ఇంట్లో ఉంచా" అన్నాడు. నేను ఉన్నదన్నట్టు తల ఊపాను:

అతను షర్టు గుండీలు విప్పుకుంటూ "చిత్రంగా ఉందే దానికి ఇంట్లో అసలు కాలు నిలుస్తుందా" అన్నాడు.

నాకు నవ్వు వచ్చింది. కారణమేమిటంటే ప్రమిల ఎప్పుడూ సినిమాలు, షికార్లు అంటూ చాల వరకు బయటే గడిపేస్తుంటుంది ఏ పనీ పాటా లేకపోతే షాపింగ్ అంటూ బయలుదేరి డజను గాజుల కోసం సాయంత్రం వరకూ సుల్తాన్ బజార్ అంతా తిరుగుతుంటుంది. నాకు మాత్రం దొరికే దేమిటి, ఉదయం కనుక ఫోన్ చేసి ఉండకపోతే ?

"మీరు మరీను చిత్రంగా మాట్లాడ తారు" చిరుకోపంగా అన్నాను.

అతనూ చిన్నగా నవ్వాడు. "నామటుక్కు నేను ప్రమీలను కలుద్దామని ఇంటికి వెడితే నా కసలు దొరకదు. అందుకే నేను ముందుగా ఫోన్ చేసి కనుక్కుంటాను"

నిజానికి నేను ఫోన్ చేయకుండా ఎప్పుడూ వెళ్ళను. కానీ ఎందుకో ఇప్పుడు నాకు అది అంగీకరించాలని పించటంలేదు. అందుకే అన్నాను –

"నేను ఎప్పుడు వెళ్ళినా ఇంటి దగ్గరే ఉంటుంది."

అతనికి నమ్మకం చిక్కినట్టు లేదు. ఏమోనబ్బా! అన్నట్టు చూశాడు. నేను అతని వైపే చూస్తూ నిలబడ్డాను. అతను కర్చీఫ్‌తో ఇంకా మెడ క్రింద అద్దుకుంటూ షెల్టర్ బయటికి చూస్తున్నాడు. అతని గుండెల మీద పులిగోరు వ్రేళ్ళాడుతోంది. అతను ఎందుకో చప్పున నా వైపు తిరిగాడు. ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. అతను చప్పున షర్టు గుండీలు పెట్టుకో సాగాడు. నేను సిగ్గుపడి తల తిప్పుకున్నాను. నా మొహం ఎరబడింది. అతనేమనుకుంటాడు? ఛీ! ఛీ! అతను ఆ తడి కర్చీఫ్‌నే మెడచుట్టూ కట్టుకున్నాడు. నల్లటి కాలర్ చుట్టూ తెల్లటి కర్చీఫ్ మల్లెపూల దండలా ఉంది.

నేను కొద్దిగా తల తిప్పి అతని వైపు చూశాను. అతని తెల్లని పాంటు మీద వర్షపు బిందువులు పడినాయి. నల్లటి ఫుల్ హాండ్స్ షర్టు ఇన్‌షర్ట్ చేశాడు. నడుముకి

వెడల్పాటి నల్లటి బెల్టు ఉంది. షర్టు స్లీవ్స్ పైకి లాగి ఉన్నాయి. ఎడంచేతికి మంచి రేడియం డయల్ ఇంపోర్టెడ్ వాచీ ఉంది. నేను మెల్లగా తల తిప్పుకున్నాను. నా గుండెల్లో నుండి గాఢమైన నిట్టూర్పు వెలువడింది.

వర్షం జోరు తగ్గింది. కానీ చినుకులు ఇంకా పడుతున్నాయి.

"ఏమిటి విశేషాలు" నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ అన్నాడతను.

"ఊహుఁ! ఏమీలేవు" అన్నాను.

"ఎలా ఉంది ఉద్యోగం ?"

"బోర్! ఒక్కోసారి ఉద్యోగం, గిద్యోగం మానేసి ఎక్కడికైనా పారిపోదా మనిపిస్తోంది" నేను ఎంతో నిరాశగా, నిస్పృహతో అన్నాను. నా మాటల్లో ఏ భావం ధ్వనించిందో తెలియదు కానీ అతను నా వైపు మౌనంగా చూస్తుండిపోయాడు.

నేను రోడ్డు మీదికి చూపులు సారించాను. నా మనసులో మా ఇల్లు మెదిలింది. ఇంట్లో వ్యక్తులందరూ ప్రత్యక్షమైనారు. నా మనో ఫలకం మీద రెండేళ్ళ క్రితం నాన్నగారు మరణశయ్య మీద నాకు చెప్పిన మాటలు గాఢంగా ముద్రించుకు పోయాయి

"నా తదనంతరం నువ్వు ఈ ఇంటికి చుక్కానివి కావాలమ్మా. నేను నీకు చదువు చెప్పించి పెళ్ళి ఘనంగా చేయాలని ఎన్ని కలలు కన్నానో నీకు తెలియదు. నీకు చదువయితే చెప్పించగలిగాను గాని, నీకు పెళ్ళి చేయలేకపోయాను. ఈ ఇంటికి పెద్ద దిక్కువు నువ్వే. తమ్ముడిని, చెల్లెళ్లను నువ్వే చూసుకోవాలి మీ అమ్మ జాగ్రత్త. నీకో అన్నయ్యే ఉంటే నా కింత బాధ ఉండేది కాదు. నీ మీద ఇంత బాధ్యత మోపేవాడినే కాదు."

ఆ నాటి నుండి నేను ఆ ప్రకారమే నడుచుకుంటున్నాను. హఠాత్తుగా ఆకాశం ఉరమటంతో ఉలిక్కిపడ్డాను. వర్షం తగ్గి నట్టే తగ్గి మళ్ళీ జోరున కురవసాగింది. నాకు విసుగేసింది

"ఇదేం తద్దినం బాబూ! ఈ వెధవ వర్షం ఇలా కురుస్తోంది" పైకే అనేశాను. అతను నవ్వుతూ "అప్పుడప్పుడు ప్రకృతి మన మీద తన ప్రతాపం చూపుతూ ఉంటుంది అది మనం సహనంగా భరించాలి. తప్పదు" అన్నాడు.

అతను అన్న మాటలకి నేను కూడా నవ్వాను. ఇద్దరి మధ్యా నిశ్శబ్దం రాజ్యం చేస్తోంది. రేకుల మీద పడుతున్న వర్షం ధన ధనా శబ్దం చేస్తూ చిరాకు కలిగిస్తోంది. అతను వర్షంవైపే తదేకంగా చూస్తున్నాడు.

అతన్ని నేను మొట్టమొదటి సారిగా ప్రమీల ఇంట్లో చూశాను. ప్రమీల నాకు స్కూలు నుండి, కాలేజీ వరకూ సహాధ్యాయిని. నాకు బెస్ట్ ఫ్రెండ్. నాకు 'స్నేహం' అని ఎప్పుడైనా తలుచుకున్నప్పుడు వెంటనే ప్రమీల గుర్తుకు వస్తుంది. అతను కొత్తగా ఉద్యోగంలో చేరటానికి హైద్రాబాద్ వచ్చాడట. ఓ రోజు ఆదివారం ప్రమీల ఇంటికి వెళ్ళాను. అప్పుడే హుషారుగా ఈలపాట పాడుకుంటూ లోపలికి వచ్చి నన్ను చూసి ఠక్కున ఆపేశాడు.

ప్రమీల మొదటిసారిగా అప్పుడే పరిచయం చేసింది "ఇతను మా పెద్దమ్మ కొడుకు కిరణ్. కొత్తగా ఉద్యోగంలో చేరాడు" అంటూ. ఇద్దరం పరస్పరం నమస్కారం చేసుకున్నాము. ప్రమీల వాళ్ళ అమ్మా వాళ్లకు ఒక్కత్తే కూతురు. ఇక పిల్లలు లేకపోవటం వల్ల ప్రమీలను బాగా గారాబం చేసేవారు. సెలవుల్లో మా అన్నయ్య అంటూ మద్రాస్ వెళ్ళేది. ఇతనే కామోసు అనుకున్నాను. తర్వాత ఒకటి రెండుసార్లు చూశాను. పెద్ద పరిచయం అంటూ ఏం లేదు పైగా అందరితోనూ చప్పున కల్సిపోయే మనస్తత్వం కాదు, నాది.

'ఏమండోయ్' నా చెవి పక్కన ఖయ్యిమని వినిపించేసరికి ఎగిరిపడ్డట్టు చూశాను. నా పక్క నిలబడి ఉన్నాడతను.

"ఏమిటీ! దడుచుకున్నారా! భలేవారే!" అతను కొంటెతనంగా అన్నాడు. "ఛీ! ఛీ! హఠాత్తుగా అలా అరిచే సరికి ..." నేను సిగ్గుపడి పోయాను.

అతను చేయి చాచి గాలిలో ఆడిస్తూ "వర్షం తగ్గిపోయింది, ఈ రోజు ఇంటికి వెళ్లరేమిటి" అన్నాడు.


నేను జవాబు చెప్పలేదు బస్సు వచ్చేవరకూ ఎదురుచూడాలి అతను టైమ్ చూసి "బాప్‌రే ఐదు గంటలయింది" అన్నాడు.

"మైగాడ్ ఐదు గంటలా" నేను చప్పున నా చేతికున్న వాచీ వైపు చూశాను. నిజమే. అప్పుడే చీకటి పడబోతోంది. అతను వెళ్ళి స్కూటర్ సీటు తుడిచి స్టార్టు చేశాడు. నేను బస్ కోసం చూశాను, కనుచూపు మేరలో బస్ వస్తున్న జాడలేదు.

"మీరు ఏమీ అనుకోకపోతే మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను రండి. బస్ వచ్చేసరికి ఆలస్యమయ్యేలా ఉంది" అన్నాడు.

"స్కూటర్ మీదా" నా చెయ్యి అప్రయత్నంగా గుండె మీదికి వెళ్ళింది నా జీవితంలో నేనెప్పుడు అలా వెళ్ళలేదు. అందుకనే సంకోచంగా నిలబడిపోయాను.

"ఫరవాలేదు! రండి. గంటన్నర నుండి మీరు నిలబడే ఉన్నారు కాళ్ళు నెప్పులు పెట్టటంలేదూ ?" అతను ఎంతో ఇదిగా అలా అనేసరికి అప్పుడు గాని నాకు కాళ్ళు



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!



ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ____________________
విలాసము ____________________
____________________ PIN ____________

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14-

ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్—




నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధుల నుండి విముక్తులు కండి హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు ప్రతి ఆదివారము భీమవరం పణ్యం ఖిలాడ్జి నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేద భిషక్,
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కు రోడ్డు, గుడివాడ-521301,
ఫోన్స్: 522 & 540

హెయిర్ స్టయిల్ కిటుకు నం:3



మీ జుట్టు చిందర వందరగా ఉండటం వలన మీరు మొరటుగా కనబడుతున్నారా?



జుట్టు పొట్టిగా ఉండే స్టయిలు, మీరు మరింత లక్షణంగా, ఆహ్లాదకరంగా కనబడేటట్టు తోడ్పడుతుందని బ్రిల్ క్రీమ్ భావం.


ఉంగరాల జుట్టుగల అబ్బాయిలంటే, అనేక మంది అమ్మాయిలు ఇష్టపడతారన్నమాట నిజమే అనుకోండి. కాని, ఎవ్వరూ కూడా దువ్వ కోనట్టు కనబడే ఉంగరాల జుట్టు అంటే మోజు పడరు. చుట్టూ కురచగా ట్రిమ్ చేసుకుని, పన్నటి ప్రక్క పాపిడి తీసుకోండి! అక్కరాలిగా, జీవితమంతా చిరునవ్వు పండుగా అనిపిస్తుంది!!

కష్టపడి అస్తవ్యస్తంగా ఈ కురులను, కొద్దిపాటి బ్రిల్‌క్రీమ్‌తో "మచ్చిక" చేసుకోవడం మరచి పోకండి!

ఉచితం! హెయిర్ స్టయిల్ గురించి మరిన్ని కిటుకులు తెలుసుకునేందుకు ఈ క్రింది చిన్న పుస్తకం కోసం వ్రాయండి.

"హౌ టు లుక్ స్మార్ట్ అండ్ ఫీల్ కాన్ఫిడెంట్"

దయచేసి ఈ క్రింది కూపను భర్తీచేసి, 50 పైసల స్టాంపులు జతపరిచి పోస్టు చేయండి దానితోబాటు ఏదో ఒక బ్రిల్‌క్రీమ్ సీసా మూతకు ఉండే కాగితం కూడా పంపాలి.




దయచేసి పోస్టు ద్వారా అందేందుకు 4 వారాలు వ్యవధి ఇవ్వండి.

డివిజి. హెచ్ ఎమ్ ఎమ్ లిమిటెడ్, డిపార్టుమెంట్ O—3, 1. ఐయిసింగ్ రోడ్, న్యూఢిల్లీ—110001 అన్న చిరునామాకు పోస్టు చేయండి.

పేరు ____________________
____________ చిరునామా ____________
వయసు ____________________
____

ఈ బ్రిల్‌క్రీమ్ సీసా కాగితంపరకు నేను ____________ బ్రాండ్ హెయిర్ డ్రెస్సింగ్‌ని ఉపయోగిస్తూ ఉండే వాడిని.



బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెసింగ్ రోజంతా హుందాగా కనబడేందుకు

OBM/6394/Tel.3

నెప్పులు గురుకు రాలేదు కాళ్ళు పీక్కుపోతునాయి. పోనీ స్కూటర్ మీద వెళ్ళిపోతే ఛ! ఛ! ఎవరన్నా చూస్తే లేనిపోని రాద్ధాంతం.

"నో థ్యాంక్స్! బస్‌లో వెళ్ళిపోతాను"

"మీరు మొహమాట పడుతున్నారు. ఓ చెంప చీకటి పడుతోంది రండి"

అతని చేత మరీ మరీ బ్రతిమాలించుకోవటం నాకు సిగ్గనిపించింది మెల్లగా వెళ్ళి అతని వెనుక కూర్చున్నాను. స్కూటర్ రివ్వున దూసుకుపోతోంది. నాకు ఒక్కసారి పడిపోతానేమో అని భయం వేసింది. చప్పున అతని భుజం మీద చెయ్యి వేసి గట్టిగా పట్టుకున్నాను.

అతను భుజం మీదుగా వెనక్కి తిరిగి "వెరీగుడ్" అన్నాడు.

నా మొహం ఎర్రబడింది. రోడ్డుమీద నెమ్మదిగా నడవటం లేకపోతే బస్‌లో వెళ్ళటం. ఈ రెండే నాకు అనుభవాలు. స్కూటర్ మీద ఇలా పమీల అన్నయ్య వెనక కూర్చుని వెడుతుంటే నాకు కొత్త అనుభూతి కలుగుతోంది. ఏమిటో నా గుండెల్లో చిత్రమైన స్పందన

మేము ఇంటికి వెళ్ళేసరికి చీకటి పడింది. స్కూటర్ దిగి బాగ్ సరిచేసుకున్నాను, "థ్యాంక్స్" అన్నాను.

"ఇంత మాత్రానికే" అన్నాడతను.

"మీకు చాలా శ్రమ ఇచ్చాను"

"నో! నో! మీరలా పెద్ద పెద్ద మాటలు వాడకండి" అతను పొగడ్తలు వినలేని వాడిలా మొహమాట పడి పోయాడు.

నేను చప్పున గుర్తు వచ్చిన దానిలా "లోపలికి రండి" అన్నాను.

"నో! నో! నాకు చాలా పని ఉంది. వెధవ వర్షంవల్ల ఇప్పటికే ఆలస్యమయింది" అన్నాడు.

"ప్లీజ్! ఆలస్యం కానివ్వను కాఫీ తాగి వెడుదురు గాని" ప్రాధేయ పూర్వకంగా అన్నాను. అందులో వర్షంలో బాగా తడిశారు, ఓ కప్పు కాఫీ తాగితే రిలీఫ్‌గా ఉంటుందని నా ఊహ. కానీ అతను మాత్రం ఒప్పుకో లేదు.

"నో! థ్యాంక్స్! తప్పకుండా ఇంకోసారి వస్తాను. నమస్తే! గుడ్‌నైట్" అన్నాడు స్కూటర్ రివర్స్ చేసుకుంటూ.

"అచ్చా గుడ్‌నైట్" నేను చెయ్యి ఊపాను. అతను వెళ్ళిపోయాడు

నేను స్కూటర్ వెళ్ళిన వైపే చూస్తూ ఉండి పోయాను. ఇదంతా నిజమా! కలా! అన్న సంశయంలో పడిపోయాను.

హఠాత్తుగా టప్ మని చినుకు నెత్తి మీద పడటంతో నా ఆలోచన తెగిపోయింది. వెధవ వర్షం, డర్టీ రెయిన్ విసుగ్గా తిట్టుకున్నాను. పాపం అతను తడిసిపోతాడేమో. అతను ఇంటికి వెళ్ళేవరకైనా ఈ వర్షం కురవకుండా ఉంటే బాగుండు. నేను గేటు తీసుకుని లోపలికి అడుగు పెట్టాను. నేలంతా బురదగా అసహ్యంగా ఉంది. చీర కుచ్చెళ్ళు ఎత్తి పట్టుకుని గుమ్మం ఎక్కి తలుపు తట్టాను

"ఎవరూ" లోపలి నుండి అమ్మ గొంతు సన్నగా వినబడింది.

"నేను"

"నేనంటే, పేరు లేదా" అమ్మ గొంతు గట్టిగా వినిపించింది

నేను విసుగ్గా తలుపు టక టకా శబ్దం చేశాను. ఆ సంకేతం అమ్మకు తెలుసు. నేను తప్ప అలా ఎవ్వరూ మా ఇంట్లో తలుపు కొట్టరు

"ఎవరూ" అమ్మ అడుగుల చప్పుడు.

"నేను! సంధ్యను"

2

"అక్కా"

నా చెవిలో గుస గుసగా వినిపించేసరికి నాకు మెలకువ వచ్చింది. కొద్దిగా కళ్ళు తెరిచాను. మంచం మీద నా పక్కన రెండు చేతులు అటూ ఇటూ వేసి నా మీదికి ఒంగి చూస్తున్న మీనా కనిపించింది.

"గుడ్‌మార్నింగ్ సిస్టర్" నోరు తెరిచి నవ్వుతూ చెప్పింది.

"మార్నింగ్ మై డియర్ మీనా" రెండు చేతులూ దాని నడుము చుట్టూ వేస్తూ అన్నాను.

మీనా నా గుండెల్లో ఒదిగిపోయింది. మీనా నా చివరి చెల్లెలు. చిన్నప్పటి నుండి నాకు మీనా అంటే మిగతా ఇద్దరి చెల్లెళ్ళ కన్నా చెప్పలేని ప్రేమ. మీనా అప్పటికే స్నానం చేసి స్కూల్ డ్రెస్ వేసుకుని రెడీ అయిపోయింది. ఇంత ప్రొద్దుటే నా దగ్గరికి పనిమాలా వచ్చిందంటే ఏదో కారణం తప్పకుండా ఉంటుంది. తల తిప్పి చూశాను. టైంపీస్ ఏనిమిది గంటలు చూపిస్తోంది. "మై గాడ్" నేను ఉలిక్కిపడ్డట్టయ్యాను.

"అక్కా" అని పిలిచింది మీనా.

"ఏమిటి?" అన్నాను.

"మరి ఉషక్క..." నాన్చుతూ అంది.

నేను మీనావైపే తదేకంగా చూడసాగాను. దానికి నేనెంత చనువిచ్చినా ఎందుకోగాని నేనంటే చాలా భయం. ప్రతి విషయం నానుస్తూగాని చెప్పదు.


"ఊ! ఏమంది ఉషక్క."

"మరే ఫీజు కట్టాలి! అక్కను డబ్బు లడిగిరాఅంది."

"అక్కడ నా బాగ్ ఉంది పట్టుకురా" నేను మీనామీద వేసిన చేతులు తీసేస్తూ అన్నాను. మీనా వెళ్ళి అక్కడ చిలక్కొయ్యకి తగిలించివున్న నా బాగ్ తెచ్చింది. నేను బాగ్ తెరిచి తలెత్తి మీనాని చూస్తూ,

"నువ్వెళ్ళి అక్కా వాళ్ళను పిల్చుకురా" అన్నాను.

మీనా తూనీగలా పరిగెత్తింది. కాసేపటికి బయటనుండి గుసగుసగా మాటలు వినిపించాయి.



"అక్క రమ్మంటోంది" మీనా గొంతు.

"నా చిట్టి తల్లివి కదూ నువ్వే తీసుకు రావే" ఉష గొంతు బతిమిలాడుతున్నట్టుగా ఉంది. అది ఇందాకటి నుండి బయటే తచ్చాడు తున్నట్టుంది.

"ఆహా! సంధ్యక్క నిన్నే రమ్మంటోంది" మీనా సణుగుడు.

"అబ్బా! అది నన్ను సవాలక్షా ప్రశ్నలు వేస్తుందిగానీ, పైన పది రూపాయలు చేతి ఖర్చుకు కావాలంటే ఛస్తే ఇవ్వదు" అంటోంది ఉష.

"ఉషా!" గట్టిగా పిలిచాను.

"ఓయ్" మరు క్షణం ఉష నా గదిలో ప్రత్యక్షమైంది. వెనక మీనా కూడా వచ్చింది. నేను డబ్బు లెక్క జూస్తూ,

"శశేది! ఏం చేస్తోంది" అన్నాను, మీనా మళ్ళీ బయటకి పరిగెత్తింది

"మేకప్ చేసుకుంటోంది" ఉష పైట సరి చేసుకుంటూ అంది. నేను చివ్వున తలెత్తి చూశాను వాతో అలా చెప్తే చాలా కోపం.

"అచ్ఛా" అన్నాను.

ఉష ఉలిక్కిపడి చూసింది నా వైపు. అ తర్వాతనే సర్దుకుంటూ

"శశి టాయ్‌లేట్ అవుతోంది" అంది. 'మేకప్' అనేది నాకు యిష్టంలేని పదం. ఆడవాళ్ళ అలంకరణను మేకప్ అంటే నాకు నచ్చదు. మా తమ్ముడు ఫల్గుణ ఉషని ముఖ్యంగా శశిని "మీ మేకప్‌తో సగం టైం వృధా చేస్తారు" అంటూ వాళ్ళని ఏడిపిస్తుంటాడు. మా ఉషకి ఆ పదం వచ్చేసినట్టుంది. మొహానికి పౌడరు వేసుకోవాలన్నా "మేకప్ చేసుకోవాలి" అంటుంది మన మేమన్నా స్టేజీ మీద నాటకాలాడుతున్నామా, సినిమాల్లో నటిస్తున్నామా మేకప్ చేసుకోడానికి. ఉష అలా అన్నప్పుడల్లా అందుకే నాకు చచ్చేంత కోపం వస్తుంటుంది.

ఇంతలో శశి, మీనా గదిలోకి వచ్చారు.

"గుడ్ మార్నింగ్" అంది వస్తూనే. నేను డబ్బు లెక్క పెడుతూ తల ఆడించాను.

"గుడ్ మార్నింగ్" ఉష నాలిక్కరుచు కుంటూ అంది. నేను నవ్వాను. శశి, మీనా ముందు కొచ్చి ఉష పక్కన నిలబడ్డారు.

"అచ్ఛా! శశీ..." నేను లేచి కూర్చో బోతూ ఆగిపోయాను.

నిండు రంగు చీరలో బొమ్మలా చూస్తున్న శశి పక్కనే లంగా, ఓణీ, జాకెట్టు వేసుకుని కళ్ళు విప్పార్చి చూస్తున్న ఉష, శశి కొంగు పట్టుకుని కాన్వెంట్ డ్రెస్‌లో దొంగ చూపులు చూస్తున్న మీనా!

నేను ఒక నిముషం పాటు తేరుకోలేక పోయాను. వీళ్ళంతా నా కళ్ళముందు పుట్టి పెరిగారు. శశి ఎంత ఎదిగిపోయింది. అదప్పుడే డిగ్రీ చదువుతోంది. ఉష ఇంటర్ ఫైనల్ కొచ్చేసింది. మీనా! నేను ఎత్తుకుని పెంచిన మీనా అప్పుడే టెన్త్ చదువుతోంది. "మై గాడ్" నేను పైకే అనేశాను.

"ఏంటక్కా" శశి ఆశ్చర్యంగా అంది.

"అబ్బే! ఏంలేదు ..." నేను మాట తడ బడ్డాను.

సగటు మానవుడి దీపావళి

అలనాడు నరకుడు చచ్చాడనో
శ్రీరాముడు తిరిగొచ్చాడనో
చేశారు దీపావళి.
కానీ, ఈనాడు ... ...
ధరలు తారాజువ్వల్లా
ఆకాశానికెగసి పోతుంటే
వాటితోపాటే పైకెగరలేని మనిషి;
పాలు చాలని సిసింద్రీ లా
నేలమీదనే కొట్టుమిట్టాడుతూ
ఆశలు చావక
వెలిగి ఆరి వెలిగే మతాబాలా
పేలని బాంబులాంటి అదృష్టంతో
చాలీ చాలని జీతంతో
నిముషంలో మగ్గయే మతాబులు
తేవాలో? వెళ్ళాళ్ళు ఇల్లు గడిచే
దినుసులు తేవాలో
తేలక కొట్టు మిట్టాడుతున్న
సగటు మానవుడు
ఇంకేం చేస్తాడు దీపావళి?
ఈ అధిక ధరల రాక్షసులు
చచ్చిననాడు, అక్రమాల
అసురులు అంతం అయిననాడు
అసలయిన ఆనంద దీపావళి.
అది ఎన్నడో ! ?

— వంతుల సుబ్బారావు

ఉషకి పరీక్ష ఫీజు, శశికి టరమ్ ఫీజు ఇచ్చాను. ఉష నావైపు అదేపనిగా ఏదో అడగా లన్నట్టు చూస్తోంది. శశి సంశయంగా "అక్కా బస్ పాస్‌కి..." ఆగిపోయింది.

నాకు అర్థమైంది. సమయానికి డబ్బు లేకపోతే శశి, ఉష వాళ్ళ ఫ్రెండ్స్ దగ్గర అప్పుచేసి బస్ పాస్ తీసుకున్నారట. నేను మౌనంగా డబ్బుతీసి ఇద్దరి చేతిలో పెట్టాను.

"థ్యాంక్యూ అక్కా !" ఉష విప్పారిన మొహంతో అంది. వాళ్ళిద్దరూ వెళ్ళి పోయారు. పెదవుల మీద వేలుంచుకుని మీనా నావైపే చూస్తుండంతో లేవబోయి మళ్ళీ ఆగిపోయాను.

"ఏమిటి! నీకేం కావాలి" నేనిలా అడిగి నప్పుడల్లా ఒక్క మీనాయే కాదు మాఇంట్లో అందరూ కూడా తలలు వ్రేళ్ళాడేస్తారు. నేను మీనా చుబుకాన్ని పట్టి ఎత్తుతూ—

"ఏం కావాలమ్మా" అన్నాను.

"మరే... మరి ..." మీనా కెందుకో చెప్పలేని దడ. నేనేదో కష్టపడి పోతానన్న ట్టుగా ఉంటుంది దాని ప్రవర్తన.

"చూడు ! నువ్వు చప్పున చెప్పాలి. నా కసలే ఆఫీసుకి టైమవుతోంది" ఖంగారుగా అన్నాను.

"మరి నేను కాంపోజిషన్ కొనుక్కోవాలి" నణిగినట్టుగా అంది. నేను మాట్లాడకుండా రెండు రూపాయలు తీసి దాని చేతిలో పెట్టాను. అదింకా అలానే నిలబడింది. నేను ప్రశ్నార్థకంగా చూశాను దానివైపు.

"మరి... స్కూల్ ఫీజు..." మీనా బెదురుగా ఆగిపోయింది. నేను హతాసురాలి నయ్యాను. ఎందుకంటే మీనా "పేరు తీసేస్తారక్కా" అని గోల పెడితే కదూ ప్రమీల దగ్గర అప్పు చేసింది. నేను అసలు విషయం మర్చిపోయి శశికి టరమ్ ఫీజు కట మని డబ్బు ఇచ్చేశాను. దాన్ని ఆపి నా పొయ్యేది. నేను స్కూలు ఫీజు మీనా చేతిలో పెట్టాను మాట్లాడకుండా.

"థ్యాంక్యూ అక్కా" మీనా నా బుగ్గమీద గట్టిగా ముద్దు పెట్టుకుని పారిపోయింది బయటకి.

నా గుండెల్లో నుండి గాఢంగా నిట్టూర్పు వెలువడింది. హఠాత్తుగా టైమ్ చూసి ఉలిక్కిపడ్డాను! "బాప్‌రే..." చప్పున లేచి బాత్‌రూమ్‌లోకి పరిగెత్తాను.

(ఇంకా ఉంది)



ప్రతియేటా మీకు రూ. 278 ఆదా—హాకిన్స్ ప్రెషర్ కుక్కర్‌తో ఇంధనం ఖర్చు తగ్గుతుంది



కొన్నాక ఒక్క సంవత్సరంలో హాకిన్స్ తన ధర తానే చెల్లిస్తుంది

మీకు కిరసనాయిలు సమస్య తీరిపోతుంది

కిరసనాయిలు దొరకడమూ కష్టం, దాని ధరా ఎక్కువే. అంచేత, సాధ్యమైనంత తక్కువ కిరసనాయిలుతో వంట చేయడానికి అన్ని విధాలుగానూ ప్రయత్నించాలి. ఆధునిక విజ్ఞానం దానికో మార్గం చూపిస్తోంది.

పరీక్ష కోసం, హాకిన్స్ ప్రెషర్ కుక్కర్‌తో శాస్త్రీయంగా వంటచేసి సరిపోల్చి చూడగా, దానివల్ల మామూలు పద్ధతిన వంట చేయడంలో కన్నా సగటున 53% కిరసనాయిలు తగ్గుతుందని ఋజువైంది. కారణం ఏమిటంటే, మామూలు పద్ధతిలో కన్నా హాకిన్స్‌తో అయితే వండటానికి పట్టే కాలం సగానికి పైగా తగ్గిపోతుంది. కిరసనాయిలనే కాదు–గ్యాస్, బొగ్గు, కర్ర, విద్యుచ్ఛక్తి లాంటి ఏ ఇతర ఇంధనమైనా సరే, ఇదే విధంగా ఆదా అవుతుంది.

అత్యుత్తమ పెట్టుబడి

హాకిన్స్ ఉపయోగించడం వల్ల, ఓ సగటు కుటుంబం రోజుకు అర్థ లీటరు కంటె ఎక్కువగా కిరసనాయిలు ఆదా చేసుకోవచ్చు. ఒక సంవత్సరంలో, కేవలం ఇంధనం ఖర్చులో ఆదా అయిన దానితోనే హాకిన్స్ తన ధర చెల్లించి వేస్తుంది.ఏళ్ల తరబడి మీకు ఉపయోగ పడేలా రూపొందించ బడింది హాకిన్స్. అంచేత ఇవాళ మీరు దానిమీద చేసే పెట్టుబడి అతి లాభ సాటిదన్నమాట. ఇంతకు ముందెప్పుడూ మీరు ప్రెషర్ కుక్కర్ ఉపయోగించక పోయినా జంక వలసిన పని లేదు. ప్రతీ హాకిన్స్ తోనూ, చేసిచూడబడిన 127 వంటలు గల సరళమైన సచిత్ర బోధనాత్మక పుస్తకం ఒకటి మీకు లభిస్తుంది. ఈ పుస్తకం 12 భారతీయ భాషల్లో లభిస్తోంది

నిర్వహణ ఖర్చులో ఆదా

హాకిన్స్ ఏమాత్రం ఇబ్బంది కలిగించదు. హాకిన్స్ గాస్కెట్, సేఫ్టీ వాల్వ్ మామూలు రకం ప్రెషర్ కుక్కర్లలోని వాటి కంటె ఎక్కువ కాలం మన్నుతాయి.

ప్రత్యేకమైన నమూనా కారణంగా హాకిన్స్ ప్రమాదం లేనిది.దీని మూతను తెరవాలంటే పక్కవైపు నుంచి కాక పాత్రలోపలికే దానిని దించాలి. అంచేత, లోపలి ఒత్తిడి పూర్తిగా సురక్షితమైన స్థాయికి తగ్గేవరకూ పొరపాటున కూడా మూత తెరవడానికి వీలవదు. సేఫ్టీ వాల్వ్ హేండిల్ బార్ కింద ఉండటం వల్ల అది పనిచేసినప్పుడు ప్రమాదం లేకుండా ఆవిరి కిందికి తిప్పి కొట్టబడుతుంది.

ఉచిత సర్వీసు

హాకిన్స్‌కు వ్రాత పూర్వకమైన ఐదేళ్ల హామీ ఉంది. హామీ ఉన్న విడి భాగాలన్నీ ఉచితంగా మార్చబడతాయి. హాకిన్స్ సర్వీసు ఎల్లప్పుడూ ఉచితమే. ఫ్యాక్టరీ శిక్షణ పొందిన మెకానిక్‌లు గల హాకిన్స్ అధీకృత సర్వీసు కేంద్రాలు భారత దేశంలోని 115 పట్టణాలలో ఉన్నాయి. వీటిలో సత్వరమైన, నిపుణమైన సర్వీసు లభిస్తుంది.

మీ కుటుంబ ఆరోగ్యానికి పెట్టుబడి చేయండి

మీరే తెలుసుకుంటారు, హాకిన్స్ మీ కుటుంబ ఆరోగ్యానికి కూడా పెట్టుబడే అని. ఎందుకంటే, మామూలు వంటకంటే దీని వంట మరింత ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమకూరుస్తుంది. ప్రెషర్ కుక్కర్‌తో వండితే ఆహారంలోని పోషక విలువలు–ముఖ్యంగా విటమినులు, ప్రోటీనులు–మరింత ఎక్కువగా నిలచి ఉంటాయని కేంద్ర ఆహార మరియు సాంకేతిక పరిశోధనా సంస్థ పరిశీలనల వల్ల తెలిసింది. అంతేకాదు, హాకిన్స్ మీకు మరింతగా పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తుంది కూడా, ఎందుకంటే, ఇది 122°C ఉష్ణోగ్రతలో వండటం వల్ల ఆహారంలో సూక్ష్మజీవులన్నీ నశిస్తాయి.

ఈ రోజుల్లో మీకు హాకిన్స్ ప్రెషర్ కుక్కర్ ఉండి తీరాలి. మీకు దగ్గరలోని తెలిసిన విక్రేత దగ్గరకు వెళ్లి హాకిన్స్‌ను కొనుక్కోండి, లేదా మా యీ చిరునామాకు వ్రాయండి: ప్రెషర్ కుక్కర్స్ & అప్లయన్సెస్ లిమిటెడ్, పి.బా. బాక్స్ 1542 బొంబాయి 400 001.



PCA Product

® హాకిన్స్ మరియు హాకిన్స్ యూనివర్సల్ అనేవి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కులు.


© 1980 కాపీరైట్ యొక్క రిజిస్టర్డ్ వాడకం దారులు ప్రెషర్ కుక్కర్స్ & అప్లయన్సెస్ లిమిటెడ్.

హాకిన్స్®

ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా ఏళ్ల తరబడి పనిచేసేలా రూపొందించబడిన ప్రెషర్ కుక్కర్

PCA.H7-2316 TL

ఇది ప్రశ్న – అది జవాబు



దీపావళి కథలపోటీలో బహుమతి రు. 600/- పొందిన కథ

శివయ్యగారు చెప్పటం పూరిచేసి కళ్లు మూసుకున్నారు.

చావు బ్రతుకుల సంధి సమయంలా దురూహ్యమైన నిశ్శబ్దం అలముకుంది. నేను చుట్టూ చూసేను. పాతకొంప. నిజానికది ఇల్లనటానికి వీల్లేని కొట్టడి. చూరు పెంకులు రాలిపోయినై. కప్పునిండా కంతలు. ఆ కంతలో నుంచీ ప్రవేశించిన వెలుతురు మాత్రం అక్కడక్కడా నేలమీద వలయాలు సృష్టిస్తోంది.

నిన్న రాత్రి కురిసి వెలిసిన వాన చినుకుల వలన నేలంతా చిత్తడి చిత్తడిగా వుంది. నిట్రాడి దూలానికి ఒక దీపం బుడ్డి-శివయ్య గారి జీవితాన్ని సూచిస్తూ — పొగచూరి పోయి వుంది. ఒక మూల రెండు అల్యూమినియం-గిన్నెలు, ఒక రాగి చెంబు, ఒక రాగి హరివాణం, దానిలో ఒక రాగి ఉద్ధరిణె, వీటికి ప్రక్కగా వో జాజి చెక్క పెట్టె.

దానిమీద చిరిగీ, చివికిపోయిన పుస్తకాల దొంతరలూ, వాటిల్లో నుంచీ బయటికి చొచ్చుకొస్తున్న వూడిపోయిన కాగితాలు. చూరుకు వ్రేలాడదీసిన దణ్ణెంమీద ఆరేసిన ఒక నీర్కావి పంచె. రెండు అంగవస్త్రాలు — అన్నీ మాసికలు వేసిన బతుక్కి తార్కాణాలుగా నిలిచి వున్నై.

ఆయన పడుకున్న నులక మంచం మీద వెలిసిపోయిన శాలువా పరచి వుంది. మురికి పట్టి మకిలిగా వుంది తలగడ మంచం క్రింద తల వైపు వో చిన్న మందు సీసా, నాలుగు మందు పొట్లాలూ వున్నై.

శివయ్యగారు ఈ వైపు తిరిగేరు. ఆయనకి ఎగశ్వాసగా వుంది.

వణుకుతున్న పెదవులతో మళ్లీ మాట్లాడసాగేరు. "కళ్ళు మూసుకున్నా, తెరచినా ముంపు వచ్చిన ఏరూ; తగలబడి ఆరిపోయిన ఊరూ; ఏనుగులు తొక్కేస్తున్న అంటి తోటే కనబడుతున్నయిరా రాజూ! అమ్మో! నా గుండెల మీద ఎవరో ప్రళయ తాండవం చేసేస్తున్నారు. నా నరాలన్నిటినీ గుప్పిట్లో బిగించి పిండేస్తున్నారు. నేను చచ్చిపోతున్నాను ... అబ్బా" అంటూ మూలిగేరు. రొప్పు ఎక్కువైంది

నాకు కుమ్ము పొగలో కూర్చున్నట్లయింది ఆందోళనలో పడ్డాను. ఆయన మీదికి వంగి గుండెలమీద అరచేత్తో నెమ్మదిగా నిమురసాగేను. పక్కింటి సుభద్రమ్మ లోపలికొచ్చి కూర్చుంది.

క్షణాల తర్వాత ఆయన మళ్లీ మొదలెట్టేరు. ఎండుటాకుల మీద తొండ పరిగెడుతుంటే అయ్యే ధ్వని వెలువడుతోంది —ఆయన కంఠం లోంచీ

"నేను బ్రతకను, నాకు తెలుసు. ఈ మాయదారి రోగం నా ప్రాణం తియ్యటానికే వచ్చింది. నువ్వే నన్ను రక్షించాలి. ఎలాగైనా సరే నాకు ప్రాణభిక్ష పెట్టాలి."

ఆయన కళ్ళలోకి చూసేను. వీళ్ళు పేర్కొని వున్నై. నాకు ఏమీ పాలు పోవడం

లేదు. మాటలు కూడగట్టుకుని అడిగేను, "ఆచార్యులగారిని పిలుచుకురానా ?" అని.

ఆయన తల అడ్డంగా తిపేరు. ఉస్సురన్నారు. "ఉఁహూఁ ఈ మాయదారి రోగాన్ని నయం చెయ్యడం ఆయన వల్ల కాదురా నా ప్రాణం మీద ప్రయోగం చేస్తున్నాడు ఆయన ప్రయోగాలకి బలై పోతానని నాకు భయంగా వుందిరా, నన్నెట్లాగైనా బతికించి పుణ్యం కట్టుకో."

ఆయన పరిస్థితి చూస్తుంటే నాకు మనస్సులో పునాదులు కుంగిపోతున్నట్టయింది — గుటకలు మింగుతూ అడిగేను, "పోనీ పట్నం పోదామా ? అక్కడెవరన్నా మంచి డాక్టరుకి చూపించవచ్చు"

శివయ్యగారి కళ్ళల్లో వెలుగు ప్రవేశించింది.

"అయితే నేను యిప్పుడే వస్తాను" అంటూ లేచాను

"త్వరగా వస్తావు కదూ ?" అంటూ జాలిగా నా వైపు చూశారు ఆయన. "ఊఁ" అంటూ బయటికి నడిచేను.

శివయ్యగారిలో తాటి ప్రమాణంగా పెరిగిన చావు భయాన్ని చూస్తుంటే నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. ఆయన జీవిత గమన మంతా నా కళ్ళముందు మెదిలింది.

ఇరవై ఏళ్ళ క్రిందట మా నాన్న పోయారు. అప్పటికి ఆయన వయస్సు ఏభై ఐదు. ఆయనా, శివయ్యగారూ సుమారు ఒకే వయస్సు వాళట అంటే ఆయన కిప్పుడు ఏ డెబ్భై అయిదో వుండాలి. శివయ్యగారికి మొత్తం పదకొండు మంది సంతానం కలిగేరు. అయితే, ఆయన దురదృష్టం ఏ వొక్కరీ సజీవంగా నిలుపుకోలేక పోయింది. పదిహేనేళ్ళ క్రితం భార్య కూడా పోయింది.

నడి వయస్సులో ఆయన మా వూళ్ళో వాళ్ళకి సిరిపురం బావి నుంచీ మంచినీళ్ళు తెచ్చిపోస్తూ జీవనం గడుపుకున్నారు. సిరిపురం మా వూరికి క్రోసు దూరం. మా వూళ్ళో త్రాగే నీటి ఇద్దడి జాస్తిగా వుండేది. ఇప్పుడు కొళాయిలు వచ్చినై.

వయస్సు మళ్ళిన తర్వాత శివయ్యగారు నాగేశ్వరస్వామి ఆలయంలో పురాణం చెప్పడం మొదలెట్టారు. పురాణం చెప్పేటప్పుడు ఆయన గీత నుంచీ, రామాయణ, భారత, భాగవతాల్లోనించీ, ఉపనిషత్తుల్లోనించీ, వేదాల్లోనుంచీ ఎన్నెన్నో ఉదాహరణలతో వేదాంత సారాన్ని పిండి బోధించేవారు. "శివయ్యగారి పురాణం ఈ వూరిని మరో వెయ్యేళ్ళు "గొంగళి" గానే వుంచుతుంది" అని కుర్రకారు ఈసడించుకోవడం కూడా నాకు తెలుసు

ఊళ్ళో ఏ శుభకార్యం జరిగినా, అశుభం జరిగినా ఆయనే కర్మకాండలు చేయించేవారు. గ్రామంలో ఎవరు చనిపోయినా శవవాహకుల్లో విధిగా ఆయనొకడిగా వుండేవారు. చిన్నపిల్లలు పోతే వాళ్ళని బుజాన్న వేసుకుని పోయి అంతా అయిపోయిందనిపించేవారు. ఆలా మరణానికి అతి సన్నిహితంగా మెలగి, మరణించిన వారికి విడరాని బంధువై — అంతటి అనుభవాన్ని గడించిన శివయ్యగారికి తాను చచ్చిపోతానని ఇంత భయమేమిటా? అని వితర్కంలో పడ్డాన్నేను.

అంతేకాదు, అశుభాలలో గరుడ పురాణం చెప్పేవారు. ఆయన పలకరింపుల ప్రహసనంలో తప్పనిసరిగా ఉదహరిస్తూ వుండే — 'జాతస్య మరణం ధృవమ్'— సూక్తి ఎక్కడికి పోయినట్టు? అంతటి వేదాంతాన్నీ వొంటబట్టించుకున్న శివయ్యగారికి చావు భయం!

కుదుట్లో ఎండిపోతున్న చెట్టు కొత్త కొమ్మలు వేయాలనే కోరిక ఏమిటి?

నాకు చిన్ననాటి నా మిత్రుడు సత్యం వాళ్ళ అమ్మ నిన్న సాయంత్రం అన్న మాటలు గుర్తుకొచ్చినై. "అయినా రాజా— ఆయన గురించి ఎందుకు అంత ఆదుర్దా పడతావ్? ఆయన ఎవరికోసం బతకాలి? పెళ్ళాం, పిల్లలు లేరు. తన అన్నవాళ్ళు ఒక్క నలుసు కూడా లేదు. ఊరి జనానికి బరువు తగ్గుతుంది. రోజూ ఎవరో ఒకరు విస్తరి వెయ్యాల్సిందేగా—"

ఆమె మాటలకు నా మనస్సు చివుక్కుమంది. అయినా, ఆమె అన్నదీ నిజమే. అలాంటి పరిస్థితిలో వున్న శివయ్యగారికీ చావు భయం.

డెబ్బయి ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో ఆయన ఈ మజిలీ తప్ప మరో మజిలీ ఎరుగరు. పట్నానికి పోయినా రాత్రికి ఇంటికే వచ్చేవారుట. పగలల్లా పొట్ట నాయగట్టుకుని రాత్రికి ఏ అన్నపూర్ణమ్మ ఇంటికో వెళ్ళి అరుగుమీద బైఠాయించేవారు. ఇక ఆ తల్లి పీట వేసి విస్తరి వేయాల్సిందే!

"సినిమా ఎరుగని జీవి, హోటల్ గడప తొక్కని మనిషీ—" ఈ కాలంలో ఎవరున్నారు— మా శివయ్యగారు కాక!

అసలు ఆయన అవతారమే చిత్రమైనది. మనిషి చాలా ఎత్తరి. జుట్టు ముడి, విబూది కట్లు, చెవులకి కమ్మలు, వీర్కాని పంచె కట్టు, పైనో అంగ వస్త్రం. గళం మాత్రం అనర్గళం.

నిదానంగా ఆలోచిస్తే ఆయన పురాణ ప్రభావానికంటే ఆయన వాక్చాతుర్య ప్రభావానికి లోనైన మనుషుల్లో నేనూ ఒకణ్ణని చెప్పుకోవచ్చు. అందుకే ఆయనకి సన్నిహితమైనా నమకుంటాను.

ఆయన తన చిన్ననాటి ముచ్చట్లూ, చిత్ర విచిత్రమైన అనుభవాలూ హాస్యంగా చెప్తూ వుంటే వినటానికెంతో బాగుంటుంది. ఒకసారి నాటకంలో రామనాథశాస్త్రి స్టేజి మీద రాగం తీస్తుంటే ఈయన జనంలో నుంచీ పిల్లి కూతలు వేయడం, స్టేజిమీద మరో నటుడి పంచె వూడిపోయి గలభా జరగటం వంటి విశేషాలు చెప్పేవారు.

వొకసారి పెళ్ళి వూరేగింపు పోతుంటే పల్లకీలోకి కొంటెవాడెవడో రాయి విసిరేట్ట. పెళ్ళికూతురేమో ఒకటే ఏడుపుట. పెళ్ళికొడుకు 'ఉష్, ఉష్' అంటూ ఆమెను సముదాయించాడుట. ఇది చెప్తే పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వేవారు. పిల్లలకి వరసలు పెట్టి పెళ్ళిళ్ళు చేసినట్లే గేలి చేసేవారు. చిన్న పిల్లాడిలా పసి పిల్లల్నిచనువుగా దగ్గరకు తీసి 'అంజా-లమ్మీ' అని పరాచికాలాడేవారు.

ఒకసారి రామనాథంకీ వెంకటయ్యకీ చేనిగట్లు తగాదా వచ్చింది. క్షణంలో ఊరంతా రెండు పార్టీలై పోయింది. రావి చెట్టు కింద పెద్ద గలాటా మొదలైంది. అది చినికి చినికి గాలివానైంది. కుర్రకారు పౌరుషంతో ఉడికి పోతున్నారు. మాట ఈ పెల్లి ప్రయోగించుకుంటున్నారు.

ఆ ఉద్రిక్తతలోకి అడుగు పెట్టారు శివయ్యగారు. ఇరుపక్షాల్నీ సముదాయించబోయారు. కానీ ఎవరూ వినే స్థితిలో లేరు.

వెంకటయ్య కొడుకుది మరీ దూకుడు స్వభావం. "నువ్ పక్కకి పోవయ్యా పంతులూ, నీ కెందుకీ మధ్యవర్తిత్వం" అన్నాడు.

ఎవరో ఏదో అన్నారు. తప్పుకోమంటే తప్పుకోమని శివయ్యగారి మీది కొచ్చాడు అతను.

ఈయన నిండు కుండలా నిలబడ్డారు.

శుభాకాంక్షలు

బెల్లంపల్లి, మందమర్రి ఆంధ్రపత్రిక పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు

కె. స్వతంత్రరెడ్డి, ఏజంటు, ఆంధ్రపత్రిక, బెల్లంపల్లి.

శుభాకాంక్షలు

బెల్లంపల్లి, మాదారం ఆంధ్రపత్రిక పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు

ఎ. వెంకటేశ్వర్లు, సివిల్ కాంట్రాక్టర్,

ప్రకాశ్ పౌల్ట్రి ఫారం కొత్త ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్, బెల్లంపల్లి



ఇది ప్రశ్న—అది జవాబు

"ముందు నీ తల లేచిపోతుంది జాగ్రత్త." అంటూ బెదిరించాడు అతను; వెనగ్గా గడ్డపార లేచింది.

శివయ్యగారి కంఠం ఖంగున మ్రోగింది; "ఎన్ని చావులు చూశానురా నేను, నన్ను చావు పేరు చెప్పి భయపెడదామనుకుంటున్నావా ? నే నెవరో తెలుసుగా ... శివయ్యని. చావుకీ నాకూ అవినాభావ సంబంధం వుంది. చావంటే పారిపోయే పిరికి వెధవని కాదు. రా..." అని అడుగు ముందుకు వేశారు.

అర్ధరాత్రికి గానీ ఆ తగాదా తేలేదు. శివయ్యగారి ధైర్యం మర్నాడు మా అందరికీ చర్చనీయాంశమైంది.

అలాంటి శివయ్యగారు చచ్చిపోతావని భయపడి పోతున్నారు. చిత్రంగా వుంది !

నేను ఆచార్లు గారిల్లు చేరుకున్నాను.

నే వెళ్లేసరికి ఆయన కల్వం ముందు పెట్టుకుని ఏదో మందు నూరుతున్నారు. శివయ్యగారి పరిస్థితి వివరంగా చెప్పాను

ఆచారి గారు చిత్రంగా నవ్వేరు. "మాడు రాజూ, శివయ్య వింత జీవితం గడిపేడు. నిజానికి శవ వాహకత్వం అతని వృత్తి అయి పోయింది. అతనికి చావు భయం ఏమిటి ? ఎందుకు ? ఈ దరి నుంచీ ఆ దరిదాకా ఆయన సాగించిన ప్రయాణంలో వెంట ఎవ్వరూ లేరు ఎవరికోసం— లేదా – ఎందుకోసం బతకాలిట ఆయన ? ఏమంటావ్.. ?"

నేనేమంటాను. నా ఆలోచనలకు అంతు లేకుండా వుంది. చెరువు గట్టున నిలబడి అనంత ఆకాశంలోకి చూస్తున్నట్లు వుంది. శివయ్యగారు తనను పట్నం తీసుకు వెళ్ళమంటున్నట్లు చెప్పాను.

ఆచారు గారు నర్మ గర్భంగా నవ్వేరు. "పెనం మీద వేగిన గింజను విత్తుగా నాటి మొక్కగా మార్చలేవు రాజూ. ఆయన పోతే భూదేవికి ఏం మునిగిపోతుందిటా ఇప్పుడు?" ఆయన గద్దించటం మొదలెట్టాడు

"ఆయన కాళ్లూ చేతులూ మాట వినడంలేదు. ఒళ్లు నీరు పట్టింది. నిశ్వాస చాలా ఎక్కువగా వుంది. మీరు ప్రస్తుతం ఆయన వైద్యులు గదా అని వచ్చాను. ఏదో ఒకటి చేయాలి గదా? తనను ఎలాగైనా బతికించమని ప్రాధేయపడు తున్నాడు. ఒక జీవి అలా అలమటిస్తుంటే

మనకేమీ పట్టనట్టు వదిలేయడం ఎలా ?" కొంచెం విసుగ్గానే అడిగాను

ఆయన నిట్టూర్చాడు. "శివయ్య గుండె ఉబ్బరించింది. ఎక్కడికి తీసుకు వెళితే బతుకుతాడని నాకేం నమ్మకం లేదు, ఆ తర్వాత ... నీ యిష్టం, ఎలా తోస్తే అలా చెయ్యి."

ప్రెసిడెంటు గారింటికి పరిగెత్తాను. ఆయనకు కారుంది. వెళ్ళి పరిస్థితి చెప్పాను, కారు కావాలనీ అడిగేను.

"నువ్వు నాకు కావలసిన వాడివని చెప్తున్నాను, ఆ వొంటికాయ శొంఠికొమ్ము కోసం నీ ఆత్రుత ఏమిటోయ్. అయినా, ఒకమాట అడుగుతాను చెప్పు. శివయ్య ఏ వాడన్నా ఏవరి విషయంలోనైనా పట్నం పరిగెత్తుతాడా మనాడా ? ఆలోచించు. పైగా ప్రాణం పొయ్యే జబ్బుకైనా ఆచార మందే అమృతం అని గదా ఆయన విశ్వాసం. తలనొప్పి – తన దాకా వస్తేగాని తెలీదు మరి. అయినా – ఇప్పుడాయన బతికి ఎవర్ని ఉద్ధరించాలిట. నా కారు ప్రస్తుతం నడిచే స్థితిలో లేదు. చాలా రిపేరు చేయించాలి"

నేను మరేం తర్కించకుండా వచ్చేసాను. శివయ్యగారు ఎలా వున్నారో అని కడుపులో ఆందోళన ఎక్కువైంది నాకు. ప్రెసిడెంటు గారి మేడని చుట్టి రోడ్డున రాకుండా – వాళ్ళ దొడ్లో నుంచీ మునసబుగారి నాముల దొడ్డి దాటి మా యింటికి వచ్చేశాను.

మా ఆవిడ – రమకి – పరిస్థితి చెప్పాను. అమ్మా, అన్నయ్యా ఇద్దరూ కూడా విన్నారు.

రమే అన్నది, "కారు లేకపోతే ఎడ్లబండి మీద తీసుకు వెళ్తారనుకోండి. అయినా ఆ ముసలాయన గురించి మీ ఆందోళన ఏమిటి? పోనీ, హాస్పిటల్లో చేర్చారే అనుకోండి. ఆ తర్వాత ఏంతవుతుందో ఏమిటో – డబ్బు సంగతీ చూసుకోండి. మనదేమీ వెనకా ముందూ చూసుకోనక్కర్లేని సంసారం కాదు గదా! మనకూ నలుగురు బిడ్డలున్నారు, బాధ్యత లున్నాయి. ఆ పైన మీ యిష్టం."

ఏడేడు సంద్రాల్ని – నా ముందు నిలిపి తాను లోపలికి వెళ్ళిపోయింది. మేధస్సు వాస్తవాల్ని గమనిస్తూనే వున్నా, నాలోని ఉపాధ్యాయుడి మనస్సు ఎందుకో ముందుకు పొమ్మని తొందర చేయసాగింది.

మా అన్నయ్యని రామనాథంగారిని అడిగి బండి సిద్ధం చేయించుకుని సరాసరి శివయ్య గారింటికి రమ్మని చెప్పి లేచాను రమ లోపల్నుంచీ చెప్పింది – 'అన్నం వండుతాను తిని వెళ్ళండి' అని. 'ఫర్వాలేదులే ఇంత పొద్దుటే ఏం తింటాను' అంటూ పెట్టె తెరిచి డబ్బు తీసుకుని బయటికి నడిచేను. నా వెనగ్గా మా అన్నయ్య కదిలేడు.

శివయ్యగారింటికి వచ్చేశాను. సుభద్రమ్మ బయటి గడపలోనే నిలబెట్టి కంగారు కంగారుగా చెప్పింది, "ఆయనగారికి యములోళ్ళు కనబడుతున్నారట. ఒకటే ఏడుపు. గుండెలు ఎగిరెగిరి పడుతున్నా లబోదిబోమంటున్నాడు" అని.

లోపలికి వెళ్ళాను ఆయన నా రాకని గమనించారు. "రాజా... నాకు భయంగా వుంది రాజా. నేను చావను గాక చావను. తండ్రీ నన్ను రక్షించు...రాజా – నన్ను బతికించు.."

శివయ్యగారిలోని చిన్న పిల్లవాడు చావు భయంతో కంపించి పోతున్నాడు. "ఈయనకి స్పృహ తెలీడం మనకు పెద్ద ప్రమాదంగా వుంది మాష్టారుగారూ. అసలు జబ్బుకంటే ఈ భయం జబ్బు ఆయన్ని కుంగదీస్తోంది. ప్రాణమంటే ఈయన కింత ప్రీతి ఏమిటో" అంటూ వెళ్ళిపోయింది సుభద్రమ్మ.

– మరో కొద్ది సేపటికి ఎడ్లబండి వచ్చింది. ఊళ్ళో జనమూ మరి కొంత మంది వచ్చారు. బండి జల్లలో గడ్డి పరిచి పైన శాలువా వేశాను. శివయ్యగారిని నేనూ, రామనాథమూ కలిపి బండిలో పరుండబెట్టాం. నాకు సహాయంగా రామనాథమూ బయల్దేరాడు.

బండి సాగింది – జీవితం గురించీ, జగన్నాటకం గురించీ మాట్లాడుతున్నాడు రామనాథం.

బండి డొంకన పడింది. కొన్న చేలమీద వాలిన పిట్టల గుంపుని చూస్తూ అడుగులు వేస్తున్నాను. శివయ్యగారి గురించి వెలువడిన అభిప్రాయాలు నా చెవుల్లో గింగురుమంటున్నాయి.

'ఆయన పోతే భూదేవికి ఏం మునిగి పోయిందిటా ఇప్పుడు?' – ఆచార్లు.

'ఇప్పుడాయనబతికి ఎవర్ని ఉద్ధరించాలి?' ప్రెసిడెంటు.


'ఆ ముసలాయన గురించి మీ ఆందోళన ఏమిటి?' – రమ.

'ప్రాణమంటే ఈయన కింత తీపి ఏమిటో?' – సుభద్రమ్మ

వీళ్ళందరి మాటల్ని – శివయ్యగారికున్న బతకాలనే బలీయమైన ఆశనీ తలచుకుంటుంటే ఆలోచన పీటముడి పడుతోంది.

శివయ్యగారిని హాస్పటల్లో చేర్చాము. అక్కడి డాక్టర్లు ఆయన బతికేదాకా నమ్మకం లేదన్నారు. మర్నాడు వస్తామనిచెప్పి తిరిగొచ్చేసరికి సాయంకాలమైంది. ఊరిమధ్య దిబ్బమీదికొచ్చాం. దిబ్బమీద రావి చెట్టు. పక్కగా బళ్ళ బాట నేను బండి వెనగ్గా నడుస్తున్నాను.

"చెరువులో ఎడ్లకి నీళ్ళు పెట్టుకుని ఇంటికి పోతాను నువ్వు వెళ్ళు" అన్నాడు రామనాథం. నేను 'సరే' నంటూ నిమ్మళంగా కదిలేను.



దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టు ద్వారా వరి బీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి పరలపట్టి పంప బడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A.M.) SONEPAT.131001.

వెలువడినవి


ప్రసిద్ధ నవలా రచయిత్రి ఆర్. సంధ్యాదేవి "సంసార స్వప్నం" వెల: రు.15-00

బద్దెపూడి సుధారాణి "శిశిర" వెల: రు. 12-00

తారాశంకర బెనర్జీ "మన్వంతరం" వెల: రు. 19-50

పుస్తకాల ధర M.O. పంపినవారికి 25 పైసలు పోష్టేజీకి V.P. పంపుతాము.

క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరం వీధి, విజయవాడ-2.




ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కర్నాటక మరియు గోవాలలో డీలర్ల వద్ద లభించును.

ఉత్పత్తిదారులు :

హెమ్‌సన్ ఎలెక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ (ప్రై. లిమి,

4-3-321, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్.



ఇది ప్రశ్న—అది జవాబు

కన్ను అదిరింది. ఉలిక్కిపడ్డాను, కళ్ళు నులుముకుని గబగబా అడుగులు వేశాను.

— మా ఇంటిముందు రోదనలూ, ఆక్రందనలు ! గుండెలు అదిరిపోయినై. ఒక్క ఉదుటున గాకిట్లో వాలేను.

మా అన్నయ్య మరి లేడు ! గంట క్రితం గుండె ఆగి చనిపోయాడు !

'స్వప్నే నిజాల్లో ఇది వొక నిజం' అన్న మాటని పునశ్చరణ చేసుకోసాగింది మనస్సు !

కర్మాంతరాలైనాయి. అన్నయ్య పోయిన పదమూడో రోజున —

ఆశీర్వచనాలైనాయి. పీటల మీది నుంచీ లేచాను.

"మీ అన్నయ్యని నా చేతుల మీదుగా పంపలేక పోయానే అనే నాకు బాధగా వుంది రాజా" —


శివయ్యగారి మాటలు నాకు గొలుసు కట్టు రాతలా తోచేయి. ఆయన ముఖం కేసి చూశాను. పగిలిన అద్దంలో వికారి మొహంలా వుంది అది !

శివయ్యగారు ఎవరికోసం, ఎందుకోసం బతికినట్లు ? —

అన్నయ్య ఎవరికోసం, ఎందుకోసం పోయినట్లు ? —

అప్పటి వరకూ కాలానికి కరుణ వుందో లేదో తేల్చుకోలేని నా మనస్సు — క్షణంలో పూవు కంటే తేలిగ్గా అయిపోయింది.

గుండెల్లో ఆరల్లో హో మూల చిన్న దివ్వె వెలిగింది !






ఒక ఉత్తమ డిటర్జెంట్ పౌడర్
మరియు వెల కేవలం రూ.9.50*
స్వస్తిక్
పాప్యులర్
ఆదా ఎంత ఎక్కువంటే మరి వేరే చెప్పనవసరమే లేదు!
SWASTIK
POPULAR
DETERGENT WASHING POWDER
ఒక నీలి, స్ప్రే డ్రైయిడ్ పౌడర్. బట్టలను ఉప్పు నీటిలో కూడా ఎక్కువ శుభ్రంగా, తెల్లగా ఉతుకుతుంది. అయినా వెల ఎంత తక్కువంటే మరి ఇక ఆదాయే ఆదా! దీనికి కారణం స్వస్తిక్ వారి అపూర్వమైన రిసెర్చి. దీని మూలంగానే ఇంత గొప్ప సఫలత లభించింది.
వెలలో అతి సరసం,
పనిలో గట్టి నమ్మకం
* స్థానిక పన్నులు అదనం
2.5 కిలోల పొదుపు ప్యాక్ - అంటే 1 కిలో వెల రూ.8.50
Shilpi DM 17 A/81 Tel.
స్వస్తిక్ రిసెర్చి ద్వారా వికసింప బడిన పొదుపైన మరియు క్వాలిటీ ఉత్పాదన

ప్రతి బుధవారం
ఆంధ్రపత్రిక దినపత్రికలో
"విపణి వీధి"
ప్రకటనలకాలమ్‌లో మీ వ్యాపార ప్రకటనలివ్వండి. కాలమ్ సెం.మీ. రు. 4 మాత్రమే.
వివరాలకు !
అడ్వర్టయిజుమెంటు మానేజరు,
ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

అద్భుతమైన
పండుగ సదుపాయం
ప్రిన్స్
2 బ్యాండుల
ట్రాన్సిస్టరు



ప్రపంచ ప్రఖ్యాతమైన, శక్తివంతమైన ట్రాన్సిస్టరును మీ ఇంటికి తెప్పించుకోండి. 2 సం॥ల గ్యారంటీ. ధర రు. 150/- ప్రతీ ఆర్డరుతో బాటు ఉచితంగా ఒక బహుమతి
G. I. India ( )
KRISHNA TOLA, ALIGARH.

★ వారఫలం ★

30-10-1981 శుక్రవారం మొదలు 5-11-1981 గురువారం వరకు

మేషం:— చాల సంతోషదాయకమైన వారం. శ్రద్ధాసక్తులతో కార్యక్రమాన్ని అనుసరించి, వ్యవహారం పట్ల విజయం సాధించ గలరు. రచనా విధానం, వ్యాపార కార్యక్రమం, ఉద్యోగం, వృత్తి లాభదాయకంగా పరిణమించ గలదు. స్త్రీలకు: అన్ని రంగాలలో అభివృద్ధి కరమైన వారమే.

వృషభం:— యధా ప్రకారంగా మీ కార్యక్రమం నిరాటంకంగా సాగి పోయే వారం. వృత్తిలో ఆదాయమున్నది. అభివృద్ధికి పోయే మార్గము న్నది. బంధువులు యింటికి రానున్నారు. శుభ కార్యం నిమిత్తంగా సంభాషణ సాగి పోగలదు. స్త్రీలకు: రాజకీయంలో ప్రగతి, క్రీడారంగంలో ఆదరణ, లబ్ధి కొందరకు లభించే మార్గమున్నది.

మిథునం:— కుటుంబానందం, క్రయ విక్రయాలలో లబ్ధి, భూమి కొనుగోలు చేయు మార్గం, వృత్తిలో ఆదాయం, వైద్య వృత్తిలో న్యాయవాద వృత్తిలో ప్రకాశం, రంగస్థల నటకులకు ఆదరణ లభించ గలవారంగా గ్రహించండి. స్త్రీలకు: శుభకార్యములందు ఆదరణ, అధికారుల వలన జరుగదగిన పనులు సుకరంగా సాగుతాయి.

కర్కాటకం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. అభివృద్ధి కార్యక్రమం అనుకూల దాయకంగా సాగి పోతుంది. మీతో సహకరించగల మిత్రులున్నారు. కలుపుకోండి. వ్యవహారం ఏదైన ఉంటే అనుకూల దాయకంగా సాధించుకోండి. స్త్రీలకు: వస్తు సేకరణ, నగలు కొనుగోలు చేయటం గమనింప దగిన అంశాలు.

సింహం : — సభాగౌరవం లభించ గలదు. పత్రికా ప్రకటన యందు, రచనా విధానమందు మీకు మేలు చేకూరనున్నది. తోడివారి సహకారం లభిస్తుంది. వృత్తిలో శ్రమకరమైనా మీకే లాభదాయకం. స్త్రీలకు : అధిక విద్యా యోగ్యతకు అవకాశం, దైవ కార్యాచరణమునకు అనుకూలత, స్వల్పాదాయం లభించగల మార్గము గల వారం.

కన్య:— మీ ప్రయత్నాలు కొనసాగటమేగాక నూతనోద్యోగ ప్రయత్నాలు ఫలదాయకములు కాగలవు. బంధు విరోధం రావచ్చు మిత్రుల మూలంగా యిబ్బందులు రావచ్చు. ఆదాయంలో ప్రయత్నమే మిగులుతుంది గాని ఆదాయం లభ్యం కాదు. స్త్రీలకు: వస్తు సేకరణ, వస్త్రములు కొనుట, ఉద్యోగంలో మంచి మాట వినుట సంభవం.

తుల :— రాశికి వ్యయ స్థితి యందు గల శని వలన వ్యయబాధ యింకనూ తీరలేదు. అధికారుల వలన జరుగవలసిన పనులు నెరవేరుట కష్టం. ఉద్యోగమందు ఎంతో శ్రద్ధ అవసరం. క్రయవిక్రయాదులందు లాభించే మార్గమున్నది. స్త్రీలకు. శుభకార్యాచరణకు, వృత్తిలో ప్రోత్సాహం గల్గ వారం.

వృశ్చికం— వ్యాపార లాభం, వ్యవసాయంలో అనుకూలం, ఇంట శుభకార్యాన్ని గూర్చిన చర్చలు, ఉద్యోగంలో ప్రగతి కనిపించే మార్గము కనిపించ గలదు. ప్రయత్నంగా ద్రవ్యాదాయం గల వారం. స్త్రీలకు: నూతన విషయ సేకరణ, నూతన వృత్తిలో స్వల్పాదాయం గల వారం.

ధనుస్సు :— శ్రద్ధతో కార్యాచరణ గావింప వలసిన వారం. వస్తు సేకరణకు అవకాశంగల వారం. ఉద్యోగంలో శ్రమకరమైనా మేలు చేకూర గల వారం. మీ శ్రమ ఫలింప మున్నది. ఉద్యోగస్థులకు ఒకానొక విషయమందు మేలు చేకూరనున్నది. స్త్రీలకు: ఇరుగు పొరుగు వారి గొడవలుంటాయేమో, గృహ విషయాలలో చికాకులు ఏర్పడనున్నవి. గ్రహించాలి.

మకరం:— ఆదాయమున్నది. వ్యవసాయరంగాన, రాజకీయంగా, క్రీడావనిలో, సంఘ సేవలో మీకు అనుకూలత కనిపించనున్నది. అవసరాలకు ధనం చేకూరే మార్గమున్నది. వ్యాపారంలో సర్వానుకూలత కనిపించనున్నది. స్త్రీలకు: బంధు రాక, అభ్యాగతుల నాదరింప వలసి వచ్చును. సాహిత్య కళారంగాలలో మీకు నూతనావకాశాలు లభించ గలవు.

కుంభం :— జాయింటు వ్యాపారం గాని భారీ వ్యాపారం గాని, చిత్ర నిర్మాణ వ్యాపారంగాని సుకరముగా సాగి పోగల వారం. ఉద్యోగస్థులు ఏదో మేలు పొందనున్నారని గ్రహించాలి. స్త్రీలకు: బంధు సమాగమం, అప్రయత్న ధనలబ్ధికి అవకాశం గల వారం. ఆరోగ్యలోపం లేదు.

మీనం:— అలవాటుగా చేసే పనులందు యిబ్బంది లేదు గాని, నూతన వ్యవహారలలో యిబ్బందులుండ గలవు. మీ తాలూకు వస్తువులు పోగొట్టుకుంటారేమో జాగ్రత్త ! దూర ప్రయాణాలు ఈ రాశివారికి చెప్పవలసిన ముఖ్య ఫలితం. స్త్రీలకు : కళారంగంలో ప్రగతి— ఉద్యోగంలో అభివృద్ధి కనిపించగల వారం. నూతన మిత్రులతో చేర గల వారం కూడా.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



ఈ పండక్కి టెర్లిన్, టెర్లీకాట్ పాలిస్టర్ చీరలు కట్టుకుంటే అగ్ని ప్రమాదానికి ఆగదని నేతచీర కొని తెచ్చాను!
అది పండగ స్పెషల్ స్వీటు! మా చెల్లి చేసింది! - రకరకాల వంటకాలు చేయడం దానికి సరదా!
నాన! అన్నయ్య చూడు! నా విమానాన్ని దారి మళ్లిస్తున్నాడు!
డాక్టర్ గారూ! నా ప్రాణం నరక చతుర్దశి నాడు పోకుండా చూడండి!
టపాకాయలు కొనడానికి డబ్బిస్తే, ఆ డబ్బు చప్పుడు మానేస్తా నంటున్నాడు!
ఢాం! ఢాం!! ఢాం! ఢాం!! ఢాం! ఢాం!
బాపు
నీ కథకు బహుమతి రాలేదని దిగులెందుకు? చెత్తగా వుందని నేనే పోస్టు చెయ్యలేదు!
నీతి: ఎవరు రాసిన కథను వారే పోస్టుచేయవలెను!

పెద్ద కథ

ఓ సత్యం కథ

గరికపాటి కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

అమ్మా నాన్నల ఆందోళన, పద్మ ఆవేదన, కళ్యాణి ప్రేమానురాగాలు—యివన్నీ హృదయాన్ని కదిలించేవే. కాని మనసును యెందుకు ఆకట్టుకో లేకపోతున్నయ్ ?

వాటిల్లో పరిపూర్ణత లేకనా ?

విశాల దృక్పథం కొరవడినందువా ?

తమ కోణాల మండే చూడటం వలన సర్వ సమగ్రమైన యదార్థాన్ని గ్రహించలేకనా ?

ఒకవేళ గ్రహించినా, ఆ యదార్థాన్ని తట్టుకో లేని బలహీనులు కావటంవలనా ?

ఒక బలవత్తరమైన అన్యాయాన్ని, అక్రమాన్ని యెదుర్కోవాలంటే, న్యాయానికి, ధర్మానికి కూడా అంత బలముండాలా ?

లేకపోతే కళ్యాణి అన్నట్లు బలిపశువులుగా రాలిపోవటమేనా ?

ఒకవేళ తెగించి త్యాగం చేసినా, ఆ త్యాగ స్ఫూర్తి వాళ్ళతోనే అంతరించి పోతుందా ?

ఒకవేళ అలాగే జరిగితే మనకు స్వాతంత్ర్య మెట్లావచ్చేది ?

స్వాతంత్ర్య సమరయోధులందరూ తమ జీవిత కాలంలోనే ఈ స్వాతంత్ర్య ఫలాన్ని చవిచూస్తామని కోరి కష్టాలు వరించారా ?

లేదే !

మేము కష్టాలుపడ్డా భావితరాలవారు సుఖ పడతారనే త్యాగ భావమే లేకపోతే వృద్ధాప్యంలో సైతం జైలుకెళ్ళే ప్రసక్తే ఉండేది కాదు గదా !

వాళ్ళంత సుదీర్ఘమైన పోరాటాన్ని సాగించి నపుడు వారందరినీ సరైన పథ నిర్దేశకులిని చేసిన శక్తులేమిటి ?

గాంధీజీ సత్యం—అహింసలు.

తమ హృదయాంతరాళాలలో ప్రజ్వరిల్లిన స్వాతంత్ర్య ఆర్తికి సత్యాహింసలను తోడు చేశారు. వాటిని ఆయుధాలుచేసి పోరాడారు.

స్వకీయ భౌతిక భోగాలను, సుఖ సంతోషాలను అవతల బెట్టేశారు. ప్రలోభాలను సత్యాగ్నితో కల్చేశారు

తాము నమ్మిన దానిని ఆత్మ సాక్షిగా పలికారు. ఆచరించారు.

పిరికి పందలగా యెక్కడి కక్కడ సర్దుకొని పోక యే వత్తిడులకు తలొంచక సత్యాన్ని నిర్భయంగా పలికారు. నిరాఘాటంగా ఆచరించారు.

మరి ఆ దారి ఇప్పుడెక్కడుంది ? ఆ శక్తి యెక్కడకు పోయింది ?

సర్వకాలీయం, సర్వసమగ్రమైన దానిని ఒక స్వార్థం, ఒక భయం దానిని కప్పివుస్తుందా ? కన్పించకుండా చేస్తుందా ? విన్పించకుండా అవుతుందా ?

లేదు.

ఆకాశంలో శబ్దంలా అది కన్పించదు. రాళ్ల వంటి చెవిటి వాళ్లకు అది విన్పించదు.

మనో దృక్కులకు కన్పిస్తుంది. హృదయ చకువులకు విన్పిస్తుంది.

''అమ్మా! నీకు గుర్తుందో లేదోగాని ఒకసారి నన్ను కొట్టావు. చెల్లాయిని కొట్టి, కొట్టలేదని నీ దగ్గర బుకాయించినందుకు 'అబద్ధమాడతావురా వెధవా' అంటూ చింత బరికెతో బాదావు. ఒక చిన్న తప్పిదానికే దండించిన దానివి ఈనాడిలా ఎందుకు పిరికి మందు పోస్తున్నావో అర్థం కావటం లేదు.''

శాంతమ్మకు కొడుకు పెరిగిపోయినవాడిలా కన్పించాడు నిరుత్తరురాలై—

''ఏముంది బాబు ! కడుపుతీపి.''

జరిగిన కథ - 2 పరశురామయ్యగారి పొలాన్ని హరిజనుల ఇళ్ళ స్థలాల కోసం పెట్టిన వెంకడిని ఆయన పాలేరు ఉమ్మడు కొట్టి చంపుతాడు ఈ కేసుపై వాంగ్మూలం ఇవ్వ టానికి వెంకడు అన్నకొడుకు సుగుణరావ్‌తో పాటుగా సత్యం కూడా వెళ్లాడన్న వార్త ఆ వూరిలో కలకలం రేపుతుంది రామనాథం, శాంతమ్మల కొడుకు సత్యాన్ని పరశురామయ్య తమ్ముడు రాజయ్య తన కూతురును అతనికిచ్చే ఉద్దేశ్యంతో ఎం బి బి.యస్ చదివిస్తుంటాడు. సత్యాన్ని ఆ కేసు నుండి తప్పించాలని శతవిధాలా ప్రయత్నించి విఫలులౌతారు కళ్యాణి, పద్మ.

ఆ కడుపుతీపికి తను లొంగిపోవాలా ? కళ్లారా చూసిన దానిని చూడలేదని చెప్పే పిరికివాడిని కావాలా ? పిరికితనాన్ని ముసుగేసుకొని తప్పుడు మాటలను కోర్టులో సాక్ష్యంగా చెప్పాలా ?

ఈలోగా బయటనుండి నాన్న యెవరితోటో ఘర్షణ పడుతున్నట్లు విన్పిస్తోంది

శాంతమ్మ ఆదుర్దాగా బయటికెళ్లింది

గొంతుమబట్టి నాన్నతో మాట్లాడేదెవరో సత్యం గ్రహించేశాడు.

కళ్యాణి అన్నయ్య—ప్రసాద్—కొంచెం గొంతెత్తి అరుస్తున్నాడు.

రామనాథం తగ్గి తగ్గి మాట్లాడుతున్నాడు అప్పుడప్పుడూ బతిమాలుతున్నట్లుగా కూడా విన్పిస్తోంది.

కోపాన్ని, అభిమానాన్ని దిగమింగుకుంటూ ''నా ఖర్మ బాబూ ! నా ఖర్మ. ఏ జన్మలోనో చేసుకున్నది అనుభవించివద్దూ'' అంటున్నాడు.

సత్యం స్పష్ట స్పష్టంగా ఇవన్నీ వింటూనే ఉన్నాడు.

తండ్రి మనసు యెంత గాయపడిందో, అభిమానమెంత దురపిల్లుతుందో అర్థం కాకపోలేదు

వెళ్ళి ప్రసాద్‌ను చెడామడా నాల్గు చివాట్లు పెడదామనుకున్నాడు

కాని నాన్న రెచ్చిపోతాడు

ప్రసాద్ విసుర్లు ఇంట్లోవున్న తనకేగాదు, బజారులోపోయే వాళ్లకి కూడా వినబడేలా బిగ్గరగానే అరుస్తున్నాడు

''ఆల్‌రైట్. మీరు మీ ఇష్టమొచ్చినట్లు వూరేగండి. మాకేమీ అభ్యంతరం లేదు. మేం పెట్టిన పెట్టుబడంతా వడ్డీతో సహా పారేయ్యండి పాలు తాగి రొమ్ముగుద్దే వాళ్ళను మేం నమ్మలేం.''

సత్యం బయటకొచ్చేలోపల ప్రసాద్ విసవిసా వెళ్లిపోయాడు

రామనాథంకళ్ళు క్రోధాగ్నితోభగ్గుమంటున్నయ్ కన్న కడుపుతీపే లేకపోతే అవి యెదుటున్న సత్యాన్నే దగ్ధం చేసి ఉండేవి.

శాంతమ్మ ''రారా సత్యం'' కొడుకును లోపలికి తీసుకెళ్లింది. ఇటువంటి పరిస్థితులను యెలా సేవ్ చేయాలో ఆమెకు బాగా తెల్సు

కాబోయే బంధుత్వ బాంధవ్యాలకంటే ప్రసాద్ మిత్రుడుగ సన్నిహితుడు

నేరుగా తననే వచ్చి అడగవచ్చు

తను చెప్పేది రైటనుకుంటే ఒప్పించవచ్చు

అలా అనేకసార్లుగా అనేక విషయాలమీద ఒకరికొకరు దగ్గరౌతూ వచ్చారు

మరిప్పుడిలా ప్రవర్తించాడేం ? అంటే స్వార్థం — తనదిగాని తనవాళ్లదిగాని — వచ్చేటప్పటికి మిగిలావన్నీ తరవాతవే నన్నమాట

ప్రసాద్ కూడా అంత సంకుచితంగ ఆలోచిస్తున్నాడా ?

అంత ఆలోచించే స్థితిలో కూడా లేడా ?

లేక తనే అతనిని అర్థం చేసుకోనటంలో పొరపాటుపడ్డాడా ?

మనుషులంతా యింతేనా ?

సత్యంలో ఒక రకమైన జుగుప్స, ఏవగింపు కల్గినయ్. బుర్ర వేడెక్కిపోయింది. మనసు చికాకుగా ఉంది.

అలా శివాలయం వైపు వెళ్లొస్తే బాగుండు ననుకొన్నాడు. మనసుకు కొంచెం ప్రశాంతతైనా దొరుకుతుంది.

తల్లి భోజనంచేసి వెళ్లమని పిలుస్తున్నా "ఇప్పుడే వస్తాన"ని వెళ్లిపోయాడు.

6

ఆలయంలో ఆచారిగారున్నారు.

స్తంభాన్నానుకొని, దిగాలుగా, అనంతమైన వినీలాకాశంవైపు శూన్య దృక్కులు సారిస్తున్నాడు.

ఆచారి అంతర్మధనంలోకూడా అంత వేడున్నది. అన్నీ భుగభుగలున్నయ్.

కూతురు అలా అన్యాయమైపోయిన తర్వాత అన్నీ పోగొట్టుకున్న అభాగ్యుడైపోయాడు.

భార్య పోయినా ఏకైక కూతురిమీద ఆశలన్నీ పెంచుకుంటూ వచ్చాడు.

రూపానికి తగ్గట్టు గుణ సౌందర్యం, స్నిగ్ధత్వం సంతరించుకుంటూ పెరిగింది.

ఇల్లరికపుటల్లుణ్ణి తెచ్చుకొని యింటిలో పెట్టుకొందామనుకున్నాడు.

పిల్లాపాపలతో కళకళలాడుతూ యింట్లో తిరుగాడుతుంటే మురిసిపోవాలనుకున్నాడు.

వారి చేతులమీదగానే దాటిపోదామని ఆశ పడ్డాడు.

కాని జరిగిందేమిటి ?

భగవంతుని లీలలమీద గాఢ నమ్మకం, విశ్వాసాలున్నవాడైనా – తనకు జరిగిన అన్యాయాన్ని విధి బలీయమనుకోలేక పోతున్నాడు.

ఎవరు చేసిన వాటికి, వాళ్లే కర్తృత్వం వహించి ఫలితాలననుభవిస్తారని తను యిప్పటివరకూ అందరికీ చెప్తూ వస్తున్నాడు.

తన బిడ్డ అంత ఫలిత మనుభవించటానికి అది చేసిన దుష్కృత్య మేమిటి ?

ఏమీలేదు.

అంటే తను చేయనిదానికి తాను బలైపోతే యింకా కార్య–కారణ సంబంధమేమిటి ?

తను చదివింది, చెప్పేది వట్టి మాయ. లౌకిక ప్రపంచంలో చెప్పే ఆదర్శాలు, ధర్మాలు, నీతులు ఆచరణలో కొచ్చేటప్పటికి అన్నీ ఎండమావులే. వాటినంటి పెట్టుకొని ఉంటాయనే పాపపుణ్యాలూ ఎండమావులే.

లేకపోతే ఏ ధర్మాన్నైతే నాశనం చేయాలనుకుంటావో ఆ ధర్మమే నిన్ను నాశనం చేస్తుందనే శాస్త్రం ధర్మ బద్ధంగా బ్రతుకుతున్న తన బిడ్డ పాతివ్రత్యం ఆ పరశురామయ్య కొడుకు దౌష్ట్యానికి, కామ తృష్ణకు బలైపోయిందే! మరి ఆ ధర్మం ఆ కిరాతకుణ్ణి యెందుకు నాశనం చేయదు ? వాడి ప్రాణాలను యెందుకు బలిగొనదు ?

లేదు. ధర్మం లేదు. న్యాయం లేదు నలుగురూ చెప్పేది, ఆచరించేది ధర్మం, న్యాయమనుకొన్నప్పుడు ఆ నలుగురూ నా బిడ్డకు జరిగింది అన్యాయమని, అధర్మమని యెందుకు ఎలుగెత్తి చాటరు ? దోషిని యెందుకు శిక్షించరు ?

ఊఁహూ !

శిక్షించలేరు. కనీసం పల్లెత్తు మాటనలేరు

వారి మనసులకు కళ్లేలున్నయ్ హృదయాలకు సంకెళ్ళున్నయ్.

ఇప్పుడు వూరుని పరిపాలించేది ఒక ఆటవిక న్యాయం

బలమైన జంతువుకు బలహీనమైన ప్రతి జంతువూ లోకువే

పులికి వేటాడటం న్యాయం, ధర్మం


కుందేలుకు తప్పించుకొనటమే ఉన్న హక్కు

ఆ హక్కును వినియోగించుకోలేనిది ఆహారమై పోవటమే అది దాని ఖర్మ.

ఆచారి లోలోన నిర్లిప్తంగా నవ్వుకుంటున్నా అది అప్పుడే వచ్చిన సత్యానికి విన్పించింది







"నమస్కారం ఆచారిగారూ!"

"సత్యమా! రా! బాబూ రా! ఏమిటి విశేషాలు?"

సత్యానికేం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు

ఊళ్లో ప్రస్తుతమున్న విశేషాలకు తనూ, ఆచారి అద్దాలు వంటివారే.

కాని వూళ్లో జనం తమ మనస్తత్వాల ప్రతిబింబాలను మాత్రం చూసుకోలేకపోతున్నారు.

కనీసం దానికైనా సమాధానం దొరుకుతుందని సత్యం ఆచారి దగ్గరకు వచ్చాడు. ఆచారి కెదురుగా నున్న స్తంభాని కేలాడపడి కూర్చున్నాడు.

ఆచారి మాత్రం యేదో దీర్ఘాలోచనలో మునిగి ఉన్నట్లున్నాడు. ఆ ఆలోచనకు కారణమూ తెల్సు.

"ఊళ్లో అధికారం ఒక లైసెన్సు అయింది గదూ!" ఆచారి సత్యం ముఖంలోకి సూటిగా చూస్తూ అడిగాడు.

ఆచారి కూతురుని మరవలేకపోతున్నాడు.

"అలాగే కన్పడుతోంది. ఆ లైసెన్సు కూడా విచక్షణా జ్ఞానంలేని మూర్ఖుల చేతుల్లో వుంటే యెటువంటి దారుణ ఫలితాలుంటాయో యిక్కడే తెలుస్తుంది."

"ఊరు వూరంతా కళ్లూ, నోళ్లూ మూసుకుంటే జరిగేదంతే" ఆచారి కంఠంలో నిర్లిప్తత ఉన్నది.

"అదే నా కర్థం కావటంలేదు ఆచారిగారూ! అధర్మం, అన్యాయం పరాకాష్ఠ చెందినపుడు ధర్మాన్ని సంస్థాపించినవారినిగాని, కనీసం వాటికోసం నిలబడిన వారిని మహాత్ముల కోవకు చెందిన వాళ్లనుకున్నా, అధర్మం, అన్యాయం విచ్చల విడిగా విజృంభించినపుడు తమ శక్తి మేరకైనా యెదుర్కోలేని వాళ్లని కనీసం మనుష్యులని అందామంటారా?"

"నిజమే. నీవన్నది ముమ్మాటికి నిజం. కాని నీలాగా యెందరున్నారు. ఒక ధర్మాన్ని, ఒక న్యాయాన్ని బంధువుగా భావించి, ఆత్మీయ బంధువులను—వారితో ముడిపడివున్న స్వార్థచింతనలను విడనాడి యెంతమంది ముందుకు రాగలరు? ఒకవేళ వచ్చినా, వచ్చే వత్తిడిలకు తలొగ్గి ధైర్యంగా నిలబడగల్గే మనోబలం యెంతమందికున్నది? నా అటువంటి వాడిలో ఆవేశం, ఉద్రేకం పరవళ్లు తొక్కుతున్నా అది యెవరిమీద ప్రవహించలేదు.

ఓ సత్యం కథ

నా హృదయాంతరాళాల్లోని అగ్ని జ్వాలల భుగ భుగలు నన్ను దహించి వేస్తున్నయ్యేగాని—ఇంకొకరికి వేడినిగాని వెలుగునుగాని యివ్వలేకపోతున్నాయ్."

"మీ నిస్సహాయత, నిర్లిప్తలకు కారణాలు చెప్పనే చెప్పారు. కాని అవి కార్య సాధనాలు కాలేవనుకుంటాను."

"రైటే బాబు! నీ హృదయావేశం నా కర్థం కాకపోలేదు. ఈ కట్టె కుములి, కృసించి, చివికిపోయి మట్టిలో కలిసిపోయే కంటే, ఒక ధర్మాగ్ని కాహుతై, బూడిదై పోవటమే నాకు యిష్టం. కాని నేనేమి చేయగలను. ఇంట్లో పెళ్లి వడుకునే పరిస్థితి. వంట్లోనా ఓపికలేదు. స్థాన బలంలేదు. భయం మంచుతెరలా ఆవరించుకున్నది. దానినుండి కాపాడుకోవటానికి ధనం, అధికారం స్వేట్టర్లు లేవు."

నిజమే. పరశురామయ్య పెద్దవాడు. భయం చేతనో, భక్తిచేతనో వూళ్లోవాళ్లందరి మనోకుహరాల్లో ఆయనకు పెద్ద పీఠమే ఉంది.

అలా కూర్చోపెట్టుకొన్న ప్రతిమ దైవమూ కావొచ్చు; దయ్యమూ కావొచ్చు. దానిచుట్టూ భక్తి భయం, వేడికోళ్లు, నిస్సహాయతలు.

ఆచారి వూళ్లో వాళ్లందరికంటే తెలివితేటలు గలవాడే. బుద్ధి కుశలత ఉన్నవాడే. భయం విషయం వచ్చేటప్పటికి మిగతా వారికంటే అతీతుడుగా కన్పించటం లేదు సత్యానికి.

ఇద్దరి మధ్య ఆవరించిన నిశ్శబ్దాన్ని ఆచారే మొట్టమొదట చీల్చాడు.

"సత్యం నీ ఉద్వేగం, ఆ వేగం నా కర్థం కాకపోలేదు. ఏ జాతి పక్షులు ఆ జాతి దగ్గర చేరతాయంటారే అది నిజం. ఇద్దరి మనోభావాల్లో సారూప్యమున్నది కాబట్టి నేను నిన్ను యితరులకంటే యెక్కువ అర్థం చేసుకోగలను. కడిపెడు సానుభూతి యివ్వగలను."

"కాని —"

"అదే నే చెప్పొచ్చేది. జీవితం చాలా కురచైనది. ఆ కురచను మళ్లీ కొలిమిలో పెడితే జరిగేదేదో అందరికీ తెల్సు."

"అంటే..."

"పరశురామయ్య అను లేక వెంకట్రామయ్య అను. వారి రూపాల్లోనున్న సంఘమును; వ్యవస్థ అను. పేరు యేదైనా అది కొలిమి. బ్రతుకు తెరువు తెలిసినవాళ్లు, లౌకిక జ్ఞానం కలవాళ్లు దానిచుట్టూ చేరి చక్కగా చలి కాచుకుంటారు... దానికి బొగ్గులు యెవరంటావ్?... అవి నువ్వూ.. నేనూ... మనటువంటివాళ్లూనూ"

"బొగ్గులలాగ మనుషులూ జడత్వం గలవాళ్లే నంటారా? నిర్జీవులంటారా?"

"పోనీ జీవచ్ఛవాలందాం."

సత్యానికి ఆచారిమీద కొండంత ఆశ వుండేది. వయస్సులో పెద్దవాడు. అనుభవం పరిణితి చెందినవాడు. బాగా చదువుకున్నవాడు. అంతేగాదు మనుషులనుకూడా బాగా ఆకళించుకున్నవాడనే సదభిప్రాయమున్నది.

ఆ అభిప్రాయాలను మార్చుకోవాల్సిన పని యిప్పుడు కన్పించటంలేదు.

నిజం నిప్పులాంటిదని అనేకసార్లు చెప్తూ వచ్చాడు. నిప్పు దహించేస్తుంది. పాప ప్రక్షాళనం చేస్తుంది. చెత్తాచెదారాలను కాల్చేస్తుంది.

అదే ఆచారి ఆ అగ్గిమీద నీళ్లు పోస్తాడేం?

మరైతే వేడెక్కడిది? వెలుగెక్కడిది?

ఆచారి అడిగాడు. "నీ మెడిసన్ యెంత కాలముంది?"

"రెండేళ్లు."

"ఆ తర్వాత యేం చేస్తావ్?"

"ఇంకా నిర్ణయించుకోలేదు."

"నిర్ణయించుకున్నా, నిర్ణయించుకోపోయినా ఏదో ఒకటి చెయ్యాలిగా."

"తప్పదు."

"ఔను. తప్పదు, నీకు నీవెలా వున్నా నీమీద ఆధారపడ్డ వాళ్లను గురించైనా తప్పదు...ఇంట్లో ఆర్థికంగా వెసులుబాటు ఉన్న వాళ్లయితే, సేవ లాంటి కొన్ని హాబీలను పెట్టుకోవచ్చు."


సత్యం తొక్కతొక్కిన త్రాచయ్యాడు. ఆచారి మీద గౌరవభావము అడ్డొచ్చిందిగాని ఈ పాటికి యేం చేసేవాడో!


తను సాక్ష్యం యివ్వటం యెవరికో చేస్తున్న సేవలాగాను, సేవను లక్ష్మీపుత్రుల హాబీగాను కించ పరచటం తీవ్రమైన బాధ కల్గించింది.

అందులో ఆచారి అనటం ఇముడ్చుకోలేకపోయ్యాడు.

"నా మీద మీకింత సదభిప్రాయమున్నందుకు థాంక్స్ ఆచారిగారూ! దరిద్రులు నంతగా కించ

జయసుధ సహజమైన అందాన్ని మరింత చేసేది లక్స్





సహజమైన తన చర్మ సౌందర్యానికి మెరుగులు దిద్దుకునేందుకు జయసుధ వాడేది లక్స్ మాత్రమే.

"నా చర్మ సౌందర్యాన్ని మరింత మృదువుగా, అందంగా రూపొందిస్తున్నది లక్స్" అంటుంది జయసుధ.

Jaya Sudha

శుద్ధమైన, సౌమ్యమైన లక్స్—
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

HLL 5566

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు స్పష్టంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరించబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనా విషయాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

– సం॥

ఓ సత్యం కథ

పరచటం కూడా బాగోలేదు. అది మనకు మనమే కించపరచుకొన్నట్లవుతుంది."

కటువుగా సమాధానమిచ్చి లేవబోయాడు.

తన ఉద్దేశం అదిగాకపోయినా సత్యం ఫీలింగ్సును హర్టు చేసినందుకు నొచ్చుకున్నాడు ఆచారి.

"నా ఉద్దేశం నిన్ను అవమాన పరచాలనిగాదు సత్యం. గాయత్రి సాక్షిగా, చనిపోయిన నా బిడ్డ సాక్షిగా చెప్తున్నాను."

ఈ మాటలకు సత్యం మంచులా కరిగిపోయాడు. ఆచారి సిన్సియారిటీమీద సత్యానికెంతో నమ్మకముంది.

"అబ్బెబ్బె! అంత మాటనకండి. మీరు పెద్దవారు."

ఆయన ప్రశ్నలు వేస్తూ ఏదో పాయింట్‌కి తనని డ్రైవ్ చేయబోయాడు.

తనే తొందర పడ్డాడు.

వెంటనే వెళ్లిపోతే నొచ్చుకోవచ్చని సత్యం మళ్లీ చతికిలబడ్డాడు.

ఆచారి ముఖంలో ఈసారి ఒక ప్రశాంతత చోటు చేసుకుంది.

"నేనా మాటెందుకన్నానో చెప్తాను. నీ అనుమానం నివృత్తి కూడా అవుతుంది. మనం నుసుగడ సాగించే ఈ గ్రామ వ్యవస్థ యొక్క నాగరికతను – సంస్కృతి అను యేదైనా దాని సరిహద్దులు తప్పుగా నిర్వచింపబడ్డవేమో ననిపిస్తుంది. డబ్బు, అధికారం, కీర్తి యివన్నీ కేంద్రీకరింపబడ్డచోట కొన్ని శక్తులు ఉద్భవిస్తున్నయ్. ఆ శక్తులు మిగతా విలువల నన్నింటిని శాసిస్తున్నవి. ఈ సరిహద్దు పరిధులను దాటి మనం సామాన్యంగా ముందుకు దృష్టిని సారించలేకపోతున్నాం. ఒకవేళ యీ సరిహద్దుల పరిక్రమిద్దామన్న భావావేశం మనసును హృదయాన్ని విస్తరీకరించిన, ఆ పరిధుల్లోనే గూడు కట్టుకొన్న నిమ్నశక్తులు ముందుకు పోనీయవు. ఇవన్నీ మీ నాన్నకున్న ఆర్థికమైన చిక్కులు – మీ అమ్మకున్న మమతానురాగాలు – నీ చెల్లి ప్రేమబంధం – నీ కోసం వేచి ఉన్న కళ్యాణి అంతరంగం – యీ రూపాల్లో నీకు సంకెళ్లు వేస్తున్నయ్. మనసును డోలాయమాన స్థితిలో పెడుతున్నయి. అందుకనే ఆర్థికమైన స్వాతంత్ర్య మున్నవాడు కనీసం స్వేచ్ఛను ప్రకటించుకొనటానికి అర్హుడన్నానుగాని బీదతనాన్ని వెకిలిగా చూడటంకాదు బాబూ!"

ఈసారి బాధపడటం సత్యం వంతయింది. ఆచారిని తొందరపడి తప్పుగా అర్థం చేసుకొన్నాననుకున్నాడు.

"మీరూహించినట్లు ఆ సంకెళ్లు ఉన్నవి. మానవత్వాన్ని ప్రకటించుకొనటానికి – తనకు తాను నిజాయితీగా జీవన సరళిని దిద్దుకొనటానికుండే స్వేచ్ఛకు యితర శక్తులు వేసే సంకెళ్లకంటే యెవరికివారు వేసుకొనేవే యెక్కువ?"

ఆచారి సత్యం వాదనాపటిమకు లోలోన సంతోషపడుతున్నాడు



నెల్లూరులో జరిగిన అక్కినేని నాగేశ్వరరావు జన్మదినోత్సవ సందర్భంగా సినీ సంగీత దర్శకుడు శ్రీ రంగారావుని సన్మానిస్తున్న భాస్కరరావు, వేడుక అధ్యక్షుడు శ్రీ సుందరరామిరెడ్డి, అక్కినేని ఆర్ట్స్ అధ్యక్షుడు శ్రీ సుబ్బారెడ్డి గార్లని చిత్రంలో చూడవచ్చు

కాని పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడైపోతాడేమోనని భయం

"రైటే. వ్యవస్థ యేదైనా మానవత్వ ప్రకటనకు వ్యతిరిక్తమైనది కాకూడదు. మనిషి మనిషిని చూసి భయపడకూడదు. దానిని ప్రోత్సహించనూకూడదు. కాని నీలో వున్న శక్తి, బలం వాటిని యెదుర్కోవటానికి చాలదనే నా అభిప్రాయం."

నిజమే.

ఊళ్లో చైతన్యం నిద్రపోతున్నట్లనిపిస్తోంది ఒక్కడే తనొక్కడే ఊళ్లో ఐదు వేల జనాభా గల యెడారిలో ఏకాకిగా గొంతెత్తి అరుస్తున్నట్లనిపిస్తోంది.

నలుగురూ తనవెంట తిరగటానికి తనవద్ద ఆర్థికబలమూ లేదు; అంగబలగమూ లేదు గ్రామంలో సానుభూతి ఉందనుకున్నా దానిని ఒక బలంగా తీసుకొనటానికి వీల్లేదు.

పరశురామయ్య, ఆయన కుటుంబం చేసే పనులకు వూళ్లో ఏవగింపు ఉన్నది దానికి అద్దం పట్టే ఒక ప్రతినిధి కావాలి. ఆచారి భావించినట్లు ఆ ప్రతినిధి బలమైనవాడైతే రంగం రంజుగానే ఉంటుంది.

ఆచారి తనకు మాలిన ధర్మం పనికి రాదంటున్నాడు.

చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నా లాభం ఉండదని హెచ్చరిస్తున్నాడు.

కాని ఇది సరైన మార్గమేనా?

అద్దం తనను తాను చూచుకోలేకపోవొచ్చు, అలా చూచుకోవటానికి మరొకరికి సాయపడుతోంది

తనివాడు అద్దం స్థానంలో ఉన్నాడు

ఇంతలో పక్కింటి కుర్రాడు పరుగు పరుగున వచ్చాడు.

ఇంటికి పోలీసులు వచ్చారు, నిన్ను రమ్మంటున్నారని సత్యంతో ఒగరుస్తూ చెప్పాడు.

సత్యం ఆచారి వద్ద సెలవు తీసుకొని వెళ్లాడు.


(ఇంకా వుంది)

ఉత్తమమైన
పనితనంలో
మీకు పూర్తి
సంతృప్తిని
సంతోషాన్ని
కలుగచేస్తుంది.



ECtv ఉన్నత ప్రమాణాలకు పేరు పొందింది. అధునాతనమైన ఎలక్ట్రానిక్ సాంకేతిక పరిజ్ఞానంతో ECIL వారిచే రూపొందించబడిన టి. వి. సెట్. స్వచ్ఛమైన చిత్రం, స్వచ్ఛమైన ధ్వని మీకు నిత్యం వినోదాన్ని అందించే నమ్మకమైన టి. వి. ECtv.


ASP/EC/8014



ఎలెక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
హైదరాబాద్-500 762.

ECtv-- ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీలో అగ్రగణ్యమైన సాటిలేని టి. వి.

కోరిక



దీపావళి కథల పోటీలో బహుమతి రు.600 పొందిన కథ

"ఏమండీ.... వచ్చే నెలలో మన ఎదురింటి అనసూయా వాళ్ళంతా కాశీ వెళతారట"

నెల రోజుల క్రితం మాణిక్యం అన్న మాటలు గుర్తొచ్చాయి మాధవరావుకు. అతని కళ్ళు చెమ్మగిల్లాయి.

కాశీ వెళ్ళాలన్న మాణిక్యం కోరిక ఈనాటిది కాదు గుమస్తాగా జీవితం వెళ్ళబెడుతున్న రోజుల్లో మాధవరావు జీవితంలోకి అడుగు పెట్టింది మాణిక్యం.

అప్పటి నుంచి రోజులు, నెలలు, సంవత్సరాలు కష్టమైనా, సుఖమైనా భరిస్తూ బ్రతుకు బాటలో అతనితో నడిచింది. ఇద్దరు అమ్మాయిలకు, ఇద్దరుఅబ్బాయిలకు తల్లయి వారి ఆలనా, పాలనా చూసుకుంటూ భర్తకు ఏ వేళకు ఏది కావాలో దగ్గరుండి చూస్తూ మాతృమూర్తిగ, మమతల పాలవెల్లిగ మెలిగే మాణిక్యం నాకు ఫలానిది కావాలని ఏ రోజూ అడగలేదు.

అమ్మాయిలకు పెళ్ళిళ్ళయ్యాయి.

అబ్బాయిలు చదువుకుంటున్నారు.

మనవరాళ్ళను ఎత్తుకున్న మాణిక్యానికి ఆరోజు ఎందుకో ఒక కోరిక పుట్టింది.

"ఏమండీ... మనమొకసారి కాశి వెళదామండీ" అంది మాణిక్యం భర్తతో నెమ్మదిగా.

మాధవరావు నవ్వి ఊరుకున్నాడు.

ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు తీరిక ఉండేది కాదు. అన్ని పనులూ మాణిక్యం చెయ్యవలసిందే! యంత్రంలా పనిచేస్తున్న భార్యను చూస్తుంటె జాలి కలిగేది మాధవరావుకు.

గానుగెద్దు లాంటి జీవితం. ఎప్పుడు ఆమెకు విశ్రాంతి?

ఓ పది రోజులు తీర్థయాత్రలకు తీసుకు వెళ్ళి భార్యకు అన్నీ చూపించాలని ఉండేది మాధవరావుకు. కానీ ఏదో ఒక ఖర్చు అడ్డుపడి భార్య కోరిక తీర్చలేక పోయేవాడు.

ఆ వీధిలోని వారెవరైన యాత్రలకు వెళుతున్నామని చెప్పితే మాణిక్యం ధనమో, పణమో ఇచ్చి దేవుడి కివ్వమనేది. వారు తిరిగి రాగానే ఆ క్షేత్రాల గొప్పదనాన్ని చెబుతుంటె విని తన్మయత్వం చెందేది. వాళ్ళిచ్చిన ప్రసాదాన్ని ఇంట్లో అందరికీ ఇచ్చేది.

''మాణిక్యం ... పెద్ద కోడలు రాగానే బాధ్యతలన్నీ అప్పజెప్పి అప్పుడు మనం కాశీ వెళదాం''.

అనేవాడు మాధవరావు.

ఆ మాటకే పొంగిపోయేది మాణిక్యం.

పెద్దకొడుకు సత్యం ఉద్యోగస్థుడవడం, మాధవరావు ఉద్యోగంలోంచి రిటైరవడం ఒకేసారి జరిగాయి. అప్పటి నుంచి ఆదాయం తగ్గడం...ఖర్చులు పెరగడం. పెన్షను డబ్బు అమ్మాయిల పెళ్ళిళ్ళకు చేసిన అప్పు తీర్చడానికి సరిపోయింది.

సత్యానికి పెళ్ళి చేస్తే కోడలొస్తుంది. అప్పుడు ఎంచక్కా యాత్రలకు వెళ్ళవచ్చునని మాణిక్యం ఆశ. కొడుకు పెళ్ళి కోసం భర్తను తొందరపెట్టేది.

''ఏమండీ ... అబ్బాయికి కనీసం ఐదు వేలైనా కట్నం వచ్చే సంబంధం చూడండీ. పెళ్ళి ఖర్చులకు పోగా ఒక వెయ్యి రూపాయలైనా మిగులుతాయి.'' అంది మాణిక్యం.

''అప్పుడు అప్పు చెయ్యకుండా మనం కాశీ వెళ్ళి రావచ్చు...అంతేనా''

మాధవరావు అలా అనగానే తలదించుకుంది మాణిక్యం.

''మాణిక్యం ..మన కింకా చాలా బాధ్యతలున్నాయి. పెద్దోడు ఒకింటి వాడవగానే సరిపోయిందా! చిన్నోడి చదువు పూర్తిచేయాలి వాడికో దారి చూపించాలి''

భర్త మాటలకు మరిక ఏదీ అడగలేకపోయింది మాణిక్యం.

కాపురానికి వచ్చిన కొద్ది రోజుల్లోనే భర్త మనసును చదవగలిగింది. కన్నందుకు పిల్లలందరినీ సమానంగా చూడాలి. పిల్లలు మన స్తత్వాల కనుగుణంగా వారిని తీర్చిదిద్దాలి. వారికో దారి చూపించాలి. అప్పుడే తండ్రిగ బాధ్యతలను నెరవేర్చిన వాడవుతాడు. ఇదీ భర్త సిద్ధాంతం. అందుకే ఏ విషయంలోనూ భర్తను నొప్పించడం గాని, మాట విసరడం గాని చేసేది కాదు. భర్తను అనుసరించేది.

కానీ...కాశీ వెళ్ళాలన్న కోరిక కలిగింది.

పరిస్థితులు అన్నీ చూస్తున్న మాణిక్యం అడిగి భర్తను బాధపెడుతున్నానని మనసులో అనిపించినప్పుడు మాత్రం, మరోసారి ఆ ప్రసక్తి భర్త దగ్గర తెచ్చేది కాదు—

మాణిక్యం అలా ఆలోచిస్తుంటె మాధవరావు భార్య గురించి ప్రతిసారి మనసులో అనుకునేవాడు.

ఎప్పుడూ పిల్లల గురించే గాని తన గురించి ఒక్కసారైనా ఫలానిది కావాలి అడగడం అతనెప్పుడూ వినలేదు. పిల్లలు చిన్నప్పుడు కొంత డబ్బు ఆమెకిచ్చి ''మాణిక్యం ...నువ్వొక మంచిచీర కొనుక్కో'' అనేవాడు.

''మంచి చీరకు అంత డబ్బు ఎందుకు వృధా చెయ్యడం. ఒక సాదాచీర కొనుక్కుని మిగిలిన డబ్బులు పిల్లలకు బట్టలు తియ్యవచ్చు'' అనేది.

అటువంటి భార్య కోరిన ఒకే ఒక కోరిక తీర్చలేక పోతున్నాడు తను. తన అసమర్థత మీద తనకే అసహ్యం వేస్తుందప్పుడప్పుడు.

మాధవరావు మంచి సంబంధం చూసి సత్యానికి పెళ్ళి చేసాడు.

కమల కోడలుగా వచ్చింది.

కాశీ యాత్ర గురించి మరోసారి భర్త చెవిలో ఊదింది.

అయితే అప్పటికే కొడుకు, కోడలు హనీమూన్ వెళ్ళడానికి నిర్ణయించుకున్నారు.

''నాన్నగారూ... మరోలా భావించవద్దు. మీరు ఏమీ అనుకోకనే మేమిద్దరం ఓ వారం రోజులు అలా తిరిగి రావాలనుకున్నాం. డబ్బు గురించి ఇబ్బంది లేదు. కట్నంలో కొంత మిగిలింది. అదే తీసుకుని వెళతాం''

సత్యం అలా అనగానే మరి మాట్లాడలేదు మాధవరావు.

మాణిక్యం ఆశ నిరాశయ్యింది.

అయినా బయటకు వ్యక్తం చెయ్యలేక పోయింది.

''పోనీలెండి...కొత్తగా పెళ్ళైన వాళ్ళు సంబరపడుతున్నారు.'' అంది.

కొడుకును, కోడలును సంతోషంతో సాగనంపింది.

వారం రోజులు అలా అలా తిరిగి వచ్చిన కొడుకు, కోడలును దగ్గర కూర్చోబెట్టుకుని చూసిన ప్రదేశాల గురించి చెప్పమంది.కోడలు అన్నీ చెబుతుంటె మాణిక్యం గుండెల్లో మళ్ళీ కోరిక మొలకెత్తడం ప్రారంభించింది.

పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు కదా !

పెద్దమ్మాయి, చిన్నమ్మాయి మళ్ళీ పురుళ్ళు పోసుకోడానికి రావడంతో ఖర్చులు పెరిగాయి. మాధవరావుకు వస్తున్న పింఛను, సత్యం జీతం పోగా ఇంకా అప్పు చేయవలసి వస్తోంది.

ఇద్దరమ్మాయిలకు పురుళ్ళుపోసి, పిల్లలకు బరసాల చేయించి అత్తారిళ్ళకు పంపేసరికి అప్పుల్లో మునిగిపోయాడు మాధవరావు. సత్యం కూడా అప్పుచెయ్యక తప్పలేదు.

ఏం చెయ్యాలో తోచని పరిస్థితి.

రోజులు పరిగెడుతున్నాయి.

కొడుకు తండ్రయ్యాడు.

మనవడిని ఎత్తుకుని మురిసిపోయింది మాణిక్యం.

''ఏమండీ ... మనవరాళ్ళను, మనవడిని చూసాం. బ్రతుకుతామో, లేదో...కాశీ వెళదామండీ.'' అంది మాణిక్యం.

మాధవరావు ఏం చెప్పలేక పోయాడు.

అమ్మ కోరికను చాలా సార్లు విన్న సత్యం అమ్మను,నాన్నను కాశీ పంపించాలనుకున్నాడు. అయితే కాశీ ప్రయాణం అంటే మాటలా! మరేవి చూడకుండా ఒక్క కాశీ ఇద్దరు మనుష్యులు వెళ్ళి రావాలంటే కనీసం వెయ్యి రూపాయలైనా కావాలి...ఎలా...?

ఆఫీసులో ఐదువందలరూపాయలకు లోన్ పెట్టి వచ్చిన డబ్బును తండ్రి చేతికిచ్చాడు.

''నాన్నగారూ ... మీదగ్గర ఈ ఐదు వందలూ ఉంచండి. ఓ వారంలో మరికొంత సొమ్మును చూసిస్తాను. అమ్మను కాశీ తీసుకు వెళ్ళి చూపించండి.''

మాణిక్యం పొంగిపోయింది.

ప్రక్కింటి వాళ్ళతో, ఎదురింటి వాళ్ళతో చెప్పేసింది కొడుకు కాశీ పంపిస్తున్నాడని.

కానీ మాణిక్యం కోరిక కోరికగానే మిగిలిపోయేలా ఉంది.

బి.ఎస్‌సి., ఫైనలియర్ చదువుతున్న రెండో కొడుకు ఆరోజు అన్నయ్య దగ్గరకొచ్చి అసలు విషయం చెప్పాడు, జూలాజికల్ టూర్ వెళ్ళాలని. టూరు వెళ్ళకపోతే పరీక్షల్లో కూర్చోపెట్టరని మరీ చెప్పాడు.

సత్యం ఆలోచనల్లో పడ్డాడు

తండ్రికిచ్చిన డబ్బు ఎలా అడగాలి?

కాశీ వెళుతున్నామని పొంగిపోతున్న అమ్మ ఆనందాన్ని ఎలా ఆపగలడు ?

మళ్ళీ అప్పు...ఎలా...

అంతా చూస్తున్న మాణిక్యం భర్త దగ్గరనుండి డబ్బు తీసుకుని కొడుక్కిచ్చింది.

''ఒరేయ్ సత్యం...ఈ డబ్బిచ్చి తమ్ముడును టూరుకు పంపరా. మేము ఈవేళ కాకపోతే రేపు వెళతాం. వాడు వెళ్ళకపోతే పరీక్షలకు కూర్చోపెట్టరు. వాడి భవిష్యత్తు ముందా? మా యాత్రలు ముందా?''

అంది మాణిక్యం.

సత్యం అమ్మ కళ్ళల్లోకి చూడలేక పోయాడు.

మాధవరావు నిట్టూర్పు విడిచాడు.

• • •

తెరలు తెరలుగా వస్తున్న మాణిక్యం దగ్గుకు ప్రక్కన కూర్చున్న మాధవరావు గతంలోంచి వాస్తవానికొచ్చాడు.

నెల రోజుల నుండి జబ్బుతో చిక్కి మంచం మీదున్న భార్య వైపు చూసాడు. అప్రయత్నంగా కంటనీరు నిలిచింది మాధవ రావుకు. ఎన్ని మందులు వాడినా ఏ రోజు కారోజు మాణిక్యం పరిస్థితి క్షీణిస్తోందే కాని తేరుకోవడం లేదు.

ఇక బ్రతకడం కష్టమని డాక్టరు చెప్పే సరికి మాధవరావు పిచ్చెక్కిన వాడిలా తయా రయ్యాడు.

కంటనీరులో బేలగ చూస్తున్న భర్తను చూసి మాణిక్యం మృత్యువు వాకిట నిలబడి చిన్నగా నవ్వింది. ఆ సమయంలో ఆ నవ్వు లోని ఆంతర్యం ఎవరికీ అర్థం కాలేదు.

"నాకేమీ జరగలేదు. మీరెందుకు బాధ పడతారు"

ఆ నవ్వులో మిళితమైయున్న భావాన్ని నలభై ఏళ్ళు ఆమెతో జీవితం పంచుకున్న మాధవరావు గ్రహించగలిగాడు.

అంత బాధలో మాణిక్యం అన్న మాటలు

కోరిక

మాధవరావు గుండెలో వేయి ఫిరంగుల మోత మోయించాయి.

"వాళ్ళు కాశీ వెళుతున్నారా"

మాధవరావు భార్య కళ్ళల్లోకి చూసాడు.

"మాణిక్యం... నన్ను క్షమించు. ఇల్లు, పిల్లలు తప్ప మరో ప్రపంచాన్ని నీకు చూపించ లేకపోయాను. కష్టాలలోని బాధను చూపించ గలిగాను గాని సుఖంలోని ఆనందాన్ని ఇవ్వలేక పోయాను. నీకు జబ్బు నయమవుతుంది. అప్పుడు నిన్ను కాశీ తీసుకువెళతాను."

మాధవరావు హృదయం ఆవేదనతో నిండి పోయింది.

అతని గుండె లోతుల్లోంచి వచ్చిన మాటలవి.

అయితే అవి నిజాలా... నచ్చినిజాలు..

ఆమెపై గల ప్రేమకు ప్రతిబింబాలు...

కానీ... వాటిని వాస్తవం చెయ్యగల స్థితి దాటిపోయింది.

క్షణాలను లెక్కిస్తున్న ఆమెకు ఆ క్షణంలో ప్రపంచం అతని చేతిలో ఉంటె అంతా చూపించెయ్యగలడు.

కానీ... అది సాధ్యమా... మానవుడు... అందులో మధ్య తరగతి మానవమాత్రుడు.

స్థితి

ఊపిరిలో

ఊహలలో

ఉదయంలో

హృదయంలో

కది దిలే రగిలే

పగిలే నీ వెవరవు ?

నేనే నువ్వయితే

మాట లెందుకు ?

కాకుంటే – మౌనమెందుకు ? –

— కేఎస్వీ

భర్త చేతులను తన చేతుల్లోకి తీసుకుని కళ్ళ కద్దుకుంది.

కన్నీటితో అతని చేతులు తడిసాయి.

"నాకే యాత్రలు వద్దండీ. ఇన్నాళ్ళూ పిచ్చి కోరికతో మిమ్మల్ని బాధ పెట్టాను. నన్ను మీరే క్షమించాలి. మీ చేతిలోనే నా చివరి యాత్ర సాగిపోవాలి అదే నాకు కావాలి."

మాణిక్యం నోట్లోంచి కష్టంగా వచ్చాయా మాటల

అందరివైపు చూసింది నెమ్మదిగా.

అంతే... ఆమెలో మార్పులు.

అంతా చూస్తున్న కొడుకులు, కూతుర్లు, కోడలు దుఃఖాన్ని ఆపుకోలేకపోయారు

నలభై ఏళ్ళు భర్త నీడలో నీడగ మెదిలిన మాణిక్యం అతని నీడలో నీడగ నిశ్చలంగా ఉండిపోయింది.


చలనంలేని ఆ నీడ మాధవరావు గుండెల్లో జాడగ మిగిలిపోయింది.

* * *

మాణిక్యం పోయిన మూడోరోజునే చిన్న చేతిసంచి పట్టుకుని ఎక్కడికో బయలు దేరుతున్న మాధవరావును వింతగా చూసారు ఇంట్లో అందరూ. మూడ్రోజులు నుండి ఎవరు ఎంత బ్రతిమాలినా నోట్లో ఏమీ వెయ్యని తండ్రి అలా హఠాత్తుగ ప్రయాణ మవుతుంటె సత్యానికి భయమేసింది.

"నాన్నగారూ...ఈ సమయంలో మీరు."

సత్యం మాటలు పూర్తికాక ముందే



మాధవరావు విప్పగా నవ్వి కొడుకువైపు చూసాడు.

"సత్యం ... వంభై ఏళ్ళు నాతో సంసారం చేసి నన్నే సర్వస్వమనుకున్న మీ అమ్మకు కష్టాన్ని తప్ప సుఖాన్ని ఇవ్వలేకపోయాను. బ్రతికుండగ ఏ కోరికా తీర్చలేకపోయాను. చనిపోయిన మీ అమ్మకు భర్తగా నేనొక మంచి పని చెయ్యాలనుకుంటున్నాను. ఆ విధంగానైనా స్వర్గంలోనున్న మీ అమ్మ నన్ను క్షమిస్తుంది. బ్రతికుండగా తీర్చలేని ఆమె కోరిక చనిపోయిన తరువాత ఎందుకు నెరవేరుస్తున్నాను?...నా స్వార్థం కోసం ... నా స్వార్థం ఏమిటో తెలుసా ...' మళ్ళీ జన్మ ఉంటే మీ అమ్మే నాకు భార్య కావాలి.

నాతో ఉన్నంత కాలం ఆమె కోరిక తీర్చలేని నా అసమర్థతను ఏనాడూ వేలెత్తి చూపించలేదు. నేనంటె అంత ప్రేమ మీ అమ్మకు. ఇప్పుడు కూడా ఆ కోరిక నెరవేర్చకపోతే నా మాణిక్యం నన్ను క్షమించదు."

అతని మాటలు ఎవరికీ అర్థంకాలేదు.

"మామయ్యగారూ ... మీరేం చెబుతున్నారో మాకెవరికి అర్థమవడం లేదు. అత్తగారు పోయిన దుఃఖంలోంచీ ఇంకెవరూ తేరుకోలేదు. ఇప్పుడు మీరు కూడా దూరమై మమ్మల్ని బాధ పెట్టకండి" అంది కమల కన్నీటితో.

అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి మాధవరావుకు.

"కమలా ... కూతురులాంటి నిన్ను, కూతుళ్ళను, కొడుకులను, అల్లుళ్ళను,

హృది దీపాలు వెలగనీ!

నరకాసురుల వారి తల తెగి
ధరణిపై దొర్లిపడిన వేళ
రక్కసి రక్తం చిందింది — అది జగతి
పక్కలోపడి తడిసిందీ నేల.
అందుండి ఆవిర్భవించెనట — క
బంధ హస్త శత సహస్రమ్ము,
దౌర్జన్యం — హింస నల్లబజారు;
గర్జిస్తున్నాయి నేటికవి నిజమ్ము,
లేకుంటే —
బుద్ధుడు పుట్టిన భూమిపై — అటు
గద్దెల కోసం హింసాకాండలా!
గాంధీ పుట్టిన నేలపై — ఇటు
సామాన్యుడికి దిన దిన గండాలా!
కబంధ హస్తాల తెగ్రదెంచ — శ్రీ
కృష్ణులై రథమెక్కండి నేడు.
గుడిసె వాసులకు గూడ — అందరూ'
కడగి, దీపావళి నందించండీ నాడు.
సమస్యల నరకాసురుని తల నరకండి
సామాన్యుని హృది దీపాలు వెల్గగా!
దీపావళి నిండుగా మనసుల్లో — ఆనంద
దీపాల స్థావరం కావాలి శాశ్వతంగా!

కాణిపాకం లింగన్న

కోరిక

మనవరాళ్ళను, మనవడిని చూసి మురిసిపోయింది మీ అత్త. ఏ లోటు కలగలేదు. కానీ ఏనాడూ ఏదీ కోరని నా మాణిక్యం కోరిన ఒక కోరికను నేను తీర్చలేకపోయాను. అందుకే ఈ రోజు నెరవేర్చాలనుకున్నాను ఎవరినీ బాధ పెట్టాలని కాదు... నా తృప్తి కోసం."

"అయితే... మీరు"

"సత్యం... ఈ రోజు నేను కాశీ వెళుతున్నాను. నేను ఒక్కడినే కాదు... నా మాణిక్యాన్ని కూడా తీసుకెళుతున్నాను."

అని సంచిలోంచి చిన్న మూట తీసి చూపించాడు.

అందరూ కొయ్యబారిపోయారు.

మాణిక్యం అస్థికలవి.

"నాన్నగారూ!"

సత్యం తండ్రి కాళ్ళమీద పడ్డాడు.

కొడుకును హృదయానికి హత్తుకున్నాడు


"నాన్నగారూ... అమ్మ కోరిక తీరకపోవడానికి నాకూ కొంత భాగం ఉంది. మిమ్మల్ని ఈసారి ఎంత డబ్బు అయినా సరే, ఎవరి కాళ్ళైనా పట్టుకుని తెచ్చి పంపిస్తాను ఈ ఒక్కసారి మన్నించండి."

"వద్దు సత్యం... అప్పు చెయ్యవలసిన అవసరం లేదు. మీ అమ్మే దారి చూపించింది. పునిస్త్రీగ వెళ్ళిపోతూ నలభై ఏళ్ళ క్రితం నేను కట్టిన మంగళసూత్రం, తాడు ఈరోజు నాకిచ్చి వెళ్ళిపోయింది మీ అమ్మ. ఇప్పుడు దానిని మీ కెవరికి చెప్పకుండా అమ్మేసి ఆ డబ్బుతో కాశీ వెళుతున్నాను. నేను చేసిన ఈ దౌర్భాగ్యపు పనికి మీరు నన్ను హేళన చెయ్యవచ్చు. కానీ నా మాణిక్యం నన్ను సమర్థిస్తుంది.

ఆమె కోరిక ఆమె సంపదతోనే తీరుస్తున్నాను.

నన్ను నా మాణిక్యం క్షమిస్తే కాశీలో మేమిద్దరం కలుసుకుంటాం."

అని అందరినీ చివరిసారిగ తృప్తిగ చూపి అందరూ కన్నీళ్ళతో చూస్తుండగా సంచి చేతపట్టుకుని ఇంట్లోంచి బయటకు వచ్చాడు మాధవరావు. ★





ఇండెంటింగ్ ఏజెంట్లు: ● (ఆంధ్రప్రదేశ్-ఉత్తరం) బాలాజీ టెక్స్‌టైల్ ఏజెన్సీస్, 3-4-394, టుబాకో బజార్, సికింద్రాబాద్-3. ● (ఆంధ్రప్రదేశ్-కోస్తల్) సంగం టెక్స్‌టైల్ ఏజెన్సీస్, 230, మొదటి అంతస్తు, డి.వి. రోడ్, ఆర్.ఎస్. పురం, కోయంబత్తూరు-2. ఎన్.టి.సి. దుస్తులు అన్ని ఎన్.టి.సి. షోరూములలోను లభ్యమగును.

1950 కి ముందుగా మీరు జన్మించినట్లైతే ఈ ప్రకటన పూర్తిగా చదవండి.



10 కి 9 మంది ప్రజలకి 30 ఏళ్ళకి పైబడ్డ వారికి జుట్టు వూడటం సంభవిస్తుంది...మరి ఇది వారికి తెలియదు!

ఆ 9 మందిలో మీరు ఒక్కరైతే ప్యూర్ సిల్విక్రిన్ వాడటం నేడే ప్రారంభించండి.

మీ దువ్వెనతో మీ జుట్టును గట్టిగా దువ్వండి. మీ దువ్వెన మీదకి వెంట్రుకలు వచ్చినట్టయితే ఆనవాలు మీ జుట్టు వూడిపోతుందన్నమాట. మీరు వెంటనే—అంటే యిప్పుడే చర్య తీసుకోవాలి. లేకపోతే మీ జుట్టు పల్చనైపోయినట్టు మీకు అద్దంలో స్పష్టంగా కన్పించటం ప్రారంభిస్తుంది. ముఖ్యమైన ఎమినో ఏసిడ్‌లు జుట్టుకి సహజమైన ఆహారం. అవి కొరతైతే, జుట్టుపల్చబడిపోయి ఆరోగ్యం కోల్పోతుంది. వాటి కొరతని తొలగించక పోయినట్టయితే జుట్టు వూడిపోతూనే వుంటుంది. అందుచేత మీరు ప్యూర్ సిల్విక్రిన్ వాడటాన్ని ఈరోజే ప్రారంభించటం అవసరం.



ప్యూర్ సిల్విక్రిన్‌లో ఏమిటి ఉంటాయంటే :

① పెద్దది చేసిన ఒక ప్యూర్ సిల్విక్రిన్ చుక్క సహజ జుట్టు అవసరాలని తీర్చేందుకు దేహం సమకూర్చే 17 ఎమినో ఏసిడ్ల అపూర్వ సమ్మేళనమే ప్యూర్ సిల్విక్రిన్.

ప్యూర్ సిల్విక్రిన్ ఎలా పని చేస్తుందంటే :

② లోపలకు చొచ్చుకు వెళ్ళే చర్య.

ప్యూర్ సిల్విక్రిన్ వెంట్రుకల మొదళ్ళలోవరకు వెళ్ళేదాక దాన్ని తలమీద చర్మ భాగంలో యింకేట్టు బాగా మర్దనం చెయ్యండి. శాస్త్ర పరిశోధనలతో రూపొందించి ప్యూర్ సిల్విక్రిన్‌లో ఇమిడ్చిన ప్రక్రియ పద్ధతి యిప్పుడు పని చెయ్యటం ప్రారంభిస్తుంది ; మళ్లీ జుట్టు పెరుగుదల కొనసాగేట్టు దోహదం చేస్తుంది. మీ జుట్టు మళ్లీ యథా ప్రకారం అరోగ్యంగా పెరిగే వరకూ మీరు ప్యూర్ సిల్విక్రిన్‌ని రోజుకి రెండుసార్లు చొప్పున ప్రతి రోజూ వాడండి.



ప్యూర్ సిల్విక్రిన్

ఇప్పుడు కొత్త పేక్‌లో వస్తోంది.

OBM/5005/Tel

సీరియల్

నర్సింగ్‌హోం

శ్రీరంగం

డాక్టర్ రాజా ఢిల్లీ వెళ్ళి మంజును ఆమె యింట్లో కలిసేటప్పటికి అక్కడి వాతావరణం చాలా గంభీరంగా కనిపించింది.

ఆ యింట్లోనివాళ్ళంతా – అసహజంగా, అయిష్టతతో కూర్చున్నారేగాని వొక్కళ్ళూ మనస్ఫూర్తిగా తన్ను ఆదరించలేదు.

మంజు అయితే మానసికంగా అలసిపోయినట్లు కనిపించింది. తను వచ్చేనని తెలియగానే వెంటనే రాలేదు. ఒక పది నిముషాల తర్వాత సూట్‌కేస్‌తో బయటికి వచ్చి 'పదండి' అంది.

'ఇదేంటి ?' అన్నాడు ఆశ్చర్యంగా చిక్కిపోయిన మంజును చూస్తూ. 'అది అంతే, తీరుబడిగా మీరు వినొచ్చుకాని ముందు యిక్కడినించి మన యింటికి పదండి' అంది. కసిగా మన అన్న పదాన్ని వొత్తి పలుకుతూ.

మంజు సూట్‌కేసు తీసుకుని తన ప్రక్క నిలబడి పదండి అనగానే అప్పటివరకూ ఏం అవుతుందో అని తొంగిచూసే వాళ్ళంతా హాలులోకి వచ్చి 'హాసేయ్ అలా ఎలా వెళ్ళిపోతావే' అంటూ నిలదీసేరు.

'మరి ఎలా వెళ్ళమంటారు ?'

'మన సాంప్రదాయపు కన్య ఎలా వెళుతుందో అలానే నువ్వూ వెళ్ళు.'

'అలానే వెళదాం అనుకున్నాను కాని మీ ప్రవర్తన చూసింతరువాత...'

'అది ప్రవర్తన కాదు బాధ్యత' అంటూ సరిదిద్దేడు తండ్రి

''సరే మీ బాధ్యతలో నేను విసిగిపోయేను ఇన్నాళ్ళు 'నీ రాజా ఏడి, రాడేంటి ?' అంటూ అడిగేరే. అతను వొచ్చేడు మీరు ఏం మాట్లాడు తారో మాట్లాడండి''

రాజా ఆమె సూట్‌కేసు అందుకొని ఆమె తండ్రికి అందిస్తూ 'మంజు యిక్కడే ఉంటుంది, మీరు పంపించేదాకా' అన్నాడు

తర్వాత రాజా, మంజు తండ్రీ – అన్నీ మాట్లాడుకున్నారు. మంజు తండ్రి రాజా తండ్రిని కలిసి త్వరలో ముహూర్తం పెట్టించేస్తాననీ కూడా అన్నాడు.

మాటలన్నీ ముగిసేటప్పటికి యింట్లో వాతావరణం తేలికైంది. తనలో యింట్లో వాళ్ళంతా, వాళ్ళలో వొకళ్ళులాగే మాట్లాడసాగేరు.

వొక గంట తర్వాత రాజా మంజుతో 'అలా బయటికి వెళ్దాం' అన్నాడు.

(గత సంచిక తరువాయి)

'నేనుకూడా వొస్తాను' అంటూ ఏడ్వసాగేడు మంజు పదేళ్ళ తమ్ముడు.

అందరిముందూ 'నీవొద్దు మా యిద్దరిమధ్యా' అని చెప్పేందుకు సిగ్గు అడ్డువొచ్చింది. అందుకే వాణ్ణికూడా రమ్మంది.

యిల్లు దాటేంతరువాత 'వొరేయ్ యింటికి నీవు వెళ్ళిపోరా' అంది. మంజంటే వాడికి తగని అభిమానం సాధారణంగా వాడు ఆమె చెప్పినట్లే వింటాడు.

'నేను వెళ్ళను' అన్నాడు వాడు

'ఎందుకేంటి ?' అంటూ అడిగింది మంజు.

'మీ వెంబడి వెళితే అమ్మ రూపాయి యిస్తా నంది. నేను వెళ్ళిపోతే ఆ రూపాయ యివ్వదు.'

'నేను రెండు రూపాయలు యిస్తాను వెళ్ళిపోరా' అంది.

'వెళ్ళను' అన్నాడు.

'ఎందుకేంటి? రెండురూపాయలు వస్తూంటే నీకేమైంది ?'

'అమ్మ కొడుతుంది.'

'సరేరా' అంది విసుగ్గా.

'అయిదు రూపాయలిస్తే రాను.'

'మరి అప్పుడు కొట్టదా ?'

'అప్పుడు కొడుతుందనుకో కాని దెబ్బలు ఖరీదు కూడా తీసుకుంటున్నాగా.'

'వెధవాయ్ నా దగ్గరే డబ్బు గుంజేస్తున్నావే.'

''ఇంకా ఎన్నాళ్ళు అక్కా? తొందరలో నీవు వెళిపోతావుగా. అప్పుడు...'' వాడి కంఠం బొంగురు పోయింది.

'మంజు వాణ్ని దగ్గరకి తీసుకుంటూ పోన్లే నువ్వు నాతో వచ్చెయ్.'

'నిజంగానా, నన్ను రానిస్తారా' అన్నట్టు అపనమ్మకంతో చూసేడు రాజావైపు.

'నువ్వూ వొచ్చి మాతో ఉండు సరేనా' అన్నాడు రాజా.

'సరే' అంటూ వాడు ఆనందంతో వెనక్కి తిరిగేడు.

'ఒరేయ్ ఇందరా అయిదురూపాయలూ.'

'ఒద్దక్కా అది నా రైలు చార్జీలకు ఉంచు' అంటూ పారిపోయేడు.

వాడు అటువెళ్ళగానే రాజా మంజుతో 'నీ తమ్ముణ్ణి పంపించేసేవ్. ఒంటరిగా నన్ను ఏకాంతంలో ఏం చేద్దామని నీ ప్లాన్స్ ?'

'ఈ ఏకాంతం అంతా పెళ్ళికి ముందే ఉండేటట్టు ఉంది. తర్వాత దొరికేటట్టు లేదు '

'ఎందుకేంటి ?'

'మా తమ్ముడుంటాడుగా.'

'ఉంటాడుగా అని ఎంత అమాయకంగా అంటున్నావు సొరెలాగ వాడ్ని తెచ్చుకుంటూ.'

'సొరెలాగ వాడ్ని వొక్కణ్ణే అనుకుంటు న్నారేమో. ఇంక కొంత పటాలం కూడా తెచ్చు కుంటున్నాను.'

'అయితే మనం కలల్లోనే కలుసుకోవడం.'

జరిగిన కథ – 15 : డాక్టర్ రాజా ఎం డి. లో గోల్డ్ మెడల్ సంపాయించుకొంటాడు. ఇప్పుడు అతను తన కుటుంబాన్ని మోయవలసి వున్నది. రాజా, మంజుల ఇరువురూ ఒకరి నొకరు పరస్పరం ప్రేమించుకొంటారు. డా. విశ్వం సహాయంతో ప్రాక్టీసు పెడతాడు రాజా. ఎం బి.బి.యస్. పూర్తి కాకుండానే కొంత డబ్బు ఖర్చుపెట్టి ఆర్ ఎం. పి. డిగ్రీ తీసుకొని డిస్పెన్సరీ తెరుస్తాడు డా. రాధాకృష్ణ. అతను తన భార్య సుగుణకు కూడా ఓ. ఆర్. ఎం పి డిగ్రీ సంపాయించి ఆమెను తన డిస్పెన్సరీలోనే లేడీడాక్టర్‌గా వేసుకొంటాడు. డా. రాధాకృష్ణ ఎక్స్‌కౌన్సిలర్ సహాయంతో ఓ మందులషాపు పెట్టి, అందులో చదువూ సంధ్యా లేకుండా తిరుగుతున్న తన తమ్ములకు దొంగ సర్టిఫికేట్‌లు సంపాయించి వాళ్లను అందులో వుంచుతాడు. డా. విశ్వం నర్సింగ్‌హోం మేనేజర్ జబ్బుచేసి వెళ్ళిపోతే, అతను వచ్చేవరకు ఆ సీటు డాక్టర్ రాజాకు అప్పగించుతాడు విశ్వం. రాధాకృష్ణ తనను అలక్ష్యం చేస్తున్నాడని రమేష్‌ని ఆశ్రయించాలని చూసిన ఎక్స్‌కౌన్సిలర్‌ని అతను బయటికి గెంటుతాడు. ఉమ చావు రాజా, శేఖర్, విశ్వం మనస్సులలో చెరగని ముద్ర వేస్తుంది. ఇంజనీరు చదువుతున్న డా. విశ్వం ఒక్కగానొక్క కొడుకు నీటి ప్రమాదంలో చనిపోతాడు. డా. విశ్వం నర్సింగ్‌హోంలో ఎటెండర్ సీను రాత్రిళ్ళు జరుపుతున్న అక్రమ వ్యాపారాన్ని రహస్యంగా కనుగొని దాన్ని రూపుమాపుతాడు డా. రాజా. తను పెట్టుబడిపెట్టి ఎక్స్‌కౌన్సిలర్‌తో వడ్డీ వ్యాపారం చేయిస్తుంటాడు రాధాకృష్ణ డా. రమేష్ వూరు విడిచి పారిపోయేటట్లు చేస్తారు రాధాకృష్ణ, ఎక్స్‌కౌన్సిలర్లు తనకు చిన్నతనంలో ఓ యోగి ఉబ్బసం నయం అవడానికి చెప్పిన మూలికను ఉపయోగించుకొని బాగా డబ్బు సంపాదిస్తుంటాడు రాజా తండ్రి రామచందురుడు. ఇప్పుడు అతను కూతుర్ల పెళ్ళిళ్ళు ఘనంగా చేయ నిశ్చయించుకొంటాడు ఆ పెళ్ళిళ్ళు అయిన తరువాత తండ్రితో ఆ మందును ప్రభుత్వానికి అప్పజెప్పమని నచ్చజెప్పాలనుకొంటాడు రాజా. డాక్టర్ శేఖర్ మూలంగా డాక్టర్ రాధాకృష్ణ పరివర్తన చెంది మనిషిగా మారతాడు. తన ఆస్తినంతా గవర్నమెంట్ ఆస్పత్రికి విరాళంగా ఇచ్చేసి కొత్త జీవితం ప్రారంభిస్తాడు.

'నిద్రవచ్చేవాళ్లకే కలలు. మీకు నిద్రయినా వస్తుందంటారా కలల్లోఅయినా కలుసుకోనేందుకు.'

'అదీ పాయింటే నిద్ర టాబ్లెట్లువేసుకోవాలి.'

'శుభ్రంగా అదే చేయండి. పాపం రాజాగారికి టాబ్లెట్ల కలలయినా రావాలిగా '

సరదాగా మాట్లాడుకుంటూ హోటల్లో ప్రవేశించేరు.

కాఫీ టిఫెన్‌కు ఆర్డరిచ్చి 'ఏంటి యింత అర్జంటుగా రమ్మనావ్ ? ఉత్తరం కాకుండా టెలిగ్రామే వేసేవేంటి ?'

'మొన్నవే అంటే నేను సికిందరాబాదు వెళ్లి వచ్చింతరువాత నాకు ఒక లవ్వర్ అంటూ బయలు దేరేడులే నన్ను చూసి అమితంగా ప్రేమించేసేడు.

నేను నిలబడిన భూమిని కూడా ఆరాధిస్తాడు. అతను నీలానే కళ్లకు ఫర్వాలేదు అని అనిపించేరకం. నా వెంబడి తెగుడ్డాడులే నానించి ఏ విధమైన రెస్పాన్సు లేకపోయేటప్పటికి మా ఇంట్లో వాళ్లని కలిసేడు నెలకు వెయ్యి రూపాయలదాకా తెచ్చు కుంటున్నాడు పోను పోను భవిష్యత్ బాగుంటుంది. తనంతటతానే వచ్చి 'మీ అమ్మాయిని కట్నం లేకుండా చేసుకుంటా'నన్నాడు. ఇంకేం మా ఇంట్లో పోరు మొదలయింది. ఇంట్లో వొక్కరు కాదు కలసికట్టుగా యుద్ధం చేస్తున్నారు. నువ్వేమో ఇక్కడే ఉండి ఉంటే అంత సమస్య అయేదికాదు. నేను ఇక్కడ నువ్వక్కడ.

అతనేమో రోజురోజుకీ తన మంచితనంతో మహాగట్టి స్థలం ఇంట్లో ఆక్రమిస్తున్నాడు.

నీకు ఉత్తరం రాసి ఈ సంగతులన్నీ రాస్తే– నువ్వో ఉపదేశం ప్రిస్క్రిప్షన్‌లా రాసి పంపిస్తావు అలా కాకుండా వొక టెలిగ్రామ్ ఇస్తే – ఎవరి గురించి, తన లవ్వర్‌కి ఏం అయిందో అని అన్నీ వొస్తాడని యిచ్చేను.'

'ఇంకా లవ్వర్ లవ్వర్ అనకు.'

'ఏదైనా తాడుంటే తాళిలా కట్టు, మొగుడు అంటాను. సరేనా '

'నోరు విప్పితే భరించలేం '

'ఎందుకేంటి మొదటిరాత్రి అనుకుంటున్నావా? పువ్వులు రాలడానికి ?'

'అబ్బా కొంచెం ఊరుకుంటావా ?'

'మా తమ్ముడు ఉంటే చెడిపోతాడు అని ఊరుకొనేదాన్ని కాని నువ్వు లవ్వర్‌వి ప్రక్కన నిన్ను ఉంచుకుని ఎలా ఊరుకోమంటావు ?'

'అది సరేగాని మన పెళ్లి అయింతరువాత మనం హనీమూన్‌కి ఎక్కడికి వెళదాం.'

'ఉందిగా నీ విశ్వం నర్సింగ్‌హోం. అది తప్పితే నీ కళ్లకు ఏదీ వెళ్లతగిన స్థలంగా కనిపించనే కనిపించదు.'

సరదాగా నవ్వుకుంటూ కాలం గడిచిపోయింది. మర్నాడు రాజా వెళ్లిపోయేడు సికింద్రాబాదుకు.

* * *

రాజా పెండ్లి అయి మూడు నెలలయింది. రాజా హనీమూన్‌కి కొడైకెనాల్, కాశ్మీర్ వెళదాం అనుకున్నాడు. కానీ వీలు పడలేదు. 'ప్రాక్టీస్ ప్రారంభంలో పెట్టుకుని ఎక్కడికి వెళతాం ? కొంచెం పేరు పాతపడింతరువాత వెళ్దాంచ్చులే' అని తనకు తాను సర్దిచెప్పుకున్నాడు అతని ప్రాక్టీసులో ఇదివరకులా పేపర్లు చూసుకుని, మాగజైన్లు చూసుకునే అవకాశం లేకుండాపోయింది

మూడు నెలలు అతన్ని రోజా పరిశీలిస్తూ, యివాళ కాకపోతే రేపైనా ఈయనకు అర్థం కాకపోతుందా అని అనుకున్న మంజా కొన్ని రోజుల తర్వాత యితనికి యిక అర్థంకాదులే, తనే చెప్పాలి అనుకుని ఆ రోజు రాత్రి భర్త నర్సింగ్‌హోంనించి రాత్రి తొమ్మిదింటికి తిరిగిరాగానే 'వాళ్లు ఎలా ఉందేంటి ?' అని అడిగింది కోపంతో.

'బాగానే ఉంది' అన్నాడు రాజా

'అయితే యిదేంటి అంట ? పెళ్లయినప్పటి నించీ చూస్తున్నాను. ఇవాళ తెలుసుకుంటాడులే, రేపు తెలుసుకుంటాడులే అనుకుంటూంటే, ఎప్పటికీ తెలుసుకోరు మీ యిది ఏంటి అంట ?'

రాజాకు అర్థంకాలేదు.

'అర్థంకావంత అయోమయింగా ఉందేంటి పరిస్థితి ? రోజూ రాత్రి వచ్చి మీరు యీ రోజు నర్సింగ్‌హోంలో ఏం అయిందో తెలుసా ? అంటూ మొదలుపెడ్తారు మీ కేసులూ, మీ డయాగ్నసిస్‌లూ ఎవరికి కావాలంట ? కొత్తగా పెళ్లయిం పెళ్లాంతో – యింకే మాటలూ దొరకక కేసుల గురించే మాట్లాడాలా ? మీకు లవ్వర్‌గా ఉన్నప్పుడే జీవితం బాగుంది. భార్య అయింతర్వాత యింత అధ్వాన్నంగా ఉంటుందని తెలిస్తే మీ లవ్వర్‌గానే నేను ఎప్పుడూ ఉండిపోయేదాన్ని '

'పోన్లే సరేనా, కేసులు గురించి మాట్లాడను



నీవు రోజా ఎంతో ఆసక్తితో వింటున్నావని చెబుతున్నాను.'

'నేను ఆసక్తిగా కాదు మీరేదో పెన్నిధి పొంది నట్టు చెబుతూంటే, మీ విధి ఎందుకు పొగొట్టడమా అని నేను ఓపిగ్గా వింటున్నాను. ఎంతకూ అంతం గాదు ఆ మాటలు. మీరేదో మెడికల్ కాలేజీలో క్లాసు తీసుకున్నట్లు అనుకుంటున్నారు. మీరు మెడికల్ కాలేజీలో కాదు బాబూ, భార్య ముందు బెడ్‌రూంలోనని యిప్పటికయినా తెలుసుకుంటే మంచిది.'

'సరే తెలుసుకున్నాను ఇంకేం తెలుసుకోవాలి.'

'ఆలోచించండి.'

'నాకు జబ్బుల గురించి ఆలోచించడమే నేర్పేరు కాని భార్య అవసరాల గురించి ఆలోచించడం మెడికల్ కాలేజీలో నేర్పలేదు.'

'ఏంటి వాళ్ళ ప్రక్కనే పెట్టుకుని మాట్లాడు తున్నారా, మాటలు మహా జోరుగా వస్తున్నాయి.'

'అది నీ ముఖవర్చస్సు మహిమ'

'అవునులే నా మహిమే. శుభ్రంగా స్నానంచేసి, అందంగా డ్రెస్సింగ్ చేసుకుని, తల్లో మల్లెలతో, ఒంటికి సెంటుతో – ఈ మొగుడుగారి గురించి అభిసారికలా వేచి ఉంటే, యితనేమో, అలసిపోయి, బలమంతా పేషంట్లకు ధారపోసి, ఇక యింటికి మొద్దులా పడుకొనేందుకు వొంటిని మోసు కొస్తారే – అది నా ముఖవర్చస్సుకాదండీ డాక్టరు గారూ! తలరాత.'

'పదిసార్లు తలరాత అనకుండా ఏం చేయ మంటావో చెప్పు ?'

'నువ్వు వొకటో క్లాసు కుర్రాడివా అన్నీ నేర్పించి యిచ్చేందుకు ?'

'ఈ విషయంలో మటుకు వొకటో క్లాసు కుర్రాణ్ణే.'

'అయితే వినండి. మీరు రేపటినించి సాయంత్రాలు యింటికి రావాలి.'

'మరి ప్రాక్టీసో ?'

'ఆ ప్రాక్టీసేదో ఇంటి దగ్గర నాతోనే!సరేనా ?' బుద్ధిగా తల ఊపేడు.

'మీ అమ్మ మిమ్మల్ని పొద్దుపోక కని నాకు కట్టబెట్టింది. కనిందేదో మంచిగా కని ఉండ కూడదూ ... '

'మంజా! నువ్వు అతిగా మాట్లాడకు ... ఇక్కడ 'శ్రీరంగం' అనే అదృశ్య రచయిత గోడల దగ్గర తచ్చాడుతూ ఉంటాడు. భార్యాభర్తలు ఏకాంతంలో ఎప్పుడు మాట్లాడుకుంటారా అని చెవులు బెడ్‌రూంకు అప్పగించి తపస్సు చేస్తుంటాడు' అంటూ గట్టిగా ఆమె పెదాలను సీల్ చేసేడు.

'ఒదలండీ డెట్టాల్ వాసనా మీరూ' అంటూ అతన్ని విడిపించుకుని పారిపోయింది.

రాజా జీవితం వొక ప్రణయకావ్యం అయింది అతనికి రోజులు క్షణాల్లా గడిచిపోతున్నాయి.

ఇంత అతి మధురమైన జీవితంలో అతనికి వొకటే బాధ–

అదే తండ్రి అస్తమాకూ్యర్ చెప్పటంలేదే అని ప్రపంచానికి అతను ఏం పొగొడుతున్నాడో అతనికే తెలియదే అని.

* * *

తండ్రితో సమానంగా సర్జరీ చేస్తూంది మాధవి. పేషంట్లలో తండ్రి తర్వాత తండ్రంత కూతురు అన్న నమ్మకం ప్రబలపొగింది. ఆ రోజు సాయంత్రం ఆరు గంటలకు డాక్టర్ విశ్వం థియేటర్‌లో ఎక్యూట్ అపెండిసైటిస్ ఆపరేషన్ చేస్తున్నాడు. అపెండిక్సు తీసేసి నర్సుకి యిచ్చేడు ఆమె దాన్ని అందుకుంది. మాధవి అతని ఎదురు గుండా అసిస్టు చేస్తూంది.

అపెండిక్సు తీసి అబ్డామిన్ సుభ్రం చేసేందుకు ఫోర్సెప్సు అందుకోబోయేడు.

అతని కుడిచేతికి తిమ్మిరి అనిపించింది. చెయ్యి వొక్కసారి దులుపుకున్నాడు. కాని తిమ్మిరి తగ్గినట్టు అనిపించలేదు. అతని స్పర్శాజ్ఞానం కొద్దిగా తగ్గినట్లయింది. ఎదురుగుండా ఉన్న కూతురితో 'నీవు అబ్డామిన్ మూసేయ్' అంటూ మాట్లాడ కుండా బయటికివచ్చేడు

తన జీవితంలో అతను ఏ బాధా ఎరుగడు అలాంటిది. తనికి తిమ్మిరేంటి? కాస్త భయంవేసింది.

డ్రెస్సు మార్చుకుని తోపే గదిలోకి వచ్చి కూర్చున్నాడు.

అటెండెంటు 'సార్ పేషంటును పంపిస్తానా?' అంటూ అడిగేడు. వొద్దు అని 'డాక్టర్ రాజాని రమ్మను' అన్నాడు.

డాక్టర్ రాజా యీ మధ్య తన క్లినిక్ టైము మార్చేసేడు. ప్రొద్దున్న పదినించి అయిదున్నరదాకా తర్వాత అతను ఉండడు.

రాజా అరగంట ఆలస్యం అయిపోయిందే అన్న సన్నాహంలో ఉన్నాడు. అప్పుడే అతనికి యింటినించి రెండు ఫోన్‌కాల్స్. అయిదున్నర అయిందంటే తిరిగి తను వచ్చేదాకా మంజా పక్కింటినించి ప్రతీ పదిహేను నిముషాలకో కాల్ పన్నెండు అణాల చొప్పున యిచ్చి ఫోన్ చేస్తూంటుంది, తన్ను యింట్లో చూసేదాకా. ఇక మూడో కాల్ రాకముందే తను కదలాలి, అనుకొంటూ వాచీ చూసుకున్నాడు ఆరు అయిదు బాగ్ తొందరగా సర్దుకుని ఎత్తేసు అప్పుడే 'డాక్టర్ విశ్వం రమ్మన్నారు' అంటూ అటెండరు వొచ్చి చెప్పేడు.

రాజా విశ్వం గదిలోకి వెళ్ళేడు తాపీగా కూర్చొని సిగిరెట్ తాగుతున్నాడు విశ్వం.

తన్ను చూస్తూనే 'సారీ డాక్టర్ మిమ్మల్ని వొక అయిదు నిముషాలకంటే ఎక్కువ ఆపను' అతనికి తెలుసు మంజు రాజా గురించి ఎదురు చూస్తూంటుందనీ, అతను వొచ్చేదాకా ఫోన్ల పరంపర శరపరంపరలా వస్తుందనీ.

'చెప్పండి సార్' అన్నాడు రాజా.

'డాక్టర్ యీ రోజు ఆపరేషన్ చేస్తూంటే చేయి కాస్త తిమ్మిరిపట్టింది. స్పర్శకూడా కాస్త తక్కువయినట్టు అనిపిస్తూంది. తిమ్మిరి యింకా తగ్గలేదు. మరికాస్త ఎక్కువయినట్టుంది. ఆపరేషన్ మాధవికి అప్పచెప్పి నేను మధ్యలో వచ్చేసేను.'

అప్పటిదాకా ఎంతసేపు ఉండాలో అన్న ఆరాటం, విశ్వాన్ని పరీక్షచేయాలి అని తెలియగానే మాయం అయింది.

అతను లేస్తూ శ్రద్ధతో పరీక్షించసాగేడు.

ఇంతలో మరో ఫోన్‌కాల్ మంజానించి.

కాల్ తనే స్వయంగా అందుకుని 'సారీ మంజూ, ఈరోజు ఇంకాస్త ఆలస్యంకావచ్చు. ఎంత ఆలస్యం అవుతుందో నేను చెప్పలేను. ఎందుకంటే నేను పరీక్ష చేస్తూంది విశ్వంగారిని కాబట్టి.'

'సారీ అండీ'అని'ఏమయిందేమిటి విశ్వంగారికి?' ఆత్రుతగా అడిగింది. 'పెరాలిసిస్ వచ్చేలాగుంది అయినా ఇంత తొందరగా చెప్పలేం. అబ్జర్వేషన్‌లో ఉంచాలి.'


'ఇవాళ అవసరం అయితే అక్కడే ఉండిపోండి నన్నూ రమ్మంటారా ?'


'నేను గంటలో వచ్చేయొచ్చు. అలా రాకపోతే నీకు ఫోన్ చేస్తాను' అంటూ పెట్టేసేడు.

తిరిగి విశ్వాన్ని పరీక్షించేడు.

తొంభైతొమ్మిది వంతులు ఇది ప్రీపెరాలిటిక్ సెంటమ్స్. తన అనుమానాన్ని విశ్వంతో చెప్పేడు.

'సరే డాక్టర్ నేను ఇంటికి వెళ్ళిపోతాను. మీరు రేపొద్దున్న వొకసారి రండి యింటికి.'





"ఎందుకంటే మేము సూపర్ డస్ట్ టీనే వాడతాం. దానియొక్క చిక్కటి డికాక్షన్, అమోఘమైన రుచి మా అందరికి ఎంతో నచ్చుతుంది. అదిగాక అది వాడితే చాలా మితవ్యయం కూడా. సూపర్ డస్ట్ టీ తప్ప మరియే యితర టీ మా కుటుంబంలో వాడేందుకు వొప్పుకోరు. అందుకని మా కుటుంబం "సూపర్" కుటుంబం అని పిలువబడుతుంది."

సూపర్ రుచి. సూపర్ డికాక్షన్. సూపర్ మితవ్యయం.

బ్రూక్ బాండ్
సూపర్ డస్ట్

భారత దేశంలో అత్యధికంగా అమ్మబడుచున్న ప్యాకెట్ టీ

సుబ్రమణ్యంగారి కుటుంబం ఎందుకు 'సూపర్' కుటుంబం అయింది?



'నేను మీతో వస్తాను సార్ ఈ రాత్రి నేనూ మీతోనే ఉండిపోతాను.'

'వద్దు' అని 'డాక్టర్ రాజా మీ అనుమానం మరెవరితోనూ చెప్పకండే' అన్నాడు.

'సరే' అని రాజా అనగానే విశ్వంలేస్తూ డాక్టర్ రాజా గుడ్‌నైట్' అంటూ కారులో వెళ్లి కూర్చున్నాడు.

ఆరున్నరకే కారులో ఎందుకు కూర్చున్నాడో అర్థంకాలేదు అతని డ్రైవర్‌కి.

'ఎక్కడికి తీసుకెళ్లమంటారు?' అని అడిగేడు డ్రైవర్.

'నేనెక్కడికెళ్లాలో నాకే తెలియకుండానే జీవితం మొదలుపెట్టేను అలానే జీవితాన్ని సాగించేను, అలానే...' అనుకుని 'పోనీయ్ సికింద్రాబాదు అంతా.'

'ఎందుకు సార్ ?'

'అలా పోవాలని ఉంది.'

ఆరున్నరకే ధనుర్మాసపు దినాలు కాబట్టి, చీకటి ఆవహించింది. రోడ్డు పొడవునా నిర్వ్యూహంగా వెలిగిపోతూన్న దీపాలు రోడ్డుకు క్రొత్తశోభను చేకూరుస్తున్నాయి. విశాలమైన రోడ్లులూ, క్రిక్కిరిసిన భవనాలూ, చైతన్యానికి ప్రతీకగా జనం సందడిలో ఉంది సికిందరాబాదు. చీకగా, మరో ఆలోచన ఏం లేకుండా, మొదటిసారిగా చూస్తున్నాడు విశ్వం. తను ఈ రోడ్లవెంట చాలాసార్లు వెళ్లేడు. కాని వొక్కసారి ఈరోజంత ప్రశాంతతతో చూడలేదు. అందమైన నగరమే సికిందరాబాదు అనుకున్నాడు విశ్వం. తను ఈ రోడ్ల మీదే సైకిలుతో జీవితం ప్రారంభించేడు. తర్వాత మెట్టు అంచెలుగా జీవితంలో పైకి పాకుకుంటూ వచ్చేడు. అతని చేతిలో తిమ్మిరి అధికం కాజొచ్చింది.

రాజా చెప్పింది కరెక్టులాగే అనిపిస్తూంది. సెరిబ్రల్ థ్రాంబోసిస్ ఏమో సార్ అన్నాడు. తన మెదడులో ఆ చిన్న రక్తనాళంలో రక్తం గూడు గట్టిగా కట్టుకుంటూంది. ఆ రక్తనాళం రక్తాన్ని యిచ్చే ఆ మెదడు భాగానికి ప్రవాహం తగ్గిపోయింది. ఎలా తగ్గిపోతూంటే – అలా తిమ్మిరి ఎక్కువ అయి చెయ్యి మొద్దుబారి పూర్తిగా చెయ్యి పడిపోతుంది.

డాక్టర్ విశ్వం జీవితం యీ కుడిచెయ్యే. ఈరోజు యీ జంట నగరాలలో తన పేరు

వర్కింగ్ హోప్స్

వినవివాళ్లు లేరు. తను ఏదైనా ఎవరివైనా ఆడగాలిగాని ఆజ్ఞగా భావిస్తారు. తన చేతో ఆపరేషను చేయించుకోవాలనే తహతహలాడుతూంటారు. సర్జన్లలో యిక్కడ – యీ కాలాన్ని విశ్వం శకం అంటారు.

ఇదంతా యీ సర్జికల్ చేయివించే.

తను యీ చెయ్యిని వాడుకున్నంత శరీరంలో ఏ భాగాన్నీ వాడుకోలేదు. తను సర్జరీలో తన పేషంట్లను తృప్తిపరచినంత – యిక మిగిలిన విషయాల్లో కొంచెం అయినా పాల్గొనలేకపోయేడు.

అందుకే విశ్వం అంటే 'మిషీన్' మర అన్న పేరొచ్చింది.

ఈ విషయంవింటే ఎందరో తన్ను అసహ్యించుకున్నారు 'అతను ఏం ఫంక్షన్‌లోనూ పాల్గొనడు. అతనికి మహా గర్వం' అనేవారు. 'అతను ఎవరితోనూ కలవడు. తనదేదో ప్రత్యేక స్థాయి అనుకుంటాడు' అన్నారు. 'వొక సినిమా చూడడు, వొక స్నేహితుణ్ణి ఆదరించడు' అంటూ దూషించేరు.

అన్ని మాటలూ, తను విన్నా తను బాధపడలేదు తను మర కాబట్టి. నేను యిరవై నాలుగు గంటలూ సర్జికల్ జీవితం గడిపేది నేను మిగతా వాటికి దేనికీ పనికిరానుకాబట్టి – మనస్సు ఉండీ కూడా ఆనందం, దుఃఖం యీ రెండూ అనుభవించలేనివాడిని. నా చుట్టూ ఉన్నవాటిలో నేను వొక భాగం కొద్దిగా అయినా కాలేకపోయేను. నా జీవితం చుట్టూ గోడను కట్టుకుని అందులో వొంటరిగా ఏకాంత శిక్ష అనుభవించేను. తన యీ భావాల్ని ఎప్పుడూ పెదవి దాటనీయలేదు ఈ రోజు – యీ సర్జికల్ చేయి – యిక తన ఫైనల్ ఆపరేషన్ చేసి – రిటైర్‌మెంటు తీసుకోబోయే ముందు తన గతం అంతా కళ్లముందు తిరుగుతూంది.

జీవితంలో నేను కోల్పోయిందీ, జీవితంలో చేరవలసినదీ నాకు తెలియదు. నాది సర్జికల్ జీవితం అదే నా ప్రపంచం. శరీరంలో పనికిరానిదాన్ని ఖండిస్తూ నేను జీవించేను. బ్రతికినంతకాలం ఖండిస్తూనే బ్రతకదలచుకున్నాను. అందుకే నా చేయి అంటే నాకు ప్రాణం. ఇప్పుడు తిమ్మిరి పడుతూంది చేయికి కాదు' నా ప్రాణానికి.

కారు వీధులగుండా పోతూంది.

అన్నీ చిన్న చిన్న సందులు, పెద్ద పెద్ద షాపులు. ఈ షాపుల్లో చాలామటుకు యజమానులు తనచేత కత్తిగాట్లు పెట్టించుకున్నవాళ్లే.

తను యీ సందుల్నీ యీరోడ్లనీ పరిశీలించి చూడలేదేమో. అందుకే కనపడినదంతా కళ్లతో నిప్పించుకోసాగేడు.

'సార్ మనం సికిందరాబాదు క్లబ్ దాకా వచ్చేసేం సార్ ! క్లబ్బులోకి పోనీయమంటారా ?'

'పోనీయ్' తను మెంబర్ ' అయినప్పటినించి ఏ పదిసార్లో వచ్చి ఉంటాడు.

కారు డ్రయివర్ తలుపు తెరవగానే విశ్వంవచ్చి మూలమూల టేబిలుదగ్గర కాస్త చీకట్లో కూర్చున్నాడు. తన్ను చూసిన బేరర్ పరిగెత్తుకుంటూ వచ్చి 'సార్ ఏం తెమ్మంటారు?' అన్నాడు.

'కాఫీ...నో...యీరోజు విస్కీ...వొక పెగ్గు విస్కీతే'

'అర్జంటుగా యిప్పుడే తెస్తానుసార్'

'అంత అర్జంటేం లేదు. మెల్లగా తే'


తనంటే ఎక్కడికెళ్లినా అర్జంటు మనిషంటారు. తను అడుగుపెట్టిన ప్రతిచోట 'సార్ని తొందరగా పంపించండి సార్‌కి టైంలేదు. అక్కడ బోలెడు కేసులు కాచుకుని ఉంటాయి.' అంటారు


బేరర్ విస్కీ తెచ్చాడు. తీరుబడిగా మరో సిగరెట్టు తీసుకొని సిప్‌చేయసాగేడు.


తనకేగాని పెరాలిసిస్ వచ్చి యీచేయి పడిపోతే–తను సర్జరీనించి రిటైరుకావాలి. అప్పుడు తను కాలం ఎలా గడపగలడు?

వొకగంటా రెండు గంటలంటే అనుకోవచ్చు. యిరవై నాలుగుగంటలూ? క్షణక్షణం ముఖ్యుడుగా బ్రతికి–తను రెండునిముషాలు పరీక్షిస్తే వరంగా భావించేవాళ్లంతా–తను మూలకూర్చోగానే...

నో. నో విశ్వం ఆఖరిక్షణందాకా రాజాలాగే బ్రతుకుతాడు. అంతేగాని, తనెరిగిన వ్యక్తులమధ్య, తన్నుకోరేవారు ఎవరూ లేకుండా, అందరూ తన అవిటితనానికి సంతాపంచెపుతూంటే, బాధపడుతూ తను వింటూ–ఆ మింగుడుపడని మాటల్ని ఆపండి అనలేక అలా బ్రతకడు...







"కాంతి పుంజం" -- ఫొటో శ్రీ నగేష్.

మొదటి పెగ్ పూర్తయింది.

చెయ్యి యింకా మొద్దుబారింది. ఇప్పుడు చెయ్యి బరువుగా అనిపిస్తూంది. చెయ్యి ఎత్తేడు. చాలామటుకు ఎత్తగలిగేడు.

వేళ్ళు ఆడించేడు. కొంచెం మందంగా ఆడుతున్నాయి. అంటే పెరాలిసిస్ సెట్‌యిన్ అవుతూందన్నమాట.

దీనిపూర్తి ఎపెక్ట్ కనిపించేటప్పటికి—యింకో నాలుగుగంటలు అవొచ్చు.

బేరర్‌ని పిలిచి కాయితం కలం యిమ్మన్నాడు.

బేరర్ తెచ్చి యిచ్చాడు. విశ్వం డాక్టర్ రాజాకి ఉత్తరం రాయసాగేడు. చేయిమందంగా కదులుతూంది. అక్షరాలు అక్కడక్కడ వొంకర్లుపోతూన్నా బాగానే ఉన్నాయి.

ఉత్తరాన్ని మడచి బేరర్‌చేత కవర్‌తెప్పించి దాన్ని అందులో ఉంచేడు. దానిమీద డాక్టర్ రాజాకి అంటూ రాసి, జేబులో ఉంచుకున్నాడు.

వాచీ చూసేడు. ఎనిమిదిన్నర అయింది. చేయి మరీ మొద్దుబారింది. యీసారి బరువుగా కూడా అయింది.

బిల్ చెల్లించినచ్చి కారులో కూర్చున్నాడు.

'ఎక్కడికి పోనీయమంటారు?'

'తిరిగి యింకోసారి తిప్పు సికిందరాబాదు చుట్టూ'

కారు తిరిగింది సికిందరాబాదు చుట్టూ. ఇప్పుడు రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. కొట్లు చాలామటుకు కట్టేసేరు. మిగిలినవి కట్టేసేస్థితిలో ఉన్నాయి.

'అటూ టాంక్‌బండ్‌పై పోనీ' అన్నాడు.

కారు టాంకు బండువైపు మరలింది.

బండ్‌మీదనించి చల్లనిగాలి వస్తూంది. రోడ్లమీద బస్సులూ, వోవర్ స్పీడింగుచేసే మోటర్ సైక్లిస్టులూ, పోటీపడుతూ వెళుతున్నారు.

దూరంనించి దేదీప్యమానంగా బిర్లామందిరం వెలిగిపోతూంది.

'హైదరాబాదులో ఎక్కువ పేరున్నది యీ మందిరం. వొకసారి వెళ్లిచూస్తేనో' ఆమాటే డ్రైవరుతో అన్నాడు.

కారు బిర్లామందిరం మెట్లదాకా పోనిచ్చాడు డ్రైవరు.

మెట్లు ఎక్కి ఆ పాలరాతి వైభవాన్ని కళ్లారా చూసేడు.

మనసుకు ఏదో ప్రశాంతత ఆవహించింది.

లోపలికెళ్లి దర్శనం చేసుకుని పూజారి తీర్థం యివ్వబోతే కుడిచెయ్యి లేపేందుకు ప్రయత్నించేడు. అతికష్టంమీద లేచింది. చేయిస్వాధీనం తప్పతూంది అనుకున్నాడు. పూజారిపోసిన తీర్థం చేతివేళ్లసందులోంచి క్రిందకు కారసాగింది. చేయిని నోటిదగ్గరకు తెచ్చుకొనేందుకు ప్రయత్నించేడు. చాతిదాకానే వచ్చింది. రెండోచేత్తో కుడిచేతిని ఎత్తి తీర్థం తాగేడు. కుడిచేయి యిక పనికిరావటంలేదని అక్కడ ప్రసాదం గురించి ఎడంచేయిపట్టబోయేడు. 'కుడిచేయి' అన్నాడు పూజారి.

లాభంలేదని ఎడంచేయి సహాయంతో కుడిచేయిపట్టేడు. అందుకున్న ప్రసాదాన్ని ఎడంచేత్తో నోటిలో వేసుకుని రైలింగ్ దగ్గరవచ్చి నిలబడ్డాడు వెన్నెలలో స్నానం ఆడుతూండే — జంటనగరాలు. కొద్దిగా వొణికించే టాంక్‌బండ్ చల్లనిగాలులూ, నక్షత్రాలు యీ జంటనగరాలమీద పడ్డాయా అన్నట్టు—మిణుకుమిణుకుమనే బల్బులూ—యిలాంటి దృశ్యం ఎన్నోఏళ్ల తర్వాత ఆఖరిసారిగా తను చూస్తున్నాడు.

వొకప్పుడు సికిందరాబాదును పాలించిన డాక్టర్ విశ్వం అంటుంది ప్రజ. తను గతంలో కలిసిపోతాడు. తనతర్వాత మరొకరు. అతని తర్వాత మరొకరు. ఖాళీ అలానే ఉండకుండా నింపబడుతూనే ఉంటుంది.

మరో పదేళ్ల తర్వాత కొత్తతరం వస్తుంది. వాళ్లు—తనెవరో మరచిపోతారు. వాళ్ల సమకాలీన సర్జన్లను జ్ఞాపకంఉంచుకుంటారు. ఇంకో యిరవై ఏళ్ల తర్వాత? తన కుటుంబంవాళ్లే తప్ప మరెవ్వరూ తలపోయనైనా తలపోయరు.

శేఖర్ అచానకంగా జ్ఞాపకం వొచ్చేడు. శేఖర్ లాంటివాడిని—ప్రపంచం అతని తర్వాత గుర్తుపెట్టుకుంటుంది?

తను బ్రతికి ఫీల్డులో ఉన్నప్పుడే జ్ఞాపకం ఉంచుకోవాలి అని ప్రయత్నించేడు. శేఖరో! అతను పోయింతరువాత—అతనిపేరు స్థిరస్థాయిగా ఉండాలని ప్రయత్నిస్తున్నాడు. ఇద్దరిమార్గాలు వొకటే, ఇద్దరిత్యాగాలు వొకటే. కాని ధ్యేయాలు వేరువేరు తన్నుతాను పోగొట్టుకుని—తనకు కావలసింది పొందే రకం శేఖర్ తన్నుతాను ఉంచుకుని పొందే రకం తను.

శేఖర్ యిన్నాళ్లూ నీవంటె అభిమానంగా ఉండేది.

కాని యీరోజే చాలా అసూయగా ఉందోయ్

నీలాగే నేనూ జీవితంలో అన్వేషించి ఉండవలసింది. నామార్కు తరతరాలమీద ఉండేది

యీ వొక్కవిషయంలో •మటుకు అయామ్ జలస్ ఆఫ్‌యూ. 'సార్ గుడికట్టేస్తున్నారు మీరు దిగాలి' అన్నాడు వాచ్‌మన్

'సరే' అంటూ మెట్లు దిగసాగేడు.

కారులో కూర్చున్న తర్వాత డ్రైవర్ ఎక్కడికి పోనీయమంటారు సార్? అన్నాడు.

'యిక నర్సింగ్‌హోంకి పోనీయ్' అన్నాడు


టైము తొమ్మిదిన్నర అయింది.


'సికిందరాబాదువెళ్లేముందు ఉస్మానియా ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, పోనీయ్' అన్నాడు.

ఉస్మానియా ఆసుపత్రి ముందు రెండునిముషాలు నిలబడి సిగిరెట్ వెలిగించేడు.

ఆపొగలో తన స్టూడెంటురోజులు తిరిగేయి.

అందరి జీవితాల్లో స్టూడెంటు జీవితం అతి





మధురం. అలాంటి కాలం తిరిగిరాదు అంటారు.

తనో అందులోనూ మాధుర్యం అంటూ లేకుండా చేసుకున్నాడు. ఎప్పుడు యీ మెడికల్ కాలేజీనించి బయటపడ్తానా అని రోజూ ఎదురు చూస్తూ ఆరాటంతో గడిపేడు. ఆ ఆరాటం మెడికల్‌కాలేజీ నించి రాగానే అంతంకాలేదు. డిగ్రీ తీసుకున్న తర్వాత ప్రాక్టీసు గురించి దానితర్వాత డబ్బు గురించి—దానితర్వాత— యింకోదానిగురించి — అలా అంచెలంచెలకూ అది పాకింది. చివరకు తనకు మిగిలిందేమిటి ? ఆరాటం లేకుండా బ్రతకలేని జీవితం.

ఇప్పుడుకూడా—యీ సర్జికల్ హాస్తంపోతేనో! అన్న ఆరాటం.

'గుడ్‌బై ఉస్మానియా' అంటూ కారులో కూర్చున్నాడు.

కారు మెడికల్ కాలేజీమీదనుంచి — టాంక్ బండ్ ప్రవేశించింది. టైము చూసుకున్నాడు.పది.

మాధవి యింటికి వెళ్లిపోయి ఉంటుంది. షాపీ మూసేసి ఉంటారు.

నర్సింగ్‌హోంలో హడావిడి బాగా తగ్గిపోయి ఉంటుంది. విశ్వం కారు దిగేడు నర్సింగ్‌హోం ముందు. ఒకనిముషం గేటుముందు నిలబడి కనులారా చూసుకున్నాడు. తనది చాలా అందమైన నర్సింగ్‌హోం. అందరూ మీ నర్సింగ్‌హోంకి మంచి వ్యూ ఉందండి అంటే 'అహా' అనేవాడు కాని ఆ మంచి యిది అని ఈరోజే చూసేడు.

ఇంకో నిముషం ఎక్కువగా చూసేడు. మనసు సంతోషంతో నిండిపోయింది 'యిదినాది' అనుకోగానే.

మెల్లగా తీరుబడిగా నర్సింగ్‌హోంలోకివెళ్లేడు.

తన్ను చూస్తూనే డ్యూటీ నర్సు పరిగెత్తుకుంటూ వచ్చింది.

'సిస్టర్ థియేటర్‌లో ఎవరున్నారు?' అన్నాడు

'ఎవరూ లేరండీ' అంది.

'నాకు థియేటర్‌లో కాస్త పనుంది. మీరు మీపని చూసుకోండి' అన్నాడు. థియేటర్ నర్సుని పంపించనా ? అంటూ అడిగింది.

నర్సింగ్ హోమ్

'అవసరం లేదు' అని థియేటర్ యాంటి రూంలోకి వెళ్లేడు.

కుడిచేత్తో చొక్కాగుండీ తీసేందుకు ఎత్తబోయేడు. చేయి పూర్తిగా చచ్చుపడింది. కొద్దిగా కూడా కదలలేదు.

ఎడంచేత్తో డ్రస్సు మార్చుకుని తన జేబులోంచి ఉత్తరం తీసి థియేటర్ డ్రస్‌లో పెట్టుకున్నాడు.

తాపీగా నడచుకుంటూ లోనికి వెళ్లేడు.

థియేటర్ లైటు వేసేడు. అద్దంలా ప్రకాశించసాగింది థియేటర్.

'బ్యూటిఫుల్ థియేటర్. సికిందరాబాదు, హైదరాబాదులోనే లేదు ఇలాంటి థియేటర్.'

తనకు చాలా సంతోషంగా ఉంది, తను ఈ థియేటర్‌లోనే తన లైఫ్ ఆఖరి ఆపరేషన్ చేస్తున్నానని.

ఆపరేటింగ్ టేబిల్ లైటువేసేడు. సూర్యకాంతిలా ఉన్నట్లు వెలుగు నిండింది.

స్టెరలైజ్‌డ్ ఇన్‌స్ట్రుమెంట్లు ట్రేతెచ్చి ఆపరేటింగ్ టేబులుపైన పెట్టేడు. మూలనున్న బకెట్ తెచ్చి పెట్టేడు క్రింద.

ఈరోజు ఆపరేషన్‌కి అనస్తటిస్ట్ లేడు. నర్సులు లేరు, అసిస్టెంటులేరు, అయినా విశ్వం ఆపరేట్‌చేస్తాడు. ఈ ఆపరేషన్ డాక్టర్ విశ్వం, ఈ శకం సర్జన్ ఆపరేషన్ చేస్తున్నాడు.

జేబులోంచి రాజాకి రాసిన ఉత్తరం ఒకచేత్తో తీసి చదివేడు. 'డాక్టర్ రాజా! నర్సింగ్‌హోం బాధ్యతా, డాక్టర్ మాధవి బాధ్యతా నీకే అప్పచెబుతున్నాను. ఈ నర్సింగ్‌హోం నాతర్వాత కూడా, మాధవి చేతిలో — నేను ఉన్నప్పుడు నడచినట్టే నడవాలి. దానికి కావలసినదంతా నీవే చేయ్. డాక్టర్ మాధవి ఎంత సర్జనయినా ఆడపిల్లే. అలా అని నాకు యీక్షణందాకా తట్టలేదు. కాని తట్టేటప్పటికి సమయం మించిపోయింది. ఆమెకు తగిన సంబంధం వెతికి నీవేచెయ్. ఇక ఉంటాను గుడ్‌బై' ఉత్తరాన్ని చదివి జేబులో పెట్టుకున్నాడు.

ట్రే తెరచి—తన ఆయుధం స్కాల్‌పల్ తీసుకున్నాడు. ఎడంచేత్తో తనజీవితంలో యిది మొదటి ఆపరేషన్. సర్జరీకి మరోపేరు విశ్వం అతనికి ఏది పష్టు ఆపరేషన్ కాదు.

ఎడంచేతిని శుభ్రంగా కడుక్కున్నాడు. ఎడంచేత్తో కుడిచేతిని ఎత్తి టేబిల్‌మీద ఉంచేడు. ఎడంచేత్తో స్కాల్‌పల్ తీసుకుని కుడి మణికట్టుమీద నాడిఉండే స్థలంలో కొద్దిగా కోసి చర్మాన్ని వేరు చేసేడు. తను ఎడంచేత్తో కూడా బాగా చేయగలడే! డాక్టర్ విశ్వం యూ ఆర్ ప్రొసీడింగ్ వెల్. రేడియల్ ఆర్టరీ క్రిందకూ మీదకూ టుముకుతూ కనిపించింది. స్కాల్‌పల్‌తో — అవి జాగ్రత్తగ రేడియల్ ఆర్టరీని మిగతా భాగాల్నించి వేరుచేసేడు. ఇక సర్జరీలో ఆఖరిస్టెప్!

స్కాల్‌పల్‌లో రేడియల్ ఆర్టరీని కోసేడు వేడి ఎర్రని రక్తం ఉరుకుతూ పరుగులు తీస్తూ వస్తూంది. టైం చూసుకున్నాడు. రెండునిముషాలు పట్టింది ఆపరేషన్‌కి. బ్యూటిఫుల్ సర్జరీ డాక్టర్ విశ్వం. అందుకే నీవు అంత ఫేమస్.

అతని వొంట్లోని రక్తం కుడి మణికట్టు దగ్గరనించి ధారగా కారుతూ బకెట్‌లోకి వెడుతూంది.

డక్టర్ విశ్వం జేబులోంచి సిగరెట్ తీసేడు వొకచేత్తో వెలిగించి పొగ త్రాగసాగేడు.

తన జీవితంలో — తను — ఆపరేట్ చేస్తూ థియేటర్‌లోనే చనిపోవాలనే కోరిక ఉండేది.

తన కోరిక నెరవేరింది. విశ్వం ఆఖరి క్షణంలో కూడా చేతిలో స్కాల్‌పల్‌తో చనిపోతున్నాడు.

ఎంతమందికి ఇలాంటి చావు వస్తుంది? అందులో సర్జన్లకు. జీవితంలో పేరూ, వృత్తీ — యీ రెండూ ఉన్నప్పుడే ఎందరు చనిపోతారు?

తనకు వొక్కడే తెలుసు! అదే డాక్టర్ విశ్వం

విశ్వం కళ్లు బరువుగా మూతపడుతున్నాయి

సిగరెట్ నోటినించి తీసిపారేసేడు మూలకు

మరో రెండు నిముషాల తర్వాత టేబిల్‌మీదకు వొరిగిపోయేడు సర్జన్

(అయిపోయింది)

ఆప్కో తళుకు
దీపాల పండుగకే ఒక సరికొత్త మెరుపు



దిక్కు దిక్కునా దివ్వెలూ,
రమ్య రమ్య రంగుల తరంగాలూ,
అడుగడుగునా ఆనందం!
ఆప్కో వస్త్రాలతో పండుగకే ఒక కొత్తకళ!
పండగ పరిమళం పంచిపెట్టండి!
ఆప్కో వస్త్రాల్లో

20%
తగ్గింపు
అక్టోబరు 27 1981 వరకు
త్వరపడండి! పండుగకి ముందే
మీ కొనుగోళ్లు పూర్తిచేసుకోండి.

APSHWCSL

ఆప్కో
చేనేతలు

KIRON/APCO/812

వాక్చిత్రాల స్వర్ణోత్సవం

ఆ రోజుల్లో...

మనదేశంలో చలన చిత్రం ప్రవేశించినప్పుడే తెలుగు చలన చిత్ర చరిత్ర కూడా ప్రారంభమైంది. ఓం ప్రథమంలో ఎందరో వైతాళికులు "ట్రయల్ అండ్ ఎర్రర్" పద్ధతిలో – బొప్పి కడితే నొప్పి గ్రహిస్తూ చరిత్రను ఎంతో ముందుకు తీసుకెళ్ళిపోయారు. వారి సేవతో చిత్ర పరిశ్రమ అంతకంతకు పెరిగి, నేడు వేలాది కుటుంబాలకు జీవనాధారమైంది.


మూకీ చిత్రాల రోజుల్లో పంపిణీదారులు, చిత్రాలకు హక్కుదారులు అంటూ ఎవరూ ఉండేవారు కాదు. ప్రదర్శనశాలల యజమానే బొంబాయికో, కలకత్తాకో వెళ్ళి మూకీచిత్రాలు కొనుక్కొస్తూండేవాడు. కొన్ని సందర్భాలలో నష్టం వచ్చి దివాలాతీసే పరిస్థితి కూడా ఏర్పడేది. ఒకరోజు ఒకే ప్రదర్శనశాలలో రెండు ఆటలకు కలిపి 4 రూపాయల పది అణాల కలెక్షన్ వచ్చింది.

అప్పుడు మూడుతరగతుల టిక్కెట్లుండేవి. ఫస్ట్‌క్లాస్ – పావలా టిక్కెట్టులో నర్సారావుపేట కేంప్ కుర్చీలు. సెకెండ్ క్లాస్ – బేడ టిక్కెట్టులో నాలుగు దిమ్మెలమీద అమర్చిన బల్లచెక్కలు. నేల టిక్కెట్టు – అణా.

ఆరుబయలు ప్రదర్శనశాలల్లో నాలుగు వైపులా ఖాళీ పీపాలో, డ్రమ్ములో ఉండేవి. వాటి పక్కగా వాసాలకు పెట్రొమాక్సులైట్లు వేలాడగట్టేవారు. తెరమీద చిత్రం ప్రదర్శించే ముందు ఆ పెట్రొమాక్సులైట్లను ఖాళీ పీపాలలోకి దింపేవారు. రీలు అయిపోయాక మళ్ళీ లైట్లను పైకిలాగి వాసాలకు కట్టేవారు.

తెర ముందు బొంబాయి తారల నృత్యాలు!

విద్యుచ్ఛక్తిలేని ప్రొజెక్టర్‌ను ఆ రోజుల్లో చేతితో తిప్పుతూ, ఎటువంటి ఇబ్బందీ లేకుండా సెకెండ్‌కు 24 ఫ్రేములు కదిలిస్తూ, తెరమీద ప్రదర్శించేవారు. అలా మూకీ చిత్రాల ప్రదర్శనప్పుడు 1 వ్యాఖ్యాత మధ్యన బల్లమీద నిలుచొని సన్నివేశాలను వివరించేవాడు. పక్షుల కూతలు, గాలివాన హోరు, గుర్రపు డెక్కల చప్పుడు, ట్రెయిన్ వెళ్తున్న రణగొణధ్వనులు అనుకరణ చేస్తూ, అప్పుడప్పుడు శ్లోకాలు విసిరేవాడు కూడా. రీలుకూ – రీలుకూ మధ్య మూకీ చిత్రాల్లో పాల్గొన్న అప్పటి బొంబాయి తారలను పిలిపించి, వాళ్ళచేత తెరముందు డాన్సులు చేయించేవారు. స్థానిక కళాకారుల చేత కూడా ఒక్కోసారి పాటలు, పద్యాలు పాడించేవారు. వీక్షకులకు సోడా, కిళ్ళీ, విసనకర్రలు ఉచితంగా ఇచ్చేవారు. ఆ రోజుల్లో అమావాస్యనాడు మాత్రమే దుకాణాలకు సెలవు గనుక ప్రతి అమావాస్య రోజున కొత్త సినిమాను విడుదల చేసేవారు. అంతకు ముందు ఉదయం చిత్రవిచిత్రమైన వేషాలు కొందరిచేత వేయించి, రంగు కాగితాలతో అలంకరించిన బళ్ళమీద నిలుచోబెట్టి, తప్పెట్లు, బాండ్ కోలాహలంతో ఊరేగిస్తూ పబ్లిసిటీ జరిపేవారు. సోడా, కిళ్ళీ వగైరాలు ఉచితంగా ఇవ్వబడతాయని కరపత్రాలలో వేయించేవారు కూడా.




ఆ రోజుల్లో సినిమా ప్రకటన

టాకీ చిత్రాలు వచ్చేసరికి కుర్చీ సీటు అర్ధరూపాయి, బల్ల టిక్కెట్టు పావలా, నేల టిక్కెట్టు బేడ (రెండణాలు)గా పెరిగాయి.

అష్టకష్టాలు

అమెరికన్ విజ్ఞాని ఎడిసన్ "కినెటో స్కోప్" అనబడే సినీ ప్రొజెక్టర్‌ను రూపొందించాడు. అంతకు ముందు 1887లో ఫ్రీజ్‌గ్రీన్ అనే శాస్త్రజ్ఞుడు అతి వేగంగా చలన చిత్రాలను తీయగలిగిన కెమెరాను కనిపెట్టాడు. ఆనాడు ఈ చలన చిత్రపరిశ్రమలో ప్రవేశించిన ప్రతి వ్యక్తీ మరింత ఐశ్వర్యవంతుడయ్యాడు. కాని, ఈ అత్యుత్తమ కళారూపాన్ని సృష్టించిన ఫ్రీజ్‌గ్రీన్ మాత్రం నిరుపేదగానే జీవించి అష్టకష్టాలూ పడ్డాడు. అవసానదశలో చేతిలో చిల్లిగవ్వ లేని స్థితిలో చనిపోయాడు.

'పెద్దపులి – చిన్నపులి' చిరంజీవి, స్మిత





'సత్యభామ'లో చంద్రమోహన్, జయసుధ



'గణేశ్ మహిమ'లో ఆరతి

రాధమ్మ మొగుడులో అశ్రద్ధకు శిక్ష

భార్యా పిల్లలు లేని సంపన్నుడు భవానీప్రసాద్ (నాగభూషణం)ను ముసలితనంలో కంటికి రెప్పలా చూసుకుంటూన్న అపురూపమైన యువతి రాధ (ప్రభ). ఆ భవంతిలో అన్ని బాధ్యతలు నెరవేర్చేది కూడా ఆమే. ఆ రోజు ఆమె ఇల్లంతా వెతికి, ఆఖరికి ఓ గదిలో భవానీప్రసాద్‌ను పట్టుకుంది. తను లేకుండా చూసి ఆయన చుట్ట కాలుస్తున్నాడు. ఏ పని జరగకూడదని తను నియమింపబడిందో — ఆ పనే జరిగిపోయింది. ఆయన చుట్ట కాలిస్తే ప్రాణానికే ముప్పు అని డాక్టర్లు ఏనాడో హెచ్చరిక చేశారు. ఆమెకు కంగారు ఎక్కువైంది. డాక్టర్‌కి ఫోన్ చేయాలనుకుంటూండగా — డాక్టర్ (ముక్కామల) రానేవచ్చాడు. భవానీప్రసాద్ చుట్ట కాల్చాడని తెలిసి, "ఏమ్మా, రాధా! ముష్వేందు కున్నట్లు? ఏం చేస్తున్నట్లు? నిన్ను నమ్మి నీమీద పెద్దని వదిలితే — ఇంత అశ్రద్ధగా ఉంటావా? పలకవేం?" అని విరుచుకుపడ్డాడు.

రాధ తల వంచుకుంది. "క్షమించండి, డాక్టర్! నా బాధ్యత నేను మర్చిపోయాను. ఇంకొక్క క్షణంకూడా ఇక్కడ ఉండడానికి తగను... సెలవు... ఎలా వచ్చానో అలాగే వెళ్తాను."

భవానీప్రసాద్ షాక్ తిన్నాడు "రాధా!"

"అవును, బాబుగారూ! ఇన్నాళ్ళూ నన్ను మీ బిడ్డలా ఆదుకున్నారు. మీ ఋణం తీర్చుకో లేను."

"ఆగు, రాధా!... వాడి మాటలు పట్టించు కోకు... ఒక్కసారి నన్ను క్షమించానని చెప్పు... తప్పు నాది — శిక్ష నీది అవకూడదు. నా జీవితంలో కొరవడ్డ మనశ్శాంతి నీవలన లభ్యమవుతున్నదని ఆనందిస్తున్న తరుణంలో నన్ను ముంచేసి వెళ్ళిపోకు. చనిపోయిన నా బిడ్డను నీలో చూసి ఆనందిస్తున్నా. నువ్వు వెళ్ళిపోతే — నిజంగానే చచ్చిపోతా."

రాధ హృదయం ద్రవించింది. ఆరని కన్నీళ్ళ లోంచి నవ్వు మొలిపిస్తూ, "మిమ్మల్ని వదిలి ఎక్కడికీ వెళ్ళను," అంది.

భవానీప్రసాద్ గుండె తేలికపడింది. డాక్టర్ తృప్తిగా నవ్వాడు.

పి. ఎస్. రావ్ దర్శకత్వంలో పి. రామ్మోహన్ నిర్మించే జెమినీ ఆర్ట్ పిక్చర్స్ "రాధమ్మ మొగుడు" చిత్రంలో చంద్రమోహన్, మాతన్ ప్రసాద్, రాజ్‌బాబు, సాక్షి రంగారావు, సూర్యకాంతం, జయమాలిని ఇతర పాత్రధారులు.

ఉత్సాహభరితం



మీ డబ్బుకు గొప్ప విలువ
మాంషియర్ టెరీన్* కాటన్
సూటింగ్‌లు మరియు దావరీన్
షర్టింగ్‌లు—అందమైన నేతలలో...
కనులను ఆకట్టుకొనే ఆకర్ష
ణీయమైన రంగులలో—
విచక్షణా పరులైన
వారికోసం.

*టెరీన్—కాఫీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

TA/DCM/C/2 TEL

దావణగేరే
ఫ్యాషన్ వస్త్రములు.

షో రూమ్: కావేరి భవన్, బెంగళూరు-560 009.
దాజిబాన్ పేట్, హుబ్లి 580 020. చిత్ర దుర్గా రోడ్, దావణగేరే 577 002.

ది దావణగేరే
కాటన్ మిల్స్ లిమిటెడ్,
హనుమంతప్ప బిల్డింగ్స్,
చిత్రదుర్గ రోడ్, దావణగేరే-577 002

సినిమా

డబ్బు... డబ్బు... డబ్బులో ఉన్నవాడు - లేనివాడు

శ్రీకాంత్ (మోహన్‌బాబు) ఇంటికి సరస్వతి (సత్యకళ)ను తీసుకొచ్చాడు గోపి (మురళీమోహన్)

"హాయ్, గోపీ! ఏమ్రిటా ఇలా వచ్చావ్? ఓ... సరస్వతీ! ఏమ్రిటా ఈవిడ్ని వెంటబెట్టు కొచ్చావ్?" తాపీగానే అన్నాడు శ్రీకాంత్.

"సరస్వతి విషయం నీతో మాట్లాడదామని" అన్నాడు గోపీ.

"మాట్లాడడానికేముందిరా? తిరిగినంత కాలం తిరిగాం. అనుభవించాల్సిందంతా అనుభవించాం. దట్సాల్, అయిపోయింది."

"అంతటితో తీరిపోయిందనుకుంటున్నావా?"

"నేననుకుంటున్నాను. తీరలేదంటే నీలెక్కేమిటో చెప్పు... తీర్చేస్తాను.

సరస్వతికి ఆవేశం ముంచుకొచ్చింది. "డబ్బిస్తావా? నా శీలానికి డబ్బుతో విలువ కడతావా? ఆడదాని బ్రతుకు, భవిష్యత్తు డబ్బుతో గట్టెక్కేస్తుందనుకుంటున్నావా?"

"ఆవేశపడకు, సరస్వతీ! నా దృష్టిలో పగిలిపోయిన గాజు ముక్క, చెడిపోయిన ఆడదీ– రెండూ ఒక్కటే. వాటికెవరూ విలువ కట్టరు. నేను పెద్ద మనసు చేసి విలువ కట్టి డబ్బిస్తున్నందుకు సంతోషించు," అన్నాడు శ్రీకాంత్.

"అవును. నేను పగిలిపోయిన గాజుముక్కనే. నిన్ను గుడ్డిగా ప్రేమించినందుకు నాకింతటి బిరుదిస్తావని నేనూహించలేకపోయాను. పగిలిన గాజుముక్కకే పగులగొట్టే చేతిని చీల్చే శక్తి ఉంటుంది. ఆ చీల్చే శక్తి వచ్చిన రోజునే నేను నిన్ను కలుస్తాను. వస్తాను," అంటూ సత్యకళ విసురుగా వెళ్ళిపోయింది.

శ్రీకాంత్‌ను మార్చాలనుకున్నాడు గోపీ. "శ్రీకాంత్, ఇది పాపంరా. డబ్బుందన్న అహంకారంతో ఎందరు ఆడపిల్లలకు అన్యాయం చేస్తున్నావురా. ఏదో ఒక రోజున ఇందుకు నువ్వు శిక్ష అనుభవిస్తావురా."

"అనుభవిస్తూనే ఉన్నాను. రేపు మరో ఆడది వస్తుంది. నువ్వే మన్మథుడివంటుంది. నువ్వే కావాలంటుంది. నిన్నే ప్రేమించాలనంటుంది. నువ్వే



'రాధమ్మ మొగుడు'లో జయమాలిని

చూడండి!

తమిళ పంకజమల్లిక్ సమర్పించు శ్రీరాజరాజేశ్వరి సినీ ఎంటర్‌ప్రైజెస్

దేవతల కళ్యాణము


[మీనాక్షి, పద్మావతి, వళ్ళీ కళ్యాణవైభవము] ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: యు. రామకృష్ణారావు


దర్శకులు కమలాకర కామేశ్వరరావు కె. శంకర్ పి. నీలకంఠన్

సంగీతం: కె. వి. మహదేవన్, యం. యస్. విశ్వనాథన్, జి. కె. వెంకటేష్

మాటలు-పాటలు: రాజశ్రీ




DIMPLE DESIGN



Sista s/ULP/25/81

నా ప్రాణం – అంటుంది. నాలుగు రోజులు నాతోబాటు తిరుగుతుంది. ఆ తర్వాత జీవితాన్నే పంచివ్వమంటుంది. ఇదంతా మామూలుగా జరుగుతున్న పని... కాని, ఇదంతా చేస్తున్నది నేను కాదురా... మనీ !... డబ్బు చేస్తున్న పని."

"అవు నీ వాదన. డబ్బే మనిషికి ముఖ్యం కాదురా. డబ్బు ఎవరైనా గడించొచ్చు. ఏ గాడిదైనా, ఏ గడ్డయినా తిని సంపాదించొచ్చు. కాని, సంపాదించలేనిది ఒక్కటే. మనిషి మనసు – నా అన్న ఒక్క మనిషిని సంపాదించలేదు. నిస్వార్థంగా నిన్ను ప్రేమించే ఒక్క మంచి మనసును సంపాదించలేదు."



'నాయుడుగారబ్బాయి'లో కృష్ణ, రావుగోపాలరావు


శ్రీకాంత్ నిర్లక్ష్యంగా తన ధోరణిలోనే జవాబిచ్చాడు : "గోపీ ! డబ్బు లేనివాళ్ళు చెప్పే వేదాంతంరా ఇది. డబ్బు లేనివాడికి డబ్బుకున్న స్వార్థం గురించి, శక్తిని గురించి మాట్లాడే అర్హత లేదు. ఆ అర్హత ఉన్నవాణ్ణి నేను చెబుతున్నాను, మనిషికి డబ్బు ఉంటే చాలని నా సిద్ధాంతం."


ఇక, అతనితో వాదించి ప్రయోజనం లేదనిపించింది గోపీకి.

విజయబాపినీడు నేతృత్వంలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించిన శ్యాంప్రసాద్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్‌వారి "డబ్బు...డబ్బు...డబ్బు" చిత్రానికి జి. రామమోహనరావు దర్శకుడు.


శ్రీ సారసా మూవీస్
సత్యభామ
ఈస్ట్‌మన్‌కలర్
కె.రాఘవేంద్రరావు B.A కె.సారథి
లక్ష్మీఫిలింస్
ఫోటోలు: వి.యం.సి.



అనుభూతికి
వేంకటేశ్వరస్వామిని
పూజ పెట్టెతో ప్రతినిత్యం దర్శించడం
* అద్భుతంగా చెక్కిన శ్రీ వేంకటేశ్వరస్వామి మరియు శ్రీ పద్మావతిదేవి పటాలు రోజువారి దర్శనం కొరకు
* ప్రకాశవంతమైన పరిమళమైన మంచి గంధంతో చేయబడినవి
* తేలిక బరువుతో పటిష్ఠంగా చేయబడింది
* ఏయిర్ టైట్ మూత మరియు 4 కంపార్ట్‌మెంటులు
* మీరు ఇంట్లో ఉన్నా లేదా ప్రయాణిస్తున్నా మీ పూజ, దర్శనం యధావిధిగా జరుపుకోవచ్చు
ANJALI®
Pooja Box
ప్రతిభక్తునివద్ద తప్పనిసరిగా ఉండవలసినది
ఉచితం
ఒక ధూప్ స్టిక్ మరియు ఒక అకర్షణీయమైన కలర్ ఫోల్డర్
పెద్ద షాపులన్నింటిలో లభించును
నుంచి మంచి వస్తువులు ఉద్భవిస్తాయి
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్
తిలక్‌రోడ్, హైద్రాబాద్ - 1, PH : 221198, 34819


సంఘంలో జరిగే దురంతాలకు
తెల్ల బోతుందొక చట్టం!!
ఎ.పూర్ణచంద్రరావు
సమర్పించు
శ్రీకర్ ప్రొడక్షన్స్
SREEKAR
చట్టానికి కళ్ళులేవు
కలర్
నిర్మాత
వంకినేని సత్యనారాయణ
దర్శకత్వం
ఎస్.ఎ. చంద్రశేఖర్
ముల్లుని ముల్లుతోనే తీయాలనే
భావంతో ఆశయ సిద్ధి కోసం
రంగులు మారుస్తోందొక సత్యం!!
SREE PUBS



లింటాస్. L. 73-140 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



'డబ్బు! డబ్బు! డబ్బు!'లో మురళీమోహన్, రాధిక

సినిమా

సత్యభామ


"అక్టోబర్ చివరి వారంలో రిలీజ్," అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన దర్శకత్వంలో కె. సారథి నిర్మించిన శ్రీ సారసమూవీస్ వారి పై చిత్రంలో జయసుధ టైటిల్ రోల్ పోషించింది. చంద్రమోహన్, కాంతారావు, అల్లు రామలింగయ్య, సవిత, వి. కె. పద్మిని తక్కిన పాత్ర ధారులు. సత్యానంద్, చక్రవర్తి, వేటూరి, కె. ఎస్. ప్రకాష్, శ్రీనివాసరాజు ప్రభృత సాంకేతిక వర్గంతో కె. వి ఆర్. చౌదరి ఈ చిత్ర సమర్పకులు.

వి. మధుసూదనరావు దర్శకత్వంలో తొలిసారిగా కృష్ణ

"హైదరాబాద్‌లో అక్టోబర్ 21 న షూటింగ్ మొదలవుతుంది." అన్నారు వి. మధుసూదనరావు. ఈయనకిది 61వ చిత్రం. ఈయన దర్శకత్వంలో కృష్ణ తొలిసారిగా నటించే వి. ఎం. డి. ప్రొడక్షన్స్ చిత్రాన్ని విష్ణుప్రసాద్ శర్మ నిర్మిస్తారు. జయప్రద, గీత, సత్యనారాయణ ప్రభృతులు పాల్గొంటారు. సత్యానంద్, చక్రవర్తి, పుష్పాల గోపీకృష్ణ, ఎస్. దామోదర్ మున్నగువారితో చరిత్ర సమర్పిస్తుంది చిత్రాన్ని.

ఏమండోయ్, శ్రీమతిగారూ!

"టైటిల్ లాగే మా కొత్త చిత్ర కథ కూడా విశిష్టమైనది," అన్నారు రాజ్యలక్ష్మి కంబైన్స్ అధినేత యు. ఎస్. ఆర్. మోహనరావు. తొలి పాట రికార్డింగ్, తొలి షూటింగ్ కూడా అక్టోబర్ 9న ప్రారంభమయ్యాయి. చంద్రమోహన్, రాధిక, గిరిబాబు, కె. విజయ, నిర్మల, పి. ఎల్. నారాయణ, ప్రభృత తారాగణం. కాశీ విశ్వనాథ్ సంభాషణం కర్త. కృష్ణ–చక్ర సంగీత దర్శకులు. బి. కోటేశ్వర రావు ఛాయాగ్రాహకుడు. భాస్కరరాజు శిల్పదర్శకుడు డి. రాజగోపాల్ సంకలన కర్త. "తొలి షెడ్యూల్ అక్టోబర్ 21 వరకు ఉంటుంది," అన్నారు దాసరి పర్యవేక్షణలో ఈ చిత్రానికి దర్శకత్వం వహించే రేలంగి నరసింహారావు.



Bharat Overseas Bank's

A colourful way to save for your future. Just invest Rs 37200/- and get a Cash Certificate that's worth Rs 100000/- After 120 months you can collect Rs 100000/-

Our Cash Certificates are available in the following denominations -
Rs 500/-, Rs 1000/-,
Rs 5000/-, Rs 10000/-,
Rs 50000/-, Rs 100000/-,


Cash Certificates

Bharat Overseas Bank Ltd.
Regd Office Oxford House Mount Road Madras-600 006
making money colourful.

Visit the nearest BOB branch at

5-1-744, Kalidas Building, Bank Street, Hyderabad-500 001 ● Seaman's Building, Main Road, Visakhapatnam-530 001 ● CSI, Complex, Cathedral Road, Madras-600 006 ● 180, Thambu Chetty Street, George Town, Madras-600 001 ● 41, East Mada Street, Mylapore, Madras-600 004 ● 9, Madley Road, T Nagar, Madras-600 017 ● 83 Plot No 4035, V Block, IV Main Road, Anna nagar, Madras-600 040 ● 209, Dewan Bahadur Road, R S Puram, Coimbatore-641 002 ● 42, Arunachala Asari Street, Salem-636 001 ● 1, Bird's Road, Contonment, Tiruchirapalli-620 001 ● 73, West Avani Moola Street, Madurai-625 001

E P BOB 103-81 A



ఫలానా చోట భద్రత ఉంటుందని గట్టిగా నమ్మి మీ డబ్బును అక్కడ దాస్తారు. ఆ నమ్మకం కాస్తా వమ్మయితే...! అలా జరిగే అవకాశాలు లేకపోలేదు. అందుకే - కష్టార్జితాన్ని ఎక్కడ మదుపు పెట్టాలా అన్న విషయంలో మీరు బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి రావడం చాలా ముఖ్యం.

రెండు దశాబ్దాల అనుభవం ఉన్న మార్గదర్శిలో మీరు పొదుపుచేసే మొత్తాలకు పూర్తి రక్షణ ఉంటుంది. అందరి అవసరాలకూ సరిపడే విధంగా వివిధ రకాల చిట్‌లు మార్గదర్శిలో మీకు అందుబాటులో ఉన్నాయి. అంతేకాదు, మీరు పొదుపుచేసే మొత్తాలకు ఆకర్షణీయమైన డివిడెండ్లు కూడా తోడవుతాయి.

మార్గదర్శిలోని హితులు మీ ఆశలకూ, ఆశయాలకూ ఒక ఆకృతి కల్పిస్తారు. మార్గదర్శిలో పొదుపు చేస్తే ధనానికి పూర్తి రక్షణ ఉంటుందని లక్షమందికి పైగా ఇప్పటికే గ్రహించారు.

మరి మీ మాటేమిటి ?

డబ్బు కోసమేనా మీ చింత - మార్గదర్శి వున్నది మీ చెంత!

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేటు లిమిటెడ్
మార్గదర్శి హౌస్, ఆబిడ్ సెంటర్, హైదరాబాద్ - 500 001.

శాఖలు: ● ఆబిద్ సెంటర్, హైదరాబాద్ ● లక్డీకాపూల్, హైదరాబాద్ ● చిక్కడపల్లి, హైదరాబాద్ ● అమీర్‌పేట, హైదరాబాద్ ● చంద్రలోక్ కాంప్లెక్స్, సికిందరాబాద్ ● బిసెంట్ రోడ్, విజయవాడ ● బందరు రోడ్, విజయవాడ ● మెయిన్ రోడ్, గుంటూరు ● మెయిన్ రోడ్, కాకినాడ ● ఇన్నీసుపేట, రాజమండ్రి ● నెహ్రూ రోడ్, కర్నూలు ● మెయిన్ రోడ్, విశాఖపట్నం ● జె. పి. ఎన్. రోడ్, వరంగల్

KIRON/MCF/81/1

డీలక్స్ వారి నవంబర్ 5 విడుదలలు

ముచ్చటగొలిపే బొమ్మ ముఖచిత్రాలతో...
ఆంధ్రుల ప్రియతమ రచయిత్రి

మాదిరెడ్డి సులోచన

నవలామాల...
ఏ పత్రికలలోనూ సీరియల్‌గా కాక
డైరెక్టుగా వెలువడుతున్న నవల-

• ఎంత ఘాటు ప్రేమయో-
వెల: 12.50

నవంబర్ 5 లోపు ఆర్డరు పెట్టువారికి
రూ.11లకే సప్లయి చేయబడును
మరియు... పాఠకుల ప్రశంసలు పొందిన

• బిందుపథం రూ.12.50
• రవిచంద్ర రూ.10.00
• శ్రీమంతులు రూ.10.00
• ఎదగని మనసులు రూ.10.00
• సుషుప్తి రూ.10.00

ముందుగా మీ దగ్గరలోని బుక్ షాపుల్లో గాని, న్యూస్ ఏజెంటు దగ్గరగాని అడగండి. లేదా- మీకు కావలసిన పుస్తకం వెలలో 1 రూపాయి తగ్గించి M.O. చేయండి పోస్టు ఖర్చులు మేమే భరించి ఆ రూపాయికి V.P.P లో పంపుతాము!

డీలక్స్ పబ్లికేషన్స్

ఏలూరు రోడ్ • విజయవాడ-520 002

సి ని మా

నాయుడుగారబ్బాయి ప్రేమ పాఠాలు !

మాధవి (అంబిక), చంద్రం (కృష్ణ)కు మనసిచ్చింది. ఈ విషయం రాజశేఖరం (రంగనాథ్)కు తెలియదు మాధవిని ఎలాగైనా తనదానిగా చేసుకోవాలని రాజశేఖరం ఆశ అతన్ని ఓ ఆట ఆడించాలని అనుకున్నాడు చంద్రం. మారువేషంలో వచ్చి, అతనికి ప్రేమపాఠాలు నేర్పుతానన్నాడు. రాజశేఖరం నమ్మాడు. ఓ సాయంత్రం మాధవితో కలిసి మాట్లాడడానికి చంద్రం, రాజశేఖరం హోటల్లోనికి వచ్చారు

"అలా దారికి రారా, బచ్చా !" అంటూ చంద్రం, మాధవితో "దేఖో, మాధవీ ! వీడు ముందు అమెరికన్ స్టయిల్లో ట్రై చేశాడు ఆ తర్వాత ఇండియన్ స్టయిల్లో అటాక్ ఇచ్చాడు... ఏరా ?" అన్నాడు

"ఆఁ .. అవును," అన్నాడు అమాయకంగా రాజశేఖరం

"మాధవీ, నీ ఆస్తి కాదు వీడికి ముఖ్యం. నీ ప్రేమ . ఏంరా ?"

"అవును," అన్నాడు రాజశేఖరం ఉప్పొంగిపోతూ.

"ఈ ప్రేమ కుక్కను చీదరించుకోకు," అన్నాడు చంద్రం, మాధవికి కనుసైగ చేస్తూ.



'అక్క మొగుడు-చెల్లెలి కాపురం'లో ప్రభ, చంద్రమోహన్, సువర్ణ

రాజశేఖరం ఆముదం తాగిన వాడిలా ముఖం పెట్టాడు. "దోస్త్ ! మరీ కుక్క, పిల్లి, పంది – ఇలాంటి ఉపమానాలు నామీద ప్రయోగించకు ప్లీస్ !"


"ఎమోషన్‌లో ఏ మాటొస్తే ఆ మాటంటానురా కాదంటే, వెళ్లిపోతాను," అంటూ చంద్రం పోబోయాడు

రాజశేఖరం బిత్తరపోయాడు "ఆగాగు ! అనూ – ఫరవాలేదు దోస్త్, దోస్త్ అనుకోవడంలో తప్పలేదు అనూ, దోస్త్, అనూ !" అ ఇష్టం లేకపోయినా పైకి అన్నాడేగాని, ఇంకా ఇలాంటి మాటలు ఇంకా ఎన్ని వినవలసివస్తుందోనని లోపల మాత్రం గుబులుగానే ఉంది . అయినా, తప్పదుగా ?

డైరెక్టర్ బి వి ప్రసాద్ "ఇలా ప్రేమపాఠాలు నేర్పడానికి వచ్చిన చంద్రం, రాజశేఖరానికి గుణపాఠం నేర్పుతాడు," అంటూ ఆ సన్నివేశాన్ని వివరించారు.

రాజీవి ఫిలిమ్స్ "నాయుడుగారబ్బాయి" చిత్రానికి దాసరి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు సమకూర్చారు ఎన్. రామలింగేశ్వరరావు, బి వి పి. ఎ గోపీనాథ్ ఈ చిత్ర నిర్మాతలు.

కృష్ణ హీరోగా ఈ సంస్థ ఫిబ్రవరిలో ప్రారంభించే మరో చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు.





ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళకోసం నమ్మకంగా వాడబడేది లవంగనూనె

కొత్త

ఇదిగో


ప్రామిస్ పళ్ళపొడి

అనాదిగా వాడబడుతున్న లవంగనూనెతో కూర్చినది

లవంగనూనెతో కూడిన ప్రామిస్ పళ్ళపొడి మీకెలా తోడ్పడుతుందో చూడండి.

- నోటిలో దుర్వాసనను, దంతక్షయాన్ని కలిగించే క్రిములను తొలగిస్తుంది. మీ నోటిని శుభ్రంగా రూపొందిస్తుంది.
- మీ చిగుళ్ళు ఆరోగ్యం చిందించేలా చేసి అతి మెల్లగా రుద్దుతుంది.
- మీ పళ్ళను తెల్లగా తళతళలాడేలా చేస్తుంది.
- పిప్పరమెంట్ మరియు లవంగనూనె యొక్క సాటిలేని రుచి.

బలసిరా
—సౌఖ్యమైన జీవనానికి అధునాతన సాధనాలు



కొత్తది. సాటిలేనిది. లవంగనూనె గలది ప్రామిస్ పళ్ళపొడి

CHAITRA-BLS-436 TEL

నిజమైన పుత్రుడు



దీపావళి కథలపోటీలో బహుమతి రు.600 పొందిన కథ

“శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః”- అంటూ చొరవగా ఆ డాబా యింట్లో అడుగు పెట్టాడు వెంకటపతి, ఆ రోజు వుదయం.

“అన్నయ్యగారా! .... వస్తున్నాను కూర్చోండి” - ఎన్నో సంవత్సరాలుగా పరిచయం వున్న స్వరం కాబట్టి వచ్చింది వెంకటపతి అని ఇట్టే గుర్తుపట్టి, లోపల్నించి బయటికి తొంగి చూడకుండానే పలికింది జానకమ్మ. ఆ వెనకే ఏమిటో ఆత్రుత అణచుకోలేనట్లు ఇవతలికి వచ్చేసింది కూడా.

“ఊరు నుంచి ఎప్పుడు వచ్చారు అన్నయ్యగారూ? .. కృష్ణమూర్తి, కోడలు అంతా కులాసాయేనా?”

“ఆ అంతా కులాసాగానే వున్నారమ్మా”

“ప్రతిరోజూ వుదయం పూట మీరు క్రమం తప్పకుండా ఈ ఇంటికి రావడం, ఏవో మంచిచెడులు మాట్లాడుకోవటం బాగా అలవాటైపోయింది అన్నయ్యగారూ. అటువంటి మీరు వూరు వెళ్ళారు. అప్పట్నుంచీ నాకేమిటో వెలితి, అసంతృప్తి ..”

“అంతా నీ అభిమానం జానకమ్మా”

“మీ మంచితనం కూడా అన్నయ్యగారూ! . నేను మరిచిపోలేనివి గడిచి

పోయిన రోజులు, వాటికి సంబంధించిన జ్ఞాపకాలనే ... అవి తలుచుకున్నప్పుడల్లా మీరూ నా మనసులో మెదులుతూంటారు... నేను ఈ ఇంటికి వచ్చాక మీరు కనిపించని రోజులేదు ... అసలు మీ అబ్బాయి దగ్గిరే పూర్తిగా వుండిపోతానని చెప్పివెళ్ళిన మీరు పదిరోజులు తిరక్కుండానే తిరిగి వచ్చెయ్యటమేమిటి అన్నయ్యగారూ ?''

''అలా అనే అందరికీ చెప్పివెళ్ళాను. కానీ జానకమ్మా ఆ కొత్త వాతావరణంలో ఇమడలేకపోయాను. అయినా పుట్టి పెరిగినగడ్డ, నమ్ముకున్న వృత్తి - ఇక్కడ వుంటేనే నాకు ఎంతో సంతృప్తిగా వుంటుందమ్మా.''

''అలా అని ? ... జీవితకాలం మొత్తం ఈ యాచక వృత్తిలోనే బ్రతుకుతారా ? ... పుట్టి పెరిగినగడ్డ, నమ్ముకున్న వృత్తి అంటూ ఛాందసాలకు పోయి ప్రయోజనంలేదు అన్నయ్యగారూ. ఎక్కడ నాలుగురోజులు వుంటే అదే మన వూరు ...''

జానకమ్మ మాటలు వింటున్న వెంకటపతి ముఖకవళికల్లో మార్పు పొడసూపింది. అది ఆమె గమనించకూడదని వెంటనే కృత్రిమమైన వుత్సాహాన్ని అనునయించి,

''ఎంతసేపూ నా యోగక్షేమాలే త్రవ్వుతున్నావుగాని మీ యింటి విషయాలు మాత్రం చెప్పటంలేదు జానకమ్మా నువ్వు... ఇంతకూ మీ శేఖరం, కోడలు కనిపించరేం?'' అడిగాడు.

''మా శేఖరం ఆఫీసు పనిమీద హైదరాబాద్ వెళ్లాడు ... ఊళ్ళోనే ఇల్లు కద – రెండురోజులు పుట్టింట్లో గడిపి వస్తానని వెళ్ళింది కోడలు.''

''నీ ఆరోగ్యం అదీ బావుంటోందా ?''

''నా ఆరోగ్యానికేం అన్నయ్యగారూ, నిక్షేపంలా వుంటేను ! అయినా మా శేఖరం నాకు ఏ రోగం రొప్పు లేకుండానే మధ్య మధ్య డాక్టరుతో పరీక్ష చేయించి నా ప్రాణాలు తోడేస్తున్నాడంటే నమ్మండి. కోడలు కూడా వాడికే వత్తాసు పలుకుతోంది.''

''బుద్ధిమంతుడైన కొడుకు, సలక్షణమైన కోడలు – భాగ్యమంటే నీదే జానకమ్మా.''

ఆ పొగడ్తకు మురిసిపోయిన జానకమ్మ, ''అన్నట్టు అన్నయ్యగారూ, మన మాటల మధ్య మీకు ప్రొద్దెక్కిపోవటంలా ! మా ఒక్క ఇంటి దగ్గిరే గంటలతరబడి వుండిపోతే మీకు భుక్తి ఎట్లా గడుస్తుంది ?... ఉండండి... వస్తాను'' అంటూ లోపలికి వెళ్ళింది.

గర్మం తీసుకొని రోడ్డుమీదికి వచ్చి వెనక్కు తిరిగి ఆ యింటిని, ఎవరో ఆప్త బంధువుకు వీడ్కోలు చెబుతున్నట్లు డాబా వరండాలో నిలబడివున్న జానకమ్మను ఒక్కసారి చూసి తిరిగి ముందుకు నడవటం మొదలుపెట్టాడు వెంకటపతి.

ఏమిటో ఆ యింటికీ, తనకు అనుబంధం! సంవత్సరాలకు సంవత్సరాలే గడిచిపోతున్నా అది పెనవేసుకొని అలాగే వుండిపోయింది.

అడుగులు ముందుకు పడుతుంటే ఆలోచనలు వెనక్కు మళ్ళుతున్నయ్ వెంకటపతికి.

దాదాపు ఇరవై సంవత్సరాల క్రిందటి మాట...

ఒక రోజున వెంకటపతి తన వృత్తి ధర్మం నిర్వహిస్తూ ఇదే బజారున నడుస్తూండగా, ''పంతులుగారూ, ఇలా రండి'' అన్న పిలుపు వినిపించింది ఒక పెంకుటింట్లోంచీ.

క్రిందటి రోజువరకు ఖాళీగా వుందనుకున్న ఇంట్లోంచే పిలుపు రావటంతో, 'ఇందులోనూ ఎవరో ప్రవేశించారన్నమాట. శుభం.' అనుకొంటూ సంకోచించకుండానే వెళ్ళాడు వెంకటపతి అక్కడికి.

పిలిచిన స్త్రీ – మాట మంతి లేకుండానే లోపలికి వెళ్ళి పళ్ళెంలో బియ్యం పోసి తెచ్చి అతడి జోలెలో పోసింది, ''ఈ బజారుకు వచ్చినప్పుడు మరిచిపోకుండా ఇక్కడికీ వస్తూండండేం ?'' అంటూ. అంతే. అప్పుడు మరెలాంటి సంభాషణకూ అవకాశం ఇవ్వలేదు. ఆమె దాతృత్వాన్ని మనసులోనే పొగుడుకుంటూ ఆ యింటినుంచీ వచ్చేశాడు వెంకటపతి. అంతేకాదు. అది మొదలు అనవాయితీగా అక్కడికి వెళ్తూనేవున్నాడు అతడు.

ఈలోగా ఆమెను గురించి నలుగురూ రకరకాలుగా చెప్పుకోవటం విన్నాడు వెంకటపతి... ఊళ్ళో కొంచెం ఆస్తిపాస్తులు కలవాడుగా పేరుబడ్డ నిరంజనరావు ఆమెను ఎక్కణ్ణుంచో లేవదీసుకొచ్చాడట. పేరు జానకి. అయిదేళ్ళ కొడుకు కూడా వున్నాడు... 'ఎంత సిగ్గుమాలింది కాకపోతే డబ్బుకు ఆశపడి ఇట్లా లేచివస్తుంది !' అడంగులు ముక్కున వేలేసుకున్నారు, అబ్బురంగా చెప్పుకొని. ఒకరిద్దరు పెద్దలు, ''ఎంత యాచకవృత్తిలో వున్నా నాలుగు బియ్యపు గింజలకు ఆశపడి ఆ నీతి, జాతి లేని దానింటికి నువ్వు వెళ్ళటం మాకేం నచ్చలేదు'' అని వెంకటపతితోనూ అన్నారు. కానీ, పట్టించుకోలేదు అతడు.

రోజులిలా గడుస్తూండగానే ఒకనాడు, ''మీ పేరు అడగాలనుకొని ఎప్పటికప్పుడు మరిచిపోతున్నాను. అభ్యంతరం లేకపోతే చెప్పండి.'' అంది జానకి.

''నన్ను వెంకటపతి అంటారమ్మా'' మామూలుగానే చెప్పాడు.

''వెంకటపతి అన్నయ్యగారూ ! ఊళ్ళో నలుగురూ నన్ను గురించి నాలుగు రకాలుగా అనుకుంటున్నారు. నాకు తెలుసు. అందరితో పాటే మీరూ నన్ను వెలివేసినట్లు చూస్తారా ఇక ?''

''అలా మిమ్మల్ని చూడాలనుకొనే పక్షంలో ఈ యింటి గడప తొక్కేవాణ్ణే కాదు.''

''సంతోషం అన్నయ్యగారూ... కాకపోతే నేను వయోవరంగా మీకంటే చిన్నదాన్ని. కాబట్టి మీరు ఏకవచన సంబోధన చేస్తేనే బావుంటుంది నా విషయంలో.''

''అలాగేనమ్మా.''

దాంతో ఉప్పొంగిపోయిన జానకి లోపలికి వెళ్ళి కాఫీ తెచ్చి మొహమాటంతో వద్దని మొత్తుకుంటున్న వెంకటపతితో దాదాపు బలవంతం చేసి త్రాగించింది. తర్వాత,

''లోకం దృష్టిలో నేను చేసింది తప్పే అన్నయ్యగారూ... కానీ, నా వరకు నేను మంచి పనే చేశానని తృప్తి పడుతున్నాను... కట్టుకున్న భర్త అకస్మాత్తుగా పోయాడు. ఏవో మూఢనమ్మకాలను అడ్డుపెట్టుకొని అత్తమామ నా ఆలీగతీ పట్టించుకోవటం మానేశారు. దాంతో నేను కర్తవ్యం గురించి ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడింది... ఈలోగా అదృష్టవశాత్తు ఆ గర్భ శ్రీమంతుడైన నిరంజనరావుగారు తారసపడ్డారు. పుట్టింట్లో పేదరికం – ఆ నరకయాతన అనుభవించలేక, ఎక్కడికైనా వెళ్ళి వుద్యోగంలో చేరి స్వేచ్ఛగా బ్రతుకుదామని నా బిడ్డను తీసుకొని ఇంటిదగ్గిర బయలుదేరిన నాకు, రోడ్డు దగ్గిరికి వచ్చేసరికి బస్ దొరకలేదు. కొంతసేపటికి నిరంజనరావుగారి కారు అటుగా వచ్చింది. నన్ను, నా బిడ్డను చూసి ఆయనంతట ఆయనే దాన్ని ఆపుచేశారు. సందేహించకుండానే ఎక్కి కారులో కూర్చున్నాను... నేనిలా నిరంజనరావుగార్ని ఆకట్టుకొని వచ్చింది సుఖభోగాలలో తేలిపోవటానికి కాదండీ – నా బిడ్డ బంగారు భవిష్యత్తును



నిజమైన పుత్రుడు

గురించి! ఆయన కూడా శేఖర్‌ను తన బిడ్డలతో సమానంగా చూసుకొని విద్యా బుద్ధులు నేర్పిస్తానని వాగ్దానం చేశారు. నిరంజనరావుగారే కనుక 'నీ బిడ్డ సంగతి నాకు అనవసరం' అని అనివుంటే నేనిలా రావటం జరిగేదే కాదు'' అంటూ తన దీనగాథను చెప్పింది.

''ప్రతి మనిషికీ తన మనస్సే తనకు సాక్ష్యం... లోకులు పలుకాకులు. వాళ్ళ మాటలు పట్టించుకోవటం అనవసరం జానకమ్మా'' — తనకు తోచిన రెండు మాటలూ అని ధర్మం తీసుకొని వచ్చేశాడు ఆవేళ్టికి, వెంకటపతి.

మరొక రోజు ఏవో మాటల సందర్భంలో అడిగింది జానకి —

''పౌరోహిత్యం చేయకుండా యాచక వృత్తిలోకి దిగారేం అన్నయ్యగారూ? దానికంటే ఇదే లాభసాటా?''

''లేదమ్మా. మా తండ్రిగారు గతించటంతో చిన్నతనంలోనే కుటుంబ భారం నామీద పడింది. అయినా ఒక గురువుగారి దగ్గిర చేరాను స్మార్తం నేర్చుకుందామని... ఏమిటో... విద్య పూర్తిగా నేర్చుకోలేక పోయాను... వచ్చీరాని పాండిత్యంతో లోకాన్ని మోసం చేయటం ఇష్టంలేక చివరికి ఈ వృత్తిలోనే వుండిపోయాను.''

''మీరు మరీ అంత నిజాయితీతో వుంటే ఎలా అన్నయ్యగారూ? ... నాలుగు డబ్బులు సంపాదించుకోవాలంటే ...''

''డబ్బును గురించి ఆత్మవంచన చేసుకోలేనమ్మా.''

వెంకటపతి అలా ఖండితంగా చెప్పాక మరెప్పుడూ ఆ ప్రస్తావన తేలేదు జానకి.

ఇంకోరోజు ''మీ కృష్ణమూర్తిని ఒకసారి మా యింటికి తీసుకు రండి అన్నయ్యగారూ'' అంది జానకి, తనకూ ఒక్కడే కొడుకనీ, పేరు కృష్ణమూర్తనీ వెంకటపతి చెప్పిన మీదట. అలాగే చేశాడు అతడు. శేఖర్, కృష్ణమూర్తుల వయసు దాదాపు ఒకటే ... వెంకటపతి భార్య సంవత్సరం క్రిందటే పోయిందనీ, ప్రస్తుతం కృష్ణమూర్తి తల్లి లేని పిల్లవాడనీ — అతడంటే ఎంతో జాలి, అభిమానం జానకికి.

కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. ఈలోగా నిరంజనంగారు ఆ పెంకుటింటిని పడగొట్టించి దానిస్థానే డాబా కట్టించారు. జానకి పేర కొంత సొమ్మును బ్యాంకులో వేశారు. అలా చేయమని ఆమే చెప్పింది తన బిడ్డ భవిష్యత్తు కోసం. తర్వాత అనుకోకుండ గుండెపోటు వచ్చి కన్నుమూశారు ఆయన.

* * *

''నమస్కారం అయ్యగోరూ! ... తమరు నిన్ననే వచ్చారంట వూరునుంచీ. ఇందాక మా ఆడది చెప్పింది లెగండి'' — అంటూ వచ్చాడు రంగయ్య.

''నమస్కారం ... ఏం రంగయ్యా, కులాసా?'' అప్పుడే వంట ప్రయత్నంలో పడ్డ వెంకటపతి ఇవతలికి వచ్చాడు.

''కులాసాయేనండీ ... రాత్రి బండేశాను. బేరాలు బాగున్నయ్ ... అందుకే ఈయాళ ఇప్పటిదాకా బండిని వదిలిపెట్టలేదు.''

''సంపాదనతోపాటు ఆరోగ్యం కూడా కొంచెం జాగ్రత్తగా చూసుకుంటూ వుండు రంగయ్యా.''

''అట్టాగేనండీ...సరేగాని అయ్యగోరూ, తమరు పూర్తిగా అబ్బాయిగారి దగ్గిరేవుండి పోతానని చెప్పెళ్ళారు కద? మరి అప్పుడే వచ్చేశారు?''

''అందరికీ అలాగే చెప్పివెళ్ళాననుకో ... కానీ, ఆ వూరి నీళ్ళు నాకు బొత్తిగా సరిపడ లేదు రంగయ్యా.''

''నిజమే బాబూ. కొందరికి పొరుగూరు ఎళ్తే అక్కడి నీళ్ళు సరిపడవు. నాకూ అనుభవమే...మరి అబ్బాయిగారు, కోడలుగారు..''

''అంతాకులాసాగానే ఉన్నారురంగయ్యా.''

''నాక్కావలసింది అదే బాబూ ... రాత్రంతా నిద్దర్లేదు ... కాస్తంత కూడు తిని పడుకోవాలి ... వస్తాను అయ్యగారూ'' వచ్చిన దారినే వెళ్ళాడు రంగయ్య.

వెంకటపతి వుంటున్న ఇంటి ప్రక్క ఖాళీ స్థలంలో పాక వేసుకొని కాపురం వుంటున్నాడు రంగయ్య. రిక్షా తొక్కి జీవనం చేస్తున్నాడు అతడు.

రంగయ్య వచ్చి వెళ్ళిన దిక్కే చూస్తూ కాసేపు నిలబడిపోయాడు వెంకటపతి.

ఇది సమాజం. దీనిలో కుటుంబానికీ కుటుంబానికీ మధ్య అనుబంధం వుంటుంది. మనిషికి మనిషికి మధ్య ఆత్మీయత చోటు చేసుకుంటుంది. ఆ ఆత్మీయతలోంచీ గౌరవం, జాలి, సానుభూతి—ఇత్యాదివి పుట్టుకొస్తుంటాయి. ఇది తన చుట్టూ వున్న, తనకు తెలిసిన సమాజం. కొన్నిచోట్ల ఈ సమాజమే వికృతంగా మారి తోటి మనిషి సాటి మనిషిని పీక్కుతినే సందర్భాలూ వున్నయ్. అది వేరే విషయం.

తన సమాజంలో జానకమ్మలాంటి ఉదార వ్యక్తులు, రంగయ్యలాంటి సాధువర్తనులు వున్నారు. తను మనశ్శాంతి పొందగలిగాడంటే, హాయిగా బ్రతుకుతున్నాడంటే – అది వాళ్ళకు ఎంతో ఆత్మసంతృప్తి! అందుకే అంత యిదిగా అడుగుతున్నారు కన్నకొడుకు దగ్గిర తను గడిపిన జీవితం గురించీ, అక్కడే వుండి పోకుండా వెంటనే తిరుగు ప్రయాణమై రావటం గురించీ... కానీ... కానీ.. ఏమని చెప్పగలడు?

* * *

తను ఏ పేదరికంవల్ల అణగారిపోయాడో, ఏ విద్యావిహీనతలవల్ల ఈ లోకంలో అసమర్థంగా మిగిలిపోయాడో — అవి తన బిడ్డ భవిష్యత్తుకు ప్రతిబంధకాలు కాకూడదని కృష్ణ పుట్టినప్పుడే అనుకున్నాడు వెంకటపతి.

దీపావళి

ఎద చీకటి పొదరింటికి
మానవతా మతాబులు
మదిలోపలి భావాలను
వెలిగిగక్కే చిచ్చుబుడ్లు
కాలగమన తీరులోన
విష్ణుచక్ర వింతహేల
కాంతి మహాకరరాసుల
వెలిగిగక్కే వెన్నముద్ద
చీకటి భావాలద్రోలు
సీమటపాకాయ ప్రమోత
చిరువంతల చీకుపోవ
కాకరపువ్వొత్తి వెలుగు
ప్రాంగణాన ప్రమిదలలో
ఆత్మ తత్వజ్ఞానకళిక
వెరశి మనిషి మనిషిగా
జీవించే అనుభవాల
కళాకేళి
దీపావళి

— పాండ్యశ్రీ



కాల్‌కెమికో వారి ఒక ఉత్పాదన. నాణ్యతకై చూచి వాడేవారికి

HTC-CCC-4400

ఆ పదాశయాన్ని దృష్టిలో పెట్టుకొనే భార్య అకస్మాత్తుగా పోయినా,వయసులో వున్నా పునర్వివాహం చేసుకోలేదు. తన సర్వస్వం కృష్ణుడే అనుకొని ఒకటికి నాలుగు పేటలు యాచనకు తిరిగి, అర్ధ కూడు తిని – ఎలాంటి లోటూ రాకుండా కొడుకును చదివించాడు. కృష్ణ కూడా ఎంతో తెలివితేటలు గలవాడు. ప్రతి సంవత్సరం ఫస్ట్ క్లాసులోనే ప్యాసయ్యేడు. అదృష్టం బావుండబట్టి ఈ గడ్డు కాలంలోనూ అతడికి వుద్యోగం దొరికింది... ఇక తన జన్మ చరితార్థమైనట్లేనని భావించుకున్నాడు వెంకటపతి.

ఉద్యోగపు మొదటి నెల జీతంలో కొంత డబ్బు తండ్రికి పంపాడు కృష్ణ. అంతేకాదు. 'నువ్వు ఒక్కడివీ అక్కడ వుండటమేమిటి ? నా దగ్గిరకి వచ్చేయ'మని వుత్తరం కూడా రాశాడు. కొడుకు పంపిన మనియార్డరు గురించీ, వ్రాసిన వుత్తరం గురించీ ఎంత మురిసిపోయాడో ? ఎందరికి ఘనంగా చెప్పుకున్నాడో! కానీ ఆ ఆనందం తాత్కాలికమే అయింది వెంకటపతికి.

విజమైన పుత్రుడు

మూడు నెలలు తిరక్కుండానే కృష్ణ దగ్గిరనుంచీ వేరే వుత్తరం వచ్చింది, "నాకు సంబంధం కుదిరింది యిక్కడ. ముహూర్తం కూడా నిశ్చయమైపోయింది నాన్నా. నీవు పెళ్ళి రోజుకు వస్తే చాలు" అంటూ.

ఆ వుత్తరాన్ని చూసుకున్న వెంకటపతి, 'ఒక కొడుకు అహర్నిశలూ తన అభ్యున్నతి కోసమే పాటుబడిన కన్నతండ్రికి యిచ్చే విలువ, గౌరవం యింతేనా ?' అని, కృష్ణ కారణంగా మొదటిసారి బాధపడ్డాడు.

"ఏదోలెండి అన్నయ్యగారూ... వయసులో వున్న కుర్రవాడు. కొంచెం త్వరపడ్డాడు... ఎంతైనా కన్నతండ్రి అన్న గౌరవం లేకపోతే పెళ్ళి రోజుకు అక్కడికి రమ్మని మీకెందుకు వుత్తరం రాస్తాడు చెప్పండి ?" అంటూ విషయం తెలుసుకొని సర్దిచెప్పింది జానకమ్మ.

ఆవిడ మాట ప్రకారమే తన మనసును సర్దిపుచ్చుకొని ముహూర్త సమయానికి కొడుకు వివాహం జరిగే వూరు వెళ్ళాడు వెంకటపతి.

"వచ్చావా నాన్నా!" ఒక చిరునవ్వు చిందించి వూరుకున్నాడు కృష్ణ... తర్వాత స్నేహితులనీ, భార్య తరఫు బంధువులనీ – అందరితో నవ్వుతూ, తుళ్ళుతూ మాట్లాడటం తప్పితే తండ్రితో మనసువిప్పి మరొక్క మాటకూడా మాట్లాడలేదు అతడు.

మర్నాడు వుదయమే "నేను వెళ్తున్నాను కృష్ణ" అంటే "సరే నాన్నా. అక్కడ వుండలేను అనిపించినప్పుడు ఇక్కడికి వచ్చెయ్" – ముక్తసరిగా అని వూరుకున్నాడు కృష్ణ. కోడలితో చెబితే "అలాగే వెళ్ళి రండి మామయ్యా" అన్నట్లు తలవూపింది తప్పితే "పరాయివాడిలా అప్పుడే వెళ్ళిపోవటమేమిటి ? మరో నాలుగురోజులపాటు వుండి వెళ్ళండి" అని ఒక్కరూ అనలేదు–కొడుకు విషయంలో రెండోసారి బాధపడ్డాడు వెంకటపతి.

తర్వాత మరెప్పుడూ డబ్బు పంపలేదు కృష్ణ తండ్రికి. ఆ మధ్య ఒక వుత్తరంలో

మెజెస్టిక్®


ప్రెషర్ కుకర్‌లో మాత్రమే పదార్థం పొంగిపోయే అవకాశం ఇవ్వని గిన్నెలు ఉంటాయి.

వేసిన పదార్థం ఇకమీదట ఏమాత్రం పొంగదు. చుట్టు కుట్టంగా మూసి వుండే వైరు స్టాండువల్ల ఎంతో సదుపాయం కలుగజేయ బడింది. వండుకోవడానికి ఎక్కువ ఖాళీ స్థలం వుంటుంది. ఒక్కసారి క్రిందకు దింపడంగాని, పైకి లేవనెత్తిగాని చూస్తే, ఇతర ప్రెషర్ కుకర్లలో లేని ఎంతో అద్భుతం మీకు కనిపిస్తుంది.

స్టెయిన్‌లెస్‌స్టీలు లేక అల్యూమినియం పాత్రలు-ఏవైనా మీరు ఎంచుకోవచ్చును.

- ఐ.ఎస్.ఐ. ప్రమాణాలకు సరిపోయే విధంగా వేయబడినవి.
- శాశ్వతంగా ఉండేందుకు ఒత్తిడికి లోనుచేసి ఆకారం రూపొందించబడింది.
- 4 నుంచి 12.5 లీటర్ల పరిమాణాలలో 7 సైజులలో లభిస్తుంది.





మెజెస్టిక్®

ప్రెషర్ కుకర్
ఎంతో బాగా పనిచేస్తుంది-
చిరకాలం మన్నుతుంది.

ఆం ప్ర పంపిణీదారులు
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్
తిలక్‌రోడ్, హైదరాబాదు, ఫోన్:34819

"నీవు ఒక్కడివీ అక్కడ వుండిపోవటమేమిటి? ఇక్కడికి వచ్చెయ్ నాన్నా" అని వ్రాశాడు. స్వతః బుద్ధిపుట్టిందో, లేక ఎవరైనా చెప్పారో. మరి అతడికి ... ఆ సమయంలో వెంకటపతికి వంట్లో బావుండలేదు కూడా. అదే అదునుగా భావించుకొని వూళ్లో తెలిసిన అందరికీ, "ఉత్తరం వ్రాశాడు. నేను మా అబ్బాయి దగ్గిరికి వెళ్తున్నాను. ఇక అక్కడే వుండిపోవాలనుకుంటున్నాను" అని చెప్పి వెళ్లాడు వెంకటపతి.

అక్కడికి వెళ్ళిన మర్నాడు వుదయం గదిలో కొడుకు, కోడలు మాట్లాడుకొనే మాటలు విన్నాడు.

"మనిద్దరం హాయిగా, స్వేచ్ఛగా బ్రతక్కుండా మధ్యలో మీ నాన్నగారొకరు... నెలకో పాతికో యాభైయ్యో పంపితే మీ వూళ్ళోనే వుండేవారుగా?...అసలు ఇక్కడికే వచ్చెయ్యమని మీరు ఎందుకు వుత్తరం రాశారు మామగారికి ?"

"నువ్విలా ఇబ్బంది ఫీలవుతావని అనుకోలేదు డియర్ ! ... పోనీ, ఆనిక్కి మా ఊరు వెళ్ళిపొమ్మని నాన్నకు చెప్పెయ్యమంటావా?"

"వచ్చింది నిన్ననేకద ? ఈవేళే అలా చెప్పేస్తే బావుంటుందా ?...నాలుగురోజులు పోయాకే చెప్పండి" అని కోడలు అనటం, అందుకు కొడుకు "ఓ. కె." చెప్పటం చెవులారా విని అచేతనంగా ఒకచోట కూలబడిపోయాడు వెంకటపతి.

'వెంటనే వచ్చిన దారి పట్టేస్తే ?' — అనిపించింది. కానీ, ఏదో వివేకం వెంటనే కళ్ళెం బిగించి పట్టింది. 'ఎంత కాదనుకున్నా కృష్ణ తన కొడుకు. ప్రాణంలో ప్రాణంగా పెంచుకున్నాడు వాణ్ణి తను...అలాంటివాడు భార్య మాటకోసం ఏదో అన్నాడని తొందర పడటం పెద్దరికం అనిపించుకోదు...వాళ్ళూ అవకాశం ఇస్తున్నారుకద ? నాలుగురోజుల పాటు వుండి కొడుకు, కోడలు — ల అచ్చట ముచ్చట చూసుకొనిపోతేనే తృప్తిగా వుంటుది.' అని ఆవేశాన్ని అణుచుకొని అక్కడే వుండిపోయాడు వెంకటపతి.

తర్వాత ఒకరోజు "నువ్వు పనిచేసే ఆఫీసు ఎలా వుంటుందో చూడాలని వుందిరా అబ్బాయ్" అని వెంకటపతి అంటే, "సరే. రా నాన్నా నాతోపాటు" అంటూ తన వెంట ఆఫీసుకు తీసుకువెళ్లాడు కృష్ణ.

అదేం చిత్రమో ! అక్కడ అనుకోకుండా ఒక పరిచయస్తుడు కనిపించాడు వెంకటపతికి.

"నమస్కారం పంతులుగారూ ! ఏమిటో ఏపనిమీద వచ్చినట్లున్నారు ?" అడిగాడు అతడు.

"ప్రత్యేకమైన పనేం లేదు ... మా అబ్బాయి కృష్ణమూర్తి పనిచేసే ఆఫీసు ఇదే కదా ? ..."

"ఏమిటీ! కృష్ణమూర్తిగారు మీ అబ్బాయా ! ... మొత్తానికి బిచ్చమెత్తుకొని బ్రతుకుతున్నా కొడుకును బాగానే చదివించారండీ ... మాలాంటి కాంట్రాక్టర్ల బిల్లులు ప్యాసుచేసేది మీ అబ్బాయేనండీ !"

అతడి మాటలు వెంకటపతికి ఎంతో కర్ణపేయంగా తోచాయి. కానీ వాళ్ళ సంభాషణ చెవులారా విన్న కృష్ణ మొహం మాత్రం చిన్నబుచ్చుకొంది.

ఇంటికి వెళ్ళిన తర్వాత, "నువ్వు మా ఆఫీసుకు రాకుండావుంటేనే బాగుండేది నాన్నా" — తండ్రివల్ల ఘోరంగా అవమానం పొందినట్లు ఇదైపోతూ అన్నాడు కృష్ణ. కొడుకు మాటమీద తిరిగి ఆ ఆఫీసు వైపు వెళ్ళనేలేదు వెంకటపతి.

ఈలోగా మరొక సంఘటన —

కృష్ణవాళ్ళుండే ప్రక్క వాటాలోవాళ్ళు తిరుపతి వెళ్ళి వచ్చినట్లు తెలిసింది. వెంకటేశ్వరస్వామి అంటే అమితమైన భక్తి వెంకటపతికి... ఆలస్యంచేస్తే దొరకదేమోనని ప్రత్యేకించి వాళ్ళ వాటాలోకి వెళ్ళి ప్రసాదం అడిగి తీసుకున్నాడు.

అదొక పెద్ద నేరమైంది కోడలి దృష్టిలో. దానిమీద భర్తకు ఫిర్యాదు చేసింది.


"ఏం నాన్నా, ప్రక్కవాళ్ళ దగ్గిరికి వెళ్ళి ప్రసాదం అడిగావా నువ్వు ?"

"ఊఁ. స్వామివారి ప్రసాదం కద అని అడిగి తీసుకున్నాను."

"ఛీ...ఛీ... అడుక్కుతినే జన్మ ఎత్తినప్పుడు ఆ బుద్ధులు ఎక్కడికి పోతయ్ ?.. అవలు నువ్వు ఇక్కడికి వచ్చింది దేనికి నాన్నా ?... నలుగురిలో నన్ను తల ఎత్తుకొని బ్రతక్కుండా చేయటానికేగా ? ఓ బిచ్చమెత్తుకొని బ్రతికేవాడి కొడుకుగా అందరికీ తెలియజెప్పటమేగా వా గురించి ?"

ఆ క్షణంలో అక్కడికక్కడే ప్రాణం పోయినా బావుండుననిపించింది వెంకటపతికి.

"నువ్వు పరువుగా, గౌరవంగా బ్రతకాలనే కృష్ణా, నిన్ను చదివించింది... అలా అభిప్రాయపడకపోతే చిన్నతనంలోనే ఒక జోలె నీ చంకకు తగిలించి నా వెంట తిరగమనే వాణ్ణి... పోనీలే బాబూ, ఇక్కడ వుండి నిన్ను ఇబ్బంది పెట్టటం నాకు ఇష్టంలేదు.. అందుకే ఈ రోజు — కాదు. ఇప్పుడే వెళ్ళిపోతున్నాను మన వూరు" - వస్తున్న



కన్నీటిని బలవంతానా ఆపుకొంటూ తన చేసంచీని తీసుకొని అక్కణ్ణుంచీ బయలు దేరాడు వెంకటపతి... అంతే...

బిచ్చమెత్తి తను పెట్టిన తిండి తిన్నప్పుడు, తన డబ్బు ఖర్చుపెట్టి చదువు కొనేటప్పుడు ఈ అభిమానం, పరువు ఏమైపోయాయో మరి!... మరొకసారి దుఃఖ వివశుడైయ్యాడు వెంకటపతి.

* * *

వణుకుతున్న చేతులతో శేఖర్ అందించిన కాగితం మడత విప్పాడు వెంకటపతి.

"బాబూ, శేఖర్!

ఇంత కాలానికి నేనొక నిర్ణయానికి వచ్చాను. నా నిర్ణయం — ముఖ్యంగా నీకు తీరని మనస్తాపం కలిగిస్తుంది. నాకు తెలుసు. అయినా కన్నబిడ్డవైన నిన్ను మొదటిసారిగా — ఆఖరుసారిగా బాధ పెట్టక తప్పటంలేదు.

మీ నాన్నగారు పోకముందు నేను కూపస్త మండూకాన్ని. ఆయన పోయాక చుట్టూ వున్న సమాజమే నాకు లోక స్వరూపాన్ని తెలియజెప్పింది... ఒక్కగానొక్క బిడ్డవైన నిన్ను నా జీవిత లక్ష్యంగా తీసుకొని బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టాను. నా సంకల్పాన్ని భగవంతుడు మెచ్చినట్లున్నాడు. కాబట్టే పుష్కళంగా ఆస్తిపాస్తులున్న

నిజమైన పుత్రుడు


నిరంజనరావుగారు నాకు తారసపడటం జరిగింది.

నీకు నా పట్ల అచంచల విశ్వాసం. నిరంజనరావుగారు వుంచుకున్న దానికొడుకుగా వూళ్ళో చలామణి అవుతూ మవ్వెంతటి మనక్లేశాన్ని అనుభవించావో నేను వూహించుకోగలను. అయినా చలించలేదు నువ్వు. నీ పురోభివృద్ధికి నేను పాటుబడితే, చదువును గురించి నీవు ఆరాటపడ్డావు. అన్ని విధాల యోగ్యుడిగా నిలబడ్డావు కనుకే నా కళంకం అడ్డుపడకుండా నీకు వివాహం జరిగింది. కోడలు కూడా బుద్ధిమంతురాలు.

చదువు పూర్తై నువ్వు వుద్యోగంలో చేరిననాడే నేను చనిపోదామనుకున్నాను. నా కారణంగా నీకు వివాహం కాకపోతుందేమోనన్న బెంగ వుంది అప్పుడు ... వివాహం అయ్యాక కోడలితో నీవు సుఖంగా కాపురం చేసుకొంటుంటే నాలుగురోజులు చూశాకే పోదామనుకున్నాను తర్వాత ... ఇప్పుడు కోడలు గర్భవతి అని తెలిసింది. ఒక కళంకికి కొడుకుగాపుట్టి నీవు మానసికంగా చిత్రహింస అనుభవించినట్లే రేపు నీ బిడ్డలు 'ఫలానిదాని మనవలు, మనవరాళ్ళు' అని లోకం చెప్పుకొంటుంటే వాళ్ళూ కృంగిపోక మానరు. అందుకే నేను లేకుండాపోయి, ఉద్యోగం మరో వూరికి మార్పించుకొంటే — మరి నీకు సమస్యే వుండదు. ఆ పనిచెయ్ శేఖర్.

మరొకమాట, ఒకనాడు మనల్ని ఈ లోకం దుమ్మెత్తిపోసినా, సంఘం వెలివేసినట్లు చూసినా — మనమూ మనుషులమే అని గుర్తించి మసులుకున్న మంచిమనిషి వెంకటపతి మామయ్యగారు. కొడుకు దగ్గిరికి వెళ్ళి అక్కడే స్థిరంగా వుండిపోతానని చెప్పి వెళ్ళిన వ్యక్తి పదిరోజులు తిరక్కుండానే తిరిగి వచ్చేశారు. కృష్ణ, అతడి భార్య అయన్ని సరిగా చూడలేదేమోనన్నది నా అనుమానం. అన్నయ్యగార్ని అడిగినా బయట పడి చెప్పలేదు. శేఖర్! నువ్వు మాత్రం వెంకటపతి మామయ్యగార్ని పరాయి వ్యక్తిగా కాకుండా ఒక ఆప్తబంధువుగా ఆదరించు. ఇది నా కడసారి కోరిక. మన్నిస్తావుకదూ?

నీ తల్లి,
జానకి."



ఆ వుత్తరం చదివి ఒకచోట కుప్పలా కూలబడిపోయాడు వెంకటపతి ... అలా ఎంతసేపు కూర్చున్నాడో ...

"చదివారా మామయ్యగారూ, అమ్మ వుత్తరం?" — స్మశానానికి వెళ్ళి తల్లికి దహనాదికాలు జరిపించి వచ్చిన శేఖర్ వెంకటపతి ప్రక్కన కూర్చొని అడిగాడు.


దాంతో ఏదో మైకం నుంచీ తేరుకున్నట్లు, "ఊ...చదివాను —" అన్నాడు వెంకటపతి.

"తల్లి అయివుండీ కన్నకొడుకునైన నన్ను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయిందేమోనండీ మా అమ్మ ... ఆమె నిరంజనరావు గారి పంచన చేరి లోకంలో నిందలుమోసింది. నానా అగచాట్లూ పడింది ... అలా ఎందుకు ఎవర్ని గురించి చేసింది మామయ్యగారూ?... తన కన్నబిడ్డనైన నా గురించే? ... నన్ను పెంచి పెద్దచేసి యోగ్యుడిగా తీర్చిదిద్దిన అమ్మకోసం నేను ఈ సంఘానికే కాదు, ప్రపంచానికి కూడా ఎదురునిలబడగలనండీ! కానీ, ఆమె త్వరపడి నిర్ణయం తీసుకొంది... మా అమ్మ మరి నాకు లేదు మామయ్యగారూ" అంటూ బావురుమని వెంకటపతి వడిలో తల పెట్టుకున్నాడు శేఖర్.

"ఊరుకో శేఖర్... వూరుకో..." అంత వరకే గొంతు పెగిలివచ్చింది వెంకటపతికి.

కాల్షియంలోపించిన ఎముకలు బలహీనంగా ఉంటాయి. సులభంగా దెబ్బ తింటాయి.

కాల్షియం-శాండోజ్ ఎముకల నిర్మాణాన్ని బలపరుస్తుంది



ఎముకలు కంటికి కనిపించవు. అయినా అవి మీ పిల్లల పెరుగు దలకు, వికాసానికి అతిముఖ్యమైనవి. కాల్షియం ఎముకలలోను, పళ్లలోను గల అతిముఖ్య పదార్థ భాగం. కాల్షియం లోపం వల్ల ఎముకలలో బలహీనత పెళుసుతనం సంభవిస్తాయి. పళ్లు వదులై చిల్లులు పడిపోతాయి.

శక్తివంతమైన పళ్లకోసం, ఆరోగ్యవంతమైన ఎముకలకోసం మీ బిడ్డకి రోజుకు 3-4 వెనిల్లా వాసనగల కాల్షియం-శాండోజ్ బిళ్లలు ఇవ్వండి. ప్రతి బిళ్లా కాల్షియంతోపాటు C, D, B_{12}, విటమిన్లతో పటిష్టం చేయబడింది.


మీ బిడ్డడు ప్రతి రోజూ కాల్షియం కోల్పోతాడు. అది తిరిగి సమకూర్చాలి. లేకపోతే అతని పెరుగుదల దెబ్బతింటుంది. మామూలు భోజనం కావల్సినంత కాల్షియం ఇయ్యలేక పోవచ్చు.

ఈ రోజే అతనికి కాల్షియం-శాండోజ్ ఇవ్వడం మొదలు పెట్టండి-ఎక్కువ ఆలస్యం అయిన తర్వాత ఎంత కాల్షియం యిచ్చినా కాల్షియం లోపంవలన కలిగిన హానిని మరమ్మతు చేయటం సాధ్యం కాదు.

గుర్తుంచుకోండి. అన్ని కాల్షియం బిళ్లలు ఒకటేకావు.

కాల్షియం—శాండోజ్ మాత్రమే కావాలని అడగండి. మారుగా యిచ్చే ఏ యితర వాటితోను సరిపెట్టుకోకండి.

కాల్షియం-శాండోజ్— స్విట్జర్లండులోని శాండోజ్ వారిచేత పెంపొందించబడిన అత్యుత్తమమైన కాల్షియం.



గట్టిపళ్లు, పటిష్టమైన ఎముకల కోసం కాల్షియం-శాండోజ్®

SANDOZ

daCunha/S-25 Rev/TL

వివాహ వేదిక

(ప్రకటనదారులకు కొత్త అవకాశం)

రోజురోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరుతెన్నులు మారుతున్నవి. మారుతున్న ధోరణులకనుగుణంగా వివాహ సంబంధాల గూర్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుతున్నవి.

వధూవరుల కొరకు సమాచారము పత్రికద్వారా అందజేసుకోవడం వల్ల కొంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈ దృష్టితోనే ఆంధ్రపత్రిక (దినపత్రిక)లో వధూవరులను గూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురించదలచినాము. మామూలుగా అయ్యే చార్జీలపై 50% రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రూ.5లు చార్జీకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 2-50 వంతున చార్జి వుంటుంది. (లైనులో సుమారు 15-16 అక్షరములు ఇమడగలవు) నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

మీ ప్రకటన విషయము + చార్జీలను మని ఆర్డరు/డ్రాఫ్టు ద్వారా జతపరచి (బాక్స్ నెంబరు కోరేవారు అదనంగా రూ.5లు చెల్లించాలి)


ఆంధ్రపత్రిక

గాంధీనగరం, విజయవాడ-3

లేదా

బషీర్ బాగ్, హైదరాబాద్-29కు

పంపవచ్చును.



నిజమైన పుత్రుడు

కొంతసేపటి తర్వాత శేఖర్ తనంతట తానే తేరుకొని, "మామయ్యగారూ! అమ్మ కడసారి కోర్కె తెలుసుకున్నారుగా?... ఇక మీరు మాతోపాటు యిక్కడే వుండిపోండి" అన్నాడు.

"అదెలా?... నాకు వేరే ఇల్లు వుందిగా బాబూ... అయినా రోజూ మీ యింటికి వస్తూనేవుంటాను... అంతగా నాకు చేతగాని రోజు వస్తే నీ మాట ప్రకారమే చేస్తాను. నాకు మా కృష్ణయినా, నువ్వైనా—ఇద్దరూ ఒకటే శేఖర్" ఏదో పై మాటగా అనేశాడు వెంకటపతి.

లోలోపల మాత్రం — "శేఖర్! తల్లి కళంకి అని లోకం కోడై కూసినా చలించలేదు నువ్వు. నీ అభ్యున్నతి కోసం పాటుబడిందన్న విశ్వాసంతో ఆమెను గురించి ఈ లోకాన్నే ఎదిరించి నిలవాలనుకున్నావ్... ఇప్పుడు ఆ తల్లి పోయినందుకు భూమాత బ్రద్దలయ్యేలా రోధిస్తున్నావ్. అమ్మ కావాలని పరితపిస్తున్నావ్. ఇక మా కృష్ణ—ఏ వృత్తి అయితే వాడికి నీడనిచ్చి, విద్యాబుద్ధులు నేర్పించి — ఈనాడు ఒక వుద్యోగస్తుణ్ణి చేసిందో ఆ వృత్తిని, దాన్ని స్వీకరించిన పాపానికి నన్ను అసహ్యించుకుంటున్నాడు. నాగరికత ముసుగులో పెంచి పెద్దచేసిన చేతుల్ని తృణీకరించినవాడికి ఒక తల్లికిగాని, తండ్రికిగాని కొడుకుగా నిలబడే అర్హత వుంటుందా? పుత్రుడివంటే నీవే శేఖరం... నీవే" అంటూ ఘోషిస్తున్న వెంకటపతి కుడిచెయ్యి వెళ్ళి శేఖర్ వీపును ఆప్యాయంగా నిమిరింది. ●

ఆంధ్రపత్రిక

దినపత్రికలో

* మన సినిమాలు
* ప్రేక్షకుల తీర్పు

శీర్షికలు

చూస్తున్నారా?




జీవం
ఉట్టిపడేలాగ
మురియండి
Liril
THE FRESHNESS SOAP
Liril
అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు. నిమ్మకాయల్లోని
తాజాదనపు ఉత్సాహంతో. చురుకైన, పులకరింపజేసే
లిరిల్ మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది.
లిరిల్
తాజాదనపు సబ్బు నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో
లింటాస్-LR.28-203 TL
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

(గత సంచిక తరువాయి)



[ఇంకా వుంది]



ఫాలాక్షుని డైరీ

లేని కేసుకి కన్‌ఫెషన్ !

కొన్నేళ్ళ క్రితం బొంబాయికి చెందిన విహార్ లేక్‌లో వో శవం దొరికిందట. శవం భయంకరంగా కుళ్ళి, వుబ్బి, భీభత్సంగా తయారై గుర్తు తెలియలేదట. దాంతో పోలీసు ఆ కేసుకొట్టేసి, ఫైలు మూసేసిందట. మొన్న మధ్య వో యువకుడు పోలీసు స్టేషనుకు వెళ్ళి తాను తన స్నేహితుణ్ణి అలనాడు నీళ్ళలో తోసేసి చంపానని, చట్టాన్ని తప్పించుకున్నా, తన మనస్సాక్షిని తప్పించుకో లేకపోయానని చెప్పి తనకు శిక్ష వేయమంటే పోలీసు అతనికేసి తేరబారి చూసి అసలు ఆ కేసే లేదు పొమ్మన్నారట.

వివడిపచ్చి వాడికానందం !

శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన ఎల్ కాల్మన్ విల్జలనే వో కుబేరుడు మాటయాభై లక్షల డాలర్ల ఖరీదుతో "స్టాట్యూ ఆఫ్ లిబర్టీ" విగ్రహం అంత ఎత్తున వో విగ్రహం చేయించి నడిరోడ్డులో ప్రతిష్టిస్తానన్నాడట. ఆ విగ్రహం వో స్త్రీమూర్తి దనీ, కళ్ళకు గంతలు కట్టుకుని, వో చేతితో నీతి త్రాసును, మరో చేతితో మధువును సూచించే వో సీసాను పట్టుకుని వుంటుందనీ ఆ కుబేరుడన్నాడట. ఇంత డబ్బు తగలేసి వో విగ్రహాన్ని అఘోరించేకన్నా అన్ని కోర్టులూ కలిసి ఒకే చోట వుండేంత పెద్ద కోర్టు హాలుల భవనం నిర్మిస్తే బావుంటుందని నగర మేయరు సూచిస్తే దీనికా పోటట్ అన్నాడట— డబ్బాయున్నికదా !

కాముకుడ్ని నగ్నంచేసి తప్పించుకొన్నస్త్రీ

జోర్హాత్‌లో 23 ఏళ్ల వో యువతి ఫ్యాక్టరీ నుంచి ఇంటికి వెళ్తుండగా వో యువకుడు కారాపి, లిఫ్ట్ యిచ్చి, అప్పగా వో నిర్జన ప్రదేశానికి తీసుకుపోయి ప్రఖ్యాత విలనులా నవ్వి, కామకలాపానికి సిద్ధం అవ్వమన్నాడట కారులోనే. ఆ యువతి వో లిప్త ఆలోచించి, వెంటనే ఒప్పుకొందట. కాముకుడికు ఆతను నగ్నంగా తయారవ్వాలని వో కండిషను పెట్టే సరికాతను వో అంటూ గబగబ ప్యాంటూ, షర్టు, బనీను, లాగు వూడలాగి గోచి లేశ్వరుడులా, నిలబడ్డాడట. వెంటనే ఆమె ఆతన్ని వో తోపుతోసి, కారులోంచి తప్పించుకు పారిపోయిందట. ఆ నగ్నసుందరుడు తన స్థితి సరిపోనందువల్ల వెంటనే ఆమెను వెంబడించలేక పోయాడట.

అంతులే రభస !

చదువరీ ! అంతులే విషయాన్ని గురించి నేనేం రాయను చెప్పుమరి !

ప్రాణంతీసి ప్రార్థించటమా !!


లండనులో వో నడివయస్కురాలుకు ఏదో మానసిక రుగ్మత ఏర్పడేసరికి ఆమెకు బహుశా భూతం ఆవురించి వుంటుందని, అది దెబ్బకు ఐడుస్తుందని వో యిద్దరు యువకులు జేరి ఆ బ్యాట్రిస్ రహాథర్‌ఫర్డ్ అనే ఆమెను చావచితుక బాదారట. ఆ బాదుడు పెరెక్కువై ఆమె చనిపోయేసరికి ఆమెను దేవుడు బతికిస్తాడని 24 గంటలు శవం ముందు ప్రార్థనలు జరిపి, ఏమీ ప్రయోజనం లేక పోయేసరికి పోలీసుకు లొంగిపోయారట.

మరణకారకమైన మైక్‌షాక్ !

నైవేలిలో తమిళనాడు కేరళ గనుల క్షేమసంఘం ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో సంఘ ప్రెసిడెంటు గుల్షన్‌లాల్ టాండను గారు అధికోత్సాహంతో మాట్లాడుతూ మైకును పట్టుకునేసరికి అది యధాశక్తి షాకిచ్చిందట. ఆ షాకుతో టాండను గారు ఎగిరి నేలను కరుచుకున్నారట.

సంగీత పరీక్ష వాయిద్యంపై కేసు !

త్రివేండ్రం స్త్రీల కళాశాలలో బి. ఏ. సంగీతం పరీక్షలు జరుగుతున్నాయట. కొచ్చిన్‌కు చెందిన మణిమాల అనే వూరు నుంచి బి.ఏ. సంగీతం ఫిడేలు పరీక్ష ఇవ్వడానికి థామస్ ఆంటోని అనే అతను వచ్చి కూర్చుంటే అతని వొళ్ళో వీణను పెట్టి ... వాయించు అన్నారట. తాను ఫిడేలు వాయించడానికి దరఖాస్తు పెట్టినట్టూ, వీణ తనకు మతరాందరాదని చెప్పినా, అక్కడి అధికారులు ఏదో ఏద్దయిదేవుంది. ఓళ్ళి వాయించు అన్నారట. దాంతో అతనికి తిక్కరేగి కోర్టులో రిట్ వేసి గెలుచుకున్నాడట.



ప్రగతిపథంలో ఆంధ్రప్రదేశ్



శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధానమంత్రి)



శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మార్గదర్శకత్వంలో ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఆంధ్రప్రదేశ్ ప్రజల సేవలో ఒక సంవత్సరం పూర్తి చేశారు. ఆయన నాయకత్వంలో మన రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోంది.

25 సూత్రాల కార్యక్రమం ప్రగతి మార్గం

శ్రీమతి ఇందిరాగాంధి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని, శ్రీ. శ్రీ. సంజయ్‌గాంధి 5 సూత్రాల కార్యక్రమాన్ని దీక్షాదక్షతలతో అమలుజరుపుతూ ప్రజలకు సిరిసంపదలను సమకూర్చడంలో తోడ్పడుతూ వినూత్న పథకాలతో మన రాష్ట్రం ముందుకు వేస్తోంది.

రైతులకు రాయితీలు

గత సంవత్సర కాలములో రైతులకు ప్రయోజనం కలిగించే ఎన్నో చర్యలను ప్రభుత్వం తీసుకుంది. కొన్ని ముఖ్యమయిన చర్యలు ఇవి :

* పంటల భీమా పథకం
* 5 ఎకరాల మాగాణి గాని 10 ఎకరాల మెట్ట భూమి గాని గల రైతులను భూమి శిస్తు చెల్లింపు నుంచి మినహాయింపు
* రాయితీ రేట్లపై ధృవీకృత విత్తనాలు, క్రిమిసంహారక మందుల సరఫరా
* వరి, చెరకు మద్దతు ధర పెంపుదల
* కరువు బాధిత, వరద బాధిత ప్రాంతాల్లో భూమి శిస్తు మాఫీ
* సహకార సంస్థలద్వారా రైతులకు రికార్డు స్థాయిలో రూ. 90.90కోట్ల స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలు, రు. 68 కోట్ల దీర్ఘకాలిక ఋణాల మంజూరి
* 6,673 మందికి పాడిపశువులు, గొర్రెలు, కోళ్ళు, పందుల పెంపకం యూనిట్లను పశూత్పత్తి కార్యక్రమం క్రింద పంపిణీ చేశారు.

రికార్డు స్థాయిలో ఉత్పత్తి

ప్రతికూల ఋతు పరిస్థితులు ఎదుర్కొన్నప్పటికీ—

* 95.30 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని మించి 100 లక్షల టన్నుల ఆహారధాన్యాల అధికోత్పత్తి సాధించబడింది.
* చక్కెర, పత్తి, వేరుశనగ వంటి వాణిజ్య పంటల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.

గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యం

* అనేక సంవత్సరాల తర్వాత మన రాష్ట్రంలో గ్రామ పంచాయితీలు, పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు, మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించబడినాయి. ఎన్నికల ప్రధాన అంశాలు:
* ప్రభుత్వం నగదు బహుమతి ప్రకటించడంతో 6,260 గ్రామ పంచాయితీలకు, 12 పంచాయితీ సమితి అధ్యక్ష పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి
* స్థానిక సంస్థలలో పదవులను షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు, వెనుకబడిన తరగతులకు రిజర్వు చేశారు.
* వోటు చేసే వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించారు

బడుగు వర్గాలకు చేయూత

* మిగులు భూములు పంపిణీ తీవ్రతరం చేశారు

హరిజన సంక్షేమం

* హరిజనులపై జరిగే అత్యాచారాలను నివారించడానికి పౌర హక్కుల రక్షణ చట్టాన్ని అమలు జరుపుతున్నారు.
* హరిజనుల విద్యా పథకాలు, సామాజిక సేవలు, ఆర్థిక తోడ్పాటు కార్యక్రమాలు ఇతర సాంఘిక సంక్షేమం, భద్రతా పథకాలను ముమ్మరంగా అమలు జరపడానికి 1981—82 సంవత్సరం బడ్జెటులో హరిజన సంక్షేమానికి కేటాయింపులను రూ. 46.71 కోట్లకు పెంచారు.
* 1.5 లక్షల హరిజన కుటుంబాలను దారిద్ర్యరేఖ నుంచి పైకి తేవడానికి వీలుగా ప్రత్యేక అంశం ప్రణాళిక క్రింద రు. 5.2 కోట్లు వినియోగిస్తారు.
* హరిజనులకు అర్చకులుగా శిక్షణ యిచ్చి దేవాలయాలలో ఖాళీలు ఏర్పడినచోట్ల వారిని నియమించే పథకాన్ని రూపొందిస్తున్నారు.

సిరులు పండించే ప్రాజెక్టులు

రాష్ట్రములో ఉత్తమ వరిలో నీటిసరఫరాకు, నావికాయాన సౌకర్యాలు కల్పనకు, నీటిపారుదల సౌకర్యాల పెంపుదలకు వీలుగా
— పోలవరం బ్యారేజి, శ్రీశైలం కుడి కాలువ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం అనుమతి లభించింది.

పారిశ్రామిక ప్రగతి

* వెనుకబడిన జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధిని పెంపొందించడానికి వీలుగా—మెదకు, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాలలో కీలక పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నారు
* ఈ సంవత్సరం కొత్తగా 4,000 లఘు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. ఖాయిలాపడిన పరిశ్రమల పునరుద్ధరణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు
* 1981 జూలైలో సింగరేణి బొగ్గు గనుల నుంచి రికార్డు స్థాయిలో 10 లక్షల టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి చేశారు. ఇందువల్ల పరిశ్రమల ప్రగతికి మరింత దోహదం కలిగింది.

సమీకృత గ్రామీణాభివృద్ధి

గ్రామీణ ప్రజల ప్రయోజనార్థం దిగువ చర్యలు అమలు జరుగుతున్నాయి:—

* సామాజిక అడవుల పెంపకం ముమ్మర పథకం
* వంట చెరకు, నిర్మాణ పరికరాల సరఫరా
* ప్రతికూల వాతావరణం ఏర్పడినతరుణంలోను, వ్యవసాయ పనులు లేని తరుణంలోను వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకాలు
* గ్రామీణ రోడ్లు, గ్రామీణమంచినీటి సరఫరా, ఇళ్ళ నిర్మాణం, సామాజిక సేద్యపు నీటి బావులు, బోరింగ్ బావులు మొదలైనవి చేపట్టడం జరిగింది.

ప్రజా సేవలో పౌర సరఫరా

* వినియోగదార్లకు సకాలంలో తగినన్ని నిత్యావసర వస్తువులను సరఫరా చేయడానికి వీలుగా నిత్యావసర వస్తువుల కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం

* శ్రమ శక్తికి గౌరవం కల్పిస్తూ కార్మిక ప్రగతి సాధన
* కార్మిక వర్గాలకు వ్యవస్థీకృత సంస్థ ఏర్పాటుకు కృషి

నిష్కళంక పరిపాలన

శ్రీ టి. అంజయ్య పరిపాలనలో నిష్కళంకమయిన, సమర్థవంతమయిన పరిపాలనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కృషిలో ప్రభుత్వం ఈ ఆదర్శాలను పాటిస్తున్నది.

సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్

D.I.P.R No. 45701/Advt/C1-3/81

మూలశంకకు

త్వరగా

నమ్మకమైన

హెడన్సా

విరేచనముతో

చికిత్సను పొందండి

- శస్త్రచికిత్స

అవసరములేదు!

దైవసృష్టి టైలర్ పుస్తకాలు




కలలో దేవుడు నేర్పినది బెల్‌ప్యాంట్స్, శ్లాకులు80 జాకెట్లు,110షర్టువగైరా 175 కటింగులు 3 వేల బొమ్మలో 365 ప్లాన్లు 400 పేజీలు రు. 40 - ప్రజలు పత్రికా ప్రశంస పొందిన 35 రకాలు స్వయంగా కత్తిరించి కుట్టేది 424 పే. 500 బొ.రు. 25 తెలుగు, అడ్వాన్సుగా రు. 5 పంపాలి.

జి. పున్నారావు చౌదరి,

మోపర్రు, తెనాలితాలూకా 522312

నరముల బలహీనత, గుప్త రోగములకు

ఉత్తమ చికిత్స!



పెండ్లికి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి.

Dr.Z.H. ROY
(Govt Rdgd)
Dr. K. Kesava Rao, (GovtRegd)

ఆసియా క్లినిక్

ఆర్.టి.సి. క్రాస్‌రోడ్

సంధ్యటాకీస్ ఎదుట,

హైదరాబాద్ - 500020.

కృష్ణాటాకీస్ వద్ద, కడప - 1.



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

స్వేచ్ఛా గానం

ఇతరుల నిర్బంధంపైనిగాని, ఇతరుల ప్రీతి కోసంగాని పాడిన పాటకంటె గాయకుడు తన యిష్టం వచ్చినప్పుడు తనకు తోచిన రీతిని పాడిన పాట రమణీయంగా ఉంటుంది. ప్రభువుల ఆస్థానాలలో వుండి, వారి కోరిక ప్రకారం పాటలు పాడేవారి పేర్లకంటె, పాటలకంటె- భగవద్భక్తులై స్వతంత్రులై ఉన్న అన్నమాచార్యులు, త్యాగరాజు మహా గాయకులుగా పేరు పొందారు. వారి కీర్తనలు శాశ్వతంగా నిలిచాయి.

అక్బరు పాదుషా ఆస్థానంలో తాన్‌సేను అనే గొప్ప గాయకుడు ఉండేవాడు. ఆయన గానం కర్ణపేయంగా వుండేది. ఆయనపాటకు అద్భుతశక్తి వుండేది. అతడు మేఘమాల రాగం ఆలాపన చేస్తే- అంతవరకూ నిర్మలంగా వుండిన ఆకాశం ఒక్క క్షణంలోనే మేఘావృతమయిపోయేది. ఆ గాయకుడు వారుణ రాగాన్ని ఆలాపిస్తే వెంటనే సంతత ధారగా వర్షం పడేది. తాన్‌సేను అద్భుత శక్తికి చక్రవర్తి ఆశ్చర్యపడేవాడు. ఆ ప్రభువు మనస్సును కనిపెట్టి రాగాలాపన చేసి, తృప్తి పరుస్తూ ఆ గాయకుడు ఎన్నో సన్మానాలు పొందేవాడు. మహారాజ భోగాలు అనుభవించేవాడు.

ఒకనాడు పాదుషా తన మహలుపయిఅంతస్తుపయి పచారు చేస్తూ వుండగా వీధిలో పోతూ వున్న ఒక మధుర కంఠస్వరం వినబడింది. ఆ బిచ్చగాని గానం ఆయనను ఎంతో ఆకర్షించింది. ఆ భిక్షకుడు హరి భక్తుడు. ఒక్కటే తీగ వున్న చిన్న తంబురా తంత్రిని మీటుతూ భగవంతుని మీద పాట పాడుతున్నాడు. అది తాన్‌సేను పాటకంటె ఎంతో మధురం అనిపించింది.

తర్వాత పాదుషా తాన్‌సేనును చూచినప్పుడు "మీరే గొప్ప గాయకులని అనుకున్నాము. బిచ్చగాని పాట మీ పాటను మించి వుంది. దీనికి కారణం ఏమిటి?" అని ప్రశ్నించాడు.


తాన్‌సేను ఇలా సమాధాన మిచ్చాడు —

"ప్రభూ! నేను మీ సేవకుణ్ణి. మీ వల్ల ధనాన్నీ, భూధనాన్నీ పొందుతూ జీవిస్తున్నాను. మీ ముఖం చూస్తూ, మీ కోప, ప్రసాద సమయాలను గ్రహించి, తగిన సమయాలలో తగినట్లు పాడి మీ కానందాన్ని కలిగిస్తున్నాను. నా గానం నా స్వేచ్ఛ ననుసరించినది కాదు. అది ఇంపుగా వున్నా స్వేచ్ఛ లేనిదే! ఇక- ఆ బిచ్చగాడు స్వేచ్ఛా జీవి. ఎవ్వరికీ సేవకుడు కాడు ఆ పూటకు లభించినదానితో తృప్తిపడి, యితరుల నిర్బంధం లేకుండా తన యిచ్ఛ ననుసరించి భగవంతుని మీదనే పాటలు పాడుతాడు. అందువల్లనే నా గానంకంటె అతని గానం మధురమై ఉన్నది. ఇతరులను స్తుతిస్తూ పాడిన పాటల కంటే భగవంతుణ్ణి ఉద్దేశించి - ఆ పరాత్పరుణ్ణి స్తుతిస్తూ పాడిన పాటలే ఎంతో మధురంగా ఉంటాయి."

ఆ మాటలు పాదుషాకు తృప్తినికలిగించాయి.

(భగవాన్ సత్య సాయిబాబా చిన్న కథ ఆధారంగా.)

పైరుకు పంచ ప్రాణాలు



సూర్యరశ్మి

సమస్త భూమండలానికి వెలుగు సూర్యుడు. సూర్యుని కాంతి కిరణాలతో సమస్త ప్రాణికోటి మేలుకొంటుంది. శక్తిని పుంజుకొంటుంది. పరిపూర్ణత చెందుతుంది



సాగు నీరు

చెట్లు-చేమలు, పైర్లు-పంటలు, ప్రతి జీవరాశికి ప్రాణాధారము నీరు. బ్రతుకు బాటల్లోకి, పంట చేలల్లోకి ప్రవహించే జీవవాహిని ఈ నీరు.



పంట భూమి

అన్నింటికీ ఆలవాలమైన భూతలము, తరతరాలనుండి రైతును కన్నబిడ్డలా కాపాడుతూ వుంది. భూమినే నమ్ముకొని జీవిస్తున్న రైతుకు ఈ మట్టి బంగారం.



రైతు కృషి

రైతు కృషి అతని పురోగమనానికి మార్గం. కృషితో నాస్తి దుర్భిక్షం. చెమటోడ్చి శ్రమించే రైతు కృషికి సత్ఫలితం తప్పదు.

FOS CFL 91/81



సాటిలేని గ్రోమోర్ ఎరువులు

లాభదాయకమైన వ్యవసాయానికి సూర్యరశ్మి, నీరు, నేల, రైతుకృషి వీటన్నింటితో సమానంగా గ్రోమోర్ ఎరువులు ఎంతో అవసరం

రైతుకు సేవ, దేశపు రక్షణ-గ్రోమోర్

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
1-2-6, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాదు-500 003.

జెలసీ ఈజ్ నథింగ్ బట్ లవ్!

కె. విజయలక్ష్మి



"అదేమిటోయ్! మూడున్నర కూడా అవకుండానే బిచాణా ఎత్తేస్తున్నావ్, మీ యముడు లేడా?" క్యాంటీన్ నుంచి కాబోలు వస్తోంది లలిత, నేను టైప్‌మెషిన్ లాక్ చేస్తూండడం చూసి అడిగింది. "లేడు వెంకట్రాదికి వెళ్ళిపోయేడు" అన్నాను డ్రాయరులో ఉన్న వేనిటీబేగ్ అందుకుంటూ.

"మీ సెక్షన్ పనే హాయి లెద్దూ! ఎంచక్కా ఆఫీసర్ లేకపోతే మీరు కూడా వెళ్ళిపోవచ్చు. యిదే మేమయితే ఛీఫ్ క్లర్క్ దగ్గరనుండి ఆఫీసర్ వరకు అందరి దగ్గరా పెర్మిషన్ తీసుకోవాలి" కోపంగా వాళ్ళ సెసి వక్క చూస్తూ మెల్లిగా అంది. వాళ్ళ సి సి ఒక శాసనుడు. ప్రాణాలు పోతున్నాయి అన్నా గానీ పెర్మిషన్ యివ్వడు.

"పర్సే మా అదృష్టమే చెప్పాలి! కావాలి అనుకున్నప్పుడు సెలవూ దొరకదు పరికదా, ఏదైనా పనిబడి తొందరగా వెళ్ళాలి అనుకున్న రోజున ఏడు కొట్టినా సీట్లోంచే కదలడు మా బాస్. నే వెళ్తా మరి, ఒన్-టు-ఫోర్ లోకలన్నా కేచ్ చెయ్యాలి" అన్నాను వెళ్ళడానికి లేస్తూ.

"ఏంటీ ఏవయినా ప్రోగ్రామా? మీ శ్రీవారు కూడా తొందరగా వస్తున్నారా" నా హడావుడేం గమనించకుండా తీరిగ్గా బాతాఖానీ పెట్టుకుంది లలిత.

"అవును, లలితా, డేవిడ్ వాళ్ళింటికి వెళ్ళాలి, మొన్న క్రిస్‌మస్ డే నాడు మేము వెళ్ళలేదని చాలా కోపంగా ఉంది వాళ్ళకి. నే వస్తా మరి, లోకల్ మిస్ అయ్యానంటే తొందరగా బయలుదేరీ ప్రయోజనం లేదు, బై."

"సీ యూ టుమారో" అంటూ లలిత తన సీట్లోకి వెళ్ళిపోయింది.

లోకల్ ఎక్కడ వెళ్ళిపోతుందోనని తొందరగా నడుస్తున్న నేను "విజయ్" అన్న పిలుపు వినపడ్డంతో టక్కున ఆగిపోయేను. "అబ్బా ఎన్నాళ్ళయింది ఆ పిలుపు విని. ఆ గొంతు విన్నప్పుడల్లా యద్దనపూడి సులోచనా రాణి నవలల్లోని రాజశేఖరం గొంతు బహుశ యిలాగే మృదు గంభీరంగా ఉంటుందేమో! అనిపించేది నాకు. రోడ్డు కవతల పక్కగా ఉన్న అలి వెంటనే కన్పించలేదు. ఎప్పటిలాగే తెల్లటి బట్టల్లో అంతకంటె తెల్లటి పలువరుస మధ్య సిగరెట్‌తో, క్రికెట్ బాట్ ఊపుకుంటూ దగ్గిరగా వచ్చేడు అలీమ్.

"అబ్బా ఎన్నాళ్ళయింది నిన్ను చూసి, ఎలా వున్నావ్, హౌ ఈజ్ మేరీడ్ లైఫ్? కొంచెం చిక్కేవు సుమా" ఎంతో ఉత్సాహంగా మాట్లాడుతున్నాడు తను.

"ఇదేమిటి నా గుండెందుకు యిలా కొట్టుకుంటోంది? పెళ్ళయి ఏడాది కావస్తున్నా నాకింకా అలీమ్ మీద మోజు పోలేదా? లేక ఇన్నాళ్ళ తర్వాత అతన్ని చూసిన ఆనందమా యిది." నాలో నేనే తర్కించుకుంటూంటె, "అదేమిటి విజయ్! అలా బొమ్మలా నుంచుండిపోయావ్, కొంపతీసి నన్ను మర్చిపోయావా

యేమిటి?'' నేనేం మాట్లాడక పోవటంతో కొంచెం ఫీల్ అయినట్లున్నాడు తను. ''అబ్బే అదేం కాదు, ఈ వూరెప్పుడొచ్చేవ్? నజీమా బాగుందా?'' నన్ను నేను నిలదొక్కుకుంటూ విలాగో నోరు విప్పేను.

''ఆ, అంతా కులాసాయే! రా కొంచెం కాఫీ తీసుకుందువుగానీ, ఎంత టైర్డ్‌గా ఉన్నావ్, ఆఫీసు నుంచేనా రావడం'' నా సమాధానం కోసం ఎదురు చూడకుండానే ఎదురుగా ఉన్న హోటల్లోకి దారి తీసేడు.

''వెళ్ళటమా, మానటమా'' ఆలోచిస్తూనే యాంత్రికంగా అతనివెంట వెళ్ళేను. యిద్దరం ఎదురెదురుగా కూర్చున్నాము. నాలో ఎన్నో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి. ''ఆయన గనక మా యిద్దర్నీ యిలా చూస్తే ఏమనుకుంటారు? ఆ ఏమను కుంటారు, అలా అనుకునే మనిషే అయితే, ఆ రోజు ఆయనగారి ఫ్రెండ్ కన్పించి టీకి పిలిస్తే వెళ్ళలేదని, ''నువ్వింత చదువుకొని జాబ్ చేస్తూ కూడా ఒక మగవాడితో హోటల్‌కి వెళ్ళాలంటే భయపడుతున్నావంటే చాలా షేమ్'' అంటూ తెక్కరిచ్చిన మనిషి ఏమనుకుంటాడు?'' అంతరాత్మ సమర్థిస్తూంది. కాని ఆయనకి తెలియని వ్యక్తి, ఒకప్పుడు నేనెంతో మనసుపడ్డ అలీమ్‌తో యిలా ఒంటరిగా...నాలో ఏదో అర్థంకాని గిల్టీనెస్.

''కాఫీ తీసుకో చల్లారి పోతూంది'' అన్న మాటలతో నా ఆలోచనలన్నీ చెదిరిపోయాయి. ''ఏంటీ విజయ్, ఎందుకీ మౌనం. మీ రెక్కడ వుంటున్నారు. నన్ను మీ యింటికి పిలవ్వా'' తనెంత మామూలుగా మాటాడేస్తున్నాడు? పెళ్ళి చేసుకొన్నాడో లేదో? అనుకుంటూనే పైకి మాత్రం ''ఈ వూరెప్పుడొచ్చేవో చెప్పనే లేదు'' అన్నాను. ''వచ్చి అప్పుడే వారం కావస్తోంది ఇక్కడో మేచ్ వుంటేనూ. వచ్చిన దగ్గర నుంచీ నిన్నెప్పుడు చూస్తానా అని ఉంది కాని నీ అడ్రెస్ ఏమో తెలియదు. చాలా లక్కీగా కల్సుకున్నాం కదూ. నా కెంత ఆనందంగా ఉందో తెలుసా. నువ్వు మాత్రం చాలా బాధ పడుతున్నట్టున్నావు, నన్ను కల్సుకున్నందుకు.''

తన్ని చూసి నేను బాధపడుతున్నానా? తన్ని చూసిన ఆనందంలో నా మనసెలా గంతులు వేస్తోందో తనకెలా చెప్పాలి? ''మేము మలక్ పేటలో ఉంటున్నాము. మా యింటికి రా'' ఆయనఅలీమ్‌ని చూస్తే ఏమనుకుంటారో అనుకుంటూనే అతన్ని యింటికి ఆహ్వానించేను.

''సారి, ఈసారి మాత్రం కాదు. నెక్స్ట్ ట్రైవ్ తప్పకుండా వస్తా, ఒక్కడినీ కాదు, సతీ సమేతంగా'' పాకెట్‌లో ఉన్న డైరీ తీస్తూ అన్నాడు. అడ్రెస్ చెప్పేను. ''ఏం, విజయ్, ఎందుకంత సీరియస్‌గా వున్నావు. మనం, చివరిసారిగా విడిపోతున్నప్పుడు నువ్వన్న మాటలు మరిచిపోయేవా? నన్ను స్నేహితుడిగా కాదు సరి కదా, ఒక పరిచయస్తుడిలాగ కూడా ట్రీట్ చెయ్యడం లేదు నువ్వు.'' మొదటిసారిగా తలెత్తి అతన్ని చూసేను.

ఆ కళ్ళల్లో బాధ స్పష్టంగా కన్పిస్తూంది. ఆ కళ్ళల్లో ప్రత్యేకతే అది. అతని భావాలన్నీ చక్కగా విప్పి చెప్తాయి అవి. ఆ కళ్ళకోసమే నేనంత పిచ్చిదాన్నయేను, ఆ రోజుల్లో.

''ఛ, అదేంకాదు అలీమ్! కొంచెం తలనొప్పిగా ఉంది, అందుకే పెర్మిషన్ తీసుకుని తొందరగా వెళ్ళిపోతున్నాను యింటికి.''

''అయ్యో! మరి చెప్పలేదేం, అనవసరంగా నా వల్ల లేటయిపోయింది నీకు. నే కూడా వెళ్తా మరి, ఒట్టిలేం సరుకోలేదు'' బేరర్‌కి మనీ యిచ్చి లేచాడు కుర్చీలోంచి.

''ఈసారి మా యింటికి రావాలి'' ఏదో ఒకటి అనాలి అన్నట్టుగా ఉంది నా గొంతు.


''తప్పకుండా, విష్ యూ బోత్ గుడ్‌లక్ బై డెన్''

''బై, బై'' నేనూ లేచాను.

యిద్దరం హోటల్ బైటకి రాగానే అతను గబా గబా వెళ్ళిపోయేడు. నేను కూడా స్టేషన్ వైపు అడుగులు వేసేను.

లోకల్ అరగంట లేటు. ఉసూరోమని సిమెంటు బల్లపై కూలబడ్డాను. యిప్పుడు నిజంగానే తలనొప్పి మొదలయింది. మనసు మాత్రం గతంలోకి పరుగులు తీసింది –

అలీమ్‌తో నా పరిచయం చాలా తమాషాగా జరిగింది. నేను బి. ఎస్ సి. చదువుతున్న రోజులవి. ఆ రోజు క్లాసెస్సేవీ లేకపోవడంతో ''షర్మిలాదూన్'' ఇంగ్లీషు పిక్చర్‌కి వెళ్ళాం నేనూ మంజూలు. లేడీస్ అట్టేమంది లేరు. అందుకని ఆ పక్కన ఉన్న మెట్లపై కూర్చుని కాలేజీ విషయాలు మాట్లాడుకుంటున్నాము. ''మీరేమీ అనుకోకపోతే మేడమ్, రెండు టికెట్లు తీసిపెడతారా'' వాళ్ళిద్దరు, ఎట్నుంచి వచ్చారో కూడా చూడలేదు మేము వాళ్ళిద్దర్లో కొంచెం పొట్టిగా చామనఛాయగా తెల్లని బట్టల్లో ఉన్నతను పది రూపాయలనోటు యివ్వబోతూ అడిగేడు. ''మా వాళ్ళొస్తున్నారండి'' వాళ్ళకిటిక్కెట్లు తీసివ్వడం యిష్టంలేని మంజు అంది. ''వాళ్ళ బాయ్ (ఫ్రెండ్స్) వస్తున్నారేమో'' పొడుగ్గా వున్న అతను అనేసరికి, మా మంజుకి చాలా కోపం వచ్చింది. ''అవును మేం యిద్దరమే వచ్చాం, ఎవ్వరూ రావడం లేదు, సరేనా? అయినాగానీ మీకు టిక్కెట్లు తీసివ్వం. ఇప్పుడిలాగే దేభరిస్తారు, పోనీ కదా అని



తీసిస్తే పక్కన కూర్చుని ఒకటే అల్లరి చేస్తారు'' ఖచ్చితంగా చెప్పేసింది మంజు

"ప్లీజ్ మేడమ్, మీరు కోపం తెచ్చుకోవద్దు మేమలాంటివాళ్ళం కాదు. మా ఫ్రెండ్కి ప్రామిస్ చేసేను ఈ పిక్చర్ చూపిస్తానని. వాడివాళే వూరికి వెళ్ళిపోతున్నాడు.'' మరీ పొట్టిగా వున్నతనే మాట్లాడేడు. "ఏమిట్రా అలీమ్, వెధవ సినిమా టికెట కోసం యింత బతిమిలాడించుకుంటున్న వాళ్ళతో మాటలేంటి? యిప్పుడు కాకపోతే యింకోసారి' పొడుగ్గా ఉన్నతను అలీమ్ అన్నతన్ని లాక్కెళ్ళిపోతూంటే నాలో ఎక్కడలేని ధైర్యం వచ్చింది

"మనీ యిటివ్వండి, టికెటు తీస్తాము'' అన్నాను, అతని చేతిలో పది రూపాయల నోటు అందుకుంటూ మంజు కోపంగా క్యూ దగ్గరికి వెళిపోయింది. "మీ ఫ్రెండ్కి కోపం వచ్చినట్టుంది మానుంచి అనవసరంగా మీరు...'' ఏమనాలో తెలియనటు మధ్యలోనే ఆపేసేడు అలీమ్ అన్నతను "ఫర్వాలేదండి. దాని కోపం ఎంత సేపుంటుంది'' నేనూ క్యూపక్కగా వెళ్ళేను. లేడీస్

జెలసీ ఈజ్ నథింగ్ బట్ లా!

తక్కువమంది ఉండడంతో టిక్కెట్లు ఈజీగానే దొరికాయి టికెట్స్, చిల్లర అతని చేతికిచ్చేసాను "థాంక్సండీ మెని మెని థాంక్స్'' మృదు గంభీరంగా ఉంది అతని కంఠం మొట్ట మొదటిసారిగా అతని కళ్ళు చూసిన నేను, చూపు మరల్చుకోలేక పోయాను అంత ఆకర్షణీయంగా ఉన్నాయవి. బలవంతంగా ఆ చూపులు విడదీసుకుంటూ, "మెన్షన్ నాట్'' అని మంజుతో వచ్చి థియేటర్లో కూర్చున్నాను

"చూడిప్పుడు, వాళ్ళు మన పక్కన కూర్చుని నానా గొడవ చెయ్యకపోతే'' మంజు యింకా కోపంగానే ఉంది, నేను వాళ్ళకు టిక్కెట్లు తీసిచ్చినందుకు. యింతలో ఒక జంట వచ్చి మా పక్కన కూచోడం జరిగింది. "మీ నెంబర్లు సరిగ్గా ఉన్నాయా, యిక్కడిద్దరబ్బాయిలు రావాలి'' అన్నాను. "లేదమ్మా వాళ్ళే ఎక్స్చేంజ్కి అడిగేరు అమ్మాయిలున్నారు అనీ, సరే ఎక్కడ కూచుంటే ఏమనీ. అయినా అమ్మాయిల పక్కన కూచోడానికి ఎగబడే ఈ రోజుల్లో యిలాంటి అబ్బాయిలున్నారంటే ఆశ్చర్యంగా ఉంది, మంచి కుర్రాళ్లలా ఉన్నారు'' అందావిడ. "యిప్పుడేమంటావు'' అన్నాను మంజుతో. "నేనిచ్చిన డోసుకి భయపడిపోయి ఉంటారులే, న్యూస్‌రీల్ మొదలవుతూంది చూడు''

న్యూస్‌రీల్ మొదలయినా ఖాళింకా లోపలికి వచ్చినట్టు లేదు. వెనక్కి తిరిగి చూస్తే మంజు ఏమైనా అనుకుంటుందేమోనని భయం. "మంజూ. అతన్ని వాళ్ళ ఫ్రెండ్ అలీమ్ అని పిల్చేడు కదా, అంటే ముస్లిమ్స్ అన్నమాట. తెలుగు ఎంత చక్కగా మాటాడుతున్నాడు మనిషి చాలా బాగున్నాడు అచ్చం మయూర్ మధ్వాని లాగ'' మెల్లగా అన్నాను. "ఆంధ్రలో సెటిల్ అయిపోయుంటారు, చాలా కాలంగా అయినా వాళ్ళ గొడవ నీకెందుకు గాని పిక్చర్ చూడు''అని మరోసారి మంజు హెచ్చరించడంతో నేను పిక్చర్ చూడ్డంలో లీనమయేను.

అప్పుడప్పుడు గుర్తు వస్తున్న అలీమ్

పాఠశాలల్లో కళాశాలల్లో సీటు దొరకలేదని చదువు మానేము కదా! మీ పిల్లల కాలము వ్యర్థ చేయకుండా కావలసిన తరగతులు ఎస్ ఎస్ సి. కాని, 7వ తరగతి కాని. ఇంటర్మీడియట్ కాని కాలేజీలో చదువుతూ, ప్రత్యేక శిక్షణకొరకైననూ లేక ప్రైవేటుగా పరీక్షకు కూర్చొనుటకైననూ కావలసిన శిక్షణకు, క్రమశిక్షణాయుక్తమగు శిక్షణకొరకు, "నిస్వార్థ సేవయే పరమార్థము''గా పేరు పొందిన

ఎస్.ఎస్.ఆర్. బాలికల విద్యాకేంద్రములో

ప్రవేశములు జరుగుచున్నవి

'STITCH IN TIME SAVES NINE'

"Idle person's brain is a Devil's work shop"

అన్న వేదవాక్కులు మరచిపోకండి. గడచిపోయిన కాలం తిరిగి రాదు — విచారించి లాభం లేదు. రానున్న మంచి సమయం దుర్వినియోగం కాకుండ త్వరపడుట సమంజసము. మీ భవిష్యత్తు సరిదిద్దుకొనుటకు కావలసిన సరియైన సలహాలకు డైరెక్టరుతో సంప్రదించండి.

ఫోను పి.పి. 56526 :: బ్యాంకు వీధి :: హైదరాబాదు – 1.

గుర్తుంచుకోండి!

ఎస్. ఎస్. ఆర్. ట్యుటోరియల్ కాలేజ్

మా అనుబంధ విద్యాసంస్థ.

మాకు వేరే బ్రాంచీలు లేవు.

నాకు మళ్ళీ నెళ్ళాళ్ళ తర్వాత బస్ స్టాండ్‌లో కన్పించేడు. నన్ను చూడగానే అతని కళ్ళు మెరిసేయి. నాకు చాలా ఆనందం కల్గింది అతన్ని చూసేసరికి. "బాగున్నారా, మీ ఫ్రెండ్ కోపం పోయిందా" తనే ముందు మాట్లాడేడు. మీరు క్రికెట్ ఆడతారా? చేతిలో వున్న బేట్‌ని చూసి అడిగేను. "అవునండీ నాకీ క్రికెట్ అంటె చాలా పిచ్చి" అంటూ అతనొక కంపెనీ మేనేజరనీ, వాళ్ళ నాన్నగారు రిటైర్ అయిపోయారనీ, తనకొక చెల్లి ఉందని, పేరు నజీమా అని చెప్పేడు.

"నేనివన్నీ మిమ్మల్ని అడగలేదే"

"అవుననుకోండి, కాని మీ ఆడవాళ్ళు ఎదుటివాళ్ళ వివరాలు పూర్తిగా తెలిస్తేగాని తమ గురించి చెప్పడానికి యిష్టపడరు. యిప్పుడు మీ పేరు తెలుసుకోవచ్చా"

"ఆడవాళ్ళ గురించి చాలానే తెలుసే మీకు నా పేరు" అంటూ అతని చేతిలో వున్న 'విజయ్' సిగరెట్ పేకెట్ వైపు చూపించేను

"ఓ విజయ్, చాలా బాగుంది. అంటె ఎప్పుడూ మీదే విజయమన్నమాట."

అలా రెండోసారి కలుసుకున్న మేము తరుచు కల్సుకునే వాళం, పార్కులలోను సినిమాహాళ్ళలోను. ఎంత చనువుగా ఉన్నా అతను మాత్రం ఎప్పుడూ హద్దు మీరేవాడు కాదు చాలా డీసెంట్‌గా బిహేవ్ చేసేవాడు. మంజుకి మాత్రం తెలుసు, నేను అలీమ్‌ని కల్సుకుంటున్నట్టు. "ఏమంటున్నాడు మీ మయూర్" అంటూ వెక్కిరించేది.

ఆ రోజు అన్నయ్యే గనుక నన్నలా మందలించకపోతే బహుశా మా స్నేహం వివాహం వరకూ వెళ్ళేదేమో. అదేనేమో విధి అంటే!

అన్నయ్య ప్రతి మాటా యిప్పటికీ గుర్తుంది నాకు. "విజ్జీ నువ్వెవరో ముస్లిమ్ అబ్బాయితో కలిసి తిరుగుతున్నావని తెల్సింది. అది నిజమా అబద్ధమా అని అడగడం లేదు నేను. నీకు నచ్చినా నచ్చకపోయినా కొన్ని విషయాలు చెప్పదల్చుకున్నాను. మనం చూస్తే బ్రాహ్మలం. వాళ్ళు చూస్తే ముస్లిమ్స్. ఇప్పుడీ వయసు వేడిలో అన్నీ సర్దుకుపోగలమే అన్పించినా, తర్వాత, తర్వాత మొదలవుతాయి సమస్యలన్నీ. ముల్లంగి ఉడుకుతుంటేనే ఆ వాసన భరించలేని నువ్వు, వెల్లుల్లి అంటే అరమైలు పరుగెత్తే నువ్వు రేపొద్దున అతని కోసమని, మీట్ తినగలవా? పోనీ అతనే మానేస్తాడు. అంటే నిన్నాళ్ళు? రేపొద్దున మీకు పుట్టబోయే పిల్లలు ఏ దేముళ్ళని కొలుస్తారు. అంతేకాదు నీమీద నమ్మకముంచి నువ్వెక్కడికంటే అక్కడికి పంపే అమ్మా నాన్నల గురించి ఆలోచించావా? నువ్వా ముస్లిమ్‌ని వివాహమాడితే పద్మ, పార్వతుల కింక పెళ్ళిళ్ళవుతాయా? అతని తల్లి దండ్రులు మాత్రం ఈ వివాహం ఆమోదిస్తారా? అందర్నీ కాదని ధైర్యంగా అతన్నే వివాహమాడి ఈ సమాజంలో నిలబడగలను అనుకున్నప్పుడు తప్పకుండా అతనితో స్నేహాన్ని పెంచుకో. అలా కానప్పుడు మన ఆచార సాంప్రదాయాల్ని దృష్టిలో పెట్టుకుని అతన్ని మరిచిపోవడానికి ప్రయత్నించు."

ఏటూ నిర్ణయించుకోలేని నేను, అన్నయ్య చెప్పినవన్నీ అలీమ్‌కి చెప్పేను అంతకు ముందెప్పుడూ వివాహ విషయమై చర్చించుకోని మేమిద్దరం ఏం చేయాలి? అన్న ఆలోచనలో పడిపోయాం.

"ఎడ్జస్ట్ అవడం పెద్ద కష్టమేమీ కాదనుకో! నీకోసం నేనేం త్యాగం చెయ్యవలసి వచ్చినా సిద్ధమే! కాని మన పేరెంట్సనే ఎలా ఒప్పించాలి" అని సాలోచనగా అంటున్న అలీమ్ మాటలు విని నేనొక నిర్ణయానికి వచ్చేసేను. "ఎంత బాధాకరమైనా మనం ఒకరి నొకరం మరచి పోవడమే మంచిదని తోస్తోంది నాకు. యివన్నీ మనం ముందే ఆలోచించుకుని ఉంటే బాగుండేది అన్ని ఆశలు మన మీదే పెట్టుకున్న మన పేరెంట్సని మనం నిరాశ పరచకూడదు.

చిన్న చిట్కా!

ఇది కవిత్వంకాదు – చిన్నచిట్కా!
నువ్వు ఎవరికైనా ఒక అనుబంధం రుణపడినప్పుడు
ఆ రుణం నువ్వు తీర్చుకోలేకపోయినప్పుడు - ఒకపనిచెయ్యి!
ఆ వ్యక్తిని వెంటనే మరిచిపో!
మరిచిపోయేందుకు ఒక మార్గముంది
అతన్ని నీకు దూరంగా వుంచు
దూరంగా ఉంచేందుకు ఒక తోవ వుంది.
అతన్ని అసహ్యించుకో.
అసహ్యించుకునేందుకు ఒక సులువు వుంది.
అపవాదులు సృష్టించు.
చేసిన సేవలకూ, పడిన శ్రమలకూ
అపార్థాలు, స్వార్థాలు అంటగట్టు!
అన్నిటికీ ఏదో వంకపెట్టు - తప్పుపట్టు తిట్టు!
అతను చెప్పేది నచ్చినా నచ్చకు - కానీ
అతనిగూర్చి చెప్పేదు మాటలు వీలైనన్ని విను.
అవి పదిమందిలో నువ్వుకూడా ప్రచారం చెయ్యి.
అప్పుడు అందరూ అతన్ని తిడుతుంటే – నువ్వూ తిట్టడం తప్పులేదు.
నువ్వు తిడుతున్న మనిషిని అసహ్యించుకోవటం కష్టంకాదు
నువ్వు అసహ్యించుకుంటున్న మనిషిని దూరంగా ఉంచటం నేరంకాదు,
నీకు దూరమైన మనిషిని ఇక మరిచిపోవటంలో శ్రమలేదు.
రుణం మాఫీ అయిపోయింది!
శ్రీ కృష్ణభగవానుడు కూడా ఏం సెలవిచ్చాడంటే –
రుణానుబంధాలు తీర్చుకోమనలేదు – తెంచుకోమన్నాడు!
గతం అనేది మొన్న నూరిన కొబ్బరిపచ్చడి లాంటిది.
నేటికి రుచి, పచి ఉండదు.
తాజాగా "రాజా"లాగ బ్రతకాలంటే
గతాన్ని స్వగతంగా కూడా తలచుకోకు!

–గణేశ్ పాత్రో



వనితలకు మనవి
కొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించబడును —సం.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము వాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు...వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిలు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట.......విజయవాడ-2.

జెలసీ ఈజ్ నథింగ్ బట్ లా!

మంచి స్నేహితులుగా విడిపోదాం'' అంటూనే యింకా తన కెదురుగ్గా కూర్చుంటే ఏక్కడ మనసు మారుతుందోనని వెంటనే యింటి కెళ్ళిపోయాను.

ఆ తర్వాత కొన్నాళ్ళకి ఈయనగారితో వివాహం కావడం, ఈ వూరు వచ్చేయడం జరిగింది. మళీ యిన్నాళ కి ఈ రోజా కన్పించేడు. నేనీ వూళ్ళో ఉన్నట్లు బహుశా మంజా చెప్పి ఉంటుంది.

అతనెంత మామూలుగా వున్నాడు, తనెందుకలా ఉండలేపోతోంది సతీసమేతంగా వస్తాడుట యింటికి. పెళ్ళామెలా ఉంటుందో! మనిషి లావెక్కి కొంచెం కలరొచ్చింది. తనంత ఆడ్‌గా బిహేవ్ చేసినందుకు ఏమను కున్నాడో. యిలా విడతెరిపి లేని ఆలోచన లతో యిల్లు చేరుకున్నాను.

ఆయన వచ్చేసినట్లున్నారు, తలుపులు తీసే వున్నాయి. 'రూతే రూతే పియా మనావు కైసే' యించుమించు నా వయసు లోనే వున్న ఒక అమ్మాయి పాడుతుంటే తన్మయంగా వింటున్నారాయన. నా చెప్పుల శబ్దానికి కనుకుంటాను యిద్దరూ ఒకేసారి నన్ను చూసేరు.

"ఏమైంది విజ్జూ, మళ్ళీ లోకల్ లేటా? వింత సేపయిందో నీ కోసం వెయిట్ చేస్తూ" అంటూ ఆవిడ పక్క తిరిగి "వినతా, మీట్ మై వైఫ్ విజయ." "విజ్జూ! ఈవిడ వినత అనీ, నేనీ వూరు వచ్చిన కొత్తలో వీళ్ళిం ట్లోనే అద్దెకుండేవాడ్ని" అని మా యిద్దర్నీ ఒకరి కొకర్ని పరిచయం చేసేరు.

అంత కొత్తమ్మాయితో ఏం మాట్లాడాలో తేలీని నేను, "మీరు చాలా బాగా పాడతా

> **ఇంగ్లీషు మాట్లాడే కంప్యూటరు**
>
> ఇంగ్లీషు మాట్లాడటానికి సంకో చించే జపాను వారి కోసం కేషియో కంప్యూటరు కంపెనీ వారు ఒక చిన్న పాకెట్ కంప్యూటరును తయారు చేశారు. మాట్లాడదల్చుకున్నదేదో, బటన్ నొక్కితేచాలు; ఈ కంప్యూటరు ఇంగ్లీషులోకి అనువదించి మాట్లాడ గలదు. ఈ ఫోనెటిక్ కంప్యూటరు పేరు "కేషియో విట్ 100" ఈ కంప్యూ టరు 264 వాక్యాలను, 2508 మాటలను గుర్తించుకోగలదు. ఇంగ్లీషు ఉచ్చారణ సరిగా లేని వారికి యిది ఒక వర ప్రసాదం. ఇంతేగాక ప్రపంచంలోని 24 పెద్ద పట్టణాల లోని సమయాన్ని కూడా తెలుపగలదు. దీనితోబాటు అలారమ్‌గా కూడా పని చేస్తుంది. కోరిన సమయానికి స్త్రీ స్వరంతో, "లేవటానికి టైమయింది" అని పలుకుతుంది. దీని ఖరీదు మూడు వేల రూపాయలకు మించదు.

రండి'' అన్నాను. వినత జట్టు చాలా పెద్దది వల్లగా నొక్కు నొక్కులుగా చాలా బాగుంది

"పెద్ద జట్టున్న వాళ్ళన్నా, పాటలు పాడే వాళ్ళన్నా నాకు చాలా యిష్టం'' ఒకసా రెప్పుడో ఆయన అన్న మాటలు జ్ఞాపకం వచ్చేయి.

"ఆ, ఏం పాటలులెండి, సంగీత జ్ఞానం బొత్తిగా లేదు నాకు, ఏదో సినిమా పాటలు తప్పితే. నే వెళ్తా మరి. మీ కోసమే యింత వరకు ఉన్నాను. వస్తా శర్మా మరి, చాలా లేటయిపోయింది'' అని లేచింది ఆవిడ వెళ్ళ డానికి. "విజ్జూ, వినతని ఆటో ఎక్కించి వస్తాను. ఫ్లాస్కులో కాఫీ వుంది తీసుకో'' అని ఆయన కూడా వెళ్ళడంతో మంచం మీద వాలిపోయాను.

'శర్మా' అని ఏకవచనం ఉపయోగిస్తోంది అంటే ఎలాంటి స్నేహితులో!? వినతకి పెద్ద జట్టు వుంది, పాటలు పాడుతుంది. అంటే ఆయనకి వినత అంటే యిష్టమా? తలనొప్పి యింకా ఎక్కువయిపోతూంది.

శ్రీ లక్ష్మి B.A./B.Com., 'ఎంట్రన్స్' సెంటర్
(1981 జూన్ బ్యాచ్‌లో 99% ఉత్తీర్ణత)
ఏ విద్యార్హతా లేకుండా ఆంధ్రా యూనివర్సిటీ B.A./B.Com. 'ఎంట్రన్స్' ఒక్క సం.లో తెలుగు ఇంగ్లీషు మీడియంలో చదువ వచ్చును. అత్యున్నత పోస్టల్ / వోరల్ శిక్షణ. తేలిక పద్ధతిలో వ్రాయబడిన నోట్సు, తక్కువ ఫీజు.
వివరములకు ప్రాస్పెక్టస్ రూ. 3/- M.O.
Director, SREE LAXMI TUTORIALS,
Velpulavari St., Wahab Chowk, TENALI-522201. (AP)

"ఏంటి యింకా బట్టలు కూడా మార్చు కోకుండా పడుకున్నావ్, హెల్ బాలేదా" నేనింకా మంచం మీద పడుకుని ఉండడంతో ఆయన వనూ వే అడిగేరు చాలా హుషారుగా ఉన్నట్టు కనిపించారు. వాళ్ళ వినతను కల్సు కున్నందుకేమో? యిదేమిటి, ఎందుకీ అసూయ తనలో? తనుమాత్రం అలీవ్‌ని కల్సుకుని సంతోషించలేదూ? "విజ్జూ? కోపం వచ్చిందా" నా పక్కనే కూర్చుంటూ అడిగేరు. "కోపం ఎందుకూ"

"మరెందుకూ అంత సీరియస్‌గా ఉన్నావ్? ఆ అమ్మాయి వివరాలేం అడగడం లేదేం"

"ఏముందీ అడగడానికి? మీరే చెప్పారుగా, వాళ్ళింట్లో అద్దెకుండేవారని" ముభావంగా అన్నాను.

"నీకే యింట్రస్టు లేనప్పుడు ... చెప్పడం" అంటూ మంచం మీంచి దిగబోయేరు.


"ఆవిడ పాటలు పాడుతుంది, పెద్ద జాట్టువుంది' అనకుండా ఉండలేకపోయేను. "అమ్మయ్య అంటే అమ్మాయిగారిలో అప్పుడే అసూయ మొదలయిందన్నమాట అంటే నా మీద యింకా ప్రేమ ఉన్నట్లే ఎప్పు డయితే అసూయ కలిగిందో, అప్పుడు ప్రేమ యింకా ఎక్కువవుతున్నట్లు" పెద్దగా తిరిగి మంచం మీద కూర్చుని నన్ను కూడా లేపి కూర్చోపెట్టేరు.

"అంటే అసూయ ఉంటేనే ప్రేమ ఉన్నట్టా" ఆయన భుజం మీద తల ఆనిస్తూ అడిగేను

'డెఫినట్లీ, ఒక వ్యక్తిమీద ప్రేమ ఎక్కువయినప్పుడు, ఆ వ్యక్తి తనకుకాకుండా ఎక్కడ పోతాడోనని భయం ఉన్నప్పుడు ఈ అసూయ కలుగుతుంది. అదేమీ అసహజం కాదు అయితే లేనిపోని అనుమానాలతో జీవితాన్ని పాడచేసుకుంటారు కొందరు. వినత గురించి నీ కెప్పుడో చెప్పాలను కున్నాను కాని ఆ అవకాశం రాలేదు నిజమే. ఆమె పెద్ద జాట్టునీ, ఆమె పాటల్ని చాలా లైక్ చేసే వాడిని నేను. వినత కూడా చాలా సరదాగా మాట్లాడేది. ఏ టిఫిన్ చేసినా రుచి చూపించేది. ఎలాగైనా ఆమెనే మేరేజ్ చేసు కోవాలనుకున్నాను. వినత కూడా అంతే! పెళ్ళంటూ చేసుకుంటే నన్నే చేసుకుంటానని లేకపోతే అలాగే ఉండిపోతానని పట్టుపట్టింది. కూతురుకి నచ్చచెప్పుకోలేని ఆమె తల్లి దండ్రులు నన్ను బెదిరించేరు. ఇల్లు వెంటనే ఖాళీ చేయమని, లేకపోతే ఆత్మహత్య చేసు కుంటామంటూ. తల్లి అయితే ఒకటే ఏడుపు. వాళకు ఒక్కతే పిల్లనీ వాళ్ళ ముద్దు ముచ్చట్లు నాశనం చెయ్యొద్దని నాన్ బ్రాహ్మిన్స్ అయిన వాళ్ళే అంత పట్టుబడితే యింక మనవాళ్ళ సంగతి చెప్పాలా? వినతకీ చెప్పకుండా యిల్లు వెకేట్ చేసేసాను. ఆ తర్వాత కొన్నాళ్ళకి తెలిసింది. వినత వాళ్ళ బావనే వివాహమాడినట్టు. కొన్నాళ్ళు వినత జ్ఞాపకాలు బాధించినా, నిన్ను చేసు కున్నాక, పూర్తిగా నా మనసులోంచి తొలిగి పోయాయి ఆమె జ్ఞాపకాలు. ఇన్నాళ్ళకు మళ్ళీ యివాళ కన్పించింది ఒక జాబట్టు, వాళ్ళ బావ లక్నోలో పనిచేస్తాడట ఇదీ సంగతి. మరి కోపం పోయినట్టేగా" నా కళ్ళలోకి చూస్తూ అడిగేరు

"ఎంత ధైర్యంగా అన్ని సంగతులూ నాతో చెప్పేరు? మరి నే నెందుకిలా ఊరికే సతమతమవుతున్నట్టు? అలీవ్‌తో ఎందుకు మామూలుగా మాట్లాడలేక పోయేను. నేను కూడా ఆయనకి అంతా చెప్పెయ్యాలి, అప్పుడే మనసు తేలికవుతుంది" అనుకుంటూ "ఏమండీ నేను కూడా మీకో విషయం చెప్పాలి, మీరేమీ అనుకోకూడదు" అంటూ అలీవ్‌తో నా పరిచయం, మా స్నేహం, నా అన్నయ్య హితబోధ అంతా చెప్పేను.

"పిచ్చి విజ్జూ! ఎంత పని చేసేవ్? అతన్ని మనింటికి పిలవలేకపోయావా? నేనంత సంకుచితుడిగా కన్పించేనా నీకు? 25, 30 ఏళ్ళదాకా పెళ్ళిళ్ళవని ఈ రోజుల్లో చదువుల రీత్యా, ఉద్యోగాల రీత్యా మరెన్నో సందర్భా లలో ఎందరినో కలుస్తాం. అందులో కొంద రంటె చాలా యిష్టపడతాం. ఆ యిష్టం ఒక్కొక్కప్పుడు ఎంత దూరం పోతుందంటే వాళ్ళని మన జీవిత భాగస్వాములుగా చేసుకోవాలను కుంటాము. కాని యిది ఎవరికో తప్పితే అందరికి సాధ్యం కాదు, అనేక కారణాల చేత. ఎందుకంటే ప్రేమించినంత సులభంకాదు పెళ్ళి చేసుకోవ డం. అంతమాత్రం చేత వాళ్ళని పూర్తిగా మరిచిపోవాలని లేదు, మరిచిపోలేము కూడా! నువ్వీరోజున నీ పాత స్నేహితుడ్ని కల్సుకుని ఎంత ఆనందం పొందేవో నేను కూడా వినతని కల్సుకుని అంతే ఆనందాన్ని పొందేను యింత మాత్రానికే మనమేదో తప్పు చేసి నట్టుగా గిల్టీగా ఫీలవడం ఎందుకు? అనవ సరమైన ఆలోచనలతో మనసు పాడుచేసు కోక, లే లేచి మొహం కడుక్కుని కాఫీ తాగు. నువ్విలాగే మౌనంగా ఉంటే, నువ్వెక్కడ మీ అలీవ్ గురించి ఆలోచిస్తున్నావోనని నాక్కూడా అసూయ కలగ్గలదు మరి" నవ్వుతూ నన్ను మంచం మీంచి దింపేశా రాయన.





"కథామాలిక"

కథల పోటీ

రచయిత(త్రు)లు కథలు, కవితలు, కథానికలు పంపి రు. 1116/-లు బహుమతులు గెలవండి.

ఎస్.కె.డి. పబ్లిషర్స్,
విద్యాధరపురంపోస్టు, విజయవాడ-520012.

సుప్రసిద్ధ ఆదర్శ విద్యాసంస్థ

శ్రీ రామా రూరల్ కళాశాల (గురుకులమ్)



చిలుమూరు, (వయా) అనంతవరం, తెనాలి R.M.S.

స్థాపితము : 6—6—1949 పోన్ నం. కొల్లూరు 39.

వ్యవస్థాపకులు : కీ॥శే॥ కొలసాని వెంకటసుబ్బయ్య చౌదరి

4, 5, తరగతుల నుండి 6, 7, 8, 9 కామన్ పరీక్షలకు, S.S.C. పబ్లిక్ పరీక్షకు మరియు ఇంటర్‌మీడియట్ అన్ని గ్రూపులకు తెలుగు, ఇంగ్లీషు మీడియములలోను సుశిక్షణ ఇవ్వబడును ★ హాస్టలు, లేబొరేటరీ వసతులు గలవు.

1980-81 సం॥ము కళాశాల విద్యార్థుల పరీక్షా ఫలితములు

సీనియర్ ఇంటరు పరీక్షలలో 20 మందికి 20 మంది ఉత్తీర్ణులై 100 శాతమును సాధించిరి.

ప్రథమశ్రేణి 3 :— 259430 259433 259671
ద్వితీయశ్రేణి 9 :— 259423 25 28 29 31 32 36 670 76
తృతీయశ్రేణి 8 :— 259426 27 34 38 672 73 74 75

ఎస్. ఎస్. సి. పబ్లిక్‌లో 79 మందికి 75 మంది ఉత్తీర్ణులై 94.9 శాతమును సాధించిరి.

ప్రథమశ్రేణి26 :— 355968 69 72 నుంచి 74 77 నుంచి 79 81 88 95 96 356008 12 13 16 17 19 నుంచి 22 24 నుంచి 26 28 30
ద్వితీయశ్రేణి23:— 355845 970 75 76 82 నుంచి 84 86 87 89 94 356007 9 నుంచి 11 15 18 23 27 32 33 35 361367
తృతీయశ్రేణి26:— 335303 355805 966 67 71 80 90 91 92 93 98 99 356014 29 34 36 నుంచి 40 356480 నుంచి 82 609 610 933

9వ తరగతి కామన్ పరీక్షలో 51 మందికి 40 మంది ఉత్తీర్ణులై 78.4 శాతం సాధించిరి
8వ తరగతి కామన్ పరీక్షలో 49 మందికి 36 మంది ఉత్తీర్ణులై 73.5 శాతం సాధించిరి.
7వ తరగతి కామన్ పరీక్షలో 32 మందికి 31 మంది ఉత్తీర్ణులై 96.9 శాతం సాధించిరి.
3516ఇ 3607ఇ నుంచి 3609ఇ 3611ఇ నుంచి 3615ఇ, 3617ఇ నుంచి 3638 ఇ
6వ తరగతి కామన్ పరీక్షలలో 17 మందికి 15 మంది ఉత్తీర్ణులై 88.2 శాతం సాధించిరి.

కళాశాలలో అధిక వ్యయముతో నూతనముగా నిర్మించబడి సమగ్ర పరికరములు సమకూర్చబడిన "కొలసాని మార్కండేయ మెమోరియల్ లాబ్స్"ను శ్రీ వి. రామచంద్రన్ M.A., B.Ed., డైరక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇటీవల ప్రారంభించియున్నారు.

ప్రిన్సిపాల్, **కె.యమ్. మధుసూదనరావు,** యం.ఏ., బి.ఇడి.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

ఎస్. ఆర్. — గుంటూరు

విసుక్కోకుండా నాకున్న బాధ్యతలను నిర్వహిస్తూనే ఉన్నాను. కాని మనిషిగా నాకు మనశ్శాంతి లేదు. జీవితంమీద విసుగు ఎక్కువ అవుతోంది. ఏమైనా సలహా చెప్పండి. ప్లీజ్.

చూడండి, మనిషికి కాస్తంత ఏకాంతత కావాలి. అప్పుడే తన గురించి, తన పరిసరాల గురించి, ఆశయాల గురించి ఆవేశాల గురించి ఆలోచించుకో కల్గుతాడు. ఎన్ని రకాల పనులు చేస్తూ ఉన్నా అంతర్వాహినిలాగా అతగాని మనసు వీటిని గురించి ఆలోచిస్తూ ఉంటుంది. అందుకే ఎప్పుడూ వుండే బాధ్యతలకి రోజుకో గంట గుడ్‌బై కొట్టి విశ్రాంతిగా కూర్చుని— మీకిష్టమైన పనిమీద మనసును నిలపండి, మీ గురించి మీరే ఆలోచించుకోవాలి.

ఎల్. ఆర్. — శారదనగర్

నేనో అమ్మాయిని ప్రేమించాను కాని మా వాళ్లు మా అన్నయ్యకి చూస్తున్నారా అమ్మాయిని. నన్నేం చేయమంటారు ?

త్యాగం! ఒదినగా వచ్చే ఆమెని చెల్లిలా సమానంగా చూడగలరు.

ఎస్. డి. ఆర్. — శృంగవరపుకోట

కాలేజీలో పది మందితో నవ్వుతూ నవ్విస్తూ ఉన్న అమ్మాయి నన్ను ప్రేమించింది. ఇప్పుడా అమ్మాయి గురించి పదిమంది వెడుగా చెప్పుకుంటున్నారు.

మిమ్మల్ని ప్రేమించింది అంటున్నారు. లేకపోతే మీరూ ఆ చెప్పుకునే వారిలో ఒకరై పోయేవారు. అమ్మాయి చలాకీగా వుంటే ఒకలా అంటారు. లేకపోతే యింకోలా అంటారు. ఎవరు ఎలా అనుకోవాలో మనం శాసించలేం కనుక మన మనస్సుకి తప్పని తోచని విధంగా ప్రవర్తించడం తప్పు కాదు.

జె. ఎఫ్. — ఒంగోలు

కె. రాగారూ మళయాళ సినిమాలలో సెక్సు అంత ఎక్కువగా ఉంటుంది. సెన్సారు చెయ్యరా?

చేస్తారు. మళయాళం లెవెల్లో వుంటుంది? వారికది మామూలంటారు. ఇంకేమైనా అంటే మా రాష్ట్రంలో 'లిటరసీ లెవెల్' ఎక్కువ. అంచేత వాళ్లు ఘనులని వాళ్ల నమ్మకం.

బి. జె. ఆర్. — బరంపురం

మా అన్నయ్యలకి చిన్నప్పుడు నా మీద ఎంతో ప్రేమ, అభిమానం వుండేది. కాని మా వదినెలు వచ్చేక అసలు నా సంగతే పట్టించుకోడంలేదు.

సరిగ్గా అదే బడుమలాగా అన్నావు చిట్టితల్లీ! అన్నయ్యలు మారిపోరు. ఒదిన వరాలు మనిషి అని మీరే దూరం చేసుకుంటున్నారు. జీవితంలో స్టేటస్ మారినప్పుడు దానికి తగ్గట్టు ఇతరులతో ఆ వ్యక్తి సంబంధాలలో కూడా మార్పు రావడం సహజం. కొత్త కోడళ్లు ఇంట్లో అడుగు పెట్టినప్పుడు— మీలా వాళ్లనీ ఆదరించుకోవాలి. అన్నయ్యకి పెళ్లాం కావాలి, కాని నీకు ఒదినవద్దంటే కుదరదు!

జి. వి. కె. ఆర్. — హైదరాబాదు

చరిత్ర ప్రాధాన్యం ఎంతటిది ?

అది చాలా ముఖ్యమైనది సార్! సర్వసాధారణంగా అది— 'చెడ్డ ప్రభుత్వం' ఏమిటన్నది చెప్తూ ఉంటుంది— అంతేగా!

బి. వి. — పెద్ద మందడి

మీకో ప్రశ్నవేశాను. జవాబు చాలా ముఖ్యం. మీ జవాబు పత్రికలో రాలేదు. ఏమైనా లంచం యివ్వాలా ?

చూడు సోదరా, అంత అర్జెంటు ప్రశ్న ఏ అయిన వాళ్లనో అడిగి తక్షణం తెలుసుకోవచ్చు. ప్రశ్నావళిలో నెల నుంచి మూడు నెలలు పడుతుంది బదులు రాడానికి. వోర్పే మీరు ఇవ్వవల్సిన లంచం!

ఎ. ఎస్. ఆర్. — నీరవాసం

మీరిప్పటి వరకు ఎన్ని నవలలు రాశారు ? ఎన్ని చిత్రాలుగా వచ్చాయి ? గడుసరి దాసరితో మీ చిత్రం ?

ఎప్పటికప్పుడు కూర్చుని లెక్కవేద్దామనుకుంటా. కాని నిన్నామొన్నా కలంపట్టినవాళ్లు పాతికా ఏభై రాశాం అనేస్తుంటే— భయంగా వుంది. శ్రీ దాసరి చలన చిత్రాను వాదం, మాటలు, దర్శకత్వంతో నా చిత్రం ఆగస్టులో అనుకుంటున్నాము.

కృష్ణవేణి — విజయవాడ

"ఎదిగిడాని కెందుకురా తొందరా, ఎదిర బతుకంతా చిందరవందరా" అని ఆత్రేయగారన్నట్టు ఎదగడం మహాదండగ అనిపిస్తోంది.

ఏం చేద్దాం ? కాలం ముందుకి సాగుతుందే గాని వెనక్కి సాగదే!

ఏమండీ వస్త్రధారణ ఒళ్లు కప్పుకునేందుకా ? లేక ఒంపు సొంపులు ప్రదర్శించేందుకా ?

ఒళ్లు కప్పుతూ ఒంపు సొంపులను మరింత హుందాగా కన్పించేలా చేయడానికి వస్త్రధారణ. ఒళ్లు కనబడకుండా చీర లుంగ చుట్టుకోనక్కర లేదు అందంగా కట్టుకోవచ్చు!

ఎమ్. ఎస్. — విజయనగరం

పిల్లలని స్కూల్లో వేసేప్పుడు తల్లిదండ్రులచే నింపబడు కులం గోత్రం జాతి అడుగుతూ కుల వ్యవస్థను సమూలంగా అరికట్టాలని కంకణం కట్టుకున్నాననే ప్రభుత్వాన్ని ఏమనాలి ?

మాయదారి ప్రభుత్వం! కబుర్లు చెప్పి పబ్బం గడుపుకొంటుంది. ఇలా అడిగి తమ తమ కులపోళ్ల లెక్కలు సేకరించి సీటు బలపరుచుకుంటుంది.

బి. జి. సి. — శ్రీకాకుళం


కె. రాగారు పగటికి రేయికి మధ్య ఉన్నదిఏమిటి? రేయికి పగటికి మధ్య నున్నది ఏమిటి ?

ఆరాటం, చెలగాటం!

టి. వి. — జెక్‌పూరు

పెద్దవారిని బహువచనంలో రు అని సంబోధిస్తాం. కాని దేవుణ్ని ఏకవచనంలో నే డు అనే ఎందుకంటాం ?

ఏముంది? ఎవరికంటే పెద్ద దేవుడు— మనకి తెలియదే! ఆత్మీయులని ఏకవచనంతో పిలువడం తప్పు కాదు. లిటస్టా కాదు.



వంటలు

అరటిపండు ఐస్ క్రీం

కావలసిన వస్తువులు : – బాగా పండిన అరటిపండ్లకు తొక్క వొలిచి, పండును మెత్తగా ముద్దలా చేయాలి ఈ ముద్ద మూడుకప్పులు, కాచి చల్లార్చిన పాలు రెండు కప్పులు, చక్కెర అరకప్పు, పాలపొడి ఒక కప్పు, నిమ్మరసం ఒక టేబుల్‌స్పూన్.

తయారుచేయు విధానము :– పాలపొడిని ఒకపాత్రలో తీసుకుని దానికి కొద్దిగా నీరు చేర్చి కలుపుకోవాలి. దీనిని కాచి చల్లార్చిన పాలలోకి పోయాలి. ఇప్పుడు ఈ రెండింటి మిశ్రమానికి చక్కెరపోసి శుభ్రమైన గరిటతో బాగా కలిపిపెట్టాలి. ఇప్పుడు ఒక పాత్రలోకి అరటిపండు ముద్దనువేసి దానికి నిమ్మరసం కలిపి ఒక కాడతో బాగా కలియపెట్టి పాల మిశ్రమంలోకి పోసి మళ్ళీ అంతా బాగా కలపాలి. ఈ మొత్తం మిశ్రమాన్ని ఒక పాత్రలోకిపోసి దాన్ని ఫ్రిజ్‌లో పెట్టి ఐస్‌క్రీం తయారు చేయాలి. ఈ ఐస్ క్రీంతోపాటు ద్రాక్ష, చెర్రీపండ్లు, అనాసముక్కలు కలుపుకుని తింటే చాలా బావుంటుంది. పండ్ల ముక్కలు లేకున్నా ఫరవాలేదు. వట్టి ఐస్‌క్రీం తినవచ్చును.

—గార్లపాటి సరస్వతి

ఉప్పుడుబియ్యం ఉప్మా

కావలసిన వస్తువులు :- ఉప్పుడిబియ్యం 500 గ్రా, కొబ్బరికాయ 1, పచ్చిశెనగపప్పు స్పూన్, నూనె 100 గ్రా, ఎండుమిర్చి 8, చింతపండు పెద్ద నిమ్మకాయ సైజు, ఉప్పు, కరివేపాకు, బెల్లం తగినంత.

తయారుచేయు విధానం :- రాత్రి పడుకో బోయే ముందు రాళ్ళు లేకుండా శుభ్రపరచుకున్న ఉప్పుడిబియ్యం నీటిలో వేయాలి. తెల్లారి ఉప్పుడిబియ్యం శుభ్రంగా కడిగి, రోటిలో ఉప్పుడిబియ్యం, బెల్లం, కొబ్బరికాయ తురుము వేసి నున్నగా రుబ్బుకుని పాత్రలోకి తీసుకోవాలి. ఉప్పు, చింతపండు వేడి నీరు పోసి, బాగా పిసికి, వడబోసి నీటిని ఆ పాత్రలో పోయాలి. రుబ్బుకున్న పిండిని ఇడ్లీపిండిలా చేసుకోవాలి.

బాణలిలో నూనె, ఆవాలు, వేసి స్టౌపై ఉంచాలి. ఆవాలు చిటపటలాడిన పిదప పచ్చిశెనగపప్పును వేసి దోరగా వేయించాలి. కరివేపాకు, ఎండుమిర్చి వేసి, రుబ్బుకున్న పిండిని పోసి, చాలాసేపు బాగా వేయించాలి. తడిచేతితో అంటితే చేతికి అంటకూడదు. అప్పుడు బాణలిని కిందకు దించుకోవాలి. చల్లారిన తర్వాత తింటే చాలా రుచిగా ఉంటుంది.

—కె జి హేమలత

మరమరాలు ఉప్మా

మనకు కావల్సినన్ని మరమరాలు నీళ్ళలో బాగా తడిపి వెంటనే తీసి ఒక పళ్ళెంలో వేసి దానికి తగిన ఉప్పు, కారం పసుపు వేరుసెనగపొడి లేక పుట్నాల పప్పుపొడి బాగా కలిపి పోపులోవేసి సన్నని సెగమీద ఐదు నిముషాలు ఉంచి దింపేయాలి.

అటుకులతో కూడా పై విధంగానే ఉప్మా తయారు చేసుకోవచ్చు కొత్తిమీర, కరివేపాకు, నిమ్మ మీ ఇష్టాన్నిబట్టి వాడుకోవచ్చు

—అచ్యుతుని లక్ష్మి కనకవల్లి


ఆవిరి వడలు

వంట నూనె కె జి పదిహేను రూపాయలు అమ్ముతున్న ఈ రోజుల్లో నూనెతో వంటలు చేయాలంటే గుండె గుభేలు మంటోంది. నూనె లేకుండా, ఆవిరితో చేసినవంట బలవర్ధకమైనదికూడా!

కావలసిన వస్తువులు :– కందిపప్పు – 1 గిద్ద, పచ్చి శెనగపప్పు – 1 గిద్ద, పెద్ద ఉల్లిపాయ – 1. పచ్చిమిరపకాయలు- 10, అల్లం ముక్క, కొత్తిమీర, తగినంత ఉప్పు.

తయారుచేయు విధము :– ముందుగా రెండు రకాల పప్పులను నానబెట్టుకోవాలి. సుమారు రెండు గంటల తరువాత ఈ పప్పులో అల్లం, పచ్చిమిర్చి వేసి, నీరు తగలకుండా గట్టిగా కొంచెం బద్దలుగా రుబ్బుకోవాలి. ఉల్లిపాయ, కొత్తిమీర సన్నగా తరిగి రుబ్బిన పిండిలో కలుపుకోవాలి. తరువాత ఈ పిండిని వడలాగా చేసి ఇడ్లీ ఉడికించినట్టుగా ఇడ్లీపాత్రలో గాని, కుక్కరులోగాని, ఆవిరిమీద ఉడికించాలి. ఈ వడలనే కావాలంటే ఉప్మాలాగ కూడ చేసుకోవచ్చు. వడలు ఆరిపోయాక పొడిలా చేసి రెండు స్పూన్లు నెయ్యివేసి, తాలింపువేస్తే ఉప్మా రెడీ!

— దేవినేని లక్ష్మి



SRFC

శ్రీరామా ఫైనాన్స్ కార్పొరేషన్

మోటార్ & జనరల్ ఫైనాన్షియర్స్

పోస్టు బాక్సు నెం.6 **బొబ్బిలి-532 558.**

విజయనగరం జిల్లా

ఫోన్:345 గ్రామ్స్: ఫైనాన్స్

ఇతర ఆఫీసులు:

పోస్ట్ బాక్స్ నెం.2020
30-15-35, డాబాగార్డెన్స్
విశాఖపట్నం-530 020
ఫోన్:64466 గ్రామ్స్: ఫైనాన్స్
టెలెక్స్: 0495-330

మేజర్ పి.కె.దాస్ బిల్డింగ్స్
నయా చౌక్
కటక్-753 010 (ఒరిస్సా)
ఫోన్: 20752 గ్రామ్స్: ఫైనాన్స్


40, రామానుజం స్ట్రీట్, టి.నగర్
మద్రాస్-600 017
ఫోన్:446746 గ్రామ్స్: రామ్‌ఫిన్

సులభమైన షరతులపై
కమర్షియల్ వాహనములకు
ఋణములు యివ్వబడును.
మరియు **ఆకర్షణీయమైన రేట్లపై**
ఫిక్సెడ్ డిపాజిట్లు అంగీకరించబడును

సి.వి. సీతారామస్వామి
మేనేజింగ్ పార్ట్‌నర్

PRASAAD PUBS Bachi

ఈ కథకు భాష్యం ఏమిటి?



హరిచందన్

"బొల్లారం వెళ్ళు లోకల్ బండి నాలుగవ నంబరు ప్లాటుఫారంమ్మీదకు కొద్ది నిముషములలో రానున్నది..."

మైకులోంచి వినిపించిన అనౌన్సుమెంటు మూడు భాషల్లో చెప్పినా అర్థం గానంత గజిబిజిగా వుంది.

కారణం- అనౌన్సర్ గొంతు మరీ ఘోరంగా వుండి యింమక గ్రాత సౌలభ్యం లోపించడం ఒకటి, డీసెల్ యింజిన్లు నాలుగు వరుసపెట్టి ఒకేసారి కోరస్‌గా కూత అందుకోవడం మరొకటి.

సికిందరాబాద్ స్టేషన్‌లో నాలుగోనెంబర్ ప్లాట్‌ఫారం అంటే నాకెందుకో చెప్పలేనంత యిష్టం. దానిమీద నాకెంతో అభిమానం. మరింకెంతో ఆప్యాయత. దాంతో నా అనుబంధం ఈనాటిది కాదు. సుమారు ఐదేళ్ళు దాటి వుంటుంది.

సాధారణంగా నాలుగో నెంబర్ ప్లాట్‌ఫాం ఉదయం తొమ్మిదీ-పది మధ్యా, సాయంత్రం ఐదూ-ఆరున్నర మధ్యా విపరీతమైన రద్దీగా వుంటుంది. అనునిత్యం నగరంలో వివిధ ప్రాంతాల్లో వుద్యోగాలేస్తున్న వ్యక్తులందర్నీ మోసుకుంటూ తీసుకెళ్ళా తని విధి నిర్వహణలో లోపంలేకుండా తిరిగే లోకల్ రైళ్ళు ఆ సమయంలో స్వల్ప వ్యవధిలో అక్కడ చోటు చేసుకుంటాయి. రెండు ట్రయిన్ల మధ్య తేడా అరగంట కంటే యెక్కువ వుండదు.

నాగరికత ఒళ్ళు విరుచునే ఆ చోట... వివిధ ప్రాంతాల్నుంచి ఎందరో మనుషులు... రకరకాల వేషభాషలు...

కళకళలాడే మొహాల్తో అదే ప్లాట్ ఫాం మీద ట్రైన్ దిగి, సాయంత్రం గూడు చేరుకునేవేళకు, అలసటతో- వాడిన ముఖాల్తో అక్కడకు చేరుకొనే వ్యక్తులందరూ దాదాపు నాకు పరిచయమే!

బాబ్డ్‌హెయిర్, రెడ్‌గౌను అమ్మాయీ...

టూత్‌పేస్ట్ అడ్వర్టయిజ్‌మెంటు కోసం నిత్యం పోజు యిచ్చేటట్టుండే విధంగా పళ్ళు బయటికి కనిపించేలా నవ్వుతూ వుండే ఇంకో అమ్మాయీ...

కుళ్ళిన సీతాఫలానికి కళ్ళజోడు తగిలించేటట్టుండే, మసూచికం మచ్చల మధ్య వయస్కుడూ...

నగం కాలిన అగ్గిపుల్లకి రంగు కాయితం అంటించినట్టున్న పాతికేళ్ళ కుర్రాడూ...

తలపాగా మర్చిపోయిన రాజుల కాలానికి ప్రతినిధిలాగ కన్పించే ఓ దీన వదనుడూ...

బ్లాకులో టిక్కెట్లమ్మేవాడిలాగ 'దొంగ' చూపులు చూసే ఓ పెద్దాయనా...

దొరబాబు పోజుల్తో, జూనియర్ నాగేశ్వర్రావులా కన్పించాలని మాటి మాటికీ క్రాఫు సరి చేసుకుంటూ, అమ్మాయిల గుంపుకు అతి చేరువగా సంచరించే ఓ చిన్నవాడూ...

'ఫలానా కంపెనీ వారి క్రాఫ్ బహు శ్రేష్ఠం - తప్పక వాడండి' అనే అడ్వర్టయిజ్ మెంటు కుర్చేలా నవీన నాగరికతకు ప్రతినిధిలా తన 'మన'స్సు సంపదను కను విందు చేస్తున్న ఓ ఆంగ్లో యిండియన్ యువతీ...

నాజూకైన వస్త్రాలు మీ రూపలావణ్యాలకు ప్రతిరూపాలని డబ్బా వాయించుకొనే భారీ బొంబే మిల్స్ వారి వస్త్రసుందరీ...

హేమామాలిని చీర కట్టులోని ప్రత్యేకతని

సంతరించుకొని, తన సొంతం చేసుకున్న మరో అందాల బొమ్మ...

హైహీల్స్‌తో ఎత్తుగా ఎదిగి, హైట్‌లోనైనా పురుషులతో సమానంగా కన్పించాలని పోటీలుపడే వుమెన్స్‌లిబ్ ప్రతినిధి ఒకామె!...

తెలుగు పేపర్ల కట్ట ఓ చంకనా, ఇంగ్లీషు పేపర్ల కట్ట ఇంకో చంకనా ఇరికించుకొని, ఓ చేతిలో కూరల సంచీ, మరో చేతిలో అల్యూమినియమ్ క్యారేజీతో మధ్యతరగతి మాష్టారూ ...

అయ్‌బాబోయ్!... ఇలా వర్ణించుకుంటూ పోతే ఒక స్పెషలిష్ట్‌కి సరిపోయినంత మందిని వర్ణించవచ్చు. కాని, స్థలాభావంచేత యిక్కడితో ఆపేస్తున్నాను. వీళ్ళందర్నీ గత ఐదేళ్ళగా చూస్తున్నాను. వీళ్ళలో ఏ మార్పూ రాలేదు వాలాగే.

ఇంత మందితోపాటు నేను రోజూ చూసే వ్యక్తి ఇంకొకడున్నాడు. అతడు గుడ్డివాడు.

"ఫ్లాట్‌ఫాం అంటే (కథల) ప్లాటులకు నిలయం లేదా పుట్టినిల్లు" అని నా అంతరంగిక మిత్రుడు నిర్వచించిన ప్రకారం, అనునిత్యం నేను చూస్తున్న ఇంత మంది జీవితాల్ని కదిలిస్తే, అందులోంచి వచ్చే కథలన్నీ నేను ఓపిగ్గా వ్రాస్తే, తెలుగుదేశమ్మీద వున్న పత్రికలు చాలవు అని నా దురూహ.

వదిలేయండి!

అందుకని నేనూ అందర్నీ కదిలించే వుద్దేశ్యం మానుకొని, నన్ను కదిలించిన ఓ వ్యక్తి జీవితాన్నయినా చిత్రిద్దామని ప్రయత్నించేను. ఆ ప్రయత్నమే ఈ కథకు నాంది.

ప్రస్తావన ఏమిటీ అంటే...

ఆ గుడ్డివాడ్ని మొదట్లో నేను కొంతకాలం నిజంగా గమనించలేదు. ఓ రోజున అప్రయత్నంగా నా దృష్టి అతడి మీద పడింది.

కాలక్షేపానికోసం అతడితో వేసుకొన్న బాతాఖానీలో, కాలం అతన్ని నిర్దాక్షిణ్యంగా కాలరాచిన వైనం విని, నా వొళ్ళు గగుర్పొడిచింది.

నాందీ ప్రస్తావనలైపోయేయి. ఇక కథేమిటంటే ...

అతడి పేరు ఉదయ్. అతడు పుట్టు గుడ్డికాడు. ఇప్పుడతనికి ఓ ముప్ఫయ్యేళ్ళుంటాయ్. పదిహేనో యేట ప్రమాదవశాత్తూ రెండు కళ్ళూ పోయాయి.

అదీ ఎలాగంటే— దీపావళి సామాను కడుతూ పొటాష్, మనిజాలా కలిపి నూరాడట. ఆ రెండూ కలిపి నూరడం ప్రమాదకరమని అతడికి తెలీలేదు పాపం! ఇంకేముంది?— ఢాం మని నూరుతున్న మందు పేలిపోయి అతని ముఖాన కమ్మేసింది.

తెలివి తప్పిపోయి, మూడో రోజున కన్ను తెరిస్తే కంటికేం కనిపించలేదు. చూపు శూన్యమైపోయింది. బావురుమన్నాడు. ఆ నాటి నుంచి ఉదయ్ కళ్ళు శాశ్వతంగా శుభోదయాన్ని చూడలేకపోయాయి.

మరి చూపు రాదన్నారు డాక్టర్లు.

వ్యాపార ప్రకటనల్లో సెక్స్!

వ్యాపార ప్రకటనలో 'సెక్స్‌అప్పీల్' వలన ఉత్పత్తుల అమ్మకాలు విరివిగా పెరగకపోగా, వాటిపట్ల వ్యతిరేక భావం ఏర్పడటానికి అవకాశం వున్నదని పశ్చిమ జర్మనీలోని సార్ బుకెన్ విశ్వ విద్యాలయంలోని వాడకందార పరిశోధన కేంద్రంవారు తెలియచేశారు. సెక్స్ అప్పీల్ వలన ప్రజలు ఆకర్షితులేయ్యన్న విషయం కొంతవరకు మాత్రమే నిజం. స్త్రీలలో ముఖ్యంగా నలభై సంవత్సరాలు దాటిన వారిలో యిది వ్యతిరేక ఫలితాల నివ్వగలదు. సెక్స్‌ను ప్రదర్శించే వారిలో, స్త్రీలకంటె పురుషులే ఎక్కువ ఆకర్షణీయంగా వుంటున్నట్లు కూడా యీ పరిశోధనల్లో తేలింది. అయితే యీ ఆకర్షణ అమ్మకాల విషయంలో ఏ మాత్రం గ్యారంటీ యివ్వజాలవని యీ సంస్థవారు తెలియజేశారు. యూరపు దేశాలలోని యిటువంటి పరిశోధనా సంస్థలలో యిది చాల పెద్దది.

చిన్నప్పుడే తండ్రి పోయినఉదయ్‌ని కంటికి రెప్పలా కాచుకుంటూ, అష్ట కష్టాలూ పడి పెంచుకొస్తోంది అతడి తల్లి. ఈ లోగా ఈ దారుణం జరిగింది. దాంతో ఆమెకు వెన్ను విరిగినట్లయింది. కన్నకొడుకు మీద ఆమె పెట్టుకున్న ఆశలన్నీ కూలిపోయాయి. ఆ బెంగతో మంచం పట్టి ఆమె కన్ను మూసింది.

పదో క్లాసు వరకూ చదివిన ఉదయ్‌కి ఎలా బతకాలో తోచలేదు. ఆస్తి పాస్తులు లేవు. అయితే, అదృష్టవశాత్తు ఉదయ్‌కి దేవుడు కమ్మని కంఠాన్ని ప్రసాదించాడు. అదే అతనికి జీవనాధారమైంది.

ఒక్కసారి ఎటువంటి పాటనైనా వింటే చాలు దాన్నిట్టే పట్టేసి పాడగలడు. రాగ జ్ఞానం వుంది. హైదరాబాద్ చేరుకున్న ఉదయ్‌కి అనుభవం నేర్పిన మొట్టమొదటి పాఠం ఏమిటంటే – లోకల్ రైళ్ళు రద్దీగా వుంటాయనీ. అందులో బాగా పైసలు దొరుకుతాయనీనూ ...

పెట్టెలో కుర్రకారుంటే వాళ్ళకు తగ్గ పాటలూ, (అరేసుకోబోయి పారేసుకున్న తరహావి) ముసలాళ్ళు వుంటే భక్తిరంజని రకం పాటలూ, లేడీస్ కంపార్ట్‌మెంట్ అయితే సంసార పక్షంగా వుండే రకరకాల పాటలూ పాడతాడు.

చూడలేదు కాబట్టి స్వరాన్ని బట్టి, పెట్టెలో ఎక్కువగా ఏ వయసుల వాళ్ళున్నారో యిట్టే గ్రహించేస్తాడు. గత పదిహేనేళ్ళుగా యిదే జీవితం గడుపుకొస్తున్నాడు ఉదయ్. రోజూ ఐదు రూపాయలైనా దొరుకుతాయనీ, రెండు పూటలా భోజనానికి యిబ్బంది లేదనీ అన్నాడు.

అసలీ కథకూడా అతడు ఏ కొద్ది మందికో చెప్పాడట! నేనూ ఎంతో బలవంతంగా ప్రయత్నించి అడిగిన మీదట గాని చెప్పలేదు.

'ఎందుకుసార్? చెప్పి ఏం ప్రయోజనం?' అంటాడు. నిజమే! నేను కథకుణ్ణి కనుక ఆసక్తిగా అడిగాను. నాకొచ్చే జీతం రాళ్ళు చాలీ చాలనట్లు ఇంటి ఖర్చులకు సరిపోతాయి. కాని నేనేమన్నా ఆర్చగలనా? తీర్చగలనా?

అయితే ఎలాగైనా ఉదయ్‌కి సహాయం చెయ్యాలనిపించింది. ఎలా చెయ్యడం? నాకొచ్చే ప్రతి పైసాకీ యింట్లో లెక్క అప్పజెప్పాల్సిందే! ఏం చెయ్యాలా అని తీవ్రంగా ఆలోచిస్తే, నాకో ఆలోచన వచ్చింది. నేను అతడికే విధంగానూ ఎక్కువ మొత్తంలో సాయం చెయ్యలేను. అందుకని ఈ సారి నేను ఏ కథ రాసినా, దానికొచ్చే పారితోషికం అతడి కివ్వాలని నిశ్చయించుకున్నాను.

చూస్తే అతడి కథే పాటుగా దొరికింది నాకు. నేనేదో పెద్ద ఉదారస్వభావి ననీ, ఉద్ధరించేసే సంస్కర్తననీ చెప్పుకోదల్చుకోలేదు. నేనూ సగటు మనిషినే. కాని కొంచెం వివేచనాజ్ఞానం వుంది. హెల్ప్ చెయ్యాలనే కోరిక వుంది. అంతే!

దీపావళి పర్వమునకు బంధుమిత్రులకు ప్రేమతో ఇవ్వండి.

READY TO EAT

Micky®

MUNCH AND ENJOY

(SAVITA)

Dealer: **BELL'S FOOD**, Elur Road, Vijayawada-3.

ఏకవీర స్వర్ణోత్సవము (1931-81)



విశ్వనాథ సత్యనారాయణ గారి 5వ వర్ధంతి సందర్భంగా

1. ఏకవీర (12వ ముద్రణ) రు. 10-00

2. అంతరాత్మ (మొదటి నవల 1921)
నందిగ్రామరాజ్యం (చివరి నవల 1976) } ఒకే సంకలనంగా రు. 12-00

అక్టోబర్ 18న వెలువడుతున్నాయి.

1. రు. 22/-ల విలువగల పై పుస్తకములు విడుదల నాటికి ముందుగనే రిజర్వు చేసుకొంటే రు 18/-లకే.
2. పోస్టేజి ఉచితం
3. మీరు చేయవలసినదల్లా రు. 15/-లు మనియార్డరు ద్వారా గాని, డి.డి. ద్వారా గాని పంపడమే విడుదల కాగానే మా పుస్తకాలు మీకు మిగిలిన రు. 3/-లకు వి.పి.పి.గా అందుతాయి. DOLPHIN

విశ్వనాథ పావనిశాస్త్రి బి.కాం., వి.యస్.యన్ & కో
మారుతీనగర్, విజయవాడ-520004, ఫోన్. 61378

ఈ కథకు భాష్యం ఏమిటి ?

ఉదయ్ ప్లాటునే కథగా మల్చి బ్రహ్మాండంగా వ్రాశాను. దాన్ని యిద్దరు ముగ్గురికి చదివి విన్పించాను. వాళ్ళూ బావుందని ఏకగ్రీవంగా తీర్మానం చేసి, 'దీన్ని పోటీకి పంపవోయ్ – ప్రైజ్ గ్యారంటీ' అని సూచించారు – దాంతో ఆ కథని దాచి పెట్టి, కొన్నాళ్ళు పోయాక ఓ ప్రముఖ వారపత్రిక నిర్వహించిన కథల పోటీకి దాన్ని పంపించాను.

నా అదృష్టమో, నిజంగా కథలో ఆ వర్త వుందో నాకైతే తెలీదు గాని, దానికి మూడో బహుమతిగా రెండు వందల రూపాయలు వచ్చాయి.

కథ ప్రింటవడమూ, కొన్నాళ్ళు పోయాక పత్రిక నుంచి రెండొందల రూపాయల చెక్కు అందడమూ కూడా జరిగాయి.

ఈలోగా మా చెల్లాయ్ సుబ్బలక్ష్మి ఏడో నెల్లో పురిటికి వచ్చింది మా యింటికి.

"ఒరే పెద్దాడా! చెల్లాయి పురిటి ఖర్చులకు ఏలా లేదన్నా రెండొందలేనా అవుతాయిరా – ఏం చెయ్యడం?" అంటూ అమ్మ రోజూ ఒకటే నస ప్రారంభించేది – అది వచ్చినగ్గర్నుంచి.

దానికి తెలుసు! నేడో రేపో నాకు పత్రిక నుంచి డబ్బులొస్తాయని, దాన్ని నేను విచ్చలవిడిగా ఖర్చు పెట్టేస్తానేమో అని దాని భయం. ముందు జాగ్రత్త కోసం రోజూ నా ముందు యిలా ఈ విషయం తెస్తూ వుంది.


నాకు విసుగొచ్చి ఓ రోజు "అయితే ఏం చెయ్యమంటావ్? ఇప్పట్లో మా కంపెనీ నుంచి బోనస్ గట్రా ఏమీ ఆశించవక్కర్లేదు. మరో నాలుగు నెలలైనా గడవందే, బోనస్ రాదు. జీతం అంతా తెచ్చి నీ చేతిలోనే పోస్తున్నాను కదా!" అని విసిరాను.

"అలాగంటే ఎలాగరా? చెల్లెలి పురిటి ఖర్చులు ఒడ్డెక్కడమెలాగా! నీ కేదో కథకి డబ్బు రావాలి కదా! నీ తోడబుట్టినదాని కోసం ఆ మాత్రం ఖర్చు చెయ్యలేవూ" అని అసలు విషయం వెళ్ళగక్కేసింది అమ్మ.

నేనేం చెప్పాలి ?

ఓ గుడ్డివాడికి దానం చేద్దామని నిర్ణయించుకున్నానని చెప్పనా ... ?

ఒకవేళ చెప్పినా 'తన్ను మాలినధర్మమా?' అని అమ్మ ఆమాట అనకుండా వుంటుందా? పైగా మళ్ళా ధర్మదాతవి బయల్దేరావ్



ఇటీవల ప్రచురించిన ఎమెస్కో పుస్తకాలు

మీ మనసును రంజింప చేసేవి!

మిమ్మల్లను మైమరపింప చేసేవి!

ఆంధ్ర పాఠకులను ఉర్రూతలూగించే

యద్దనపూడి సులోచనారాణి డైరెక్టు నవలలు

జాహ్నవి	12.00
అగ్నిపూలు	12.00
శ్వేతగులాబి	12.00
గిరిజా కళ్యాణం	12.00
అభిశాపం	12.00

ఎమెస్కో క్రౌన్ సీరీస్ లోని ఇటీవలి విడుదలలు

డా॥ శ్రీదేవి	కాలాతీత వ్యక్తులు	12.00
వాసిరెడ్డి సీతాదేవి	బొమ్మరిల్లు	9.00
పాలంకి వెంకట రామచంద్రమూర్తి	భాగవతం	6.00
మీరా 'సీరియల్ రచయిత్రి 'లక్ష్మి'	ప్రేమమందిరం	2.00
ద్వివేదుల విశాలాక్షి	కలకానిది	12.00
డా॥ దాశరథి (కవిత)	ధ్వజమెత్తిన ప్రజ.	6.00

ఎమెస్కో పాకెట్ బుక్స్ అక్టోబరు విడుదలలు

EPB.NO.416	కళంకితని రక్షిస్తే	* ఉన్నవ విజయలక్ష్మి	3.50
417	దీపకళికలు - గాలిపడగలు	* డా॥ వి.వి.బి. రామారావు	3.50
418	నోటే హోమ్	* యామినీ సరస్వతి	3.50

ఇటీవలి పునర్ముద్రణలు

EPB.NO. 52	కన్యాశుల్కం	* గురజాడ అప్పారావు	6.00
90	కంఠాభరణం	* పానుగంటి లక్ష్మీనరసింహారావు	3.50
306	తెలుగు-ఇంగ్లీషు డిక్షనరీ	* బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు	4.00

ఈ పుస్తకాలు మీ దగ్గరలో వున్న పుస్తకాల షాపులో అడగండి. లేదంటే తెప్పించి పెట్టమనండి... లేదా మాకు కావల్సిన మొత్తం పుస్తకాల ధరలో ఒక రూపాయి తగ్గించి మాకు M.O. చేయండి.. ఆ ఒక్క రూపాయికే V.P.P. పెట్టి పంపుతాము.

త్వరపడండి!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

3237, రాష్ట్రపతి రోడ్; సికింద్రాబాద్-500003.

ఓం శ్రీ మాత్రే నమహః



నవశక్తినిలయంనుంచి భక్తులకు వినూత్న అవకాశము

దైవదత్తమైన వస్తువులు రూపొందించు సంస్థ

శ్రీశ్రీ జగద్గురువులు కంచి, శృంగేరి, గొండలస్వామివార్ల ఆశీర్వాదముతో

I. చక్రములు–పూజకొరకు : (అధిష్టానదేవత వివరములు ఉపయోగించు పద్ధతితోసహా)

★ 1. శ్రీ మహామేరు (పంచ లోహములు) 4 సెం.మీ. 4 సెం.మీ, వెల రూ. 250—00.

★ 2. శ్రీచక్రం(రాగి) 8 సెం.మీ. 8 సెం.మీ. వెల రూ. 115—00 (శ్రీమహామేరుమరియు శ్రీచక్రంయొక్క అధిష్టానదేవతలలితాత్రిపురసుందరి) పూర్వ పుణ్య విశేషముగలవారు మాత్రమే ఈ పూజ చేయు సంకల్పమును కలిగి ఉందురు. అత్యంత శక్తివంతమైన యంత్రము. ఈ పూజ వలన సంపద, సౌభాగ్యము, విజయము చేకూరగలవు. కులము, మతము, లింగభేదములు లేక ఎవరైననూ పూజ సలుపవచ్చును.

★ 3. ధనరక్షణచక్రం : లక్ష్మీదేవి అధిష్టానదైవం. ఈ పూజ చేయువారికి అంతులేని ధనము, సంపద, సుఖసంతోషాలను అనుగ్రహించగలదు. (రూ. 115—00)

★ 4. శ్రీ మహాగణపతి చక్రం : — ఈ చక్రమునకు అధిష్టానదైవం శ్రీ మహా గణపతి, అన్నివిధములైన కష్టాలనుంచి, బాధలనుంచి వెంటనే విముక్తి గలిగించును. తలపెట్టిన అన్నికార్యములు నిర్విఘ్నముగా పూర్తగునట్లు తోడ్పడును. (రు. 115—00)

★ 5. శ్రీ సుబ్రహ్మణ్య చక్రం : శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అధిష్టానదైవము. శరీరక బాధలు, భూత ప్రేత పిశాచములనుంచి భయమును, బాధను తొలగించును. పిచ్చి, నరముల దౌర్బల్యము, దుష్టగ్రహబాధలు, గాలిచేష్టలు, మొదలైన అన్ని పీడలను ఈపూజవలన తొలగించుకొని సుఖముగా ఉండవచ్చును. (రు. 115—00)

★ 6. బాల మహా త్రిపురసుందరి చక్రం : ఈ చక్రముయొక్క అధిష్టానదేవత తొమ్మిదిశక్తులలో పిన్నదైన బాల త్రిపురసుందరి. అత్యంత మహిమాన్వితమైన దేవత. 48 దినములు నియమానుసారము పూజ సల్పినవారికి అష్ట మహాసిద్ధులు లభింపజేసి పేరు ప్రఖ్యాతులు సౌభాగ్యమును సిద్ధింపచేయును. శ్రీ విద్యాపూజకు ఇది నాంది (రు. 115—00)

★ 7. దృష్టినివర్తి యంత్రము : ఆధునిక కాలమునకు మిక్కిలి ఉపయుక్తమైనది. భగవాన్ దత్తాత్రేయస్వామి వారిచే లోకమునకు ఈ యంత్రము ప్రసాదించబడినది. ఈ యంత్రమును కలిగియున్నవారికిదుష్టశక్తుల ప్రభావాన్ని తొలగించి, దృష్టిదోషమును హరించి, ప్రమాదములు మొదలైనవి జరుగకుండాను, ఎటువంటి ఒడుదుడుకులు, కష్టములు సంభవించకుండా కాపాడును. గృహములోగాని, కార్యాలయములోగాని, దుకాణములోగాని, కారు, లారి, స్కూటరు (రోడ్డు ప్రమాదాల నివారణకు)కూడ ఉంచుకొనవచ్చును. వ్యాపారంలో లాభాన్ని అభివృద్ధిపరచి గృహములోసౌభాగ్యమును పెంపొందించును. (రు. 45—00)

II. వెండి దేవతామూర్తులుగల డాలర్లు : (శరీరముపై ధరించుటకు)

★ 8.	శ్రీ కామాక్షి డాలర్ (విజయము సంపద, సౌభాగ్యములు, సంతోషములకు)	రు. 45—00.
★ 9.	శ్రీదేవి కరుమారి డాలర్ (లోకశ్రేయస్సుకు, శత్రు జయమునకు)	రు. 45—00.
★10.	వివాహప్రాప్తి డాలర్ (శీఘ్ర కల్యాణానికి, ప్రేమ విజయానికి)	రు. 45—00.
	మీ నక్షత్రము తెలియపర్చిన ఎడల మీ పేర్న పూజ చేయబడును. 108 రోజులలో ఫలితము ఇవ్వగలదు	రు. 45—00.
★11.	ధనప్రాప్తి డాలర్ (సర్వసంపదలు, ధనము, భాగ్యలాభమునకు)	రు. 45—00.
★12.	బాలారిష్టము డాలరు (1 నుంచి 7 ఏండ్ల వయసు గల పిల్లలు ధరించుటకు కకువాయి దగ్గు, ఫిట్సు, ఇతర చిన్నబిడ్డ చేష్టలను రూపుమాపును)	రు. 25—00.
★13.	మాంగల్యభాగ్యడాలరు (స్త్రీలధారణకు) భర్త దీర్ఘాయువునకు, సంతోషకరమైన వివాహ జీవితమునకు)	రు. 45—00
★14.	దృష్టినివృత్తిడాలరు (అన్నిరకముల దృష్టిదోషములు తొలగించును (పై 7వ ఐటం చూడుము)	రు. 45—00

★15. జపమాలలు : (a) అసలు రుద్రాక్షమాల (54) వెండి తీగతో రూ. 250—00.
(b) స్ఫటిక మాల (54) డిటో 60—00.
(c) తులసి మాల (54) డిటో 60—00.

మీరు ఆర్డరు పంపునపుడు వస్తువు వెలలో 50 శాతమును, ఆర్డరుతో పంపవలెను. వస్తువును, పూజ చేసిన అనంతరము వి.పి.పి. ద్వారా మీకు పంపబడుతుంది. ఆర్డరు ఇచ్చునపుడు మీ జన్మ నక్షత్రము, పేరును తప్పక తెలియచేయండి.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే.

Visvakarmagnya Swami Sri S. T. Muruga Bushanam,

Sri Vidya Upasakar and President,

NAVASAKTHI NILAYAM,

153. Lloyds Road (Opp. to State Bank), GOPALAPURAM,

MADRAS-600086, (Phone : 812013.)

అవీ...ఇవీ...అన్నీ

అద్దాల మేడ

నాటిక. రచన శ్రీ కె. ఆర్. కె. మోహన్ పుస్తకంలో అద్దాల మేడ [స్త్రీ పాత్ర లేని నాటిక], శ్రీకృష్ణరాయ నిర్వేదం [ఏకపాత్రాభి నయం], రంగుటద్దాలు [ఒక స్త్రీ పాత్ర గల నాటిక], ఈనాడే లేకుంటే [ఏకపాత్రాభినయం], వెల రు. 3 లు. ప్రచురణ శ్రీముఖ పబ్లికేషన్స్, ప్లాట్ నెం 12, ఇం. నెం. 7—8, ఓల్డ్ టి. కాలనీ, గడ్డి అన్నారం, హైదరాబాద్ — 500 036.

ఓ నీతీ ఉరేసుకో !

గేయ సంపుటి. రచన ఎం. ఆర్. చంద్ర. 52 పేజీలు. వెల రు. 5 లు. ప్రతులకు పల్లెసీమ పబ్లికేషన్స్, చిత్తూరు 517 001. కేతావిశ్వప్రభ పబ్లిషింగ్ హవుస్, నేంద్రగుంట [చిత్తూరుజిల్లా]

శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం

తాత్పర్య రచన శ్రీ మల్లంపల్లి దుర్గామల్లికార్జునప్రసాద్, 32 పేజీలు వెల రు 2 లు. ప్రతులకు గీతా బుక్ సెంటర్, పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి —1.

రజితోత్సవ గేయాలు

రచన బాలకవి, శ్రీ ఆర్. దాస్ 54 పేజీలు రు 3 లు. ప్రతులకు రచయిత పేర గుడి — 521 301 అన్న చిరునామాకు వ్రాయాలి.

వంటింటి సాహిత్యం

శ్రీ ఆసు రాజేంద్ర రాసిన హాస్య కవితలు గల చిన్ని [3న్నర అం. 2 అం.] సైజు పుస్తకం 8 పేజీలో అన్ని కవితలు ఉన్న వి. రూపాయి. ప్రతులకు : ఎక్స్పరే పబ్లిషర్స్, లైబ్రరి హవుస్, అమలాపురం 533 202.

బాణామతి అబద్ధం

ప్రొఫెసర్ నరసింహయ్య కమిటీ నివేదిక పేజీలు వెల రు. 3 లు. ప్రచురణ నాస్తిక కేంద్రం, బెంజిసెంటర్, విజయవాడ—520006.


కుండలినీ యోగ రహస్యము

ప్రామాణిక వివరణలతో వ్యాఖ్యాత శ్రీ కలపటపు సుబ్బారావు (భాస్కరానందనాథ) 57 పేజీలు, రు. 4. ప్రతులకు కామేశ్వరి గ్రంథమాల, 2—2—47, కామేశ్వరి నిలయం, కొర్లగుంట వీధి, తిరుపతి—517 501.

అహింసామూర్తుల అమరవాణి

సంకలన కర్త శ్రీ మండలి బుద్ధప్రసాద్. పేజీలు. వెల ఒక రూపాయి. ప్రతులకు దేయ సామాజ సేవా సంస్థ, గాంధి క్షేత్రం, — 521 123.





బంపర్ కానుక

30 రోజులు ఉచితంగా ట్రయల్ జెనీవా 2 బ్యాండ్ల ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్. అమ్మకపు పన్ను, పోస్టేజీ, ప్యాకింగ్ వగైరాలతో కేవలం రు. 130/- మాత్రమే. లైసెన్సు అవసరం లేదు. భారతదేశంలోని ఏ గ్రామం లేదా పట్టణానికైనా V.P.P ద్వారా పంపబడును. రెండేండ్ల గ్యారంటీ. నేడే ఆర్డరు పంపండి.

GENEVA ELECTRONICS, (W.A.P)

136, New Layalpur, DELHI-51 Phone : 212453.

దీపావళి పండుగకు త్వరగా మీ ఆర్డర్లు యివ్వండి

వెంకట్ రెడ్డి స్వీట్స్

స్వీట్సు ఎన్నుకొనుటలో మీకు పూర్తి సంతృప్తి నివ్వగలవు.
నేడే త్వరపడి మీ ఆర్డర్సు బుక్ చేయండి.

శ్రీ వెంకట్‌రెడ్డి ప్యూర్ ఘీ స్వీట్స్,

కోఠి & సిటీబస్ స్టేషన్, హైదరాబాదు.

మా అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఖాతాదారులందరకూ

దీపావళి శుభాభినందనలు

ఫిలిప్స్ రేడియోలు—ట్రాన్సిస్టర్లు — స్టీరియోలు— టు—యిన్—వన్ అండ్ రికార్డు ప్లేయర్లకు

మా అధికృత ప్రధాన డీలరువద్దకు విచ్చేయండి.

రిథమ్ సెంటర్,
తాజమహల్ హోటల్ ఎదుట, అబిద్ రోడ్,
హైదరాబాద్, ఫోన్ : 37257.

కర్నాటక మ్యూజిక్ హౌస్
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
ఫోన్ : 74126.


దివాకరుని వేంకట సుబ్బారావుగారి రచనలు

[1]	శ్రీ భగవద్గీతా తత్త్వము	20-00
[2]	శ్రీ సుందరకాండ బ్రహ్మవిద్య—పారాయణక్రమం సంపూర్ణంగాగలది	20-00
[3]	మాతృ (సంధ్యా) వందనము—విశేషార్థయుతం	10-00
[4]	క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగము	10-00
[5]	శ్రీ సుందరకాండ & శ్రీవిద్య-కుండలినీయోగ వివరాలు సంపూర్ణంగా గలవు	10-00
[6]	దేవీ పూజావిధానము — ఉచితము	

ప్రాప్తిస్థానం : 25, కాకతీయనగర్, హైదరాబాద్-8.

వి. పి. పి. లు పంపబడవు

ఫిలిప్స్ రేడియోలు * రికార్డ్ ప్లేయర్స్ * జాన్సన్, రాలీ,
మీకోమిక్సర్స్ * రాలీఫ్యాన్స్, మరియు టేపురికార్డులకు...



— ఇప్పుడు —
సులభవాయిదాల పద్ధతిలో లభిస్తున్నవి
ఈరోజే మీ ఇంటికి తీసుకొని వెళ్ళండి!
(సరిఅయిన హామీ చూపించగలిగితే)
మావద్ద బహుమతి స్కీము కూడా కలదు
దయచేసి సంప్రదించండి.
ఫోన్: 76369


ఆడియోవిజన్

ప్రకాశం రోడ్ * విజయవాడ - 520 002.

సర్వ జనావళికి మా దీపావళి శుభాకాంక్షలు

ఈ దీపావళికి

అదృష్టదేవత మీపై చిరునవ్వులు చిందించాలని, ఈ కొత్త సంవత్సరంలో మీకు భోగభాగ్యాలు'' ఆరోగ్య సౌఖ్యాలు లభించాలని మస్తానా దర్బార్ అగర్ బత్తి & సుప్రీం మస్తానా అగర్ బత్తీ మనసా: కోరుకుంటున్నారు.



a quality product by:
MYSORE-I-AGARBATHI WORKS. SECUNDERABAD.

డాక్టర్ సలహా

ఎస్. పి. ఎన్ — ప్రొద్దుటూరు

మనకు అపెండిక్సు ఎక్కడ వున్నది అపెండిసైటిస్ ఎందుకు, ఎలా వస్తుంది లక్షణాలేమిటి ?

మనకి అప్పెన్డిక్స్ కడుపుభాగంలో, బొడ్డుకి క్రింద ఉంటుంది. ఈ అ చిన్నప్రేవులు, పెద్దప్రేవులలో అంతమ ఉంటుంది. ఆహారంలోని పలిన పదార్థాలు ఉండలు లాగా ఏర్పడి ఈ అప్పెన్డిక్స్‌లో బంధం ఏర్పరచినా, సూక్ష్మ క్రిములు భాగంలో ఎక్కువగా చేరినా, అప్పెన్డి రావటం జరుగుతుంది.

కడుపు క్రింది భాగంలో నెప్పి, జ్వరం తులు ఈ రోగానికి ముఖ్య లక్షణాలు.

యల్. ఆర్. — రేమిడిచర్ల

నా వయస్సు 20 సం.లు. నేను నుండి మొలలతో బాధపడుతున్నాను. మాత్రలు వాడాను. అవి వాడినపుడు తగ్గి తరువాత మరలా వస్తున్నవి. ఆయింట గూడా వాడాను. కాని పూర్తిగా నయమవ దీనికి శస్త్ర చికిత్స అవుసరమా ?

మందులతో ఈ పైల్స్ నయం శస్త్ర చికిత్స చేయించుకోవటం మంచిది. మలబద్ధకం రాకుండా చూసుకోవటం అవసరం.

కె. వి. వి. — కర్నూలు

ప్లాస్టిక్ సర్జరీ ద్వారా ఎంతటి అంద వికారమైన ముక్కునైనా అందంగా మార్చ కోవచ్చని అంటారు. ఇట్టి ప్లాస్టిక్ ఎక్కడ ఏ విధంగా, ఎంత కాలంలో చ తెలుప ప్రార్థన ?

ప్లాస్టిక్ సర్జరీ వల్ల అంగ వై తొలగించవచ్చును. ఈ సర్జరీని ప్రతి రాష్ట్ర పట్టణాలలోనూ మరికొన్ని కేంద్రాలలోను మెడికల్ కాలేజి ఆసుపత్రులలో చేయటం తుంది.

సర్జన్లు పరీక్షించి ఆపరేషన్ తేదీ నిశ్చ టానికి ఆయా ప్రాంతాలలో ఉన్న రద్దీ కనీసం 3 నెలలైనా పట్టవచ్చును. అ చేయటానికి 2 లేక 3 గం.ల కాలం కూడా. అని చెప్పాలి.

— డా. కె. వెంకటేశ్వ

[Printed and Published S. Nageswara Rao at t Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada Editor : S. Radhakrisl